సంపద
గత వారం ఎడిషన్ల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
17-5-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 105 పేజీలు: 16 వెల: 6.50

## రక్షణ రంగానికి మరో రూ.50వేల కోట్లు!

## చార్‌ధామ్ యాత్రకు తగ్గిన భక్తులు

5లో

# పొగాకు రైతుకు నష్టం రానివ్వం


### కొనుగోళ్లు ఆగకూడదు..

### క్వింటాల్‌కు రూ.12,500 చెల్లించాలి

### రైతులతో బైబ్యాక్ పాలసీ ఒప్పందం చేసుకోవాలి

### అధికారులు, ట్రేడర్లకు సిఎం చంద్రబాబు ఆదేశం

### కోకో కొనుగోళ్లకు త్వరలో ఆయిల్‌పామ్ విధానం



**విజయవాడ మే 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పొగాకు పండించిన రైతులు ఎట్టిపరిస్థితుల్లో నష్టపోకూడదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పొగాకు రేటు తగ్గకుండా వెంటనే గిట్టుబాటు ధరకు ట్రేడర్లు కొనుగోలు చేసేలా చూడాలన్నారు. కొనుగోళ్లను ఆపకూడదని, రైతుల దగ్గర ప్రస్తుతం ఉన్న పంట కొనుగోళ్లను వెంటనే జరపాలని స్పష్టం చేశారు. తాను రైతులు, పరిశ్రమలుసంస్థల యజమానులు ఇద్దరితోనూ స్నేహపూర్వకంగా ఉంటానని, అలా అని రైతులకు అన్యాయం జరిగితే మాత్రం సహించేది లేదని చెప్పారు. ఈ విషయాన్ని ట్రేడర్లు దృష్టిలో పెట్టుకోవాలని, ప్రస్తుతం తలెత్తిన సంక్షోభాన్ని నివారించకుంటే ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడనని ముఖ్యమంత్రి కొనుగోలుదారులను హెచ్చరించారు. ఉండవల్లి నివాసంలో శుక్రవారం ముఖ్యమంత్రి పొగాకు, కోకో, మిర్చి, ధాన్యం కొనుగోళ్లగిట్టుబాటు ధరలపై అధికారులు, ట్రేడర్లతో సమీక్ష నిర్వహించారు. ఇందులో ప్రధానంగా పొగాకు ధర పతనం కావడంపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర వచ్చేలా చూసి రైతుల్లో అధికారులు నమ్మకం నింపాలని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురాకుండా చూడాలని స్పష్టం చేశారు. 20 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు లక్ష్యం: HD బర్లే పొగాకును నాణ్యత ఆధారంగా క్వింటాల్‌కు రూ.12,500కు కంపెనీలు కొనుగోలు చేయాలి. GPI, ITC కంపెనీలు తక్షణమే 20 మిలియన్ కిలోల కొనుగోళ్లను ప్రారంభించాలి. కంట్రోల్ రూమ్, వాట్సాప్ గ్రూప్ ద్వారా రోజువారీగా కొనుగోళ్లను పర్యవేక్షించాలి. వ్యవసాయ శాఖ ప్రతి రెండు రోజులకు ఒకసారి కొనుగోలు వివరాలను నివేదించాలి. వచ్చే సాగు సీజన్‌లో అంతర్జాతీయ డిమాండ్, ధరల ఆధారంగా బర్లే సాగు విస్తీర్ణాన్ని నియంత్రించేలా, ఈరకం సాగు వైపు మళ్లకుండా రైతుల్లో అవగాహన పెంచేందుకు 2025 జూన్ నుంచి సమావేశాలు నిర్వహించాలి అని ముఖ్యమంత్రి స్పష్టంగా పేర్కొన్నారు. రైతుల ఇళ్లల్లోనూ, పొలాల్లోనూ ఎక్కడా పొగాకు నిల్వలు కొనుగోళ్లు జరగకుండా మిగిలిపోకూడదని. తక్షణం కంపెనీలు కనీస మద్దతు ధరకు కొనుగోళ్లు చేసి అవసరమైతే గోడౌన్లలో నిల్వ ఉంచుకోవాలని సూచించారు. కొనుగోళ్లు ఏస్థాయిలో జరుపుతున్నారు, ఎంతమేర ధర చెల్లిస్తున్నారు అనే నివేదిక సోమవారం కల్లా ఇవ్వాలని ఆదేశించారు. రైతుల్లో అసంతృప్తి రావడానికి వీల్లేదని, వారు నష్టపోకూడదని స్పష్టం చేశారు ఎఫ్‌సీవీ, వైట్ బర్లీ, హెచ్డీ బర్లీ ఈ 3 రకాల పొగాకు కలిపి 202425 కాలంలో రాష్ట్రంలో 1,90,456 హెక్టార్లలో సాగు చేశారని 450 మిలియన్ కేజీల దిగుబడి వచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇది అత్యధిక పంట దిగుబడి అని, మిగిలిన పంటల నుంచి పొగాకు సాగువైపు రైతులు మొగ్గుచూపించడంతో అనూహ్యంగా ఉత్పత్తి రెట్టింపై సమస్య ఉత్పన్నమైందన్నారు. పొగాకు ధర పతనం కాకుండా చర్యలు తీసుకోవడంలో పొగాకు బోర్డు విఫలమైందని జీపీఐ, ఐటీసీ వంటి ట్రేడర్లతో సరైన సమన్వయం లేదని ముఖ్యమంత్రి అన్నారు. అత్యధిక ధరలు ఆశ చూపించి రైతులు పొగాకు సాగు చేసేలా చేస్తున్న కంపెనీలు, తీరా పంట చేతికి వచ్చేసరికి అమాంతం ధరలు తగ్గించడం సరికాదన్నారు. కనీస మద్దతు ధర కల్పించకుండా సంక్షోభాన్ని సృష్టిస్తున్నారని కంపెనీల తీరును ముఖ్యమంత్రి తప్పుబట్టారు. ప్రస్తుతం నెలకొన్న సమస్యను అధిగమించాలంటే బైబ్యాక్ పాలసీ ఉత్తమమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇకపై కంపె నీలతో రైతులు బైబ్యాక్ ఒప్పందం చేసుకోవాలని సూచించారు. బైబ్యాక్ విధానం అమలు, >>2



శుక్రవారం మహబూబ్‌నగర్‌జిల్లా పిల్లలమర్రి మహావృక్షం వద్ద ప్రపంచ సుందరీమణులు

## 'పిల్లలమర్రి'చెంత వరల్డ్ 'మిస్'లు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 16 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి పోటీలకు వివిధ దేశాల నుండి వచ్చిన సుందరీమణులు శుక్రవారం సాయంత్రం మహబూబ్ నగర్ జిల్లాలోని చారిత్రాత్మక పిల్లల మర్రి పర్యాటక కేంద్రాన్ని సందర్శించారు. సుం దరీ మణులుకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్‌పి.డి.జానకిలు ఘనంగా స్వాగతం పలికారు. 16వ శతాబ్దానికి చెందిన శ్రీ రాజరాజేశ్వర దేవాలయం సందర్శించి ఫోటోలు దిగారు. పురావస్తు ప్రదర్శనశాలను సందర్శించారు. అక్కడ చారిత్రాత్మక శిల్పాలు, ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సేకరించిన పురాతన కళాఖండాలు, వాటి విశిష్టతలు తెలుసుకున్నారు. మ్యూజియం వద్ద రాష్ట్ర ఎక్సైజ్ >>2

## పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు

### అధికారులు అప్రమత్తం

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రోడ్లపై వర్షాపు నీరు నిలిచి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఎన్టీఆర్, కృష్ణా,ఏలూరు.శ్రీకాకుళం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం నుంచే భారీ వర్షాలు కురిసాయి. ఈ వర్షాలకు విజయవాడనగర లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడ్డారు. బాపట్లజిల్లా వ్యాప్తంగా తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురుస్తోంది. దీంతో కొన్నిచోట్ల చెట్లు పడిపోయి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంత రాయం ఏర్పడింది. జిల్లాలోని చీరాల, వేటపాలెం, అద్దంకి, మెదరమెట్ల, కొల్లూరు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. యద్దనపూడి మండలం వింజనంపాడులో వీచిన గాలులకు చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. భారీ వర్షంతో >>2

# 'హరిత ఎనర్జీ'కి ప్రాధాన్యం



### పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో దేశానికే ఎపి ఆదర్శం

### గుత్తి మండలంలో ఎనర్జీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన మంత్రులు లోకేష్, గొట్టిపాటి

**గుత్తి, మే 16 ప్రభాతవార్త:** భారతదేశంలో 2030లోగా 500 జిగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని సాధించాలన్న ప్రధానమంత్రి నరేంద్రమోడి సంకల్పంలో భాగంగా ఆంధ్రరాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 100 జిగావాట్ల ఉత్పత్తి సాధిం చాలన్నది ఎన్‌డిఎ కూటమి లక్ష్యమని రాష్ట్ర ఐటి, విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. అనంతపురం జిల్లాలోని గుత్తి మండలం బేతాపల్లి శివారు ప్రాంతంలో ప్రముఖ రెన్యూ సంస్థ 22 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయతలపెట్టిన హైబ్రేడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ నిర్మాణానికి శుక్రవారం మంత్రి నారా లోకేష్‌తో పాటు విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికు మార్‌లు శంకుస్థాపన చేసి భూమిపూజ చేశారు.

దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా నప్రఖ్యాత డి కార్బనైజేషన్ సొల్యూషన్ కంపెనీ అయిన వెన్యూ ఎనర్జీ గ్లోబల్ పిఎల్‌సి సంస్థ రాష్ట్రంలో 22 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు 1.8 జిగావాట్ల సోలార్ పవర్, 1జిగా వాట్ విండ్ పవర్, దాదాపు 2.8 జిగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగి 2 జిగావాట్ల బ్యాటరీ శక్తి నిల్వ వ్యవస్థతో కూడిన ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. శుక్రవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ మేకింగ్ ఇండియా స్ఫూర్తితో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించడం జరిగిందన్నారు. అత్యాధునిక స్థాయిలో ఈ ప్లాంట్ రూపకల్పన జరుగుతుందన్నారు. విద్యుత్ ఉత్పత్తికి ఉపకరించే సోలార్ ప్యానెల్లను శుభ్రపరిచేందుకు భారీ స్థాయిలో నీటి అవసరం వుండగా నీటిని ఆదా చేసేందుకు నీటి రహిత రోబోటిక్ క్లీనింగ్ వ్యవస్థను సంస్థ ఏర్పాటు చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకై కట్టుబడి వున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క కంపెనీ సైతం రాష్ట్రంలో పెట్టిబడి పెట్టిన పాపానపోలేదన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుచూపుతో పెద్దఎత్తున ఎనర్జీ, ఐటి, ఎలక్ట్రానిక్ రంగాల్లో పెట్టుబడులు వస్తున్నాయన్నారు. రియలన్స్, హాట్సన్, పిసిఎస్, ఎన్‌టిపిసి గ్రీన్ హైడ్రో, వేదాంతిక, గ్రూప్ షీల్డ్, స్వెయిల్, తదితర సంస్థలు దాదాపు 3 లక్షల కోట్ల మేర రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని ఆయన తెలియచేశారు. ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు కావడం వల్ల విద్యుత్ చార్జీలు తగ్గే అవకాశం వుందన్నారు. తాము ఇప్పటి వరకు విద్యుత్ చార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచలేదని గుర్తు చేశారు. ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన రైతులకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో స్థానికంగా వుండే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన తెలియచేశారు. భూమిపూజ >>2

## లిక్కర్ కుంభకోణం

## ధనుంజయరెడ్డి, కృష్ణారెడ్డిని అరెస్టు చేసిన సిట్

### ముందస్తు బెయిలుకు సుప్రీం తిరస్కృతి

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితులకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డిలకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. శుక్రవారం ఈ కేసు విచారణ జరిపిన ధర్మాసనం లిక్కర్ కేసు దర్యాప్తు కొనసాగుతున్నందువల్ల ముందస్తు బెయిల్ ఇవ్వలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డిలకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు గతంలో హైకోర్టు నిరాకరించింది. దీంతో వారు హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పార్థీవాలా నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈరోజు విచారణ జరిగింది. లిక్కర్ కేసులో ముందస్తు బెయిల్ ఇస్తే విచారణాధికారి చేతులు కట్టేసినట్లు అవుతుందని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ క్రమంలో కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డిలకు ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వడం కుదరదని న్యాయస్థానం తేల్చి చెప్పింది. గత ప్రభుత్వంలో అధికార పార్టీ పెద్దలకు రూ. 3,200 కోట్ల మద్యం ముడుపులు చేరినట్టు ఆరోపణలు >>2

# పర్యాటకంలో స్టార్‌హోటళ్లు

### భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రాంతంలో హోటళ్లు, రిసార్టుల ఏర్పాటును పరిశీలించిన అజయ్ జైన్



శుక్రవారం భోగాపురం ప్రాంతంలో పర్యటిస్తున్న అజయ్ జైన్

**భోగాపురం (విజయనగరంజిల్లా ), మే 16 ప్రభాతవార్త :** విజనగరం జిల్లాలో భోగాపురం వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధమవుతున్న తరుణంలో ఈ ప్రాంతానికి పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం వుందని, పర్యాటకుల వసతి కోసం అవసరమైన హోటళ్లు, రిసార్టుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ చెప్పారు. భోగాపురం ప్రాంతంలో నిర్మాణంలో వున్న ఏర్పాటు కానున్న పలు హోటళ్లు, రిసార్టులను పరిశీలించే నిమిత్తం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌తో కలసి ఆయన శుక్రవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యాటక రంగం అభివృద్ధికి హోటళ్ల నిర్మాణం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. భోగాపురం మండలంలోని రెడ్డి కంచేరు వద్ద సన్‌రే అవని గ్రూపు ఆధ్వర్యంలో రూ.100 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న బీచ్ రిసార్ట్స్‌ను పరిశీలించారు. కవులవాడ వద్ద ఇదే గ్రూపు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం పనులను పరిశీలించారు. సుమారు 3 వేల మందికి వసతి కల్పించేలా కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని సన్‌రే గ్రూపు ఎం.డి. రాజబాబు ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వివరించారు. దీని ద్వారా 300 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. అక్కడ సన్‌రే గ్రూపు ఆధ్వర్యంలో నిర్మించిన బీచ్ రిసార్టులు, గోల్ఫ్ కోర్సును ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పరిశీలించారు. ఇదే ప్రాంతంలో ఏర్పాటు చేసిన గ్రీన్‌హౌస్‌లను పరిశీలించారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా >>2

### ఉద్యోగుల బదలీలకు

# గ్రీన్ సిగ్నల్

### జూన్ 2 దాకా నిషేధం సడలింపు

### ఒకేచోట ఐదేళ్లు చేస్తే మార్పు తప్పనిసరి

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలపై ప్రభుత్వం నిషేధం సడలించింది. శుక్రవారం నుంచి జూన్ 2వ తేదీవరకు బదిలీలపై నిషేధాన్ని సడలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ 3నుంచి బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని తెలిపింది. ఈ నెలాఖరు నాటికి ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన ఉద్యోగులు తప్పనిసరిగా బదిలీ అవుతారు. ఐదేళ్లు పూర్తికాని ఉద్యోగులు కూడా అభ్యర్థనపై బదిలీకి అర్హులే.అలాగే 2026 మే 31లోపు రిటైర్ అయ్యే వారికి బదిలీ ఉండదు. వారిని విజ్ఞప్తిపై లేదా పరిపాలన కారణాలతో బదిలీ చేయొచ్చని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. **బదలీల్లో వారికి ప్రాధాన్యం:** బదిలీ కోసం ఒక >>2



## పార్లమెంటు ప్రత్యేక సమావేశాలకు కేంద్రం 'నో'

2లో

# రక్షణ ఉపగ్రహం రెడీ

- రేపు ఉదయం 5.59 గం.కు షార్ నుంచి పిఎస్ఎల్‌వి-సి61 ద్వారా నింగిలోకి
- శత్రు రహస్యాలు ఛేదించేందుకే ప్రయోగం
- తిరుమలేశుని దర్శించిన చైర్మన్ నారాయణన్



శ్రీహరికోటలో ప్రయోగానికి సిద్ధంగా పిఎస్ఎల్‌వి-సి61

**శ్రీహరికోట (తడ), మే 16 ప్రభాతవార్త:** పహల్గామ్‌లో ముష్కరుల దాడి తర్వాత పొరుగు దేశంతో యుద్ధం చేసి తమదే పైచేయి అనిపించుకున్న భారత్ దుర్భేద్యమైన తన రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోనుంది. బ్రహ్మోస్, భార్గవాస్త్ర లాంటి సుదర్శన చక్రాలు అందుబాటులోఉన్న మన వీర సైనికుల అమ్ముల పొదిలో మరో దివ్యాస్త్రం చేరనుంది. ఇఒఎస్09 పేరుతో సరిహద్దుల రక్షణ ప్రధానలక్ష్యంగా ఈఉపగ్రహాన్ని రూపొందించారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఆదివారం ఉదయం 5.59 గంటలకు పిఎస్ఎల్‌వి-సి61 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగికి చేర్చనున్నారు. మన తెలుగు నేల శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ కీలక ప్రయోగం జరగనుంది. 1696.24 కిలోల బరువు ఉన్న ఇఒఎస్ 09ను అంతరిక్షంలోని 534 కిలోమీటర్ల దూరంలో ప్రవేశపెట్టేందుకు ఇస్రో ప్రణాళికలు రచించింది. 18 నిమిషాల్లోపే ఇఒఎస్09 నిర్ణీత కక్ష్యకు చేరనుంది. ఆ తర్వాత రాకెట్‌లోని నాలుగవ దశ మరో కక్ష్య వైపు పయనించి క్రమేణా కిందికి దిగుతూ భూమికి 351 కిలోమీటర్ల దూరంలో చేరి తన పరిశోధనలు >>2

## లైట్ మెట్రో ప్రాజెక్ట్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో భాగంగా ఏర్పాటు చేయనున్న లైట్ మెట్రోను రెండుదశలుగా పూర్తి చేయనున్నారు.ఇందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. వేసింది. దీనికి సంబంధించి డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారీ బాధ్యతను శిస్ట్రా కన్సల్టెన్సీకి అప్పగించింది. కంపెనీ ప్రాథమిక నివేదికను మెట్రో రైల్ కార్పొరేషన్‌కు అప్పగించినట్లు తెలిసింది. విభజన హామీల్లో భాగంగా కేంద్రం అమరావతికి రైల్ కనెక్టివిటీ అవకాశం కల్పించింది. దీనిలో భాగంగా ఎర్రుపాలెం-నంబూరు మధ్య రైల్వేలైన్‌కు అనుమతులూ వచ్చాయి. అదే సమయంలో విజయవాడ నుండి రాజధాని అమరావతికి లైట్ మెట్రోను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. విజయ వాడలో లైట్ మెట్రో (ట్రామ్ తరహా >>2

# ఉగ్రవాదులకు చెంపదెబ్బ 'సిందూర్'



శుక్రవారం విజయవాడలో జరిగిన తిరంగా యాత్రలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి తదితరులు

### 2047కు అత్యంత సంపన్న దేశాల్లో భారత్ అగ్రస్థానం

### విజయవాడ తిరంగాయాత్రలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ప్రభృతులు

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో 2047నాటికి అత్యంత సంపన్నవంతమైన దేశాల్లో భారత్ ప్రథమ,ద్వితీయ స్థానాల్లో ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో శరవేగంగా అభివృద్ధి జరుగుతుంటే ఉగ్రవాద శక్తులు విజృంభిస్తున్నాయన్నారు.ఉగ్రవాదశక్తులను భారత ఏరి పారేస్తుందని, సమూలరీతిలో తుడిచి పెట్టేస్తుందన్నారు. కాశ్మీరులో పాకిస్తాన్ ఉగ్రవాదులు ఈ దేశ స్త్రీల నుదిటి బొట్టును చెరిపేస్తే 'ఆపరేషన్ సింధూర్' పహల్గాం దాడులకుబాధ్యులై 100మందిపైగా ఉగ్రవాదులను మట్టు పెట్టామన్నారు. >>2

17-5pg2exHMNWJQE.qxd:17-5pg2exHMNWJQE.qxd 1/1/02 7:10 AM Page 1





శాస్త్రవేత్తలు రూపొందించిన ఇఓఎస్09 ఉపగ్రహం

# రక్షణ ఉపగ్రహం రెడీ

>> ప్రారంభించనుంది. ఇందుకు మొత్తం 101 నిమిషాల సమయం పడుతుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అయితే ఇఓఎస్09 ఉపగ్రహ ప్రయోగమే ఇందులో కీలకం. శ్రీహరికోట నుంచి ఇది 101వ రాకెట్ ప్రయోగం. భారత్‌కు ఎంతో పేరు తెచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస ఎల్‌వి) సిరీస్‌లో ఇది 63వ ప్రయోగం.నాలుగు దశలతో నిర్మాణం జరిగిన పిఎస్ఎల్‌విలో మొదటి దశను నాలుగు స్ట్రాపాన్లు అంటిపెట్టుకుని ఉంటాయి. ఈ తరహా రాకెట్లను పిఎస్ఎల్‌వి ఎక్స్ ఎల్ అంటారు. ఈ విధంగా రాకెట్‌ను రూపొందించడం ఇది 27వసారి. ప్రయోగ సమయంలో 44.5 మీటర్ల ఎత్తు, 321 టన్నుల బరువుతో పిఎస్ఎల్‌వి-సి61ని రూపొందించారు. ఈ ప్రయోగానికి సంబంధించి శనివారం ఉదయం 7.59 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి శుక్రవారం ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ శ్రీహరి కోటలో శాస్త్రవేత్తలతో సమావేశమయ్యారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నారాయణన్ మళ్లీ శ్రీహరికోటను చేరుకుని రాకెట్ ప్రయోగ సన్నాహాల్లో బిజీ అయ్యారు. **అన్ని వేళల్లోను పనిచేసే అద్భుతం:** ఇఓఎస్09 ఉపగ్రహం అన్ని వేళల్లోను అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ అద్భుతంగా పనిచేస్తుందని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ పేర్కొన్నారు. ఈ ప్రయోగ విజయాన్ని కాంక్షిస్తూ ఆయన తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన వెంట షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ కూడా ఉన్నారు. ఈ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ దేశానికి ఎన్నో సేవలందిస్తుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఐదేళ్ల పాటు అంతరిక్షం నుంచి సేవలు అందించే ఈ ఉపగ్రహంలోని అత్యాధునిక సి బ్యాండ్ సింథటిక్ ఎపర్చర్ రాడార్ (ఎస్ఎఆర్) అమర్చి ఉన్నారు. ఇది భారీ వర్షం, పొగమంచు, ఆకాశంలో మేఘాలు ఉన్నప్పటికీ పనిచేస్తుంది. క్లిష్టమైన వాతావరణ పరిస్థితులు, రాత్రి పగలు కూడా భూ ఉపరితలానికి సంబంధించిన రిజల్యూషన్ ఫొటోలను తీసి భూకేంద్రాలకు సమాచారం అందించే సామర్థ్యం కలిగి ఉంది. ఇంతకుముందు ఉపయోగించిన కొన్ని కెమెరాలకు భిన్నంగా ఇందులో మరింత శక్తివంతమైన కెమెరాలు అమర్చారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత జరుగుతున్న ఈ ఉపగ్రహ ప్రయోగం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇది పాకిస్తాన్‌తో పాటు చైనా సరిహద్దుల్లోని భారతదేశ సున్నిత ప్రదేశాలను పర్యవేక్షించడం, మన దేశంలోని విస్తారమైన తీరప్రాంతాన్ని కాపాడటంలో రక్షణ రంగానికి సేవలు అందిస్తుందని చెప్తున్నారు. రీశాట్ సిరీస్‌లో ఇఓఎస్9కు ఎంతో ప్రాధాన్యత ఉంది. గతంలో రీశాట్ 1ఏ పేరుతో ఒక ఉపగ్రహాన్ని ప్రయో గించి ఉన్నారు. ఇప్పుడు ఇఓఎస్ 09ను రీశాట్ 1బిగా కూడా పేర్కొంటున్నారు. రాడార్ ఇమేజింగ్ ఉపగ్రహాలు నిర్మించడం ఇస్రోకు కొత్త కాదు గాని ఇటువంటి కీలక పరిస్థితుల్లో అతి త్వరగా ఒక ఉపగ్రహ ప్రయోగం చేపట్టడం విశేషం. కేవలం దేశ సరిహద్దుల పరిరక్షణే కాకుండా వ్యవసాయం, అటవీ, భూగర్భ శాస్త్రం, ప్రకృతి వైపరిత్యాలు వంటివాటిని కూడా ముందుగా పసిగట్టడం ఈ రీశాట్ ఉపగ్రహ శక్తి ఉంది. ఇదిలా వుంటే కీలక రాకెట్ ప్రయోగం కావడంతో శ్రీహరి కోటలో మరింత పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. కేవలం ఒక్క మెయిన్ గేటు ద్వారా మాత్రమే అంతరిక్ష కేంద్రానికి ఉద్యోగులను, అధికారులను అనుమతిస్తున్నారు. స్థానిక పోలీసుస్టేషన్ సమీపంలోని గేటు, సందర్శకుల గ్యాలరీకి వెళ్లేగేటు వంటివి మూసేశారు. సిఐఎస్ఎఫ్‌దళాలు, స్థానిక పోలీసులు, తీరప్రాంత రక్షణ దళాలు వంటివి 24 గంటల పాటు నిఘా ఉంచాయి. షార్ అడవుల్లో కూంబింగ్ పూర్తి చేశారు.

## వెయ్యికోట్ల టాస్మాక్ స్కామ్‌లోఆకస్మిక దాడులు

**చెన్నై, మే 16:** తమిళనాడు మద్యం కుంభకోణానికి సంబంధించి శుక్రవారం ఈడీ అధికారులు ఏకకాలంలో వివిధ చోట్ల దాడులు చేసారు. సుమారు 1000 కోట్ల కుంభకోణంగా భావిస్తున్న ఈ స్కాంపై ఈడీ విస్తృత దర్యాప్తుచేస్తోంది. ఈకేసులో మనీలాండరింగ్ జరిగిందన్న అభియోగాలపై ఈడీ రంగంలోకి దిగిన సంగతి తెలిసిందే. సుమారు రూ.1000 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు తెలుస్తోంది. టాస్మాక్ అధికారులు, ఏజెంట్లనే టార్గెట్‌గా ఈ సోదాలు జరిగాయి.తమిళచలన చిత్రనిర్మాత ఆకాశ్‌భాస్కరన్ ఇంట్లోకూడా సోదాలు నిర్వహించారు. తమిళంలో ఇడ్లీ కడాయి, పరాశక్తి చలనచిత్రాలను ఆయన నిర్మిస్తున్నారు.

## ఉగ్రవాదులకు చెంపదెబ్బ'సిందూర్'

>> శుక్రవారం స్థానిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ క్రీడా మైదానం నుంచి బెంచీ సర్కిల్(నాస్తిక కేంద్రం) సీమ వరకు తిరంగ యాత్రను నిర్వహించారు.సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,ఏపీ బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటు పురందేశ్వరి,మంత్రులు నాదెండ్ల మనోహర్,పార్థసారథి, సత్యకుమార్ యాదవ్,పి.నారాయణ,ఇతర రాష్ట్రమంత్రులు,ఎంపీలు, ఎంఎల్‌సీలు,ఎమ్‌ఎల్‌ఏలు, జనసేన ,టీడీపీ, బారతీయ జనతా పార్టీకి చెందిన నాయకులు,నగరవాసులు,పెద్ద ఎత్తున ర్యాలీ పాల్గొన్నారు.జాతీయ సమైక్యత,సమగ్రత చాటేలా విద్యార్థులు,గీతాలాపనలు,నృత్యాలు చేసారు. పహల్గాం లో ఉగ్రదాడులకు ప్రతిగా దేశ ప్రధాని మోదీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం, శత్రుదేశం తోక ముడవడంతో మన సత్తా ప్రపంచానికి చాటి చెప్పడంతో దేశ ప్రజలు చేపట్టిన దేశవ్యాప్త తిరంగ యాత్రకు మద్దతుగా శుక్రవారం తిరంగా యాత్ర ర్యాలీని విజయవాడ నడిబొడ్డున బందర్ రోడ్‌లో నిర్వహించారు. ఈ తిరంగా యాత్రకు ప్రజలు, యువత, మాజీ సైనికులు, విద్యార్థులు చేతుల్లో జాతీయ జండాలను చేపట్టి పెద్ద సంఖ్యలో హాజరుకావడం వారిలోని దేశభక్తికి నిదర్శనంగా నిలుస్తుంది. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి తిరంగా యాత్ర ప్రారంభమైంది. బందర్ రోడ్ లోని పీవీపీ మాల్, వివంతా హోటల్ ల మీదుగా బెంజ్ సర్కిల్ కు చేరుకుంది.

**భారత్‌ను ఏ కుట్ర శక్తులు ఏమీ చేయలేవు: సీఎం చంద్రబాబు:** ఈ సందర్భంగా పురందేశ్వరి అధ్యక్షతన జరిగిన కూడలి సమావేశంలో సీఎం చంద్రబాబు ఉద్వేగ భరిత ప్రసంగం చేసారు.మన పింగళి వెంకయ్య రూపొందించిన మనజాతీయ జెండాను చూడగానే దేశభక్తి ,ఉద్వేగం ఉప్పొం గుతా యన్నారు. ఉగ్రవాదులు ఈ దేశంపై కన్నెత్తి చూడకుండా దీటైన జవాబునిచ్చామన్నారు.దేశ ప్రజలంతా సైనికదళాల పరాక్రమంచూసారు. వారి భూభాగంలోకి వెళ్ళి ఉగ్రతండాలను ధ్వంసం చేసామన్నారు.దేశ రక్షణలో పాతికేళ్ళు నిండని యువకుడు మురళీ నాయక్ అయిదుగురు ఉగ్రవా దులను చంపి మరణించారన్నారు.ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా అంతం చేయాలన్నదే ప్రధాని నరేంద్ర మోడీ ఉక్కు సంకల్పమన్నారు.భారత్‌పై దాడిచేస్తే అదేవారికి చివరి రోజు అవుతుందన్నారు. మీ కుట్రలు, కుతంత్రాలు భారత్‌ను ఎమీ చేయలేవన్నారు.దేశానికి సరైన సమయంలో మోడీ నాయకుడిగా ఉన్నారన్నారు.

**సరిహద్దుల్లో దాడులు చేస్తే,మేము ఇళ్ళలో దూరి కొడతాం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ :** పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని భారత్ చాలా కఠినంగా ఎదుర్కొంటుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. పహల్గాం దాడిపై నటులు స్పందించలేదన్నారు.మురళీ నాయక్ దేశాన్ని ప్రేమించాడు. ప్రాణాలు అర్పించారు.డబ్బు కోసం సెలబ్రిటీస్‌గా మారిన వారి నుంచి దేశభక్తి ఆశించవద్దని సినిమా హీరోలంతా దేశాన్ని నడిపేవారు కాదని అన్నారు. వాళ్లంతా ఎంటర్‌టైన్ చేసేవాళ్లు మాత్రమేనని చెప్పారు. శాంతి వచనాలు ఇక పని చేయవని అన్నారు.పావురాలు ఎగరవేయడం, సహనం.,సహనం అనడం ఇక ఉండదన్నారు. పాకిస్థాన్ వాళ్లు తమ దేశంలోకి వచ్చి కొడితే ... వాళ్ల సరిహద్దు దాటి వారి ఇళ్లల్లోకి వచ్చి తాము కొడతామని పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు.

**పాకిస్థాన్ తోకముడిచింది: బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి :** మన పౌరులపై పాకిస్థాన్ దాడులు చేస్తే.. వారి స్థావరాలను ధ్వంసం చేశాం. సరిహద్దుల్లో వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశప్రజలకు రక్షణ వలయంగా నిలబడుతున్న సైనికులకు, ప్రధాని మోదీకి సంఘీభావంగా ఈ తిరంగా యాత్ర చేపట్టాం. ఈ యాత్రకు అందరూ స్వచ్ఛందంగా వచ్చారు. మన రాష్ట్రానికి చెందిన ముద్దుబిడ్డ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో ధీటైన సమాధానం ఇచ్చారు. ఉగ్రవాదం .. చర్చలు సమాంతరంగా వెళ్లలేవు.. ఉగ్రవాదం .. వాణిజ్యం సమాంతరంగా వెళ్లకూడదని మోదీ స్పష్టంగా చెప్పారు. నీరు, రక్తం కూడా సమాంతరంగా పారలేవనే ధృఢమైన అభిప్రాయాలను ప్రధాని మోదీ సందేశాన్ని పొరుగు దేశానికి ఇచ్చారు. పాకిస్థాన్ నేడు తోకముడిచి మన ప్రభుత్వానికి సింధూ జలాలను వదలాలని లేఖ రాసింది. మన దేశం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో సైనికులకు అండగా ఉంటూ మన ప్రజలంతా సంఘీభావం తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఇదే స్పూర్తితో సైనికులకు, మోదీకి ప్రజలంతా అండగా ఉండాలి అని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు.

## ధనుంజయరెడ్డి, కృష్ణారెడ్డిని అరెస్టు చేసిన సిట్

>> వచ్చాయి. దీనిపై సీఐడీ దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశించింది. విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు (ఐజీ ర్యాంక్) నేతృత్వంలో సిట్‌ను రంగంలోకి దించింది. పార్టీ కార్యాలయానికి చేరిన మద్యం సొమ్ములు చేర్చడంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతీ సిమెంట్స్ శాశ్వత డైరెక్టర్ గోవిందప్ప బాలాజీల పాత్రను సిట్ అధికారులు పసిగట్టారు. వీరిలో బాలాజీ వృత్తి రీత్యా చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ). ఉమ్మడి చిత్తూరు జిల్లా పలమనేరు సమీపంలోని వి.కోట మండలం పీ.కొత్తూరు ఆయన గ్రామం. చిత్తూరు జడ్పీ చైర్మన్ శ్రీనివాసులుకు ఆయన సోదరుడు. సీఏ చదివిన బాలాజీ కొంతకాలం బెంగళూరులో ఉన్నారు. ఆ తర్వాత ఆస్ట్రేలియా వెళ్లి ఉద్యోగం చేశారు. హైదరాబాద్‌కు తిరిగివచ్చి 2009లో అప్పటి ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ విజయసాయిరెడ్డి వద్ద చేరారు. బాలాజీ గోవిందప్ప విజయసాయి ద్వారానే జగన్ కుటుంబానికి చేరువయ్యారు. వైసీపీ ఆవిర్భావంతో విజయసాయి రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడంతో బాలాజీ పూర్తి స్థాయిలో భారతీ సిమెంట్స్‌తో పాటు జగన్, భారతి ఆర్థిక లావాదేవీలను దగ్గరుండి చక్కబెడుతూ, వారికి అత్యంత సన్నిహితునిగా మారారు. అనతికాలంలోనే భారతీ సిమెంట్స్ డైరెక్టర్‌గా ఎదిగారు. వైకాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక లిక్కర్ పాలసీ మొదలు ముడుపుల వసూళ్ల వరకూ ప్రతి అడుగులోనూ బాలాజీ పాత్ర ఉంది. రాజ్ కసిరెడ్డి తెచ్చి ఇచ్చిన కోట్లాది రూపాయల మద్యం ముడుపులను ఊరు పేరు లేని షెల్ కంపెనీల్లోకి మళ్లించడంలో మాస్టర్ మైండ్ గోవిందప్పదేనని సిట్ ఆధారాలు సేకరించింది. ఈ క్రమంలో రెండవ రోజు సిట్ విచారణకు వచ్చిన నిందితులు కృష్ణమోహన్ రెడ్డి , ధనుంజయ్ రెడ్డిలకు విచారణ ముగిసినన తరువాత ఊహించని రీతిలో షాకిచ్చింది.,వారిని అరెస్ట్ చేసి.రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపింది.

# పొగాకు రైతుకు నష్టం రానివ్వం

>> కొనుగోళ్లు జరిగేలా పొగాకు బోర్డు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి చెప్పారు. గ్లోబల్ డిమాండ్, సప్లయ్‌కు అనుగుణంగా ధర నిర్ణయించి రైతులకు లాభాలు వచ్చేలా చేయాలన్నారు. గిట్టుబాటు ధర ఇవ్వకుండా ఇబ్బంది పెడితే రైతులు పూర్తిగా పొగాకు పండించడం మానేస్తారని, అప్పుడు కంపెనీలన్నీ మూతపడే పరిస్థితి తలెత్తుందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. **కొనుగోళ్ల ఆలస్యంపై కంపెనీల వివరణ :** పొగాకు బోర్డు కేవలం పొగాకు ఉత్పత్తి, ప్రాసెసింగ్, ఎగుమతులను నియంత్రిస్తుంది. వైట్ బర్లే (వినుకొండ బర్లే)ను 90 శాతం కంపెనీలు కొనుగోలు చేశాయి. మిగిలిన బర్లే రకాన్ని రైతులు కంపెనీలతో ఏ విధమైన ఒప్పందం లేకుండా సాగు చేస్తున్నారు. మిర్చి, మొక్కజొన్న, పత్తిలో తెగుళ్ల ఎక్కవ అవ్వడం, బర్లే పొగాకు మొక్కలు స్థానిక నర్సరీల్లో అందుబాటులో ఉండటంతో రైతులు ఈ రకం సాగుకు మొగ్గు చూపిస్తున్నారు. బాపట్ల, ప్రకాశం, నంద్యాల, గుంటూరు జిల్లాల్లో ప్రధానంగా ఈ రకాన్ని ఎక్కువ సాగు చేస్తున్నారు. దిగువ ఆకులు 15 మిలియన్ కిలోలు ఇప్పటికే కంపెనీలు, స్థానిక వ్యాపారులు కొనుగోలు చేశారు. మిగిలిన పంటను కొనేందుకు ఎగుమతి ఆర్డర్ల కోసం ఎదురు చూస్తున్నామని, అలాగే గోదాముల కొరత, నిధుల సమస్య ఉందని, కూలీల సమస్య వల్ల గ్రేడింగ్, ప్రాసెసింగ్ ఆలస్యంగా సాగుతోందని కంపెనీలు చెబుతున్నాయి. **కోకో పంట గిట్టుబాటు ధరపైనా సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు** కోకో గింజలను కిలోకు రూ.500 ధరకు తగ్గకుండా కొనుగోలు చేయాలని మాండలీజ్ సంస్థకు సూచించారు. కోకో గింజల కొనుగోలులో రైతులను ఏ కంపెనీ దోపిడి చేయడాన్ని సహించేది లేదన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా మిరప పంటను విక్రయించిన రైతుల జాబితాను సిద్ధం చేయాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. తక్కువ ధరకు అమ్మడం ద్వారా రైతులు ఎంతమేర నష్టపోయారనే దానిపై అధ్యయనం చేయాలని చెప్పారు. ఈ జాబితాలో దళారులను పూర్తిగా తొలగించి, నిజమైన రైతులను మాత్రమే చేర్చాలని స్పష్టం చేశారు. మరోవైపు ఇప్పటివరకు ఈ రబీలో 1,41,144 మంది రైతుల నుంచి 17.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, వీరికి రూ. 3,258 కోట్లు జమ చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 202324 రబీ కాలానికి కేవలం 10.97 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 49,866 మంది రైతుల నుంచి కొనుగోలు చేసి రూ.1,103 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. అలాగే, ఈ ఖరీఫ్‌లో 5,65,369 మంది రైతుల నుంచి 35.95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, వీరికి రూ. 8,278 కోట్లు జమ చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 2023-24 ఖరీఫ్ కాలానికి కేవలం 29.97 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 4,97,907 మంది రైతుల నుంచి కొనుగోలు చేసి రూ.6,549 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు.

## పార్లమెంట్‌ప్రత్యేక సమావేశాలకు కేంద్రం 'నో'

**న్యూఢిల్లీ, మే 16:** జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడి.. ఆ దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ సర్జికల్ స్ట్రైక్స్ ఫలితంగా రెండు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తదితర అంశాలపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు కేంద్రం తన విముఖతను వ్యక్తంచేస్తోంది. దాంతో ఈ ఏడాది జూలైలో జరిగే వర్షాకాల సమావేశాల్లోనే ఇప్పటి పరిస్థితులపై ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రశ్నలకు కేంద్రం సమాధానం చెప్పనుందనే విషయం స్పష్టమవుతోంది. కాగా ఐక్యత, సంఘీభావం అవసరమైన ఈ తరుణంలో వీలైనంత త్వరగా ఉభయసభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం ముఖ్యమని విపక్షం భావిస్తోందని పేర్కొంటూ ఇటీవల రాహుల్‌గాంధీ కేంద్రానికి లేఖ రాశారు. పలువురు విపక్ష ఎంపీలు సైతం ఇదే డిమాండ్ వినిపించారు. విపక్షాల డిమాండ్‌లను అధికారపక్షం తోసిపుచ్చింది. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని, తాత్కాలికంగానే నిలిచిందని, ఈ సమయంలో అనవసర చర్చలకు తావివ్వొద్దని పేర్కొంది. ఆపరేషన్ సింధూర్ ముగిసిన తర్వాత పార్లమెంట్ ప్రత్యేక సమావేశం డిమాండ్‌ను లేవనెత్తాలని సూచించింది. ఈ క్రమంలో కేంద్రం పార్లమెంట్ స్పెషల్ సెషన్ నిర్వహణకు నో చెప్పింది.

## ఉద్యోగుల బదలీలకు గ్రీన్ సిగ్నల్

>> స్టేషన్‌లో అన్ని కేడర్లలో పనిచేసిన కాలాన్ని పరిగణిస్తారని ఉత్తర్వుల్లో తెలిపింది. అంటే ఉద్యోగి పనిచేసిన నగరం, పట్టణం, గ్రామంగా పరిగణిస్తారు కానీ కార్యాలయం, సంస్థను పరిగణనలోకి తీసుకోరని స్పష్టం చేసింది. బదిలీల్లో దృష్టి సమస్యలున్నవారికి ప్రాధాన్యం ఇస్తారు. మానసిక వైకల్యంగల పిల్లలున్న ఉద్యోగులు సంబంధిత వైద్య సదుపాయాలున్న స్టేషన్‌కు బదిలీ అడిగితే ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకుపైగా పనిచేసిన వారికి, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుంది. ఉద్యోగి, భాగస్వామి, వారిపై ఆధారపడిన పిల్లల్లో ఎవరికైనా క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరో సర్జరీ, కిడ్నీ మార్పిడి వంటి దీర్ఘకాలిక వ్యాధులుంటే ఆ వైద్య సదుపాయాలున్న చోటుకు బదిలీకి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. కారుణ్య నియామకం కింద నియమితులైన వితంతు మహిళా ఉద్యోగులకు ప్రాధాన్యముంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో తెలిపింది.

**గడువులోపు రిపోర్ట్ చేయకపోతే!** పదోన్నతి ఉంటే తప్పనిసరిగా ప్రస్తుత స్థానం నుంచి బదిలీ అవుతారని ప్రభుత్వం తెలిపింది. ఒకవేళ ఇతర ప్రాంతాల్లో పదోన్నతి పోస్టు లేకపోతే మాత్రమే ప్రస్తుత స్థానంలో కొనసాగుతారని వెల్లడించింది. దంపతులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైతే వారిని ఒకేచోట లేదా దగ్గరగా ఉండేచోట్ల నియమించేలా చూడాలని ప్రభుత్వం స్పష్టంచేసింది. నోటిఫైడ్ ఏజెన్సీ ప్రాంతాల్లో బదిలీల తర్వాతే నాన్‌గిదీతి ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫర్లు ఉంటాయి. నాన్ ఐటీడీఏ ప్రాంతం నుంచి ఐటీడీఏ ప్రాంతంలో పోస్టింగ్ పొందిన ఉద్యోగులు గడువులోపు రిపోర్ట్ చేయకుంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నట్లు తేల్చి చెప్పింది. జిల్లా, జోనల్, మల్టీజోనల్ కేడర్లలోని ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించి ఉమ్మడి జిల్లాలు, జోన్‌లు, మల్టీ జోన్‌లను మాత్రమే యూనిట్‌గా పరిగణిస్తారు. బదిలీ ప్రక్రియకు ఆయా విభాగాధిపతులే పూర్తి బాధ్యులు. పారదర్శకంగా, నిర్దేశిత కాలపరిమితిలోగా వివాదాలకు తావు లేకుండా చేయాల్సిన బాధ్యత వారిదేనని స్పష్టం చేసింది. మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే తీవ్రంగా పరిగణించనున్నట్లు తేల్చి చెప్పింది.

## పర్యాటకంలో స్టార్‌హోటళ్లు

>> ఈ సంస్థ సవరవల్లి ప్రాంతంలో సన్‌రే రిసార్టుకు అనుబంధంగా ఏర్పాటు చేయనున్న త్రీ స్టార్ హోటల్ ప్రాజెక్టుకు ఆ ప్రాంతంలో అందుబాటులో వున్న 3.6 ఎకరాల ప్రభుత్వ భూమి అందజేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటు ద్వారా ప్రభుత్వానికి ఆదాయం ఇవ్వడంతోపాటు తక్కువ ఖర్చుతో పర్యాటకుల వసతుల కల్పనకు బహుళ విధాలుగా ఉపయోగపడేలా వుండాలని చెప్పారు. జిల్లా సరిహద్దున భీమిలి మండలం అన్నవరం సముద్రతీరంలో ఏర్పాటవుతున్న మే ఫెయిర్ హోటల్ నిర్మాణ స్థలాన్ని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ పరిశీలించారు. రూ.40 కోట్ల వ్యయంతో ఏర్పాటవుతున్న యీ ఫైవ్ స్టార్ హోటల్‌కు భూముల కేటాయింపులపై భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్ తో మాట్లాడారు. హోటల్‌కు రహదారి నిర్మాణంపై కూడా ఆరా తీశారు. అన్నవరం వద్ద ఓబెరాయ్ గ్రూపు ఆధ్వర్యంలో నిర్మాణంలో వున్న ఫైవ్ స్టార్ హోటల్‌ను పర్యాటక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పరిశీలించారు. నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలపై ఆ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా మినహా ఎలాంటి సమస్యలు లేవని నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. రోజుకు 9 గంటలు మాత్రమే త్రీ ఫేజ్ సరఫరా వస్తోందని అందువల్ల సమస్యగా వుందన్నారు. దీనిపై చర్యలు తీసుకుంటామన్నారు.విజయనగరం పట్టణంలో రోడ్లు భవనాల శాఖ స్థలంలో స్టార్ హోటల్ నిర్మించడం ద్వారా పర్యాటకుల వసతుల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌కు ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి అజయ్ జైన్ సూచించారు. ఈ స్థలంలో హోటల్ నిర్మాణం ద్వారా అతిథిగృహం నిర్మాణంతోపాటు హోటల్ కూడా ఏర్పాటు చేయవచ్చని తద్వారా రోడ్లు భవనాల శాఖకు కూడా ఆదాయం సమకూరుతుందన్నారు. జిల్లాలో గృహనిర్మాణ ప్రగతిపై కూడా ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వున్న అజయ్‌జైన్ కలెక్టర్‌తో ఆరా తీశారు. గృహ నిర్మాణానికి అదనపు సహాయం ప్రకటించినందున గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు. ఇళ్ల నిర్మాణానికి ఇదే సరైన సమయమని చెప్పారు. గృహనిర్మాణ సంస్థ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ మురళి గృహనిర్మాణ ప్రగతిపై వివరించారు.ఈ పర్యటనలో పర్యాటక శాఖ ప్రాంతీయ డైరక్టర్ జి.వి.బి. జగదీష్, జిల్లా పర్యాటక అధికారి కుమారస్వామి, ఆర్.డి.ఓ. కీర్తి, భీమిలి ఆర్.డి.ఓ. సంగీత్ మాధుర్, తహశీల్దార్‌సురేష్, విశాఖ జిల్లా పర్యాటక అధికారి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## లైట్ మెట్రో ప్రాజెక్ట్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

>> రవాణా)ను రెండు దశల్లో ఏర్పాటు చేయనున్నారు. మొదటి దశలో రెండు భాగాలుగా నిర్మించనున్నారు. మొదటి భాగం (1ఎ)లో విజయవాడ నుండి గన్నవరం, రెండో భాగం(1బి)లో విజయవాడ నుండి పెనమలూరు వరకూ 38.40 కిలోమీటర్లు నిర్మించనున్నారు. రెండో దశలో విజయవాడ నుండి అమరావతిలోని నీరుకొండ రిజర్వాయర్ వరకూ 27.75 కిలోమీటర్లు ఎల్ఆర్‌టి (లైట్ మెట్రో ట్రాన్సిట్) ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతానికి మొదటి దశకు మాత్రమే డిపిఆర్ సిద్ధం చేశారు. ఈ మేరకు రుణ సమీకరణకూ మెట్రో చర్చలు జరుపుతోంది. విజయవాడ నుండి గన్నవరం వరకూ ఏర్పాటు చేయనున్న రైల్వేలైన్‌లో 23 కిలోమీటర్లు ఎలివేటెడ్ కారిడార్, 2.9 కిలోమీటర్లు అండర్‌గ్రౌండ్ కారిడార్ మొత్తం 25.9 కిలోమీటర్లు, రెండోదశలో పెనులూరు లైన్లో 12.5 కిలోమీటర్లు పూర్తిగా ఎలివేటెడ్ కారిడార్‌గా నిర్మించనున్నారు. మొత్తం రెండు రూట్లలో 33 స్టేషన్లు ఉండనున్నాయి. కేంద్రం నుండి అనుమతులు వస్తాయని మెట్రో కార్పొరేషన్ అధికారులు తెలిపారు. విశాఖలో మెట్రోకు రూ.14,309 కోట్లు కేటాయించారు. విశాఖపట్నంలోనూ నాలుగు కారిడార్లలో మెట్రో ఏర్పాటు చేయనున్నారు. దీనిలో ప్రభుత్వ వాటా 40 శాతం, ప్రైవేటు డెవలపర్ వాటా 60 శాతం ఉండేలా ప్రణాళిక సిద్ధం చేశారు. దీనికి రూ.11,498 కోట్లు అంచనాలేసి ప్రభుత్వానికి పంపగా ఆమోదం లభించింది. డిపిఆర్ తయారీకి అవసరమైన కన్సల్టెంట్ల నియామక బిడ్ల సమర్పణ గడువు 14వ తేదిన ముగిసింది. ఈ క్రమంలో తాజాగా ప్రభుత్వం ఈ నెల 21వ తేదీ వరకూ అర్హత ఉన్న కన్సల్టెంట్లు బిడ్లను సమర్పించేందుకు గడువును పొడిగించింది.



హైదరాబాద్‌లోని ఎఐజి ఆసుపత్రిని సందర్శించి పిల్లలను పరామర్శిస్తున్న ప్రపంచ సుందరీమణులు

# పిల్లల మర్రి చెంత వరల్డ్'మిస్'లు

>> పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్, ఎస్.పిలతో ఫోటోలు దిగారు. అనంతరం పిల్లలమర్రి మహా వృక్షం సందర్శించారు. దాదాపు మూడున్నర ఎకరాల్లో విస్తరించి ఎన్నో మానులు కానీ మొదటి మాను ఎక్కడో ఇప్పటికీ తెలుసుకోలేక పోయిన 700 సంవత్సరాల వయస్సు కలిగిన మహా మర్రివృక్ష ప్రకృతి అందాలను చూసి సుందరీమణులు తన్మయంతో మైమరచి పోయారు. అడుగడుగున తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు బోనాలు, లంబాడ నృత్యం, రంగు రంగుల రంగవల్లి, భారతీయ సాంస్కృతిక ప్రదర్శ నలు తిలకించిన సుందరీమణులు తన్మయంతో పులకించిపోయారు. తెలంగాణ బతుకమ్మ పాటలకు అందాల బొమ్మలు ఆడి పాడి ఆనందించారు. పిల్లల మర్రి చెట్టు చరిత్రను జిల్లా అటవీ శాఖ అధికారి సుందరీమణులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పర్యాటక సాంస్క ృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ సుందరీమణుల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర పర్యాటక సాంస్క ృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు నిచ్చారు. ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల నుండి విచ్చేసిన పోటీదారులకు స్వాగతం పలికారు. శతాబ్దాలుగా, లెక్కలేనన్ని మంది సాధువులు, ఆధ్యాత్మిక నాయకులు ఈ వృక్షశాస్త్ర అద్భుతాన్ని సందర్శించారు. మీరందరూ మీమీ దేశాలను గెలుపొందాలనే ఆశలు, కలలను నిజం చేస్తూ, మీ సంబంధిత దేశాలను గర్వపడేలా చేసే ఆదర్శనీయమైన లక్ష్యంతో తెలంగాణలో ఉన్నారు. మీ రాక మమ్మల్ని చాలా సంతోష పరిచింది ఈ పట్టణ ప్రాంతానికి ప్రపంచవ్యాప్త ప్రాముఖ్యతను తెచ్చిపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున విచ్చేసిన సుందరీమణులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల మర్రి అనేది కేవలం పాలమూరు జిల్లాకు మాత్రమే కాకుండా తెలంగాణ రాష్ట్రం, భారత దేశానికి గర్వకారణమని అన్నారు. ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు విచ్చేసిన ఆసియా ఖండం సుందరీమణులు పాలమూరు జిల్లాలోని పిల్లల మర్రి విశిష్టతలను వీక్షించేందుకు విచ్చేసినందుకు గర్వకారణంగా ఉందని అన్నారు. ప్రపంచ సుందరీమణులు ఎన్నో తీపి జ్ఞాపకాలతో తిరిగి వెళతారని పేర్కొన్నారు. పిల్లల మర్రి మహావృక్షం 700 సంవత్సరాల క్రితం జన్మించిందని, మరో 700 సంవత్సరాలు జీవించి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, షాద్ నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, గద్వాల శాసన సభ్యులు కృష్ణ మోహన్ రెడ్డి, నారాయణపేట శాసన సభ్యులు పర్ణిక రెడ్డి, కల్వ కుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ డి. జానకి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శివేంద్ర ప్రతాప్, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పట్టాల కేసులో వల్లభనేనికి 29 వరకు రిమాండ్

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ పట్టాల కేసులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని హనుమాన్ జంక్షన్ పోలీసులు నూజివీడు కోర్టులో హాజరుపరచగా విచారించిన ధర్మాసనం ఈ నెల 29 వరకు రిమాండ్ విధించింది. పీటీ వారెంట్‌కు అనుమతించిన కోర్టు వంశీతోపాటు అతని అనుచరుడు మోహన రంగారావుకు 14 రోజుల రిమాండ్ విధించింది. వంశీకి అనారోగ్య సమస్యలు ఉన్నాయని ఆ కారణాలను బెయిల్ ఇచ్చేందుకు పరిగణనలోకి తీసుకోవాలని వంశీ తరఫు న్యాయవాది విన్నవించగా సంతృప్తి చెందని న్యాయమూర్తి రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చారు. వంశీకి వైద్య పరీక్షల అనంతరం విజయవాడ జిల్లా జైలుకు హనుమాన్ జంక్షన్ పోలీసులు తరలించనున్నారు.బెయిల్ వస్తుందన్న ఉద్దేశంతో కోర్టు వంశీ అనుచరులు, కుటుంబ సభ్యులు దగ్గరకు వచ్చారు.2019లో గన్నవరం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వల్లభనేని వంశీ బాపులపాడు మండలంలో ఓటర్లను ప్రభావితం చేయడానికి నకిలీ పట్టాలు ఇచ్చారనే అభియోగంతో ఆయనపై బాపులపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ నిమిత్తం వంశీని కస్టడీ కోరుతూ బాపులపాడు పోలీసులు నూజివీడు కోర్టులో పీటీ వారెంట్ దాఖలు చేయగా ఈ నెల 19లోగా నూజివీడు సెకండ్ అడిషనల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచాలని గురువారంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో వంశీ కోర్టుకు హాజరుకాగా నూజివీడు రెండో అదనపు జ్యుడీషయల్ ఫస్ట్ క్లాస్ మెజిస్టేట్ శ్రావణి కేసు విచారణ చేపట్టి ఈనెల 29 వరకు రిమాండ్ విధించారు.ఇప్పటికే తెలుగుదేశం కార్యాలయంపై దాడి కేసులో వంశీ రిమాండ్‌లో ఉన్నాడు. గన్నవరం నియోజకవర్గంలో అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారంటూ వంశీపై మరో కేసు నమోదు చేశారు.

## 'హారిత ఎనర్జీ'కి ప్రాధాన్యం

>> గావించిన అనంతరం మంత్రి స్వయంగా జెసిబి నడిపి ప్లాంట్ స్తంభాలకు గుంతలు తీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ రాష్ట్ర అభివృద్ధి పట్ల రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు. అనంతరం రెన్యూ సంస్థ చైర్మన్, సిఇఒ సుమంత్‌సిన్హా మాట్లాడుతూ తొలి విడతగా 800 ఎకరాల్లో 587 మెగావాట్ల సౌరశక్తి, 250 మెగావాట్ల పవన శక్తి సామర్థ్యంతో ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా 415 మెగావాట్ల సామర్థ్యం కలిగిన బ్యాటరీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్తులో ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్ శివప్రసాద్, రెవెన్యూ సర్వీసెస్ బిజినెస్ అండ్ విండ్ ప్రాజెక్ట్ గ్రూప్ ప్రెసిడెంట్ బలరాంమెహతాతో పాటు జిల్లా వ్యాప్తంగా ఆయా శాఖల అధికారులు, ఎన్‌డిఏ కూటమి నాయకులు, పెద్దఎత్తున రైతులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు

>>పట్టణంలోని రహదారులు చిత్తడిగా మారాయి. విజయనగరం, గుంటూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలకు అవకాశముందని పేర్కొంది. ఆగ్నేయ అరేబియా సముద్రం, మాల్దీవులు, కొమొరిన్, దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ దీవుల్లోని మరికొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. తమిళనాడు తీరాన్ని ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం తెలిపింది. శుక్రవారం అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, చిత్తూరు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి. గురువారం సాయంత్రం 7 గంటల వరకు ఏలూరు జిల్లా నిడమర్రు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో 54 మిల్లీమీటర్లు, కాకినాడ జిల్లా కాజులూరులో 42 మి.మీ. వర్షపాతం నమోదైందని తెలిపింది. మరోవైపు బాపట్ల జిల్లా ఇంకొల్లులో 42.6 డిగ్రీలు, వినుకొండ (పల్నాడు), దగదర్తి (నెల్లూరు)లో 42.5, ముచ్చినపల్లి (ఎన్టీఆర్)లో 41.9 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వివరించింది.

## వారం - వర్జ్యం

తేది : 17-05-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
పంచమి పూర్తి
పూర్వాషాఢ సా.5.40
వర్జ్యం రా.2.03-3.44
దు.శె.5.37-7.17
శుభసమయం :ఉ.7.30-8.30, సా.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృషభం :**కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**మిథునం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం:** ఇంటర్వ్యూలు, పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**సింహం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.వీటిని సద్వినియోగం చేసుకుంటారు.

**కన్య :**అంచనాలు తప్పుతాయి. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ధనవ్యయం.

**తుల :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త, కొంత ఊరట చెందుతారు. శ్రమాధికం, దైవదర్శనాలు.

**వృశ్చికం:** భూవివాదాలలో తొందరపాటు వద్దు. కుటుంబ బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**ధనుస్సు:**పనులలో తొందరపాటు వద్దు. జీవితభాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుకుంటారు.

**మకరం:** నూతన ఉద్యోగయోగం పొందుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**కుంభం:**దూర ప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. గృహ యోగం. పనులలో విజయం సాధిస్తారు.

**మీనం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఆంధ్రప్రదేశ్ పైనే ప్రధాని మోడీ దృష్టి



కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నతో అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపి బికె.పార్థసారథి

- రాష్ట్రంలో రైల్వే పనులు శరవేగంగా జరుగుతున్నాయి
- రైల్వే సహాయ మంత్రి సోమన్న

**అనంతపురం, మే 16 ప్రభాతవార్తబ్యూరో** ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయని రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న తెలి పారు. అనంతపురం లోని రైల్వే స్టేషన్‌లో ఉన్న విఐపి లాంజ్‌లో శుక్రవారం ఆయన ఎంపీ అంబికా లక్ష్మి నారాయణతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రధానమంత్రి మోడీ ఆంధ్రప్రదేశ్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించారని.. మిగిలిన రాష్ట్రాల కంటే ఏపీ గురించి ఎక్కువగా ఆయన ఆలోచిస్తున్నారని అన్నారు. అనంతపురం రైల్వేస్టేషన్‌లో 30 కోట్లతో మొదటి దశలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. 2వ దశలో 22 కోట్లతో లిఫ్టులు, ఎసే ్కటర్లు, ఏసీ రూమ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మరోవైపు బెంగళూరు నుంచి పుట్ట పర్తి వరకు ఉన్న రైలును అనంతపురం నుంచి ప్రారంభిస్తున్నట్లు మంత్రి సోమన్న వెల్లడించారు. అనం తపురం ఎంపీ అంబికా లక్ష్మి నా రా య ణ మా ట్లా డుతూ.. అనంత పురం, ధర్మ వరం, గుత్తి, హిందూపురం రైల్వే స్టేషన్లను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అనంతపురం రైల్వే స్టేషన్‌లో మొట్ట మొదటిసారిగా ఎసే ్కటర్లు ప్రారంభిస్తున్నట్లు తెలి పారు. జిల్లాకు ఇంకా కొన్ని రైళ్ల మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పండ్లతోటలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఇక్కడ కిసాన్ రైలు ఏర్పాటు చేస్తే.. రైతులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. దీనిపై త్వరలోనే రైల్వేశాఖ ఒక ప్రకటన చేస్తుందని ఎంపీ తెలిపారు. ఇది ఇలా ఉండగా కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్న అనంతపురం రైల్వేస్టేషన్‌లో ఆధునీకరణ పనులను రైల్వే అధికారులతోనూ, ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఆధునీకరణ పనులను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు అంబిక లక్ష్మినారాయణ, బీకే పార్థసారథి, బిజెపి జిల్లా నేత సందిరెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం కేసులో రెండో రోజు సిట్ కస్టడీకి శ్రీధర్ రెడ్డి!

**విజయవాడ మే 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసుల సజ్జల శ్రీధర్ రెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం రెండవ రోజు కస్టడీకి తీసుకుంది. శ్రీధర్ రెడ్డిని ఉదయం విజయవాడ జిల్లా జూలు నుంచి గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం సిట్ కార్యాలయానికి ఆయన్ను అధికారులు తరలించారు. సిట్ కార్యాలయంలో విచారణ ప్రారంభమైంది నిన్న ఏడు గంటల పాటు శ్రీధర్ రెడ్డిని సిట్ అదికారులు విచారించారు. కీలక ప్రశ్నలు సంధించి సమాధానలు రాబట్టే ప్రయత్నం చేశారు. లిక్కర్ కేసులో ఇప్పటికే ముగ్గురిని సిట్ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. మద్యం స్కాంలో కీలకంగా పనిచేసిన శ్రీధర్ రెడ్డి ద్వారా మరింత సమాచారం రాబట్టాలని భావించిన సిట్ అధికారులు ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసి కస్టడీ అనుమతి పొందారు. కేసులో కీలక నిందితుడిగా ఉన్న శ్రీధర్ రెడ్డిని న్యాయస్థానం మూడు రోజులు పోలీస్ కస్టడీకి ఇచ్చింది. మే 15,16,17 తేదీల్లో సిట్ అదికారులు సజ్జలను కస్టడీలోకి తీసుకున్నారు. మరోవైపు ధనుంజయ్‌రెడ్డి కృష్ణమోహన్ రెడ్డిలు కూడా సిట్ విచారణకు హాజరయ్యారు.

# తిరుమల సమాచారం

## బంగారుదేవుడికి కఠి, వరదహస్తాలు విరాళం

- రూ.5కోట్ల విలువైన బంగారు ఆభరణాలు తయారీ
- పారిశ్రామికవేత్త సంజీవ్‌గోయింక అందజేత



**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత సంపన్న వంతమైన దేవుడుగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిచెందాడు. రోజువారీగా భక్తులు తమతమ స్థాయిలో దాతలై విరాళాలం దిస్తున్నారు. శుక్రవారం ఉదయం పారిశ్రామికవేతత ,ఆర్‌పిజి గ్రూప్ ఛైర్మన్ సంజీవ్‌గోయింక భక్తిశ్రద్ధలతో శ్రీవేంకటేశ్వరస్వామికి 5,267కిలోల బంగారంతో వజ్రాలు, రత్నాలతో పొదిగిన కఠి,వరద హస్తాలను 3,63కోట్లరూపాయలు విలువైన ఆభరణాలు తయారుచేయించి స్వామివారికి సమర్పించారు. ఉదయం తిరుమల ఆలయంలోపల రంగనాయకుల మండపంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి దాత గోయింక ఆభరణాలను అందజేశారు. స్వామివారికి ఈ ఆభరణాలను అలంకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజస్వామి,ఆలయ పేష్కార్ రామకృష్ణ పాల్గొన్నారు. ఆభరణాలు విరాళాలు స్వీకరించిన అనంతరందాతకు టిటిడి అర్చకులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు,శేషవస్త్రాలను అందజేశారు. తిరుమల శ్రీవారి దర్శనం కలగడం, స్వయంగా ఆయనకు సేవచేయడం అనేది నా జీవితంలో ఎంతో గొప్పసందర్భం అని దాత గోయింక తెలిపారు.

# టిటిడి ఆలయాల్లో 'లడ్డూ'లు విక్రయించండి!

## - అట్టహాసంగా ప్రారంభం.. అమలులో విఫలం

**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులు తిరుమలలో రోజుకు సరాసరి 3.50లక్షల లడ్డూలు అందుకుంటున్నారు. ఈ లడ్డూల నాణ్యత,రుచి పెరగడంతో భక్తులు తమ వెంట కనీసంఐదునుండి పదివరకు లడ్డూలు తీసుకెళ్ళేందుకు సుముఖత చూపుతున్నారు. రోజువారీగా సుమారు 70వేలమంది వరకు భక్తులు వేంకటేశ్వరుని దర్శనం చేసుకుంటున్నారు. వీరందరికీ అన్ని రకాల దర్శనాలకు ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఆ తరువాత శ్రీవారి దర్శనం చేసుకుని వెలుపలకు వచ్చిన భక్తులు అదనపు లడ్డూలకోసం సమీపంలోనే ఉన్న లడ్డూ వితరణశాలకు వెళుతున్నారు. ఇక్కడ సాధారణరోజుల్లో భక్తులు అడిగినన్ని లడ్డూలు విక్రయిస్తారు. రద్దీ పెరిగితే భక్తులకు ఒక్కొక్కరికి 4లడ్డూలు మాత్రమే విక్రయించడం జరుగుతుంది. ఇక తిరుమలలోనేగాక తిరుపతి పరిసరాల్లోని టిటిడి ఆలయాల్లో కూడా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అన్ని ఆలయాల్లో లడ్డూలు విక్రయాలు చేపట్టింది. రోజుకు 3వేలనుండి 5వేల లడ్డూలు సరఫరాచేసేది. ఈ లడ్డూలను భక్తులు అందుకుని సంతోషం వ్యక్తం చేశారు. గత ఏడాది సెప్టెంబర్‌లో టిటిడి ఆలయాల్లోనూ తిరుమల లడ్డూల విక్రయాలు ప్రారంభించారు. అయితే ఈ విధానం ఆరంభంలో ఆర్భాటంగా



అమలుచేసినా పూర్తిస్థాయిలో విఫలమైంది. ఈ నూతన విధానంలో ఆయా ప్రాంతాల్లో భక్తుల నుండి అనూహ్యస్పందన కూడా వచ్చింది. తిరుపతి పరిసరాల్లోని టిటిడి ఆలయాల్లోనేగాక దేశవ్యాప్తంగా ఉన్న అనేక చోట్ల లడ్డూప్రసాదాలు విక్రయాలు జరిగాయి. శ్రీవారి భక్తుల కోరిక మేరకు తిరుమల లడ్డూప్రసాదాన్ని టిటిడి స్థానిక ఆలయాలు, సమాచార కేంద్రాల్లో కూడా అందుబాటులో ఉంచి విక్రయిస్తామని గత ఏడాది టిటిడి అధికారులు ప్రకటించారు. ఇలా భక్తుల రద్దీ ఉండే టిటిడి స్థానిక ఆలయాలు తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయం, తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయం, గోవిందరాజస్వామి ఆలయం, కపిలతీర్థంలోని ఆలయం, శ్రీనివాసమంగాపురంలోని కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయం, అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం, దేవుని కడప ఇలా అన్ని ఆలయాల్లో లడ్డూలు కొద్దిరోజులు అందుబాటులో ఉంచారు.ఆ తరువాత భక్తులు లడ్డూలు అడిగినా సరఫరా లేదు. అందేగాక దేశవ్యాప్తంగా ఉన్న హైదరాబాద్ హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్, అమరావతి, విజయవాడ, రాజమండ్రి, పిఠాపురం, విశాఖపట్నం, రంపచోడవరం,చెన్నైలోని శ్రీవారి ఆలయాలలో, బెంగుళూరు,వేలూరులోని సమాచార కేంద్రాల్లో లడ్డూల విక్రయాలు జరుగుతున్నాయి. భక్తులు లడ్డూలకోసం ఇబ్బందులు పడకుండా ఈ ప్రత్యామ్నాయం చూపినా టిటిడి ఆలయాల్లో నిరంతరాయంగా లడ్డూలు విక్రయాలు చేయాలని పలువురు శ్రీవారి భక్తులు కోరుతున్నారు. టిటిడి వార్షిక బడ్జెట్ రూ.5,258.68కోట్ల రూపాయలుగా కాగా ఇందులో లడ్డూప్రసాదాల విక్రయాల ద్వారా 600కోట్ల రూపాయలు ఆదాయం అంచనా వేశారు.

# 10 జిల్లాల డిసిహెచ్‌ఎస్‌ల పనితీరు ఆధారంగా మార్పులు

## - ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**సచివాలయం,మే 16,ప్రభాతవార్త :** పనితీరు సరిగాలేనందున 10జిల్లాలకు కొత్త డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ నియమితులయ్యారని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.ఆయా జిల్లాల్లో సెకండరీ ఆస్పత్రుల పనితీరు ఆశించిన స్థాయిలో లేనందున ఈ మార్పులు జరిగాయి.కొత్త డిసిహెచ్‌ఎస్‌ల నియామకం జరిగిన జిల్లాలు అల్లూరి సీ తా రా మ రా జు , కో న సీ మ , వ శ్చి మ గోదావరి, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, తిరుపతి, నంధ్యాల, శ్రీసత్యసాయి మరియు అన ్నమయ్య,ఆయా జిల్లాల్లోని సెకండరీ ఆస్పత్రులు ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా పర్యవేక్షణ,నాయకత్వాన్ని అందించడం ప్రధాన బాధ్యత,దీనితో పాటు సంస్థాగత ప్రసవాలు పెంపు,సిజేరియన్ ఆపరేషన్స్ తగ్గింపు,రోగ నిర్ధారణ పరికరాల పూర్తి వినియోగం,లక్ష్యాల మేరకు శస్త్ర చికిత్సలు చేయడం,ఆరోగ్య సేవలన్నింటిని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద నమోదయ్యేలా చూడటం కూడా వారి భాధ్యత,మంగళవారం (మే 13)న ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జిల్లాల వారీగా ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరును సమగ్రంగా సమీక్షించారు. కొన్ని జిల్లాల పనితీరుపై ఆందోళన వ్యక ్తంచేశారు. ఈ నేపథ్యంలో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ డాక్టర్ సిరి 10 జిల్లాల డిసిహెచ్‌ఎస్‌లు మార్చారు. ఆయా జిల్లాల్లో సెకండరీ ఆస ్పత్రుల పనితీరుపై తరచుగా సూచనలు, హెచ్చరికలు చేసినా మారు ్ప రాలేదని, కనుక డిసిహెచ్ ఎస్‌లను ఆయా 10జిల్లాల్లో మార్చవలసి వచ్చిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 243 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాంతీయ ఆస్పత్రులు, జిల్లా ఆస్పత్రులు సెకండరీ వైద్యసేవలను అందిస్తున్నాయి.

# టిటిడి వేదపాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు



**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి వేదపాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టిటిడి తెలిపింది. టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీవేంకటేశ్వర వేదవిజ్ఞానపీఠములు 1. వేదవిజ్ఞానపీఠం, ధర్మగిరి తిరుమల, 2 కీసరగుట్ట, 3.విజయ నగరం, 4. ఐ.భీమవరం, 5.నల్గొండ, 6.కోటప్పకొండలో బోధించబడు వివిధ కోర్సుల్లో ప్రవేశం కోసం బాలుర నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. వైదిక సంప్రదాయాల ప్రకారం ఉపనయనం కాబడి నిర్ణీత వయస్సు, విద్యాప్రమాణాలు కలిగిన వారి నుండి దరఖాస్తులు కోరుతున్నారు. ఆయా వేదపాఠశాలల్లో వివరాలకు టిటిడి వెబ్‌సైట్"డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఓఆర్‌జి"లో వీక్షించాలి. మేనెల 30వతేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని టిటిడి తెలిపింది.

# దర్శనం పేరుతో ట్రావెల్స్ యాజమాన్యం మోసం - కర్ణాటక భక్తులు లబోదిబో

**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని దర్శనం టిక్కెట్లు ఇప్పించి స్వామివారి దర్శనం చేయిస్తామని కర్నాటక భక్తులను ఓ ట్రావెల్స్ సంస్థ నమ్మించి ,భారీగా మోసం చేసింది. ప్యాకేజీ పేరుతోకర్నాటకకు చెందిన ఓ ట్రావెల్స్ యాజమాన్యం కర్నాటక బెంగుళూరు నుండి 35మంది భక్తులను తీసుకుని తిరుపతికి చేరింది. ఒక్కొక్కరి దగ్గర 3,350రూపాయలు లెక్కన 1.20లక్షల రూపాయల వరకు వసూలుచేసింది. తామే తీసుకెళ్ళి దర్శనం చేయించి తీసుకువస్తామని నమ్మించింది. తిరుపతికి తీసుకువచ్చి నకిలీ దర్శన టిక్కెట్లు భక్తుల చేతికిచ్చి పంపారు. కర్నాటక భక్తులు 35మంది తిరుమలలో క్యూలైన్లోకి చేరుకోగానే ఆలయ సిబ్బంది టిక్కెట్లు తనిఖీ చేశారు. తనిఖీల్లో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. టిక్కెట్లు నకిలీగా గుర్తించారు. అయితే దర్శనానికి అనుమతించకపోవడంతో భక్తులు ట్రావెల్స్ ఏజెంట్‌పై తిరుమల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్శనాల పేరుతో తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే టిటిడి ఇప్పటికే ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక, తెలంగాణ పర్యాటకశాఖకు ,ఆర్టీసికి జారీచేసే 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు రద్దుచేసింది.

# తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

## - శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశంలోని తెలుగుప్రజలందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమల ఆలయంలోనికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్, పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమచక్రవర్తి, పారిశ్రామికవేత్త సంజయ్‌గోయింక, తెలంగాణా ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డిలు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు . టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# హరిత రాజధానిగా అమరావతి

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిని హరితనగరంగా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. విస్తీర్ణంలో 30 హరితం ఉండేలా బృహత్ ప్రణాళిక ఇప్పటికే సిద్ధమైంది. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) లోని ఉద్యాన విభాగం రోడ్ల నిర్మాణంలో అడ్డుగా ఉన్న చెట్లను నరక్కుండా, శాస్త్రీయంగా తొలగించి మరో చోట నాటుతోంది. అమరావతిలో రోడ్ల నిర్మాణానికి అడ్డుగా ఉన్న చెట్లను ట్రీ ట్రాన్స్‌లొకేషన్ పద్ధతిలో జాగ్రత్తగా తొలగిస్తున్నారు. ఈ విధానంలో చెట్ల కొమ్మలను కత్తిరించి, చుట్టూ తవ్వి కొంతమేర వేళ్లను కత్తిరిస్తున్నారు. అనంతరం వేరు వ్యవస్థ కుళ్లిపోకుండా ఫంగ్ ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. వేరు చుట్టూ ఉన్న మట్టి సహా చెట్టును క్రేన్ సహాయంతో తొలగించి చుట్టూ గోనె సంచి చుడుతున్నారు. నర్సరీకి తరలించి, పెద్ద ప్లాస్టిక్ సంచుల్లో కోకోపిట్, ఎర్రమట్టి, ఎరువులు కలిపిన మిశ్రమాన్ని నింపుతున్నారు. డ్రిప్ ద్వారా నీటి తడులు అందిస్తున్నారు. ఈ పద్ధతిలో సాధారణంగా బతికే అవకాశం 40 శాతమే ఉంటుంది. ప్రత్యేక చర్యల ద్వారా 85 శాతం వరకు నమోదైంది. ఎన్17, ఈ7, ఈ9 రహదారులను నిర్మిస్తున్న సమయంలో 14 ఏళ్ళ వయస్సు దాటని రావి, మర్రి, ఉసిరి, మారేడు, బహునియా, లెగస్ట్రోమియా తదితర 4 వేల వరకు చెట్లను తొలగించారు.

# రాయలసీమకు తీరని అన్యాయం చేసిన జగన్

## త్వరలో హంద్రీ నీవా పనులు పూర్తి చేస్తాం
## మంత్రి నిమ్మల రామానాయుడు



హంద్రీనీవా ప్రాజెక్టు పనులపై తంబళ్లపల్లె వద్ద సమీక్షిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

**రాజంపేట అర్బన్, మే16 ప్రభాతవార్త** రాయలసీమ ముద్దుబిడ్డ అని చెప్పుకుంటూ ఈ ప్రాంతంలో పుట్టి కూడా తీరని అన్యాయం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిర్మల రామానాయుడు ధ్వజమెత్తారు. హంద్రీనీవా సుజల స్రవంతి పనుల్లో మోటార్లకు కరెంట్ బిల్లులు కూడా చెల్లించకుండా దుర్మార్గంగా వ్యవహరించారని మండిపడ్డారు. త్వరలోనే హంద్రీనీవా పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లి నియోజకవర్గం దొమ్మన బావి వద్ద హంద్రీ నీవా పనులను మంత్రి పరిశీలించారు. పనులపై నీటిపారుదల శాఖ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టడంతో పాటు అదే విధంగా నాణ్యత విషయంలో రాజీ పడకుండా చేయాలని ఆదేశించారు. నాణ్యత లేకుండా పనిచేయడం వల్ల అసలు లక్ష్యానికి తూట్లు పడతాయి అన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని అందుకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఏడాది జూన్ నెలాఖరులోగా పరులు పూర్తి చేయాలన్న ముఖ్యమంత్రి లక్ష్యం మేరకు వేగంగా పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ప్రతివారం పనుల పురోగతిపై స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్షిస్తున్నారని తాను కూడా అధికారులతో మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఫిల్మ్ టివి థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డు అధ్యక్షునిగా ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ టివి థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు గతంలో వున్న పాలక మండలిని పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బోర్డు అధ్యక్షులుగా పొలిటికల్ చీఫ్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా ను నియమించారు. ఈ బోర్డులో పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ అదనపు కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి డైరెక్టర్లుగా ఉంటారు. సమాచార శాఖ ప్రజా సంబంధాల డైరెక్టర్ ఇకనుంచి నీదీది కి మేనేజింగ్ డైరెక్టర్ గా వ్యవహరిస్తారు. కొంతమంది సినీ ప్రముఖులను చైర్మన్ గా, డైరెక్టర్లుగా ఈ పాలక మండలిలో నియమించే అవకాశం ఉంది. ఇవాళ చంద్రబాబు ను మర్యాద పూర్వకంగా కలసిన చలన చిత్ర నిర్మాత బండ్ల గణేష్‌తో ఇదే విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించినట్లు తెలిసింది.

# భక్తులకు మరింత నాణ్యమైన ఆహారం

## - ఆహారపదార్థాల పరీక్షకు మరో పరిశోధనశాల

**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి** :దేశం నలుమూలల నుండి ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు తిరుమలలోని హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లలో ఆహారపదార్థాలు ఏ మేరకు నాణ్యత, పరిశుభ్రత పాటిస్తున్నారనే పరీక్షలకు మరో ఆహారపదార్థాల తనిఖీ పరిశోధనశాలను కేంద్రం మంజూరుచేసింది. ఫుడ్‌సేఫ్టీల్యాబ్‌లు ఏర్పాటులో భాగంగా తిరుమలకు మరొకటి మంజూరుచేసింది. ఈ పరిశోధనశాలలో టిటిడికి సరఫరా అవుతున్న పలు రకాల ఆహారపదార్థాలు, పప్పులు, నూనెలు వంటివాటి నాణ్యతను పరీక్షించే వెసలుబాటు కలుగుతుంది. ఇప్పటికే తిరుమలలోని ఫ్లోర్‌మిల్ ఆవరణలో ఆహారపదార్థాల పరీక్షించే ల్యాబ్ ఉంది. దీన్ని ఇప్పటికే ఆధునీకరించి అత్యాధునిక పరికరాలు అమర్చారు. దేవునికి మూడుపూటలా తయారుచేసే నైవేద్యప్రసాదాలను ఈ ల్యాబ్‌లో పరిశోధకులు తనిఖీ చేసి ఆ తరువాత స్వామివారికి నివేదిస్తున్నారు. ఇప్పుడు తిరుమల ప్రాధాన్యత దృష్ట్యా మరో సేఫ్టీఫుడ్‌ల్యాబ్ మంజూరైంది. తిరుమలేశుని అన్నప్రసాదాల తయారీలో వినియోగించే పదార్థాల నాణ్యత పరీక్షించేందుకు అధునాతన యంత్రాలు తిరుమలకు రానున్నాయి. అంతేగాక అన్నప్రసాదాలు తయారుచేసే వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో కూడా పదార్థాలు తనిఖీ చేసే అవకాశం కలుగుతుంది.

# జాతీయ భద్రత కోసం సర్వమత ప్రార్థనలు

## - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి యావత్ దేశాన్ని కదిలించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని అన్నారు. సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఇలాంటి సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద మూలాలపై, వారికి సహకరిస్తున్న పాకిస్థాన్ ఆర్మీపై దాడులు చేసి ఉగ్రమూకలను అంతం చేసి తిరుగులేని ధైర్య సాహసాలను భారత బలగాలు ప్రదర్శించాయని పవన్ కల్యాణ్ చెప్పారు. భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశానికి, మన రక్షణ బలగాల రక్షణ కోసం పూజలు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. తమిళనాడులోని దేవసేనాని సుబ్రహ్మణ్య స్వామి వారి 6 షష్ఠ షణ్ముఖ ఆలయాల్లో, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ వారి ఆలయంలో, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో, ఇతర ఆలయాలు, మసీదుల్లో, చర్చిల్లో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ క్రమంలో జనసేన నేతలకు, జనసైనికులను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. మతాలకు అతీతంగా ఈ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు, ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా, బలంగా నిలబడుదాం, భారత దేశపు ఐక్యతను చాటి చెబుదామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

# కాకాణి గోవర్ధన్ రెడ్డికి సుప్రీం కోర్టులో దక్కని ఊరట

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికిసుప్రీం కోర్టులో ఊరట దక్కలేదు. కాకాణి ముందస్తు బెయిల్‌కు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. క్వార్ట్జ్ అక్రమాలు, భారీ ఎత్తున పేలుడు పదార్థాల వినియోగం, అట్రాసిటీ కేసులో కాకాణి ఏ1గా ఉన్నారు. దాదాపు రెండు నెలలుగా పోలీసులకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్నారు. ఈ కేసుకు సంబంధించి గతంలోనూ ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం కాకాణి పిటిషన్ వేయగా.. అక్కడ కూడా నిరాశే ఎదురైంది. కాకాణికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. దీంతో సుప్రీం కోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ వేయగా.. శుక్రవారం విచారణకు వచ్చింది. కాకాణి తరఫున ప్రముఖ న్యాయ వాది, మాజీ హైకోర్టు న్యాయమూర్తి దామా శేషాద్రి నాయుడు, అభినవ్ వాదనలు వినిపించారు. అయితే సుప్రీం కోర్టు కూడా కాకాణి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ.. పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. విత్ డ్రా చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని కాకాణి తరుపు న్యాయవాదులు బ్రతిమిలాడినప్పటికీ సుప్రీం ధర్మాసనం అందుకు సుముఖత చూపలేదు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)
NIT No. 03/MAU61-USI0INF(CW)/2/2025-HB Dt. 16.05.2025
E Procurement Short Tender Notice
Name of Work: "Providing Bituminous surface to Alternative Road to Karakatta from BKMN Aqua junction to Seed access road on South side of Karakatta Road in Amaravati " Estimate Cost: Rs. 75.00 Lakhs.
The bid can be downloaded on AP e-procurement portal from 18.05.2025 to 26.05.2025 up to 14.00 Hrs. Due date for submission of Bids 26.05.2025 up to 15.00 Hrs, Technical bid opening 26.05.2025 @16.00Hrs.
For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA, Vijayawada.

వార్త

విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.

-డబ్ల్యు ఎమర్సన్

# ఎవరు సుప్రీం!


భారత రాజ్యాంగ రచన జరిగి 75 వ పడిలో పడుతున్న వేళ దేశ కాల మాన పరిస్థితుల రీత్యా కొన్ని కొత్త కొత్త మీమాంసలు తలెత్తుతున్నాయి. తమిళనాడు శాసనసభ ప్రతిపాదించిన బిల్లులు సుదీర్ఘ కాలం గవర్నర్ ఆమోదం లేకుండా, పెండింగ్‌లో ఉన్న విషయంపై సుప్రీంకోర్టు తీర్పు అనంతరం రాజ్యాంగ సందేహాలు ఎదురయ్యాయి. తమిళనాడు ప్రజలకు మేలు కలిగించే బిల్లులు సుప్రీం తీర్పుతో గట్టెక్కాయి. కానీ రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి గానీ గవర్నర్ గానీ గరిష్టంగా 3నెలల్లోగా ఆమోదించడం, లేదా తిప్పి పంపించడం చేయాలంటూ సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పులోని ముఖ్యాంశాలపై తాజాగా రాష్ట్రపతి జోక్యం చేసుకుని సుప్రీం ఎవరో తేల్చాలని పట్టు బట్టడంతో విషయ ప్రస్తావన జనం చర్చలోకి వెళ్ళింది. అసాధారణ అధికారాలపై న్యాయసమీక్షకు ప్రాతిపదిక ఏమిటి? ఇలాంటి రాష్ట్రపతి ప్రశ్నలకు ఇప్పుడు సమాధానం అవసరముంది. తమిళనాడు గవర్నర్ విషయంలో తీర్పు సందర్భంగా రాష్ట్రపతిపై కూడా పరిమితులు విధిస్తూ సుప్రీం ధర్మాసనం తీర్పుపై రాష్ట్రపతి ముర్ము అసహనం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో, ఎలా సంక్రమించిందో చెప్పాలని కోరారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న రాష్ట్రపతి, గవర్నర్లు మూడు నెలల గడువు లోగా బిల్లులు ఆమోదించాల్సిదేనని ధర్మాసనం ఆదేశించింది. ఈ ఆదేశాలు రాజ్యాంగం ప్రకారం ఎలా చెల్లుబాటు అవుతాయో వివరించాలని సుప్రీంను ప్రశ్నిస్తూ 14 ప్రశ్నలను సంధించారు. గడువులోగా ఆమోదించడమో, వెనక్కి తిప్పిపంపడమో ఏదో ఒకటి చేయాలని స్పష్టం చేసింది. బిల్లులు ఆమోదించకపోతే ఎందుకనే కారణాలు కచ్చితం గా చెప్పాలని తెలిపింది. ఈతీర్పు తర్వాత కూడా ఇలాగే చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని, రాజ్యాంగ అధికరణం 142 ప్రకారం గవర్నర్ల నిష్క్రియా పరత్వాన్ని న్యాయ సమీక్ష చేసేందుకు సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జేబి పార్దివాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం తమ 415పేజీల తీర్పులో వెల్ల డించింది. అయితే, సుప్రీం ఇలా కాలపరిమితి విధించ డంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేది లేనప్పుడు ఈ తీర్పుఎలా ఇచ్చారని రాష్ట్రపతి అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. జస్టిస్ జేబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహ దేవన్ ధర్మాసనం తీర్పును సమీక్షించాలని కోరుతూ పిటి షన్ దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద రాష్ట్రపతికి ఉన్న అరుదైన ప్రత్యేక అధికారాలనుపయోగించి ప్రశ్నలపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. నూతన సీజేఐగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రపతి ముర్ము ఈ తీర్పుపై స్పందించడం గమనార్హం. గవర్నర్ మంత్రి మండలి సలహాకు కట్టుబడి ఉండాలా? ఆర్టికల్ 200కింద గవర్నర్ విచక్షణాధికారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ చర్యలను న్యాయపరంగా పరిశీలించడానికి ఆర్టికల్ 361పై సంపూర్ణ నిషేధాన్ని విధిస్తారా? రాజ్యాంగం ప్రకారం కాలపరిమితి లేకపోయినప్పటికీ ఆర్టికల్ 200 కింద గవర్నర్లు తమ అధికారాలను వినియోగించుకునే టప్పుడు కోర్టులు గడువులు విధించవచ్చా, విధానాలను సూచించవచ్చా? ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారంపై న్యాయసమీక్ష చేయవచ్చు. అలాంటి విచక్షణాధికారం వినియోగించడానికి కోర్టులు కాలపరిమితిని, విధానపరమైన అవసరాలను నిర్ణయించగలవా? గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై నిర్ణయంలో రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సుప్రీం కోర్టు అభిప్రాయాన్ని కోరాలా? ఒక చట్టం అధికారికంగా అమల్లోకి రాకముందు గవర్నర్, రాష్ట్రపతి ఆర్టికల్ 200, 201 ప్రకారం తీసుకునే నిర్ణయాలు న్యాయబద్ధమైనవేనా? ఆర్టికల్ 142ద్వారా రాష్ట్రపతి లేదా గవర్నర్ వినియోగించే రాజ్యాంగ అధికారాలను న్యాయవ్యవస్థ సవరించగలదా లేదా అధిగమించగలదా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ అనుమతి లేకుండా రాష్ట్ర చట్టం అమలులోకి వస్తుందా? ఒకవేళ ఉంటేదానిని ఆర్టికల్ 145(3) ప్రకారం ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌కు నివేదించాలా? ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు రాజ్యాంగ లేదా చట్టబద్ధమైన నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు జారీ చేయడం సబబేనా? ఆర్టికల్ 131 కింద దావా వేయడం ద్వారా కాకుండా వేరే మార్గాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలను పరిష్కరించడానికి సుప్రీంకోర్టును రాజ్యాంగం అనుమతిస్తుందా? అంటూ ప్రశ్నలు సంధించారు. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరింది. ఇప్పుడు తాజాగా రాష్ట్రపతి లేవనెత్తిన సందేహాలకు సమాధానం, లేదా సరైన భాష్యం ఎవరు చెబుతారో తేలాలి. కాగా, రాజ్యాంగం ప్రకారం కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు గల అధికారాల పరిమితిపై రాష్ట్రపతి ముర్ము సంధించిన ప్రశ్నలకు సర్వోన్నత న్యాయస్థానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. సుప్రీంకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తి జటిలమైన ఈ అంశంపై విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయడమొక్కటే పరిష్కారం కాగలదు. సుప్రీం కోర్టు తీర్పుఅనంతరం కొందరు ప్రఖ్యాత న్యాయకోవి దులు ఈఅంశంపై మిశ్రమ అభిప్రాయాలు వెల్లడించారు. ప్రజాస్వామ్యంలో నాలుగు స్థంబాలుగా పేర్కొనబడే వ్యవస్థల మధ్య అవగాహన సందర్భంలో కానీ బాధ్యతల నిర్దేశంలో కానీ రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయం తీసుకోవడం పరిపాటి. ఏదైనా రాజ్యాంగమే సుప్రీం అన్న విషయం తెలిసిందే.

మనిషి పరిపూర్ణత అతని ఆస్తులలో ఉండదు. అతని స్వభావంలో ఉంటుంది.



మహాత్మాగాంధీ

మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురి అవుతూ ఉంటారు.



అరిస్టాటిల్

# ప్రజావాక్కు



## శిక్షలు పడితే తప్ప మారరు

**అత్యున్నత** పదవులు అనుభవిస్తూ, అత్యంత అభిమానించి రాజ్యాంగ పరమైన అధికారం కట్టపెట్టితే పదవులు దక్కిన తరువాత సమయం, సందర్భం, సంయమనం కోల్పోయి ఇష్టారీతిన ఎందుకూపనికిరాని పోలికలతో పనికిరాని చెత్త మాటలతోఏదో గొప్పగా మాట్లాడుతున్నామనే భావన చాలామంది ప్రజాప్రతినిధులకే కాక, మంత్రివర్యులూ మాట్లాడడం ఒక ఫ్యాషన్‌గా మారింది. చాలా సందర్భాలు చూసాం. ఈ మధ్య ఒక ప్రజాప్రతినిధి యుద్ధాన్ని గురించి మాట్లాడుతూ ఎయిర్ కలనల్ ఖురేష్యా పై చేసింది ఇటువంటిదే. సాక్షాత్తు అత్యున్నత న్యాయస్థానమే మొట్టికాయలు బాగా దంచికొట్టడం నిజంగా గమనార్హం. ఎన్ని సందర్భాలలో మనము ఇటువంటివి నాయకులు, సెలబ్రిటీలు, మంత్రులు, గొప్పగా చెప్పుకుంటున్న కొందరు విజ్ఞానులు నోటి దూలలు వింటూనే వున్నాము. గట్టి శిక్షలు పడితే తప్ప వీళ్ల మారరు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## జరిమానాలు విధించడం సబబుకాదు

**విజయవాడలో** వాహనదారులు సమాజసంక్షేమం దృష్ట్యా తీసుకుంటున్న చర్యలు హర్షణీయమే ఐనాకొన్ని విషయాలు విస్తు గొల్పుతున్నాయి. వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్, రాంగ్‌రూట్ డ్రైవింగ్, అతి వేగంగా వాహనాన్ని నడపడం వంటివి సమంజసమే. కానీ, వాహనదారుల వ్యక్తిగతఅంశాలైన ఇన్సూరెన్స్, ద్విచక్ర వాహన దారుల హెల్మెట్ ధారణ అదీ బైక్‌పై ఉన్న ఇద్దరూ ధరించాలనడం సమంజసం కానే కాదు. వీటివల్ల కలిగే కష్టనష్టాల్నివాహనదారుడే భరిస్తాడు. సమాజంలో ఎదుటివారికి ఏమాత్రం సంబంధం లేని విషయాలు ఇవి. కనుక ఈ రెండు విషయాల్లో మాత్రం వాహనదారుల ఇష్టాలకు వదిలేయాలి. జరిమానాలు విధించడం సబబు కాదు.

-వీరుభొట్ల పేరయ్య శాస్త్రి, విజయవాడ

## కోచ్ పరిశ్రమ స్థాపన

కాజీపేటలో మల్టీ మోడల్ కోచ్ పరిశ్రమ స్థాపనతో ఉద్యోగాలకు ఉపాధికి రెక్కలొచ్చినట్టు అయ్యింది. ఈ మల్టీ మోడల్ పరిశ్రమ కొన్ని వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. దీనివల్ల కొన్ని వేల కుటుంబాలకు ఆర్థిక భద్రత లభిస్తుంది. జీవన ప్రమాణ రేట్ పెరుగుతుంది.

-భారత అవినాష్, జనగామ

## పెరుగుతున్న అపరిష్కృత కేసులు

ఏపి రాష్ట్ర హైకోర్టు, ఏఎన్‌యు నిర్వహించిన కార్యకలాపాల వివరాల ప్రకారం దేశంలో అపరిష్కృత కేసుల సంఖ్య ఐదు కోట్లకు దాటడం ఆందోళన కలిగిస్తుంది. సమాజంలో వ్యక్తుల మధ్య సంఘీభావం పూర్తిగా కొరవడటం, ప్రతీకార ధోరణి, ఆధిపత్య ధోరణి, అమానుష చర్యలు చాలా వరకు కేసుల పెరుగుదలకు కారణం. గ్రామ స్థాయిలోనే పెద్దల సమక్షంలో వివాదం తేల్చుకోవచ్చు. పంతాలు, పట్టింపులు ఎక్కువై పైస్థాయికి వెళ్తున్నారు. ధనం, కాలం, శ్రమ పూర్తిగా ఇరుపక్షాలకు నష్టమే. వివాదం లేకుండా ప్రవర్తించడం సమస్యను జటిలం చేస్తుంది. న్యాయ శాస్త్రపరిధిలోతీర్పుకు సమయం తప్పదు. న్యాయ శాస్త్ర నిపుణులు ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాలకు కృషి ఎంతో విలువైనది. న్యాయ విద్యార్థుల క్రమశిక్షణ, సహనం అలవాటైతే ఉత్తమ ఫలితాలు, విజయం సాధ్యమే .ప్రజలు కూడా వివాదం కన్న పరిష్కార మార్గం సులువును కోరుకోవాలి.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

## ప్రజావాణిలో మార్పులు రావాలి

ప్రతి సోమవారం రోజున ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి దరఖాస్తుల కార్యక్రమం మొక్కుబడిగా నిర్వహించడం తప్ప పరిష్కారం ప్రజలకు దొరకడం లేదు. సమస్యలపై అధికారులు చొరవ తీసుకొనేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని పరిష్కారం చూపించాలి. ప్రభుత్వ అధికారులు పౌరసేవలను సరియైన సమయం అమలు చేసేవిధంగా సూచనలు చెయ్యాలి. సమాచార హక్కుచట్టం ప్రకారం సమాచారం ఇవ్వాలి. పౌరులు పైన తెల్పిన వాటి గురించి ప్రశ్నించిన్నప్పుడు మా విధులకు ఆటంకం కల్పిస్తున్నారని అల్లరి చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిసేస్తూ పనులను చేయటం లేదు.

-ఎస్. లక్ష్మీనారాయణ, కరీంనగర్

## పట్టుదల ముఖ్యం

దేశంలోని బొగ్గుసంస్థలలో పనిచేస్తున్నజనరల్ మజ్దూర్ పదవి పేరును జనరల్ అసిస్టెంట్‌గా మార్చడం చాలా సంతోషం. అన్ని జాతీయ కార్మిక సంఘాల నాయకులు ఐక్యంగా పోరాడి తరతరాలుగా ఉన్నపేరును మార్చడం అభినందనీయం. ఈ పేరు సంఘంలో చాలా గౌరవనీయంగా ఉంటుంది. ఇదే స్ఫూర్తితో బొగ్గు రిటైర్డ్ ఉద్యోగులకు కూడా పెన్షన్ పెంపుదల చేయుటకు మెరుగైన వైద్య సౌకర్యాలు అపరిమితంగా ఉచితంగా కల్పించుటకు కృషి చేయాలి.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# వసివాడుతున్న బాల్యం

**ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా ఆ పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్ల కోసం పరాయి పంచకు పంపడానికి కారణం కేవలం ఆర్థిక పరిస్థితేననేది సత్యం. ఆ పిల్లలు చేయరాని, చేయలేని, చేయకూడని పనులెన్నో చేస్తూ ఇంకెన్నో బాధలు అనుభవిస్తున్నారనే విషయం కూడా తల్లిదండ్రులకు తెలియంది కాదు. అయినా వారి ఆర్థిక పరిస్థితులు వారిని నోరు విప్పనీయడం లేదు. తల్లిదండ్రులకు దూరమై వారి ప్రేమావాత్సల్యాల కోసం ఆ పసిహృదయాలు ఎంత వేదన పడుతుంటాయో చెప్పడానికి మాటలు దొరకవు. అటు తల్లిదండ్రులకు, ఇటు తమకు ఇష్టంలేని వ్యవస్థలోకి పిల్లలు బలవంతంగా ప్రవేశిస్తున్నారు. అందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం.**

దామెర్ల సాయిబాబ

చేసింది చెప్పుకోవడం సులభం. కానీ చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. అలా హామీలిచ్చి ఆ తర్వాత మాట మార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. కేవలం కొందరు మాత్రం ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకుని చిరస్థాయిగా నిలిచిపోతారు. అందుకే మాట ఇచ్చేముందు అన్ని కోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా కాదా అందుకు తగిన వనరులు ఉన్నాయా తదితర అంశాలు పరిశీలించుకొని మాట ఇవ్వాలి. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాట నిలబెట్టుకోలేకపోతున్నారు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. అవేమీ ఆశించిన ప్రయోజనాలు చేకూర్చడం లేదు. అందుకు కారణం అమలులో చిత్తశుద్ధి లేకపోవడమే. చట్టాలు చేసేటప్పుడు నిబంధనలు విధించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. అందుకే ఈ వ్యవస్థ అంతకంతకు పెరిగిపోతున్నది. వాస్తవంగా పరిశీలిస్తే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బాలకార్మికుల వ్యవస్థను రూపుమాపేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కొంతమేరకు ఫలితాలు కూడా సాధించారు. కానీ గత రెండు, మూడు దశాబ్దాలుగా ఆ కోణంలో చర్యలు లేవనే చెప్పొచ్చు. కరోనా రక్కసి విజృంభణ తర్వాత ఈవ్యవస్థ మరింతగా పెరిగిపోయింది. దేశ వ్యాప్తంగా కోట్లాదిమంది విద్యార్థులు మరీ నిరుపేదల పిల్లలు బడిబాట మానేసి కార్మికులుగా అవతారమెత్తారు. ఆర్థిక వసతులు లేకపోవడం, కంప్యూటర్ వాట్సాప్, ఫోన్లు కొనలేక, కొన్నా సాంకేతిక పరిజ్ఞానం రాక ఇవన్నీ ఉంటేఅక్కడ ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో చాలా మంది విద్యార్థులు చదువులకు స్వస్తి చెప్పారు. అధికార లెక్కల ప్రకారమే దాదాపు కోటి మందికిపైగా బాలబాలికలు చదువులకు స్వస్తి చెప్పి వ్యవసాయరంగంలోనో, లేక పారిశ్రామిక రంగంలోనో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఏదో పనుల్లో చేరిపోయారు. ఆ తర్వాత పాఠశాలలు తెరిచినా, ప్రభుత్వం బడిబాట కార్యక్రమాలు ఏర్పాటు చేసినా ఆ వైపు రాలేదనే చెప్పొచ్చు. దీంతో బాలకార్మిక వ్యవస్థ మళ్లీ బాగా పెరిగిపోయింది. ఫలితంగా ఆటపాటలు, చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన ఎంతో మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదును పెట్టి కొత్త చట్టాలు తీసుకువచ్చామని ఎన్నిసార్లు నేతలు ప్రకటించుకుంటున్నా శతకోటి దరిద్ర్యాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒక మార్గంలో, ఏదో ఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు తీసుకువచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇది ఎన్నో ఏళ్ల నుంచి జరుగుతున్నా చాలా మంది అధికారులకు తెలిసినా పాలకులను నమ్మించేందుకు కాగితాల మీద ఏదో రాసుకొని కాలం గడుపుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నాటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ, నేటి ప్రధాని నరేంద్ర మోడీ వరకు రాష్ట్రపతులు, సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం తదితర పెద్దలెందరో బాలల పట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపినవారే. ఈ బాలలే భావిభారత పౌరులని వారి జీవితాల్లో వెలుగు నింపాలని ఆశించిన వారే. ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించిన వారే. ఇక మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ఈ విషయంలో ప్రత్యేక

ఒక్క మాట

శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. పద్నాలుగు సంవత్సరాల వయసుగల పిల్లలను వ్యక్తులు కానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ)అధికరణ కూడా ఇదేవిషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన పనిలో నియమించరాదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. మరొపక్క ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమల్లో బాలకార్మికులను నియమించరాదని మరో చట్టం తీసుకువచ్చారు. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాలు ఉన్నా అంతగా ఫలితం లేకపోవడంతో బాలకార్మిక వ్యవస్థలో మార్పులు రాకపోగా మరింతపెరుగుతుండడంతో 1986లో పదమూడు వృత్తులకు సంబంధించి యాభైఏడు రకాల పనులు బాలలతో చేయించకూడదనిమరో చట్టాన్ని తీసుకువచ్చారు. ఈచట్టం ప్రకారం బాలకార్మికులను పనుల్లో నియమించుకునేవారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. అయినా అంత ప్రయోజనం చేకూరలేదు. ఆందోళన చెందిన కేంద్ర పాలకులు 1994లో పటిష్టమైన చర్యలకు ఆదేశించారు. 2000సంవత్సరం నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలమని అధికారికంగా ప్రకటించుకున్నారు. మరొకపక్క రోజురోజుకు పెరిగిపోతున్న బాలకార్మిక సంఖ్యను చూసి ఆందోళన చెందిన దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ విషయంలో పటిష్టమైన చర్యలకు శ్రీకారం చుట్టాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2006లో మరొక చట్టాన్ని తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేసే కోట్లాది మంది బాలకార్మికులకు భరోసా కల్పించి వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులను చేయాల్సిందిగా నడుం బిగించింది. ఈచట్టం ప్రకారం హోటళ్లలోనూ, రెస్టారెంట్లలోనూ, బార్లలో తదితర చోట్ల బాలకార్మికులందరికి విముక్తి కల్పించి ప్రత్యామ్నాయం చూపాలని నిర్దేశించారు. అలాగే బాలలను పనిలో నియమించుకున్నవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానాలతోపాటు జైలు శిక్ష కూడా విధించేలా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. పెద్దఎత్తున దాడులు జరిగాయి. అప్పట్లోనూ తెలుగు రాష్ట్రాల్లోనూ వేలాదిమంది బాలకార్మికులకు విముక్తి కల్పించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి వెట్టిచాకిరిలో మగ్గిపోతున్న బాలలెందరినో బయటకు తీసుకువచ్చి వారి వారి రాష్ట్రాలకు పంపారు. ఇందులో ఆనాటి ఉమ్మడిరాష్ట్ర పోలీసులు ఎంతో కృషి చేశారు. కానీ అలా వెళ్లిన వారు ఎంతో కాలం వారి స్వగ్రామాల్లో ఉండలేకపోయారు. ఏదో మార్గం ద్వారా పాత పనులకు వచ్చి చేరుకున్నారు. ఇందుకు ముఖ్య కారణం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకపోవడమే. బాల కార్మికులను ఆ కూపంనుంచి బయటకు తీసుకువచ్చామని, పునరావాసం కల్పించామని చేస్తున్న ప్రకటనలు ప్రచార్భాటాలుగానే మిగిలిపోతున్నాయి. పాఠశాలల్లో చేర్పించామని చెప్పుకుంటున్నా ఆ పిల్లల్లో అధికశాతం తిరిగి తమతమ పాత పనుల్లోకి చేరిపోతున్నారు. కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతున్నా నేతలు వాస్తవాలు పట్టించుకోవడం లేదు. ఇప్పటికీ ఆశించిన లక్ష్యం చేరుకొనే అవకాశాలు కనుచూపు దూరంలో కన్పించడం లేదు. ఇందుకు ప్రధాన కారణాలు, కారకులు ఎవరు అనేవిషయంలోకి పాలకులు పోవడం లేదేమోననిపిస్తున్నది. తల్లిదండ్రులే తమ పిల్లలను నాలుగు డబ్బుల కోసం ఇలాంటి పనుల్లో చేర్పిస్తున్నారనే వాదనను తోసిపుచ్చలేం. పాలకులు మనసుపెట్టి ఒక విషయాన్ని ఆలోచించాలి. లేత వయసులో చదువు సంధ్యలతో ఆడుతూ పాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతుంటారో వేరే చెప్పక్కర్లేదు. ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా ఆ పనులకు ఆ వయసులో పంపరనేది వాస్తవం. అయినా పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్ల కోసం పరాయి పంచకు పంపడానికి కారణం కేవలం ఆర్థిక పరిస్థితేననేది సత్యం. ఆ పిల్లలు చేయరాని, చేయలేని, చేయకూడని పనులెన్నో చేస్తూ ఇంకెన్నోబాధలు అనుభవిస్తున్నారనే విషయం కూడా తల్లిదండ్రులకు తెలియంది కాదు. అయినా వారి ఆర్థికపరిస్థితులు వారిని నోరు విప్పనీయడం లేదు. తల్లిదండ్రులకు దూరమై వారి ప్రేమావాత్సల్యాల కోసం ఆ పసిహృదయాలు ఎంత వేదన పడుతుంటాయో చెప్పడానికి మాటలు దొరకవు. అటు తల్లిదండ్రులకు, ఇటు తమకు ఇష్టంలేని వ్యవస్థలోకి పిల్లలు బలవంతంగా ప్రవేశిస్తున్నారు. అందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆకోణంలో ఆలోచిస్తే కొంత మేరకైనా ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ మూలాలు వదిలిపెట్టి చట్టాలు తెచ్చుకున్నాం, సమావేశాలు, సమీక్షలు చేస్తున్నాం అంటూ అంతా అయిపోనట్టుగా ప్రకటించుకోవడం మనలను మనం మోసం చేసుకోవడమే. •

# పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ఉత్తర్వులను సవరించాలి

వాసిలి సురేష్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల పునర్వ్యవస్థీకరణ పేరుతో కొత్త విధానంతో విద్యారంగాన్ని బాగు చేయాలని ప్రభుత్వ ఉత్తర్వులు 19, 20, 21 విడుదల చేసింది. 117 జీఓకు పూర్వం ఉండే పాఠశాల వ్యవస్థ విధానాలు కావాలని ఉపాధ్యాయ సంఘాలు కోరడం, 117 రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం, పాఠశాల పునర్వ్యవస్థీకరణ పేరుతో కొత్తగా ప్రభుత్వ ఉత్తర్వులు 19, 20, 21 తీసుకొచ్చింది. వీటిని అమలు చేస్తే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కాకపోగా బలహీన పడే అవకాశం ఉంది. గత ప్రభుత్వం విద్యారంగాన్ని విధ్వంసం చేసిందని, విద్యా రంగాన్ని గాడిలో పెడతామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రాథమిక విద్యా రంగాన్ని మరింత గందరగోళంలోకి నెట్టే పరిస్థితులు తీసుకు వస్తున్నది. గత ప్రభుత్వం కేవలం 3,4,5 తరగతులను మాత్రమే ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తే ఈ ప్రభుత్వం ఒకటి, రెండు తరగతులను కూడా విలీనం చేయడం విడ్డూరంగా ఉంది. మోడల్ ప్రాథమిక పాఠశాలల కోసం, ఫౌండేషన్ పాఠశాలలను నెలకొల్పడం సరికాదు. మోడల్ ప్రాథమిక పాఠశాలలకు స్కూల్ అసిస్టెంట్ సబ్జెక్టు టీచర్లను నియమించడం అశాస్త్రీయంగా ఉంది. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి. ఫౌండేషన్ స్కూల్ స్థానంలో 1 నుంచి 5 తరగతులు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా 20లోపు విద్యార్థులు ఉన్నప్పుడు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారుతున్నాయి. కాబట్టి విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. విద్యార్థులకు తెలుగు మాధ్యమంలో చదువుకునే అవకాశం కోసం తెలుగు ఇంగ్లీషు మాధ్యమాలను కొనసాగించాలి. మైనారిటీ భాషల మాధ్యమాలను కూడా కొనసాగించాలి. ప్రభుత్వం ప్రాథమిక విద్య బలోపేతానికి కొత్తగా ప్రవేశపెట్టిన మోడల్ ప్రాథమిక పాఠశాలలకు స్కూల్ అసిస్టెంట్‌ల ఆలోచనను విరమించుకోవాలి. మోడల్ ప్రాథమిక పాఠశాలలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులను మాత్రమే నియమించాలి. ఎస్జీటీ టీచర్లకు ప్రైమరీ స్కూలు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు ఇవ్వాలి. స్కూల్ అసిస్టెంట్‌లను ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో మాత్రమే వినియోగించాలి. మోడల్ ప్రాథమిక పాఠశాలలలో 120 మంది విద్యార్థులు దాటితే ఆరుగురు ఉపాధ్యాయులను నియమించాలి. ఉన్నత పాఠశాలలలో 1నుంచి 5 తరగతులు విలీనంచేసే ప్రతిపాదనను విరమించుకోవాలి. హైస్కూళ్లలో ఆరునుంచి పదితరగతులు మాత్రమే నిర్వహించాలి. కొత్తగా ప్రతిపాదిత ప్రభుత్వ ఉత్తర్వు21లో ఉన్నత పాఠశాలలోఉపాధ్యాయులకు 40 పీరియడ్ల భారం పడనున్నది. దానిని 32 పీరియడ్లకు మించకుండా చూడాలి. ఉన్నతపాఠశాలలో 45మంది విద్యార్థులు దాటిన చోట రెండవసెక్షన్ ఏర్పాటుచేయాలి. క్లస్టర్ స్థాయిలో ఉపాధ్యాయులను మిగులు చూపించకుండా వారిని విద్యార్థుల సంఖ్యను బట్టి డిసెండింగ్ ఆర్డర్లో పాఠ శాలలకు కేటాయించాలి. పెరిగిన జనాభాకు అనుగుణంగా మునిసిపాలిటీ, కార్పొరేషన్, నూతనంగా వెలిసిన ఆవాసాలలో నూతన పాఠశాలలు ఏర్పాటుచేయాలి. అర్హత కలిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు స్కూల్‌అసిస్టెంట్ తెలుగు ప్రమోషన్లలో సీనియారిటీ జాబితాలోచేర్చి ప్రమోషన్లు ఇవ్వాలి. •

# వీధి కుక్కల సమస్యకు పరిష్కారమేదీ?



డివి లక్ష్మీనారాయణ

వీధి కుక్కల సమస్య ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా దేశ వ్యాప్తంగా విస్తరించింది. ఆంధ్రప్రదేశ్‌లో గత సంవత్సరం 2,500 మంది కుక్కగాట్లకు గురికాగా వారిలో తొమ్మిది (9)మంది రేబిస్ వ్యాధికిగురై చనిపోయారు. తెలంగాణలోని హైదరాబాద్ నగరంలో గల నారాయణ గూడాలో ఉన్న ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ వద్దకి సాధారణ రోజుల్లోనే నెలకి 2500 మంది దాకా కుక్కగాటు బాధితులు చికిత్స కోసం వస్తుంటారు. తాజాగా ఇటీవల గుంటూరులోని ఒక వీధిలో కుక్కల గుంపు దాడి చేసి 25 మందిని గాయపరిచాయి. అలానే కొద్ది రోజుల క్రితం గుంటూరులోని ఒక వీధిలో నాలుగు సంవత్సరాల బాలుడిని వీధి కుక్కలు గొంతు కొరికి చంపేశాయి. ప్రభుత్వం ఆ బాలుడు కుటుంబానికి నాలుగు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆదుకుంది. తాజాగా నంద్యాల జిల్లా బేతంచర్లలో వీధి కుక్కలు నాలుగు సంవత్సరాల బాలుడిని శరీరమంతా కరిచి చంపేసాయి. అభం శుభం తెలియని ఆ నాలుగేళ్ల ఇరువురు చిన్నారులకు నూరేళ్లు నిండాయి. ఆ పాపం ఎవరిది. కుక్కల సంతతి నిరోధించేందుకు చేసే ఆపరేషన్లు ఒక్కొక్క కుక్కకు 1500 రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. ఆఖరికి అధికార పార్టీకి చెందిన ఒక మహిళ ఎమ్మెల్యే కుక్కల ఆపరేషన్లు సరిగా జరగడం లేదని కుక్కల సమస్యపై సుదీర్ఘంగా చర్చించి అధికారులను అసెంబ్లీలోనే నిలదీశారు. అయినా గాని ప్రయోజనం ఏమి లేదు. ఆ మహిళా ఎమ్మెల్యే ఆవేదన కుక్కకాటు బాధితుల ఆక్రందన అరణ్య రోదనగానే మిగిలిపోతోంది. కాగా కొన్ని దశాబ్దాల క్రితం ఇంతగా వీధి కుక్కల సంతతి పెరిగిపోలేదు. గత ఐదు సంవత్సరాల నుండి ప్రస్తుతం ప్రతి వీధిలో పదికి తగ్గకుండా కుక్కలు గుంపులుగా చేరి దారిన పోయే వారిని కరుస్తున్నాయి. సమాజంలో కొందరు కొన్ని మూగ జీవాలను భక్తితో పూజిస్తారు. ఉదాహరణకి గోవులు కోతులు, పాములు చెప్పుకోవచ్చు. అలానే మరి కొంతమంది కుక్కలను పెంచుతుంటారు ఎంతో ఆప్యాయంగా చూసుకుంటారు. ఎంతగా అంటే వాటిని తన కుటుంబ సభ్యులలో ఒకటిగా భావిస్తారు. అది మంచిదే అలాంటి నిజమైన మూగజీవాల ప్రేమికులు ఈ సమాజానికి చాలాఅవసరం. అలానే మూగ జీవాలను ప్రేమించే జంతు సంరక్షణ సంఘాల అనేకం ఉన్నాయి. వాళ్లంతా వీధికుక్కల పెంపకం ఒక దైవకార్యంగా భావించి వీధి కుక్కలను తమ శక్తి మేర ఎక్కువ సంఖ్యలో పెంచుకుంటే కొంతవరకు వీధి కుక్కల సమస్య పరిష్కారం అవుతుంది. అలానే ప్రభుత్వం నుండి సేవా భావం ఉన్న ఇతరుల నుండి ఆర్థిక సహాయం పొంది ఎక్కడికక్కడ వీధి కుక్కల సంరక్షణ కేంద్రాల ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయిస్తూ ఆ



బాధ్యతలు తీసుకుంటే వీధి కుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. అప్పుడు మూగ జీవాల రక్షణ సంఘాల, మూగజీవాల ప్రేమికుల సంఘాల స్థాపన ఆశయం నెరవేరుతుంది. అలా కాకుండా కేవలం ప్రచారానికే పరిమితమైతే అది లోకావంచన ఆత్మవంచన గానే మిగిలిపోతుంది. మూగజీవాలను ప్రేమించడం అంటే సాటి మానవులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూస్తూ వాటి పట్ల దయా, జాలి కలిగి ఉండటమే. అంతేగాని సాటి మనిషి ప్రాణాల కంటే కుక్కలు బల్లులు పిల్లులు, నల్లులు, బొద్దింకలు చీమలు, దోమల మీద జాలి దయ ఎక్కువ అంటే అదేదో అంతుచిక్కని మానసిక వ్యాధిగానే పరిగణించాలి పరిగణించాలి. చిన్నపిల్లలు వృద్ధులు, పాదచారులు, సైకిళ్లు, మోటారు సైకిళ్ల చోదకులు ఎక్కువగా వీధి కుక్కల బారినపడి గాయాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ కష్టనష్టాలకు గురవుతున్నారు. కార్లలో తిరిగేవారికి వీధికుక్కల గండం లేదు. అందువలన వీధి కుక్కలతో సమస్యలు, బాధలు వాళ్ళకి అర్థం కాదు. ఫలితంగా మన పాలకులు ఈ సమస్యను తీవ్రంగా పరిగణించరు. వీధి కుక్కల సమస్య వినడానికి చాలా చిన్న సమస్యగానే ఉన్న కుక్క కరిస్తే 14 ఇంజక్షన్లు చేయించుకోవాలి. లోగడ సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు జీవించమని పెద్దలు దీవించేవారు. కానీ ఇప్పుడు కుక్కలు కరవకుండా కనీసం 30 ఏళ్లు జీవిస్తే చాలని దీవించే రోజులు వచ్చాయి. కొన్ని వీధులలో అయితే అర్ధరాత్రి కుక్కల బారిన పడకుండా క్షేమంగా నడిచివస్తే వాడికి పరమవీరచక్ర బిరుదుఇవ్వవచ్చు. ద్విచక్ర మోటార్ వాహనాలపై వెళుతూ వీధి కుక్కలు వెంబడించడంతో కంగారుపడి కింద పడిపోయి గాయాల పాలయిన సందర్భాలు అనేకం. పతి ఒక్క వీధిలో కనీసం 20 ఇళ్ళు ఉంటాయి. నగరాలు పట్టణాలలో ఇంటి ఖరీదు కనీసం కోటి రూపాయలు ఉంటుంది కాబట్టి వీధి కుక్కలపై అంతగా జాలి ఉంటే ఆ వీధిలో కుక్కలను వారి సొంత కొంపలో ఒక గది కేటాయించి పెంచుకుంటే అది పుణ్యఫలాన్ని ఇస్తుంది. అంతేగాని మూగ జీవాలపై దయ పేరుతో కుక్కలకు ఆహారం పెట్టి అవి అందర్నీ కరుస్తుంటే అది జంతు ప్రేమ అనిపించుకోదు కదా అంతకుమించిన పాపం మరొకటి ఉండదు. ఇటీవల వీధి కుక్కల దాడిలో అసువులు బాసిన నాలుగు సంవత్సరాల చిన్నారుల మాతృమూర్తుల కడుపుకోత మనల్ని జీవచ్ఛవాలని చేసింది. అయినా మనం పట్టించుకోము. మన ఆశయాలు మన ఆలోచనలే మనకు ముఖ్యం ఎంతమంది ఎలా చస్తే మనకి ఏమిటి. కవి శ్రీశ్రీ గారు చెప్పినట్లు మనది ఒక బ్రతుకేనా సందులలో గొందులలో పందుల వలె అని మనకి మనం ప్రశ్నించుకునే సమయం ఆసన్నమయ్యే వరకు మనకేం పట్టవు. కాగా ఇకమూగ జీవాలలో సైతం ప్రత్యేకత కనపరుస్తుంటారు. మూగజీవాలంటే మనుషుల లాగా మాట్లాడడం పోట్లాడటం పొగడటం శాపనార్థాలు పెట్టడం చేయలేవు అని అర్థం. వాస్తవానికి కొందరు ఆహార పదార్థాలుగా తినే అనేక మూగజీవాలు మనకు ఎలాంటి అపకారం చేయవు. కష్ట, నష్టాలు కలిగించవు కానీ వాటిపై ఎలాంటి దయ ఉండదు. వివాహ భోజ నంబు ఇష్టమైన వంటకంబు అవన్నీ నాకుచాలు అని పాడు కుంటూ తింటున్నారు. నిజమేనేమో కేవలం నష్టం కలుగజేసే వాటిని చంపేస్తున్నారు. గాయపరిచి ప్రాణాలు తీసే వాటి పట్ల దయ చూపిస్తున్నారు. •

# రక్షణకు మరో రూ.50వేల కోట్లు!

## పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రతిపాదనలు



**న్యూఢిల్లీ,మే 16:** ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణరంగాన్ని మరింత బలోపేతంచేసేందుకుగాను కేంద్రం 50 వేల కోట్లు అదనపు నిధులు కేటాయించింది. అనుబంధ బడ్జెట్ గ్రాంట్లలో ఈనిధులు కేటాయించడం జరుగుతుందని, ఈమొత్తంతో రక్షణరంగానికి ఈ బడ్జెట్‌లో మొత్తం ఏడు లక్షలకోట్లు కేటాయించినట్లవుతుందని రక్షణశాఖ ప్రకటించింది. ఆసయుధ బలగాలకోసం మొత్తం 6.81 లక్షలకోట్లు కేటాయించారు. 2025/26 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ఈ కేటాయింపులనుప్రకటించారు. గత బడ్జెట్‌లో పొందుపరిచిన 6.22 లక్షలకోట్లకంటే 9.2శాతం ఎక్కువ కేటాయింపులు జరిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశంలో ఈ పెంచిన కేటాయింపులకు అనుమతులు పొందుతారు. ఈ నిధులు రీసెర్చి డెవలప్‌మెంట్, ఆయుధ కొనుగోళ్లు, ఆయుధసామగ్రి సమీకరణ ఇతర అత్యవసర సామగ్రిని కొనుగోలుకు వినియోగిస్తారు. నరేంద్రమోడీ పాలనలో 2014నుంచి కూడా రక్షణరంగానికి ప్రాధాన్యత పెరిగింది. 2.29 లక్షలకోట్లు 2014/15 బడ్జెట్‌లో కేటాయిస్తే ఈసారి ఏకంగా మొత్తం బడ్జెట్‌లో 13శాతం రక్షణరంగానికి కేటాయింపులు జరిపారు. పాక్‌తో మరింత ఉద్రిక్తతలు పెరుగుతుండటం, పహల్గాంవ్‌లో ఉగ్రదాడుల తర్వాత రక్షణరంగానికి అత్యంత ప్రాధాన్యత పెరిగింది. ఆపరేషన్ సింధూర్‌తో భారత రక్షణ సంపత్తి సామర్థ్యం ప్రపంచానికి తెలిపింది. ఇజ్రాయిల్ తరహాఐరన్‌డోమ్‌లాగే భారత రక్షణ వ్యవస్థను కూడా దుర్భేధ్య వ్యవస్థగా మార్చింది. ఆకాశ్ మిసైల్ వంటి వాటితో రక్షణ వ్యవస్థను మరింత బలపరిచింది. అప్పటినుంచి సాయుధ శక్తులు భార్గవాస్త్రను కూడా పరీక్షలుచేసారు. తక్కువ వ్యయంతో నిర్మించిన కౌంటర్‌డ్రోన్ వ్యవస్థను సమర్థవంతంగా పరీక్షించారు. వందగంటలపాటు జరిగిన భారత్‌పాక్ దాడుల తర్వాత రాజ్‌నాథ్ సింగ్ రక్షణరంగ సామగ్రిని దేశీయంగానే ఉత్పత్తిని చేసేందుకు మరింతగా సుముఖంగా ఉన్నారు. భారత్ సింధు నదీజలాల ఒప్పందం నిలిపివేత,పాక్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేయడం వంటి చర్యలతో భారత రక్షణరంగ పటిష్టత మరింతపెరిగిందనే చెప్పాలి. పాక్ ఆక్రమించిన కాశ్మీర్‌ను వెంటనే అప్పగించాలని, ఉగ్రస్థావరాలు, ఉగ్రవాదులకు స్థానంలేకుండా చేసినప్పుడే పాకిస్తాన్‌తో చర్చలుంటాయని, పాక్‌భారత్ వివాదంలో బయటి వ్యక్తులప్రమేయం అంగీకరించబోమని, మధ్యవర్తుల ప్రమేయం అనవసరమని, ద్వైపాక్షికమని స్పష్టం చేసారు. దీనితోపాటే పిఓకేను తక్షణమే అప్పగించాలన్న డిమాండ్‌కు అనుగుణంగానే అంతర్జాతీయంగా పాక్‌ను ఏకాకిచేసే లక్ష్యంతో భారత్ వెళుతున్న సంగతి తెలిసిందే.

# భారత్ సమీపంలో చైనా గూఢచారి నౌక..

## పాకిస్థాన్‌ను ఆదుకునేందుకేనా?




**న్యూఢిల్లీ, మే 16:** పాకిస్థాన్ సహా, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసేందుకు మన బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించిన సంగత తెలిసిందే. ఆపరేషన్ జరిగిన వెంటనే భారత్ జలాల్లో చైనాకు చెందిన గూఢచారి నౌక 'ద యాంగ్ యిహావో' కదలికలు కనిపించడం చర్చనీయాంశమైంది. ఇది పాక్-చైనా బంధాన్ని తెలిపేలా ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు జాతీయ మీడియా కథనం రాసుకొచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో చైనా నౌక భారత జలాలకు సమీపంలో సంచరించడం పలు అనుమానాలకు తావిచ్చింది. మన సముద్ర జలాల్లోని భారత నౌకల కదలికలు, నిఘా, ప్రతిస్పందన సామర్థ్యాన్ని, బలాంతర్గాముల కదలికలను హైడ్రోగ్రాఫిక్ పరికరాల సాయంతో చైనా పసిగట్టే అవకాశం ఉందని ఆ వర్గాలు వెల్లడించాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత అరేబియా సముద్రం, హిందూ మహా సముద్రంలో ఉత్తరం వైపు మన నౌకాదళం అత్యంత అప్రమత్తమైన సంగతి తెలిసిందే. ఐఎన్ఎస్ విక్రాంత్, బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధ నౌకలు, జలాంతర్గాములను మోహరించింది. ఆ గూఢచారి నౌకకు ఉన్న అధునాతన సెన్సర్లతో ఐఎన్ఎస్ విక్రాంత్ సహా భారత యుద్ధ నౌకల కదలికతలను పసిగట్టేందుకు వీలుంది. పాక్‌కు తమ మద్దతు ఉందని సంకే తాలు పంపేందుకు, నిఘా సమాచారాన్ని సేకరించేందుకు ఈ మోహరింపు ఉపయోగిం చుకొని ఉండొచ్చని అనుమానాలు. ఒకవేళ పాకిస్థాన్‌లోని కరాచీపై భారత్ దాడి చేసేందుకు సన్నాహాలు చేస్తే, వాటిని ముందుగానే పసిగట్టి, సదరు సమాచారాన్ని పాకిస్థాన్‌కు తెలియజేసేలా ఈ మోహరింపు ఉండి ఉండొచ్చు. చైనా ప్రతిష్ఠాత్మక బెల్ట్ అండ్ రోడ్ ఇన్షియేటివ్ (బిఆర్ఐ) కింద చైనా-పాకిస్థాన్ ఎకానమిక్ కారిడార్ నిర్మాణం జరుగుతోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్ మీదుగా సిపెక్ ప్రాజెక్టు చేపట్టడంపై భారత్ మొదటి నుంచీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఈ ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే పాక్‌లో రాజకీయంగా, ఆర్థికంగా స్థిరమైన పరిస్థితులు ఉండటం డ్రాగన్‌కు అత్యంత కీలకం. అది కూడా నిఘా వెనక కారణం కావొచ్చు. ఈ నౌక భారత నౌకాదళ విభాగాల మధ్య కమ్యూనికేషన్‌కు అడ్డంకులు సృష్టించగలదు. యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్‌లో కీలకమైన జలాంతర్గాములు రాకపోకలను ఇది మ్యాప్ చేయగలదు. అలాగే ఇక్కడ సేకరించిన సమాచారాన్ని పాక్‌లో నిర్మించాలనుకుంటున్న మిలిటరీ లాజిస్టిక్స్ బేస్ కోసం ఉపయోగిం చుకోవచ్చు. హిందూ మహా సముద్రంలో ఇలా చైనా నౌకల కదలికలు ఉండటం ఇదే తొలిసారి కాదు. 2024లో యువాన్ వాంగ్-6 వంటి నౌకలను మోహరించింది. ఈ ప్రాంతంతో భారత ఆధిపత్యాన్ని సవాలు చేసే లక్ష్యంగానే ఈ చర్యలు ఉన్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# చార్‌ధామ్ యాత్రకు తగ్గిన భక్తులు

**డెహ్రాడూన్, మే 16:** ఛార్‌ధామ్ యాత్రలో భాగమైన గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌ఆలయ ద్వారాలు తెరుచుకున్నాయి. దీంతో, పూర్తిస్థాయిలో చార్‌ధామ్ యాత్ర మొదలైంది. ఈ యాత్రలో భక్తుల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. చార్‌ధామ్ యాత్రలో మొదటి రెండు వారాల్లో భక్తులు 6,62,446 మంది భక్తులు గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలను సందర్శించారు. అయితే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 31 శాతం భక్తుల సంఖ్య తగ్గింది. ఈ ఏడాది ఏప్రిల్ 30 నుంచి మే 13 వరకు 6,62,446 మంది భక్తులు ఆలయాలను దర్శించుకున్నారు. అదే గత ఏడాది యాత్ర ప్రారంభమైన మే 10 నుంచి మే 23 వరకు 9,61,302 మంది భక్తులు సందర్శించినట్లు ఎస్‌డీసీ ఫౌండేషన్ అనే సంస్థ వెల్లడించింది. జమ్మూ కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి, భారత్‌పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల ప్రభావం భక్తులపై పడిందని ఆ సంస్థ పేర్కొంది. కాగా భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు తగ్గిన నేపథ్యంలో రానున్న రోజుల్లో యాత్రకు వచ్చే వారి సంఖ్య పెరుగుతుందనే అభిప్రాయాన్ని ఆ సంస్థ వెల్లడించింది. కాగా చార్‌ధామ్ యాత్ర ప్రారంభమన తొలిరోజు కార్యక్రమాల్లో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ పాల్గొన్నారు. ఆలయ ద్వారాలు తెరుచుకునే సమయంలో భారత ఆర్మీకి చెందిన ఘర్వాల్ రైఫిల్స్ సైనికులు సంప్రదాయ భక్తిగీతాలను ప్లే చేశారు. ఆలయం పరిసరాల్లో ముఖ్య సేవక్ భండారా వద్దభక్తులకు ముఖ్యమంత్రి స్వయంగా ప్రసాదం పంపిణీ చేశారు. భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఈ సందర్భంగా సీఎం తెలిపారు. యాత్రా మార్గాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని, యాత్రికుల రాకపోకలను నిశితంగా పరిశీలిస్తున్నామని సీఎం పుష్కర్ సింగ్ ధామీ అన్నారు. స్థానికులు ఎంతో మందికి ఉపాధి కల్పించే ఛార్‌ధామ్ యాత్ర రాష్ట్రానికి జీవనాడి అని, ఏడాదంతా ఆధ్యాత్మిక యాత్రలకు అవకాశం కల్పించే ఉద్దేశంతో శీతాకాల తీర్థయాత్రలకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. కేదార్‌నాథ్ ఆలయ అభివృద్ధి కోసం రూ.2 వేల కోట్లు కేటాయించామని, భక్తుల సౌకర్యార్థం గౌరీ కుండ్ నుంచి కేదార్‌నాథ్ వరకూ రోప్‌వే నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపిందని ఆయన తెలిపారు.

# బిఎల్వోలకు ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు




**న్యూఢిల్లీ, మే 16:** క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా సంస్కరణలు చేపట్టింది. అందులో భాగంగా మొదటిసారి బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓ)లకు ప్రామాణిక గుర్తింపు (ఐడీ) కార్డులు జారీ చేయాలని నిర్ణయించింది. వివిధ రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ అధికారులు ఎదుర్కొంటున్న సవాళ్లను గమనించిన ఎలక్షన్ కమిషన్, వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా బీఎల్ఓలకు, పౌరులకు మధ్య అంతరాలు తొలగించి, వారిని మరింత ఇంటరాక్టివ్‌గా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు బూత్ లెవల్ అధికారులను గుర్తించడానికి మన దేశంలో ఎక్కడా ప్రత్యేకమైన గుర్తింపు కార్డులు లేవు. అంతేకాదు ప్రస్తుతం సంబంధిత అధికారులు జారీ చేస్తున్న కార్డులపై ఈసీఐ పేరు కూడా ఉండడం లేదు. కానీ త్వరలో జారీ చేయనున్న గుర్తింపు కార్డ్ పై భాగంలో పోల్ ప్యానల్ లోగో, పేరు ఉంటుంది. దాని కింద బీఎల్ఓ ఫొటో, పేరు ఉంటుంది. అలాగే బీఎల్ఓ విధులు నిర్వర్తించే అసెంబ్లీ నియోజకవర్గం పేరు కూడా ఉంటుంది. కార్డ్ దిగువ భాగంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) సంతకం ఉంటుంది. బీఎల్ఓలకు ఈ ఐడీ కార్డులు ఉండడం వల్ల, పౌరులు వారిని సులభంగా గుర్తించగలుగుతారు. వారికున్న సందేహాలను అడిగి, తగిన సమాధానం పొందగలుగుతారు. దీని వల్ల ఎన్నికల కార్యకలాపాలు చాలా సులభతరం అవుతాయని ఓ సీనియర్ ఎన్నికల అధికారి చెప్పారు. కొన్నిసార్లు బీఎల్ఓలు ఇంటింటికీ తిరిగి పనిచేయాల్సి ఉంటుంది. కానీ వారికి సరైన గుర్తింపు కార్డు లేకపోవడం వల్ల ప్రజలు వారిని అనుమానిస్తున్నారు. దీని వల్ల క్షేత్రస్థాయిలో బీఎల్ఓలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే వారికి ఐడీ కార్డులు జారీ చేయనున్నాం. దీని వల్ల వారిని గుర్తించడం సులభం అవుతుంది. పౌరులు కూడా వారితో నమ్మకం మాట్లాడడానికి అవకాశం ఏర్పడుతుందని ఆ సీనియర్ ఎన్నికల అధికారి తెలిపారు. బుధవారం ఇండియా ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ సదస్సు జరిగింది. ఇందులో హరియాణా, దిల్లీకి చెందిన బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు (ఈఆర్ఓ)లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ త్వరలో బీఎల్ఓలకు ఐడీ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. కానీ స్పష్టమైన తేదీని మాత్రం వెల్లడించలేదు.

# పార్టీ రాజకీయానికి కేంద్ర బిందువు తుల్‌బుల్ నేవిగేషన్ ప్రాజెక్టు

## సిఎం ఒమర్, మాజీ సిఎం ముఫ్తీలమధ్య మాటల యుద్ధం



**న్యూఢిల్లీ, మే 16:** జమ్ముకాశ్మీర్‌లో పునరుద్ధరించతలపెట్టిన తుల్‌బుల్ నేవిగేషన్‌ప్రాజెక్టు ప్రస్తుత మాజీ సీఎంలమధ్య వివాదాన్ని రేకెత్తించింది. మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ ప్రస్తుతం సరిహద్దుల్లో నెలకొన్న హింస, ఉద్రిక్తత వాతావరణంలో ఈప్రాజెక్టు అత్యవసరంగా చేపట్టడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అయితే మెహబూబా విమర్శలను ఒమర్ అబ్దుల్లా కొట్టివేసారు. మెహబూబా చౌకబారు పబ్లిసిటీకోసం వ్యాఖ్యలుచేస్తున్నారని, పాకిస్తాన్‌లో కొందరిని ప్రసన్నంచేసుకునేందుకే తుల్‌బుల్ నేవిగేషన్‌ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నారని దుయ్యబట్టారు. జీలంనదికి అనుసంధానంగా ఉన్న వూలార్ సరస్సుకు ఈ నదీజలాలే అందుతాయి. బండిపోరా జిల్లాలో ఉన్న ఈ ప్రాజెక్టు 1987లో ప్రారంభించారు. ఆ తర్వాత 2007లో ప్రాజెక్టును పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో నిలిపివేసారు. ఇండస్ జలాల ఒప్పందం ఉల్లంఘిస్తోందని అప్పట్లో పాక్ తీవ్రస్థాయిలో విమర్శలుచేసింది. అయితే గతనెల 23వ తేదీ పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఈ నదీజలాల ఒప్పందం నిలిపివేస్తున్నట్లు భారత్‌ప్రకటించడంతో ఇపుడు ఈప్రాజెక్టును పునరుద్ధరించాలని సీఎం ఒమర్ అబ్దుల్లా నిర్ణయించారు. ఉత్తరకాశ్మీర్‌లో ఉన్న వూలార్ సరస్సుకు ఈ జలాలు వెళుతుంటాయి. ఇప్పటికే తుల్బుల్ నేవిగేషన్ బ్యారేజిలో సివిలపనులు చూస్తున్నామని ఇపుడు ఒప్పందంనుంచి బయటకు వచ్చేసామని అందువల్లనే పనులు ప్రారంభిస్తామని సీఎం తన సోషల్‌మీడియా పోస్టులో వివరించారు. ఈ ఒప్పందం కింద తూర్పుప్రాంతంలోని సట్లెజ్, బియాస్, రవి నదుల జలాలనుంచి 33 మిలియన్ ఎకరాలకు సరిపడే సాగునీరుసాలీనా అందుతుంది. పశ్చిమప్రాంతంలోని సింధు, జీలమ్, చీనాబ్ నదుల నీళ్లు 135 మిలియన్ యాకర్ ఫీట్‌జలాలు సాలీనా పాకిస్థాన్‌కు అందుతాయి. ఇపుడు హడావిడిగా మళ్లీ ప్రారంభించడాన్ని మెహబూబా ముఫ్తీ తీవ్రంగా విమర్శించారు. ఉద్రిక్తతలను మరింత పెంచడమేనన్నారు. కాల్పుల విరమణకు రెండుదేశాలు ముందుకు వచ్చిన సమయంలో ఈ ప్రాజెక్టు పనులు మళ్లీప్రారంభించడంపై ముఫ్తీ తీవ్ర విమర్శలు చేసారు. పిడిపి చీఫ్ మాట్లాడుతూ కేంద్ర పాలితప్రాంతంలో శాంతిసామరస్య వాతావరణం నెలకొని ఉంటుందని నదీజలాలను నిలిపివేయడం అమానవీయమని, అంతేకాకుండా ఈసమస్యను ద్వైపాక్షికంగానే చూడాలని, అంతర్జాతీయం చేయకూడదని వాదించారు. మాజీ సీఎం వ్యాఖ్యలపై అబ్దుల్లాకూడా తీవ్ర స్థాయిలో స్పందించారు. సరిహద్దులకు ఆవలి వైపున కొందరిని ప్రసన్నం చేసుకునేందుకే ముఫ్తీ ఇలాంటి చౌకబారు పబ్లిసిటీ వ్యాఖ్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. తాను నిరంతరం ఈ ఒప్పందాన్ని వ్యతిరేకించానని, ఇపుడు కూడా వ్యతిరేకిస్తానన్నారు. జమ్ము కాశ్మీర్‌ప్రజలు ఈ నదీజలాలను వినియోగించుకునే హక్కులు కలిగి ఉన్నారరని, అందుకోసం తాను నిరంతరం కృషి చేస్తానన్నారు.

# జస్టిస్ బేలా త్రివేదిని విస్మరించిన సుప్రీం బార్



## వీడ్కోలు సభలో చీఫ్ జస్టిస్ చురకలు

**న్యూఢిల్లీ, మే 16:** భారత న్యాయవ్యవస్థలో పదవినుంచి దిగిపోతున్న ఒక మహిళా న్యాయమూర్తిని గౌరవించుకోవడంపై సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ వ్యవహరించిన తీరును సుప్రీం చీఫ్ జస్టిస్ బిఆర్‌గవాయి తప్పుపట్టారు. బార్ అసోసియేషన్ వైఖరిని తాను బహిరంగంగానే విమర్శిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. వాస్తవానికి జడ్జి బేలా త్రివేది జూన్ 2025 నాటికి పదవీ విరమణ పొందాల్సి ఉన్నప్పటికీ వ్యక్తిగత కారణాలపై ఆమె శుక్రవారం పదవి నుంచి దిగిపోయారు. దీనితో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు అందరి సమక్షంలోను సెంట్రల్ హాలులో ఆమెకు వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేసారు.ఇదే సభలో సుప్రీం బార్ అసోసియేషన్‌నుంచి సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబాల్ , ఉపాధ్యక్షులు రచనా శ్రీవాస్తవవ వంటి వారున్నారని, కానీ సుప్రీం బార్ అసోసియేషన్ జస్టిస్ బేలా త్రివేదిని పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు. బార్ ప్రతినిధులుగా కాకుండా వ్యక్తిగతంగా హాజరయిన కపిల్ సిబాల్, రచనా శ్రీవాస్తవలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. జస్టిస్ బేలా త్రివేది సుప్రీం చరిత్రలో 11వ మహిళా న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఎన్నో కీలక తీర్పులను వెలువరించారు. మరెన్నో కీలక తీర్పుల్లో సహ న్యాయమూర్తిగా కూడా కొనసాగారు. న్యాయమూర్తులందరూ ఒకే విధంగా ఉండరని, విభిన్న వ్యక్తిత్వాలతో ఉంటారన్నారు. జస్టిస్ త్రివేది ముక్కుసూటిగాను, నిజాయితీతో వ్యవహరించే న్యాయమూర్తి అని ఆమె కష్టపడిన తీరు, సమైక్యతావైఖరి ఆమెకు ఆస్తిగా నిలిచిందన్నారు. న్యాయవ్యవస్థకు జస్టిస్ బేలా త్రివేదిక ఒక స్థిరాస్తి వంటి వారన్నారు. 2021 ఆగస్టు 31న ఆమె సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతిపొందారు. ఒకేసారి తొమ్మిది మంది కొత్త న్యాయమూర్తుల్లో ముగ్గురు మహిళా న్యాయమూర్తులు ఆనాడు పదవీప్రమాణం చేసారు. వారిలో బేలా త్రివేది ఒకరు. జులై 1995లో ఆమె గుజరాత్‌లోని దిగువకోర్టు జడ్జిగా కెరీర్ ప్రారంభించారు. జూన్ 10వ తేదీ 1960లో గుజరాత్‌లోని పటాన్‌లో జన్మించిన జస్టిస్ త్రివేది న్యాయవాదిగా గుజరాత్‌లో పదేళ్లపాటు పనిచేసారు. సిటిసివిల్ అండ్ సెషన్స్ కోర్టుకు 1995లో న్యాయ మూర్తిగా వచ్చారు. హైకోర్టు రిజిస్ట్రార్ విజిలెన్స్‌గాను, గుజరాత్ ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శిగాను పనిచేసారు. గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తిగా 2011లో నియమితులయ్యారు.

# యుద్ధ విరమణకు త్వరలో పుతిన్‌ను కలిసి ఒప్పిస్తా



## అమెరికా అధ్యక్షుడు ట్రంప్

### శాంతిచర్చలకు హాజరుకాని పుతిన్

**దుబాయి, మే 16:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ త్వరలో భేటీ కానున్నారు. స్వయంగా ఈ విషయాన్ని శుక్రవారం ట్రంప్ వెల్లడించారు. వీలైనంత త్వరగానే పుతిన్‌తో సమావేశం నిర్వహిస్తామని ట్రంప్ అన్నారు. అందుకోసం ముందునుంచే కసరత్తులు చేస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. శుక్రవారం తుర్కియే శాంతి చర్చలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హాజరుకాకపోవడం వల్లే ట్రంప్ ఈ భేటీకి ప్రయత్నాలు ప్రారంభించినట్లుగా తెలుస్తోంది. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు ఈ శాంతి చర్చలను ట్రంప్ ఇటీవల ప్రతిపాదించారు. అందుకోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తన బృందంతో హాజరయ్యారు. రష్యా కూడా తన ప్రతినిధి బృందాన్ని పంపింది. ప్రస్తుతం పశ్చిమాసియా పర్యటనలో ఉన్న డొనాల్డ్ ట్రంప్ మాత్రం రష్యా అధ్యక్షుడు హాజరుకాకపోవడం తనను ఆశ్చర్యానికి గురి చేయలేదని తెలిపారు. తాను లేకుండా పుతిన్ అక్కడికి వెళ్లరని అన్నారు. అంతేకాకుండా పుతిన్‌ను తాను కలవనంత వరకూ ఏమీ జరగదని ట్రంప్ పేర్కొన్నారు. ఇక ఇస్తాంబుల్ చేరుకున్న జెలెన్స్కీ తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌తో భేటీ అయ్యారు. ఆ సమావేశం అనంతరం మాట్లాడుతూ పుతిన్ చర్చలకు రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాలు జరగుతున్న రష్యా ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకాలని 30 రోజులు తాత్కాలిక కాల్పుల విరమణకు అమెరికా ప్రతిపాదించింది. దీనిపై ఉక్రెయిన్ ఆమోదం తెలపాగా, రష్యా మాత్రం తిరస్కరించింది. ఆ తర్వాత శాంతి చర్చలకు పిలుపునిచ్చాయి. దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్ గైర్హాజరయ్యారు. అయితే ఇరుదేశాలు కాల్పుల విరమణ ఒప్పందం జరగాలంటే ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం ఆలోచనలను విరమించుకోవాలని పుతిన్ శాంతి చర్చలకు అంగీరించిన సందర్భంగా మరోసారి డిమాండ్ చేశారు. అలాగే, తాము ఆక్రమించిన ఉక్రెయిన్ భూభాగాల నుంచి వారి బలగాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 2022లో రష్యా ఉక్రెయిన్ యుద్ధం మొదలైన కొత్తలో ఇరు దేశాలు సంధి కోసం ముసాయిదా ఒప్పందాన్ని చేసుకున్నాయని తెలిపారు. అప్పట్లో సంధి చర్చలు విరమించుకుంది తాము కాదని, ఉక్రెయిన్ వాటి నుంచి వైదొలిగిందని పేర్కొన్నారు.



# గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు:82 మంది మృతి

**టెల్అవీవ్, మే 16:** ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. గాజాపై వరుస దాడుల్లో టెల్అవీవ్ విరుచుకుపడుతోంది. తాజాగా దక్షిణ గాజాలోని ఖాన్‌యూనిస్, దేర్ అల్-బలా నగర శివార్లపై వైమానిక దాడులు చేసింది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు కొనసాగిన ఈ దాడుల్లో 82 మంది మృతి చెందినట్లు అక్కడి ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. మృతదేహాలను నాజర్ ఆస్పత్రికి తరలించారని ఆరోగ్య అధికారులు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యప్రాచ్యం పర్యటనలో ఉండగా గాజాపై ఇజ్రాయెల్ విస్తృతమైన దాడులకు పాల్పడడం గమనార్హం. కాగా తాజా దాడులపై ఇజ్రాయెల్ సైన్యం ఎటువంటి ప్రకటనా చేయలేదు. బుధవారం టెల్అవీవ్ గాజాపై చేసిన దాడుల్లో 70 మందికిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.
ఇటీవల అగ్రరాజ్యం మధ్యవర్తిత్వంతో హమాస్-ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదిరింది. దీంతో ఇరువర్గాల బందీలను విడుదల చేస్తున్నాయి. గాజాతో యుద్ధపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇటీవల మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గాజాలో తమ యుద్ధాన్ని ఆపడానికి ఎటువంటి మార్గం లేదని స్పష్టం చేశారు. హుతీలు తమపై దాడులు జరపడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హుతీలను కచ్చితంగా ఎదురుదెబ్బ తీస్తామన్న ఆయన గతంలో ఐడిఎఫ్ చేసిన దాడులను గుర్తుపెట్టుకోవా లన్నారు. ఈసారి దాడులు మామూలుగా ఉండవని బాంబుల మోతలతో హోరెత్తుతాయని హెచ్చరించారు. దీంతో యుద్ధ విరమణ ఆశలు సన్నగిల్లాయి. గాజాలోని పాలస్తీనియనుల్ని ఖాళీ చేయాలని గతంలో ప్రతిపాదించిన ట్రంప్ గురువారం పశ్చిమాసియాలో మాట్లాడుతూ గాజాను అమెరికా అధీనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గాజాలో కూలిన శిథిలాల కిందే ప్రజలు ఉంటున్నారని అది ఆమోద యోగ్యం కాదని పేర్కొన్నారు. గాజాకు సంబంధించి తనకు మంచి ఆలోచనలు ఉన్నా యని ఆ ప్రాంతాన్ని స్వేచ్ఛా మండలంగా మలచడానికి కృషి చేస్తానని అన్నారు.

# సౌదీ అరేబియాను షేక్ చేస్తున్న పాక్ బిచ్చగాళ్లు!



**ఇస్లామాబాద్, మే 16:** 'మేము ఏ మిత్రదేశానికి వెళ్లినా అడుక్కోవడానికే వచ్చామన్నట్లు చూస్తారు' ఇది దాదాపు మూడేళ్ల క్రితం ప్రస్తుతం పాక్ పిఎం షెహబాజ్ షరీఫ్ ఓ సమావేశంలో చేసిన వ్యాఖ్యలు. ఆయన ఏ ఉద్దేశంతో అన్నారో గానీ దాని మిత్ర దేశాలను మాత్రం పాక్ బిచ్చగాళ్లు హడలెత్తిస్తున్నారు. యాచకులను ఎగుమతి చేసే దేశంగా అయాచిత అపకీర్తిని పొందింది. తాజా సౌదీ అరేబియాలో పాకిస్థాన్‌కు చెందిన 5,033 మంది పాక్ బిచ్చగాళ్లను వారి స్వదేశానికి బలవంతంగా పంపించింది. మరో 369 మందిని ఇతర దేశాలకు అప్పగించింది. ఈ విషయాన్ని పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహసిన్ నక్వీ ఇటీవల నేషనల్ అసెంబ్లీ (ఆ దేశ పార్లమెంట్)లో వెల్లడించిట్లు డాన్ పత్రిక కథనంలో పేర్కొనడం గమనార్హం.

**సంపన్న ప్రావిన్స్‌ల నుంచే అత్యధిక మంది:** ఇక 2024 జనవరి నుంచి తమ మిత్ర దేశాలు తరిమేసిన పాక్ బిచ్చగాళ్ల సంఖ్యను కలుపుకొంటే ఇది 5,402 చేరుతుందని వెల్లడించారు. వీరిని సాగనంపిన వారిలో సౌదీతోపాటు ఇరాక్, మలేసియా, ఒమన్, ఖతార్, యుఎఇ ఉన్నాయి. ఈ మొత్తంలో సింధీ ప్రావిన్స్‌కు చెందిన వారు 2,795 మంది, పంజాబ్ ప్రావిన్స్ నుంచి 1,437,కెపి నుంచి 1,002, బలోచిస్థాన్ 125, పిఒకె 33, మరో 10మంది ఇస్లామాబాద్ నుంచి ఉన్నారు.

**వీసా సమస్యలు:** పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసీఫ్ ఏప్రిల్ 19న సియాల్‌కోట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ దేశంలో యాచన ఓ పెద్ద సమస్యగా మారిందన్నారు. దీని వల్ల దేశాలు వీసాలు జారీ చేయడం లేదని చెప్పారు. దేశంలో దాదాపు రెండుకోట్ల మంది యాచకులు ఉన్నట్లు చెప్పారు.వీరి నెలసరి ఆదాయం 4,200కోట్లపాకిస్థానీ రూపాయలు అని ఆయనే వెల్లడిం చారు. సియాల్‌కోట్ నుంచి వారిని రెండుసార్లు ఏరివేస్తే మళ్లీ తిరిగి వచ్చారన్నారు. 2023లో పాక్ సెనెట్ ప్యానెల్ ఎదుట నాటి ఓవర్సీస్ మినిస్ట్రీ సెక్రటరీ జుల్ఫీకర్ హైదర్ మాట్లాడుతూ విదేశాల్లో అరెస్టు అవుతున్న 90 శాతం బిచ్చగాళ్లు పాక్‌కు చెందినవారని వెల్లడించారు. చాలామంది యాత్రికుల వీసాలను తీసుకొని సౌదీ, ఇరాన్, ఇరాక్ వంటి ప్రదేశాలకు వెళ్లి అడుక్కుంటున్నట్లు చెప్పారు. వీరికి జపాన్ కొత్త కేంద్రంగా మారుతోందని నాడు వెల్లడించారు.

# ఇండియా కూటమిలో అనిశ్చితి వాస్తవమే: కాంగ్రెస్ నేత చిదంబరం



**న్యూఢిల్లీ, మే 16:** బిజెపి అన్ని విధాలుగా బలంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కొనియాడారు. అదే సమయంలో విపక్ష ఇండియా బ్లాక్ భవిష్యత్తుపై అనుమానం వ్యక్తం చేశారు. కూటమిలో అనిశ్చితి నెలకొన్న విషయం వాస్తవమేనని అంగీకరించారు. దీనిపై బిజెపి వ్యంగ్యాస్త్రాలు విసిరింది. ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చిదంబరం మాట్లాడుతూ 'ఇండియా బ్లాక్ చెక్కుచెదరకుండా ఉంటే చాలా సంతోషం. కానీ అది బలహీనంగా కనిపిస్తోంది. కానీ అది పుంజుకోవడానికి సమయం ఉంది. అదే బిజెపి విషయానికొస్తే వ్యవస్థీకృతంగా బలంగా ఉంది. నా అనుభవం, చరిత్ర చూస్తే ప్రతి విభాగంలోనూ పటిష్టంగా ఉన్న బిజెపి లాంటి పార్టీ మరొకటి లేదు. ప్రతి వ్యవస్థను నియంత్రించగల, స్వాధీనం చేసుకోగల శక్తి కలిగి ఉంది. అలాగే దానిని సవాలు చేయాలంటే విపక్ష కూటమి అన్ని విభాగాలను మెరుగుపరచుకోవాలి. ఈ పరిస్థితుల్లో 2029 ఎన్నికలు అత్యంత కీలకం' అని చిదంబరం అభిప్రాయపడ్డారు. దీనిపై బిజెపి స్పందించింది. వరుస ఓటములు కాంగ్రెస్‌ను బాధించాయని ఆ పార్టీ నేత అమిత్ మాలవీయ ఎద్దేవా చేశారు. 'చిదంబరం అంచనా ప్రకారం విపక్ష కూటమిలో అనిశ్చితి ఉంది. బిజెపి బలమైన పార్టీ. కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదని రాహుల్‌గాంధీ అత్యంత సన్నిహితులకు కూడా తెలుసు' అని మరో నేత ప్రదీప్ బండారీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు.

## విశాఖ లో సేంద్రియ మామిడి పండ్ల మేళా

### శని, ఆది వారాలలో విశాలాక్షి నగర్ బివికె కళాశాలలో అరుదైన మామిడి పండ్ల మేళాకు తరలి రండి

**విశాఖపట్నం, మే 17, ప్రభాత వార్త :**
సేంద్రియ మామిడి పండ్ల మేళాను జయప్రదం చేయమని గో ఆదారిత ప్రకృతి ఆధారిత రైతుల సంఘం కార్యదర్శి పాలెం నేచురల్స్ అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం విశాలాక్షి నగర్ లోని బివికె విద్యా సంస్థలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం సాయంత్రం 5 గంటల నుండి ఆదివారం రాత్రి వరకు విశాలాక్షి నగర్ బివికె కళాశాలలో మామిడి పండ్లు మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేళాలో పంచదార కలిశాలు, పండూరి మామిడి, కొత్తపల్లి కొబ్బరి, స్వాగతం, అమృతం, పాపారాజు గోవా, నాగులపల్లి ఇరసాలు, హైదర్ సాయిబు, జహంగీర్, పెద్ద రసాలు, చిన్న రసాలు, బంగినపల్లి, సువర్ణ రేఖ కొబ్బరి అంటు, ముంత మామిడి ,సన్నాకులు, దొండకాయ , ఇమామ్ పసంద్ తదితర రకాలు ఈ మేళాలో అమ్మకానికి అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ మేళా కు వచ్చే వారు గుడ్డ సంచులు, గోగు నార సంచులు తీసుకుని రావాల్సిందిగా కోరుతున్నామన్నారు . సమావేశంలో సంఘం నేతలు రుషి, నరేంద్ర, అశోక్ కుమార్, అప్పాజీ, సత్య మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో ప్రారంభమైన కంటైనర్ ఫ్రైట్ స్టేషన్

(7వ పేజీ నుంచి తరువాయి)
ప్రారంభించారు. కాకి నాడ సీ పోర్టు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మురళీ ధర్, శ్రావణ్ గ్రూప్ ఎండీ జి.సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటైన ఈ కంటైనర్ ఫ్రైట్ స్టేషన్తో కాకినాడ పారిశ్రామికంగా మరింత ఎదగనుందన్నారు. ప్రస్తుతం ఇటువంటి కంటైనర్ ఫ్రైట్ స్టేషన్లు విశాఖలో పది ఉన్నాయన్నారు. కాకినాడలో షి ప్పింగ్ ఆధారిత వ్యాపారం మరింత పుంజుకోనుందని తెలిపారు. వ్యాపారులు కంటైనర్ ఎగుమతుల కోసం చెన్నై, విశాఖ వెళ్లకర్లేకుండా ఇక్కడి నుంచే విదేశాలకు ఎగుమతులు చేయ వచ్చని వివరించారు. ఈ కేంద్రం ఆక్వా పార్మా, రైస్, రా షుగర్ దిగుమతికి ఉపయోగపడుతుందన్నారు. కాకినాడ సీ పోర్టు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మురళీధర్ మాట్లాడుతూ ఎగుమతుదారులకు సరైన సదుపాయాలు లేక కాకినాడలో కంటైనర్ వ్యాపారం చాలా తక్కువగా జరుగుతోందన్నారు. ఈ కేంద్రం రాకతో అన్ని షిప్పింగ్ కంపెనీలు త్వరలో కార్యకలాపాలు మొదలుపెడతాయన్నారు. ఫ్రైట్ స్టేషన్ ఏర్పాటుకు మొదట్లో చాలా పెట్టుబడి పెట్టాల్సి ఉంటుందన్నారు. పోర్టు, కస్టమ్స్, ఫ్రైట్ స్టేషన్ కలిసి కాకినాడ పారిశ్రామి కంగా అభివృద్ధి చెందేలా తోడ్పాటు అందిస్తామన్నారు. ప్రధానంగా బియ్యం ఎగుమతులకు కంటైనర్లు చాలా ఉపయోగమన్నారు. శ్రావణ్ గ్రూప్ ఎండీ సాంబశివరావు మాట్లాడుతూ కాకినాడలో తాము ఏర్పాటుచేసిన కంటైనర్ కేంద్రం ఎగుమతులకు ఎంతోగానే కలిసివస్తుందన్నారు. పది ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా ఒకేసారి మూడువేల కంటైనర్లను హ్యాండిల్ చేయవచ్చన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో 2004లో తమ సంస్థ తొలి సీఫ్ఎస్ ఏర్పాటు చేసిందన్నారు. ఆ తర్వాత మరొకటి ఏర్పాటు చేయగా మూడోది కాకినాడ లో ఏర్పాటు చేశామని వివరించారు. కార్యక్ర మంలో కస్టమ్స్ అధికారులు, షిప్పింగ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 93 వ వార్డులో నగర మేయర్ విస్తృత పర్యటన

(7వ పేజీ నుంచి తరువాయి)
ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్. వి. నరేష్ కుమార్ కు ఆదేశించారు. కృష్ణానగర్ , విరాట్ నగర్ లో ప్రధాన గెడ్డ, కాలువల మరమ్మతులను చేపట్టేందుకు అంచనాలను సిద్ధం చేయాలని, నివాసాలు పెరిగినందున పంచాయతీ కాలం నాటి రోడ్లు అయినందున చాలా చోట్ల రోడ్లు మరమ్మతులకు గురయ్యాయని స్థానికులు కోరగా వాటిని పరిశీలించి రోడ్ల విస్తరణకు ప్రతిపాదనలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశిస్తూ,అందుకు స్థానికులు కూడా సహకరించాలని మేయరు తెలిపారు. విరాట్ నగర్ లో గల స్మశాన వాటిక నందు మౌలిక సదుపాయాలను కల్పించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని, ప్రహ్లాదపురంలో అసంపూర్ణంగా వున్న యు జి డి పనులను 15 రోజులలో పూర్తి చేసి ప్రతి ఇంటికి కనెక్షన్లను అందించాలని, పలుచోట్ల కాలువలు, కల్వర్ట మరమ్మతులను గమనించి వాటిని పరిశీలించి మూడు రోజుల్లో నివేదికను సమర్పించాలని, సమీపంలోనున్న కమ్యూనిటీ హాల్ నందు మొదటి అంతస్తు నిర్మాణానికి ప్రతిపాదనలు చేపట్టాలని, కోనేరు అభివృద్ధి పనులను ప్రారంభం కాకపోవడం పై ఆరా తీస్తూ 25వ తేదీ నాటికి సంబంధిత కాంట్రాక్టర్ ప్రారంభించనట్లయితే ఆ పనిని రద్దుచేసి కొత్త టెండర్లను పిలవాలని కార్యనిర్వాహక ఇంజనీర్ దిలీప్ ను మేయర్ ఆదేశించారు . అనంతరం వితంతు పింఛను మంజూరు చేయాలని ఒక వితంతువు కోరగా పరిశీలించి వెంటనే పింఛను అందించే ఏర్పాటు చేయాలని ,94 వ వార్డు ఎస్ ఎస్ ఎస్ కొబ్బరి తోట నివాసితులు ఖాళీ స్థలంలో పార్కును మంజూరు చేయాలని వినతి పూర్వకంగా కోరగా వాటిని పరిశీలించి నివేదిక అందించాలని ఎసిపి శాస్త్రికి , జోనల్ కమిషనర్ హేమావతికి మేయర్ సూచించారు. పర్యటనకు హాజరైన సచివాలయాల కార్యదర్శులతో మాట్లాడుతూ సచివాలయాల్లో ప్రజలకు అందించవలసిన సేవలు అసంతృప్తిగా ఉన్నాయని చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని వారిని మేయర్ ఆదేశించారు. వార్డులలో ప్రజలకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలలో, అందించవలసిన సంక్షేమ పథకాలలో అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా అధికారులు, ఉద్యోగులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ హేమావతికి మేయర్ సూచించారు. ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీర్ సంపత్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీధర్ ,మురళీకృష్ణ, సహాయ వైద్యాధికారి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ సెల్

(7వ పేజీ నుంచి తరువాయి)
పట్టణం, స్థానిక టీడీపీ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100శాతం అమలుపరుస్తామని అన్నారు. టీడీపీ శ్రేణుల వినతులను తీసుకొని స్వయంగా అధికారులకు ఫోన్ ద్వారా తెలిపారు. విదేశీ విద్య కోసం ఆర్థిక సహాయం చేయాలని కోరిన ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన టీడీపీ శ్రేణుల కార్యకర్తల పిల్లలను ఎన్టీఆర్ మోడల్ స్కూల్ సీట్ కోసం వారికి వినతులు అందజేయగా నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి సహాయం చేస్తామని అన్నారు. అంతేకాకుండా ఇండ్ల స్థలాలు, పింఛన్లు, సీసీ రోడ్లు, కాలువల కోసం వినతులు అందజేయగా శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత వైకాపా ప్రభుత్వంలో అన్యాయంగా తొలగించిన తమ పింఛనులను మరలా ఇవ్వాలని కోరగా వారు ఎంపీడీఓ తో మాట్లాడారు. దివ్యాంగుల వారి సమస్యల కోసం వినతి పత్రాన్ని అందజేయగా, సమస్యల పరిష్కారం కోసం హామీ ఇచ్చారు. అంతేకాకుండా వ్యవసాయ బోర్ కనెక్షన్ కోసం, గ్రామంలో వీధి లైట్లు కోసం వినతి చేయగా విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని కోరారు. అంతేకాకుండా 2014-2019 మధ్యలో వర్కులు చేసిన టీడీపీ శ్రేణులు తమకు నేటికీ బిల్లులు రాలేదని వారికి తెలియజేయగా నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కొంతమంది మహిళలు తమకు 2014 టీడీపీ ప్రభుత్వ హయాంలో కేటాయించిన టిడ్కో గృహాలను గత వైకాపా ప్రభుత్వం రద్దు చేసిందని విజ్ఞప్తి చేయగా అర్హులకు ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

(7వ పేజీ నుంచి తరువాయి)
పద్ధతిలో జాయింట్ గా డెవలప్మెంట్ చేసేందుకు గల అవకాశాలను వివరిస్తూ చైర్పర్సన్ ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్ కె.విశ్వనాథన్ వివరించారు. పశ్చిమ బెంగాల్ లోని ఖరగ్పూర్ నుంచి విశాఖపట్నం వరకు బీచ్ కారిడార్ ను అభివృద్ధి చేసేదిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యల కారణంగా, ఇప్పటికే డబుల్ డెక్కర్ మోడల్ లో డీపీఆర్ సిద్ధం అయిన రైలు ప్రాజెక్ట్ పనులు 3 నుండి 6 నెలల వ్యవధిలో ప్రారంభం అయ్యి, వచ్చే మూడున్నర ఏళ్ల కాలంలో పూర్తి అవుతాయని తెలిపారు. అదేవిధంగా ప్రతిపాదిత భూమి కన్వెన్షన్ సెంటర్, హాస్పిటాలిటీ, రెసిడెన్షియల్, కమర్షియల్, ఎంటర్టైన్మెంట్ తదితర నిర్మాణాలకు అనువుగా ఉన్న ప్రదేశమని, మెట్రో స్టేషన్కు 100 మీటర్ల దూరంలోనే ఉందని, ముఖ్యమైన రహదారులతో అనుసంధానమై ఉన్నదని, డేటా సిటీ ఆఫ్ సౌత్ కాపులుప్పాడకి 1 %కిమీ దూరంలో ఉండడం సమీపంలోనే %ం% సిటీ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరువలో ఉండడం ఈ భూమికి అదనపు ఆకర్షణ అని తెలిపారు. దేశంలోనే విశిష్ట స్థానం కలిగిన విశాఖపట్నానికి రాబోయే కాలంలో అభివృద్ధి పరంగా ఉజ్వల భవిష్యత్తు ఉందని అన్నారు. ఈనెల 23న హైదరాబాదులో మరియు 30న బెంగళూరు లో ఈ భూమికి సంబంధించి వీఎంఆర్డీఏ రోడ్ షో నిర్వహిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ రమేష్, చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, బలరామరాజు, ప్రణాళికాధికారులు వేంకటేశ్వర రావు, అరుణవల్లి, చాముండి, మౌనిక, ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహానాడులు ఘనంగా నిర్వహించాలి

(7వ పేజీ నుంచి తరువాయి)
అసెంబ్లీ నియోజకవర్గాలలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. 18, 19, 20 తేదీలలో నియోజకవర్గ మహానాడులు, 22, 23 తేదీలలో పార్లమెంట్ మహానాడులు నిర్వహించాలని తెలిపారు. మహానాడులో తీసుకున్న తీర్మానాలను కేంద్ర కార్యాలయానికి పంపించాలని, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు, నాయకులు, మహిళలను మహానాడు కార్యక్రమానికి ఆహ్వానించి జయప్రదం చేయాలని కోరారు. నియోజకవర్గ మహానాడు తీర్మానాలను 21వ తేదీ లోపల, పార్లమెంట్ మహానాడు తీర్మానాలను 24వ తేదీ లోపల కేంద్ర కార్యాలయానికి పంపించాలని తెలిపారు.

## మాతా,శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలి

(7వ పేజీ నుంచి తరువాయి)
మాతాశిశుమరణాలు, వ్యాదినిరోదకటీకాలు, మలేరియా, డెంగ్యూ తదితర అంశాలపై వెద్యాదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ తదుపరి సమీక్షా సమావేశానికి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన సమగ్ర సమాచారంతో హాజరుకావాలని ఆదేశించారు. నూతన దంపతులు, గర్బిణీ స్త్రీలు, శిశువుల రిజిస్ట్రేషను సక్రమంగా నమోదుచేయాలని తెలిపారు. హైరిస్క్ కేసులు, బరువుతక్కువగల పిండాల కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి పౌష్టికాహారం సక్రమంగా అందించాలని, హైరిస్కు గల కేసులను ముందుగానే ఆసుపత్రులకు తరలించి మాతాశిశు మరణాలను కంట్రోల్ చేయాలని తెలిపారు. అబార్షన్లు అధికంగా చేస్తున్న ఆసుపత్రులపై నిఘా పెట్టాలని, అబార్షన్లుకు గల కారణాలపై నివేదిక అందించాలని తెలిపారు. శిశువులకు వాక్సినేషను సకాలంలో అందించాలని సంబంధిత వివరాలను రికార్డులలో సక్రమంగా నమోదుచేయాలని తెలిపారు. గత సంవత్సరం 19781 జననాలకు గాను 133 మంది శిశువులు, మరియు 1 నుండి 5 సంవత్సరాల పిల్లలు 16 మంది మరణించారని, 15 మాతృమరణాలు సంభవించాయని, ఇకముందు మరణం సంబంవించిన ప్రతికేసుకు సంబంధించిన నివేదికలను కేసులువారీగా వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఆశ, ఎ.ఎన్.ఎం. వర్కర్లు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కువగా సిజేరియన్ నిర్వహిస్తున్న ఆసుపత్రుల వివరాలు తీసుకోవాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ కేసుల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, కేసులు నమోదెట్కన సచివాలయాల పరిధిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషను నిదులను ఆసుపత్రులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. 104 వాహనాల ద్వారా అందిస్తున్న సేవలన్నీ ప్రజలకు సక్రమంగా అందేలా వైద్యాధికారులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్యాధికారిణి ఎం. శాంతిప్రభ, డిప్యూటీ డిఎంహెచ్ ఒ డా. వీరమణ, డిఐఒ డా. చంద్రశేఖర్ దేవ్, డి.పి.ఎం.ఒ. డా. ప్రశాంతి, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ సమతుల్యత పాటిస్తూనే పారిశ్రామికాభివృద్ధి

(7వ పేజీ నుంచి తరువాయి)
ప్రత్యేక ప్రాజెక్టుల రూపకల్పనలో కార్యసాధనలోకి పేర్కొన్నారు. సర్క్యులర్ ఎకానమీ, సస్టైనబిలిటీ డెవలప్మెంట్, పర్యావరణ హిత తదితర ఉద్దేశాలకు ప్రాధాన్యత ఇస్తూ స్వర్ణాంధ్ర ఏ 2047 సాధనకు అవిరళ కృషి చేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఉద్ఘాటించారు.

**విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి చోదక శక్తి : జిల్లా కలెక్టర్**

విశాఖపట్టణం ఎన్నో విశిష్టతలు కలిగి ఉన్న నగరమని, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి ఇదొక చోదక శక్తి అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అభివర్ణించారు. రాష్ట్రంలోనే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థలో, జీడీపీ రేషియోలో కూడా విశాఖపట్టణం కీలకపాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. సువిశాలమైన తీరం, ఉత్పాదకత కలిగిన మావన వనరులు ఉన్నాయని గుర్తు చేశారు. పారిశ్రామిక అభివృద్ధికి, పాలసీలకు అనుగుణంగా జిల్లాలో చర్యలు చేపడుతున్నామని చెప్పారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నీటి సంరక్షణ చర్యలు చేపడుతున్నామని, ధాన్ ఫౌండేషన్ సహాయంతో ఇప్పటికే పలు పనులు చేశామని గుర్తు చేశారు. తీర ప్రాంత రక్షణకు, అర్బన్ ఫ్లడ్ మేనేజ్మెంటుకు తగిన చర్యలు చేపడుతున్నామని, సుమారు రూ.200 కోట్లతో వివిధ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. ఇప్పటికే ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ను నెలకొల్పామని తెలిపారు. లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంటుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, గ్రీన్ విశాఖ మిషన్ లో భాగంగా మిలియన్ మొక్కలు నాటేందుకు కార్యాచరణ రూపొందించామని, గ్రీన్ కవరేజ్ 28 నుంచి 33 శాతానికి తీసుకెళ్తామని కలెక్టర్ పేర్కొన్నారు. పచ్చదనం పెంపులో పాఠశాల విద్యార్థులను భాగస్వామ్యం చేస్తామని, ప్రతి ఒక్కరి చేతా మొక్కలు నాటిస్తామని చెప్పారు. దీనిలో పోర్టు, హెచ్పీసీఎల్, ఇతర స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుంటున్నామని గుర్తు చేశారు. రానున్న మూడు నాలుగు సంవత్సరాల్లో అద్భుతమైన మార్పులు చోటు చేసుకుంటాయని అన్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 సాధనలో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పలు చర్యలు చేపడుతున్నామని, ప్రతి మూడో శనివారం ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, పారిశ్రామిక ప్రాంతాల్లో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో సీఐఐ ప్రతినిధులు గన్నమనేని మురళీ కృష్ణ, ఎస్. నరేంద్ర కుమార్, డా. పి. రాంబాబు, థాకూర్ ఎస్. పెర్వానీ, నారాయణరాజు తదిరులు పాల్గొన్నారు.

## నిరంతరాయ విద్యుత్తు సరఫరా అందిస్తున్నాం..

(7వ పేజీ నుంచి తరువాయి)
కారణంగా గజపతినగరం మండలంలోని సాలిపేట గ్రామానికి మరియు మెంటాడ మండలంలోని వెంకంపేట గ్రామంలోని 264 సర్వీసులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. తాత్కాలిక మరమ్మత్తుల అనంతరం సిబ్బంది ప్రత్యామ్నాయం సరఫరా అందించడం జరిగింది. విశాఖపట్నం కార్పొరేట్ కార్యాలయం తో పాటు సర్కిల్, డివిజన్ స్థాయిల్లో కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయాల పర్యవేక్షణకు లోడ్ మానిటరింగ్ సెల్ 24%ఇ%7 పనిచేస్తున్నాయని వివరించారు. వినియోగదారులకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయడమే ధ్యేయంగా సంస్థ అధికారులు, సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా కు సంబందించిన సమస్యల పరిష్కారం కోసం వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫోన్ చేసి పరిష్కారం పొందవచ్చని పేర్కొన్నారు.

## రాజవొమ్మంగిలో జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ సేవలు

**రాజవొమ్మంగి, మే 16, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి గ్రామంలో జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంతో బాటు మండల సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎన్ హెచ్ ఆర్ పి ఫొరం మండల ప్రెసిడెంట్ లింగేటి గౌరీ శివలక్ష్మి,వర్కింగ్ ప్రెసిడెంట్, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, సెక్రటరీ సురేష్ కుమార్ లు అధ్యక్షతన వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఇంచార్జ్ వలీ ఖాన్, నియోజకవర్గ ఇన్చార్జ్ రాంప్రసాద్ మహిళా విభాగం ఇంచార్జ్ శ్రీదేవి హాజరయ్యారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ హెచ్ ఆర్ పి ఫొరం కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో పున్నపు చిన్నతమ్మారావు మాస్టారు ఆర్థిక సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు బ్రెడ్స్ ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక మండల ప్రెసిడెంట్ లింగేటి గౌరీ శివలక్ష్మి నివాసం వద్ద జరిగిన సమావేశంలో రాష్ట్ర ఇంచార్జ్ వలీ ఖాన్ మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు ఎవరు ఏ విధంగా స్పందించాలనే విషయాన్ని వివరించారు. హక్కుల రక్షణకై అందరూ కృషి చేయాలన్నారు. ఎవరికైనా హక్కుల భంగం కలిగినప్పుడు బాధితులు మన సంస్థను ఆశ్రయించిన వారికి తగు న్యాయం జరిగే వరకూ ఎన్ హెచ్ ఆర్ పి ఫొరం కుటుంబ సభ్యులంతా పోరాడాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఇన్చార్జ్ రాంప్రసాద్ మాట్లాడుతూ హక్కుల గురించి వివరించి హక్కులకు భంగం కలిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, పోరాటం, అన్న విషయాలపై సలహాలు, సూచనలను తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ పి ఫొరం బోర్డు బోర్డు మెంబర్ ప్రభాకర్ మండల వైస్ ప్రెసిడెంట్ జగన్నాథ స్వామి దొర, సెక్రటరీ సురేష్ కుమార్ మహిళా విభాగం సెక్రటరీ పాతర పద్మావతి, కమిటీ మెంబర్స్ యుగంధర్ వెంకటసాయి డి నాగేంద్ర, డి సూర్యనారాయణ, బి రామకృష్ణ, అడ్డతీగల మండల ప్రెసిడెంట్ వెంకటరమణ, వైస్ ప్రెసిడెంట్ ఎస్ కే బి నవాజ్, కమిటీ సభ్యులు పార్వతి జనరల్ సెక్రటరీ గోపి వీరరాఘవ పాల్గొన్నారు

## ఆధార్ లేని పిల్లలు ఉండకుండా చర్యలు చేపట్టండి.. ఎంపిడిఓ



**రాజవొమ్మంగి, మే 16, ప్రభాతవార్త**
మండలంలో గల అన్ని గ్రామాల్లో పి. వి. టి. జి లతో బాటు అందరు చిన్నారులు ఆధార్ తప్పనిసరిగా ఉండాలని, అవిధంగా చర్యలు చేపట్టాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. ఆధార్ లేని పిల్లలు ఉండరాదన్నారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సేవలు ఇంటి వద్ద నుండే పొందే విధంగా అమలు చేస్తున్న "మనమిత్ర" కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించి ప్రతీ ఒక్కరూ వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. అన్ని సర్వేలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఇన్ చార్జ్ ఇ. ఓ పి ఆర్. డి. కోనేటి రాంబాబు, కార్యదర్శులు గోవింద్, కొచ్చా రాంబాబు, నాగేశ్వరరావు, వరప్రసాద్, శ్రీనివాస్, విజయలక్ష్మి, వీరయ్య, అందరూ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు స్టాల్స్కు సహకారం అందించండి

**రాజవొమ్మంగి, మే 16, ప్రభాతవార్త**



రంపచోడవరం నియోజకవర్గంలో గల 11 మండల కేంద్రాల్లో ప్రకృతి వ్యవసాయ ( ఆర్. వై. ఎస్. ఎస్ ) ఉత్పత్తులను స్టాల్స్ ఏర్పాటు చేసి విక్రయాలు చేయడానికి సహకారం అందించాలని కింద్ర కాలనీ గ్రామానికి చెందిన గంపా నాగరాజు జిల్లా వ్యవసాయ వాణిజ్య మార్కెటింగ్ అధికారి రాకేష్ కు గత నెల 25 తేదీ న పాడేరు జిల్లా కేంద్రంకు వెళ్లి అర్జీ చేసుకోవడం జరిగింది. స్టాల్స్ ఏర్పాటుకు ఎటువంటి నిధులు కేటాయించడం జరుగలేదని, సమస్యను ఉన్నత స్థాయి అధికారులు దృష్టికి తీసుకొని వెళ్తానని అర్జీకి సమాధాన ప్రతిని పంపారని నాగరాజు అన్నారు. ప్రస్తుత ప్రజారోగ్య పరిస్థితుల రీత్యా ప్రకృతి వ్యవసాయ పంటలు ఎంతో అవసరమని ఆదివాసీనేత వంతు బాలకృష్ణ అన్నారు. మన ప్రాంతంలో పంటలు ఇక్కడే అమ్ముకోవడానికి ప్రభుత్వ తోడ్పాటు అవసరమని బాలకృష్ణ అన్నారు. ఈకార్యక్రమంలో గంపా నాగరాజు, వంతు బాలకృష్ణ, వజ్రపు అప్పారావు పాల్గొన్నారు.

## 18న స్పెషల్ డిఎస్సీపై మండల స్థాయి సమావేశం..

### ఆదివాసీ నాయకులు వంతు బాలకృష్ణ



**రాజవొమ్మంగి, మే 16, ప్రభాతవార్త**
ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీపై ప్రభుత్వ నుండి కదలిక వచ్చినప్పటికీ స్పష్టత లేని కారణంగా 18 తేదీన భవిష్యత్తు కార్యాచరణకై రాజవొమ్మంగి మండల కేంద్రంలో జరిగేసమావేశానికి అందరూ రావాలని ఆదివాసీ నాయకులు వంతు బాలకృష్ణ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆదివాసీ నాయకులు సమావేశం లాగరాయి గ్రామంలో జరిగింది. ఈసందర్బంగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు మాట్లాడుతూ ఆదివాసీయుల పరిస్థితులపై ఐక్య పోరాట ఫలితంగానే ప్రభుత్వంలో కదలిక వచ్చిందని వెల్లడించారు. ఆదివారం జరిగే సమావేశానికి ప్రతీ ఆదివాసీ తరలిరావాలన్నారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ నాయకులు వంతు బాలకృష్ణ, లోతా రామారావు, గంపా నాగరాజు, ఈకా శ్రీనివాస్, వజ్రపు అప్పారావు, కుంజం జగన్నాధం, కోండ్ల సూరిబాబు పాల్గొన్నారు.

## ఏఆర్ సీఐ స్వర్ణలతకు బెయిల్

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)**




నకిలీ ఏసీబీ అధికారిని పంపించి మధురవాడ సబ్ రిజిస్టర్ ను డబ్బులు డిమాండ్ చేయించిన కేసులో కేసులో ఏఆర్ ఆర్ స్వర్ణలతకు శుక్రవారం బెయిల్ లభించింది. తమ కార్యాలయంలో చోటు చేసుకున్న సంఘటనపై సబ్ రిజిస్ట్రార్ ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడం, వారు రంగ ప్రవేశం చేసి నకిలీ ఏసీబీ అధికారి సుధాకర్ ను అరెస్ట్ చేయడం పాఠకులకు తెలిసిందే. అయితే ఈ సంఘటన వెనుక ఏఆర్ సీఐ స్వర్ణలత హస్తం ఉందని, ఆమె ఆదేశాలతోనే తాను పలుచోట్ల డబ్బులు డిమాండ్ చేసినట్టు సుధాకర్ అంగీకరించడంతో అధికారులు స్వర్ణలతను కూడా అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించారు. స్వర్ణలతను గతంలోనూ నోట్ల మార్పిడి కేసులో ద్వారకా పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

## మద్దిగ్రామంలో పశువులపాక, గడ్డికుప్పలు దగ్ధం



**విశాఖపట్నం, మే16, ప్రభాతవార్త:**
మండలంలో మద్దిగ్రామంలో సేవన్నగారి కళ్లాల సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పశువులపాకలు, గడ్డికుప్పలు దగ్ధమయ్యాయి.అయితే గ్రామస్థులు చెప్పిన సమాచారం మేరకు ఇదే గ్రామానికి చెందిన బుగత అప్పలనాయుడుకి చెందిన రెండు పశు వులపాకలు,రెండు వరిగడ్డికుప్పలు అగ్నికి ఆహుతయ్యాయి. అయితే అదే పశువుల పాకపై ఉన్న విద్యుత్ వైర్లు తెగిపడడంతో పాకలు ముందుగా కాలిపోయాయి. అయితే గ్రామానికి దూరంగా ఉండడంతో ప్రజలు మంటలను ఆర్పడానికి వెళ్లలేకపోయారు. దీంతో సుమారు రెండు లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని బాదితులు చెప్పారు. మంటలను చూసిన యువకులు వెళ్లి పశువులను దూరంగా తరలించారు. లేదంటే పశునష్టం జరిగి ఉండేదని చెప్పారు. పాకలపై ఉన్న విద్యుత్ వైర్లును తొలగించాలని చాలా సార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని అప్పలనాయుడు లబోదిబోమన్నాడు.

## అంకితభావంతో పనిచేసే జిల్లా స్థాయి అధికారులను గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం సమర్ధిస్తాం..

**పాడేరు,మే16,ప్రభాతవార్త:**



అంకితభావంతో పనిచేసే జిల్లా స్థాయి అధికారులైన జిల్లా కలెక్టర్ మరియు ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ జిల్లా గిరిజన సంక్షేమ ఉపసంచాలకుల స్థాయి అధికారులను ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం తప్పకుండా సమర్థిస్తుందన్నారు. నిజాయితీగా విధి పట్ల అంకితభావంతో పనిచేస్తున్న అధికారుల సేవలను ఉపయోగించుకోవాలి తప్ప లేనిపోని ఆరోపణలు చేస్తూ నిరుత్సాహపరచడానికి వీలులేదని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం అభిప్రాయపడుతుంది అంకితభావంతో పనిచేయని చేయని ఏ స్థాయి అధికారి నైనా ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం సమర్థించదని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ సూర్యనారాయణ, గౌరవ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ పడాల్, జిల్లా అధ్యక్షులు కంబిడి నీలకంఠం రాష్ట్ర కార్యదర్శి ఎస్. సింహాచలం, జిల్లా గౌరవ అధ్యక్షులు కే. రామారావు, రాష్ట్ర కార్యదర్శి కే. నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శోభన్ బాబు, ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి టీ నాగేశ్వరరావు. ఉపాధ్యక్షులు ఆర్ ధర్మన్న, బి ధర్మేంద్ర, జిల్లా అడ్వైజర్ టి లింగమూర్తి జిల్లా కోశాధికారి పి జయకృష్ణ, ఎస్ సత్యనారాయణ. జై దేవుడు,ఎస్ చంద్రబాబు. కే సోంబాబు, పి మార్కండే. సిహెచ్ నాగరాజ్ పడాల్, వీ చిట్టిబాబు, జె రామ రాజ్, ఎస్ సత్యనారాయణ, వి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్ సతీష్ కుమార్ హఠాత్ మరణం



**చింతపల్లి మే 16 ప్రభాతవార్త.**
అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లంబసింగి గ్రామపంచాయతీ కి చెందిన కొత్తకోట స్టేట్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ స్థానిక వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కంతా జాహ్నవి భర్త వాలంగి సతీష్ కుమార్(46) హఠాత్తుగా మరణించారు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ కుటుంబంతో నర్సీపట్నం శారద నగర్ అపార్ట్మెంట్లో నివాసం ఉంటున్నారు. గురువారం ఉద్యోగరీత్యా సతీష్ కుమార్ భార్య కంట జాహ్నవి చింతపల్లి వచ్చి విధులు ముగించుకుని ఆమె స్వగ్రామం చౌడుపల్లిలో బస చేశారు. కాగా నర్సీపట్నంలో ఉన్న సతీష్ కుమార్ శుక్రవారం ఉదయం నిద్ర లేచి బ్యాంకుకు వెళ్లేందుకు ఏడు గంటలకు సిద్ధపడ్డారు. ఆయన అల్పాహారం తీసుకురావాలని వాచ్మెన్ కి దుకాణం కి పంపించారు. వాచ్ మెన్ అల్పాహారం తీసుకుని గృహానికి వచ్చేసరికి సతీష్ కుమార్ చాతి పట్టుకొని నేలపై పడి ఉన్నారు. దీంతో స్థానికులు ఆయన్ని ఆసుపత్రికి తీసుకొని వెళ్లే ప్రయత్నం చేయగా అప్పటికే ఆయన పరిస్థితి విషమించి మృతి చెందారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు లంబసింగి తీసుకొచ్చారు శనివారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా మృతుడు సతీష్ కుమార్ పదవీ విరమణ పొందిన ఏ టీ డబ్ల్యూ వాలంగి అప్పల నరసయ్య కుమారుడు. పిన్నవయసులోనే సతీష్ కుమార్ మృతి చెందడంతో గ్రామమైన లంబసింగిలో ఆయన భార్య స్వగ్రామమైన చౌడపల్లిలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి కూతురు కుమారుడు ఉన్నారు.

## సీఎం చంద్రబాబు స్పందన తీరు.. అభినందనీయం..!

### మండల వైసీపీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు

**కొయ్యూరు మే 16 ప్రభాతవార్త**



ఎన్నో ఉద్యమాల తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 100 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు జీవో నెం.3ని పునరుద్ధరిస్తామని,వందకు వంద శాతం ఉద్యోగ అవకాశాలు అందిస్తామని ప్రకటించడం గిరిజన సమాజంలో సంతోషాన్ని కలిగించిన విషయమని వైసీపీ మండల అధ్యక్షులు బిడిజన అప్పారావు అన్నారు..అయితే గిరిజన నిరుద్యోగులు ఎంతగానో ఎదురుచూస్తున్న డీఎస్సీ ఉద్యోగాల విషయంలో న్యాయం జరగలేదని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఉపాధ్యాయ పోస్టుల కోసం స్పెషల్ డీఎస్సీ నిర్వహించాలని ఆయన సూచించారు.మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్ లో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో 881 పోస్టులు జిల్లా స్థాయిలో భర్తీ చేయాల్సి ఉండగా,అయితే ఈ డీఎస్సీ దరఖాస్తు గడువు మే 15, 2025తో ముగిసినందున,జీవో నెం.3 పునరుద్ధరణ ఈ డీఎస్సీకి ముందు అమలులోకి రాకపోవడం వల్ల గిరిజన యువతకు న్యాయం జరగలేదని, ప్రస్తుత డీఎస్సీని రద్దు చేసి గాని, లేదా గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఉన్న 881 ఉపాధ్యాయ పోస్టులను మినహాయించి స్పెషల్ డీఎస్సీ నిర్వహిస్తే బాగుండేదని,లేని పక్షంలో ప్రత్యామ్నాయం తెచ్చి,డీఎస్సీని ప్రకటిస్తే గిరిజనుల బ్రతుకుల్లో కూటమిన్ ప్రభుత్వం దీపం వెలిగించినవరావుతారని అన్నారు.ఈ డీఎస్సీలో గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఉపాధ్యాయ పోస్టులు జీవో నెం. 3 అమలు కాకపోవడం వల్ల సాధారణ రిజర్వేషన్ నిబంధనల ప్రకారం (షెడ్యూల్డ్ ట్రైబ్స్కు 6 శాతం) భర్తీ చేయబడతాయని. ఒకవేళ జీవో నెం.3 అమలులో ఉంటే, ఏజెన్సీ ప్రాంతాల్లోని ఈ పోస్టులు 100 శాతం స్థానిక గిరిజనులకు దక్కేవన్నారు. ఈ అవకాశం కోల్పోవడంతో గిరిజన యువతలో నిరాశ నెలకొందన్నారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఉపాధ్యాయ పోస్టులను మెగా డీఎస్సీ నుండి మినహాయించి, వాటి కోసం ప్రత్యేకంగా స్పెషల్ డీఎస్సీ నిర్వహించాలని బిడిజన అప్పారావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ స్పెషల్ డీఎస్సీలో జీవో నెం. 3 నిబంధనల ప్రకారం, ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోని 881 పోస్టులను స్థానిక గిరిజనులకు 100 శాతం రిజర్వ్ చేయాలని ఆయన సూచించారు. ఈ చర్య గిరిజన యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే కాకుండా, గిరిజన విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఫైబర్ సమస్యతో గిరిజనులకు అందని ప్రభుత్వసేవలు.. లోతా రామారావు



**రాజవొమ్మంగి, మే 16, ప్రభాతవార్త**
ఏ. పి. ఫైబర్ సేవలు లోదొడ్డి పంచాయితీలో అంతరాయం ఏర్పడటంతో ప్రభుత్వ పథకాలు కోసం సచివాలయం కు వచ్చే గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ లోతా రామారావు తెలిపారు. ఎయిర్ టెల్ సిగ్నల్ కూడా లేదన్నారు. నూతన రేషన్ కార్డులు, అన్నదాత సుఖీభవ, ఆదాయ ధృవపత్రాలు, కుల ధృవపత్రాలు తో బాటు అనేక సచివాలయ సేవలు నిలుపుదల జరిగిందన్నారు. తక్షణం స్పందించి ఫైబర్ సేవలు పునరుద్దరణ చేయాలన్నారు.


## కాఫీ సాగులో వేసవి సస్యరక్షణ కీలకం

### కేంద్ర కాఫీ పరిశోధన స్థానం శాస్త్రవేత్త సునీల్ బాబు.

**చింతపల్లి, మే 16 ప్రభాతవార్త.**



కాఫీ సాగులో వేసవి సస్యరక్షణ కీలకమని ఆర్వినగర్ కేంద్ర ప్రాంతీయ కాఫీ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ సునీల్ బాబు అన్నారు. గురువారం క్లైమెట్ స్మార్ట్ అగ్రికల్చర్ ప్రాజెక్టులో భాగంగా విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్టు కేంద్ర ప్రాంతీయ కాఫీ పరిశోధన స్థానంలో రైతులకు ఒక్కరోజు శి క్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ గిరిజన రైతులు కాఫీలో మేలైన అధిక దిగుబడులు పొందేందుకు వేసవిలో పలు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా మెట్టదెక్క కొమ్మలు, ఎండు కొమ్మలను తొలగించుకోవాలన్నారు. కాఫీ తోటలకు అవసరమైన నీడను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రదానంగా కాండం తొలుచు పురుగు వ్యాప్తిం చెందకుండగా జాగ్రత్తలు తీ సుకోవాలన్నారు. కాఫీ రైతులు మొక్కల ప్రధాన కాండంలో కొబ్బరి పీచుతో నునుపుగా చేసుకోవాలన్నా రు. కాండం చొలుచు పురుగు ఆశించిన మొక్కలను గుర్తించి తొలగించి కాల్చివేయాలన్నారు. ఈకార్యక్రమ లలో వ్యవసాయ సాంకేతిక నిపుణులు డాక్టర్ అప్పలరాజు, గిరిజన రైతులు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రిని కలిసిన సాయికృష్ణ

**అనకాపల్లి, మే 17, ప్రభాత వార్త :**
అమరావతి సెక్రటేరియట్ లో ఉన్న కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గం కు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సంస్థాగత ఎన్నికల గురించి ముఖ్యమంత్రి అడిగిన ప్రశ్నలకు సాయికృష్ణ సమాధానాలు చెప్పారు.



**విశాఖలో సేంద్రియ మామిడి పండ్ల మేళా**
శని, ఆది వారాలలో విశాలాక్షి నగర్ బివికె కళాశాలలో అరుదైన మామిడి పండ్ల మేళాకు తరలి రండి

6 లో..



## విశాఖలో డబల్ డెక్కర్ మోడల్‌లో మెట్రో రైలు ప్రాజెక్ట్ పనులకు డిపిఆర్ సిద్ధం

### వీఎంఆర్డీయే చైర్మన్ ప్రణవ్

**విశాఖపట్నం, మే 17, ప్రభాత వార్త :**
విశాఖ లో మెట్రో రైలు పనులు 3 నుండి 6 నెలల వ్యవధిలో ప్రారంభిస్తామని వీఎంఆర్డీయే చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ అన్నారు. మెట్రో రైలు పనులు మూడున్నర ఏళ్ళ కాలంలో పూర్తి కావాలనే లక్ష్యం తో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మధురవాడలో 87.80 ఎకరాల భూమిని ప్రైవేట్ %ండ% పబ్లిక్ పద్ధతిలో జాయింట్ పద్ధతిలో అభివద్ధి చేస్తామని అన్నారు. ఈ భూముల గురించి వివరించేందుకు ఈనెల 23న హైదరాబాదులో, 30న బెంగళూరు లో వి ఎం ఆర్ డి ఎ రోడ్ షో నిర్వహిస్తున్నామన్నారు. విశాఖ లో వి ఎం ఆర్ డి ఏ ఉద్యోగ భవన్ లో రాష్ట్ర ఆర్థిక ప్రగతి లక్ష్యాలను చేరుకునే అంశంపై క్రెడాయ్, అప్రెడా, నరేడ్కో ప్రతినిధులతో సమావేశమైనట్లు తెలిపారు.

## కాకినాడలో ప్రారంభమైన కంటైనర్ ఫ్రైట్ స్టేషన్

### కార్గోల ఎగుమతి, దిగుమతులు ఇకపై సులభతరం

### ప్రారంభించిన కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ రవికుమార్



**విశాఖపట్నం, మే 17, ప్రభాత వార్త :**
కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు వివిధ రకాల కార్గోల ఎగుమతి, దిగుమతులకు కంటైనర్ ను కేంద్రం అందుబాటులోకి తెచ్చింది. కంటైనర్ ఫ్రైట్ స్టేషన్ను కాకినాడ కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ కె.రవికుమార్



తరువాయి 6లో..

## మహానాడులు ఘనంగా నిర్వహించాలి

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా



**విశాఖపట్నం, మే 17, ప్రభాత వార్త :**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మహానాడులను అన్ని పార్లమెంట్లు,

తరువాయి 6లో..

## 93 వ వార్డులో నగర మేయర్ విస్తృత పర్యటన



**విశాఖపట్నం, మే 16 ప్రభాతవార్త**
జీవీఎంసీ పరిధి 93వ వార్డులో పారిశుద్ధ్య కార్మికుల పనితీరును మెరుగుపరచాలని, రోడ్లు, ప్రధాన కాలువల మరమ్మతులకు చర్యలు చేపట్టాలని, భూగర్భ మురుగునీటి పారుదల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఆయన 93వ వార్డు కార్పొరేటర్ రాపర్తి త్రివేణి వరప్రసాద రావు ( రాపర్తి కన్నా) , జీవీఎంసీ అధికారులతో కలిసి జోన్ 8 లో ,93వ వార్డు నందు కృష్ణానగర్ ,విరాట్ నగర్ ,ప్రహల్లాదపురం తదితర ప్రాంతాల్లో విస్తృత పర్యటన చేశారు. ఈ పర్యటనలో కార్పొరేటర్ కృష్ణానగర్ విరాట్ నగర్ ప్రహల్లాదపురం తదితర ప్రాంతాల్లో ఉన్న సమస్యలను మేయర్ కు వివరించగా ,మేయర్ మాట్లాడుతూ పగలు ,రాత్రి పూట విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల విధులలో మార్పులను చేసి వార్డులో నిత్యం పారిశుధ్య పనుల పనితీరును మెరుగుపరచాలని

తరువాయి 6లో..

## సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ సెల్



**అనకాపల్లి, మే 17, ప్రభాత వార్త :**
టీడీపీ శ్రేణులు, ప్రజల సమస్యలను పరిస్కరించేందుకే ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. అనకాపల్లి

తరువాయి 6లో..

## 2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### వీఎంఆర్డీయే చైర్మన్ ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం, మే 17, ప్రభాత వార్త :**
2047 నాటికి రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి. ప్రవీణ్ గోపాల్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశిస్తున్న లక్ష్యాలను చేరుకునేందుకు విశాఖపట్నాన్ని అభివృద్ధి చేసే దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా శుక్రవారం వీఎంఆర్డీయే సమావేశ మందిరంలో క్రెడాయ్, నార్డెకో మరియు ఏపీ ఆర్ఈడీ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో మధురవాడలో ఉన్నటువంటి 87.80 ఎకరాల భూమిని ప్రైవేట్ & పబ్లిక్

తరువాయి 6లో..

## మాతా,శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలి

### ప్రతి మరణానికి సంబంధించిన నివేదికను అందించాలి

### ప్రజల నమ్మకం పొందేలా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలి

### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**అనకాపల్లి, మే 16, ప్రభాత వార్త :**
జిల్లాలో మాతా, శిశు మరణాలు సంభవించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజాసర్వే,

తరువాయి 6లో..

## పర్యావరణ సమతుల్యత పాటిస్తూనే పారిశ్రామికాభివృద్ధి

- ఎంఎస్ఎంఈ పార్కులు, హరిత ఇంధన ప్రాజెక్టుల రూపకల్పన, స్వర్ణాంధ్ర లక్ష్య సాధన దిశగానే కార్యాచరణ
- సస్టైనబిలిటీ సమ్మిట్ - 2025 సదస్సులో ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధికి అద్వితీయ చోదక శక్తి ..జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





**విశాఖపట్టణం, మే 16 ప్రభాతవార్త**
పర్యావరణ పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూనే పారిశ్రామికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని, ఆ దిశగా అందరికీ ఆమోదయోగ్యమైన ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని, పర్యావరణ సమతుల్యత పాటిస్తున్నామని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ. శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సీఐఐ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విశాఖపట్టణం నోవాటెల్ హోటల్లో శుక్రవారం జరిగిన సస్టైనబిలిటీ సమ్మిట్ - 2025లో ముఖ్య అతిథిగా భాగస్వామ్యమయ్యారు. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దేశాల మేరకు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర సాధనలో కీలకంగా వ్యవహరిస్తున్నామని, దానికి అనుగుణంగా ప్రతి మూడో శనివారం పరిసరాల పరిశుభ్రతను చేపడుతున్నామని వివరించారు. క్లీన్ అండ్ గ్రీన్ ఆంధ్రప్రదేశ ఆవిర్భావానికి అడుగులు వేస్తున్నామని, వాతావరణ సమతుల్యతను పాటిస్తూ అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్నామని ఉద్ఘాటించారు. దానిలో భాగంగానే 4.0 ఎంఎస్ఎంఈ పాలసీని రూపొందించామని, ఒన్ ఫ్యామిలీ ఒన్ ఎంటర్ప్రెన్యూర్ కాన్సెప్ట్ కు ప్రాధాన్యత ఇస్తూ తగిన సహాయ, సహకారాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో గ్రీన్ ఫీల్డ్ ఎంఎస్ఎంఈ పార్కులను నెలకొల్పుతున్నామని మంత్రి గుర్తు చేశారు. సోలార్, పంప్డ్ ఎనర్జీ, బయో ఇంధన వనరులతో కూడిన 20 గిగా వాట్ల విద్యుత్ ఇంధన వనరుల ఉత్పత్తికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని,

తరువాయి 6లో..

## నిరంతరాయ విద్యుత్తు సరఫరా అందిస్తున్నాం..

### టి వి సూర్య ప్రకాష్, ఆపరేషన్స్ డైరెక్టర్, ఏపిఈపిడిసిఎల్

**విశాఖపట్నం, మే 16, ప్రభాత వార్త :**
ఏపిఈపిడిసిఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని ఆ సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్ టి వి సూర్య ప్రకాష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగినప్పటికీ డిమాండ్ కు అనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేసుకొని నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. వేసవికారణంగా విద్యుత్ సరఫరాలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా, నిరంతర విద్యుత్తును వినియోగదారులకు అందించేందుకు ప్రతీ శుక్రవారము కొన్ని ప్రాంతాల సబ్ స్టేషన్లు, లైన్ల నిర్వహణ పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందనే సమాచారాన్ని వివిధ ప్రసారమాధ్యమాల ద్వారా వినియోగదారులకు ముందుగానే తెలియచేస్తున్నామన్నారు. గురువారం రాత్రి అనకాపల్లి జిల్లాలో సంభవించిన పెనుగాలులు మరియు వర్షం కారణంగా మాడుగుల మండలంలోని సత్యవరం గ్రామం నందు 20 ఎల్ టి స్తంభాలు మరియు 7 హెచ్ టి స్తంభాలు విరిగిపడిన కారణంగా సత్యవరం గ్రామం తో పాటు డి. గొట్టివాడ, సాగరం, కొత్తవలస, కె వేలం పాడు గ్రామాలలోని 1600 సర్వీసులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. త్వరితగతిన రెండు విద్యుత్ స్తంభాలు వేసి పై నాలుగు గ్రామాలకు విద్యుత్ సరఫరా ను ఉదయం 10 గంటల లోపు పునరుద్ధరించడం జరిగింది. మిగిలిన 25 స్తంభాలను కూడా వేసి సత్యవరం గ్రామానికి కూడా శుక్రవారం సాయంత్రానికి విద్యుత్ ను పూర్తిగా పునరుద్ధరించడం జరిగింది. గురువారం రాత్రి 9.57 గంటలకు విజయనగరం జిల్లా బొబ్బిలి పరిధిలోని సాలిపేట గ్రామంలో భారీ లోడు వాహనం స్తంభాలను లాగడం వలన డిపి నిర్మాణం మరియు 6 ఎల్ టి స్తంభాలు దెబ్బతిన్న

తరువాయి 6లో..

## మాధవధార పరిధిలో
# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార :మే 16 ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ లో గల మాధవధార, తేన్నేటి నగర్, కళింగ నగర్, సీతాన్న గార్డెన్స్,లాన్సమ్ గ్రీన్స్ ఫీడర్ పరిదిలో మరమ్మతుల దృష్ట్యా నిర్వహణ పనుల నిమిత్తం శనివారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో మాధవధార,కనకదుర్గ ఫంక్షన్ హాల్,గాయత్రి విద్యా మందిర్,జనతా గ్యారేజ్,గ్యాస్ గుడౌన్, తేన్నేటి నగర్,మాధవస్వామి గుడి రోడ్డు,కళింగ నగర్,ఎం ఎన్ ఆర్ పార్క్,సాయి రాం పార్లర్ రోడ్డు నుంచి వాటర్ ట్యాంక్ రోడ్డు,లాన్సమ్ గ్రీన్స్ అపార్ట్మెంట్ ప్రాంతాల్లో శనివారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ పూర్తి స్థాయి అనుమతులకు
# చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం దరఖాస్తులు

విశాఖపట్నం, మే 16 ప్రభాతవార్త

రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణ,సంక్షేమం కోసం గత ఏడాదిలో స్థాపించిన చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం సంస్థ తన కార్యకలాపాలను విస్తృత పరచడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల నుండి అనుమతులు జారీ చేసేలా దరఖాస్తులు సమర్పించినట్టు చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం అధ్యక్షురాలు గొండు ధనలక్ష్మి,న్యాయ సలహాదారు శ్రీమతి ఏ.ప్రవీణలు తెలిపారు,శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర విద్యా శాఖ,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ,కార్మిక సంక్షేమ శాఖ,సాంఘిక సంక్షేమ శాఖ,విభిన్న ప్రతిభావంతులు శాఖ,వైద్య,ఆరోగ్య శాఖ,హోం శాఖ,దేవాదాయ శాఖలతో పాటు మరిన్ని శాఖలకు ఈ దరఖాస్తులు సమర్పించినట్టు వివరించారు.కాపీరైట్ చట్టాలను అనుసరించి తక్షణ చట్ట ప్రకార చర్యలకు ప్రత్యేక అనుమతులు కోరుతూ ముందస్తుగా రాష్ట్ర హోం శాఖ ఉన్నతాధికారులకు దరఖాస్తు చేసినట్టు వివరించారు,త్వరలోనే పూర్తి స్థాయి ప్రభుత్వ అనుమతులు రాగానే తమ చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం విస్తృత స్థాయిలో పిల్లల సేవలు అందించనున్నట్టు ధన లక్ష్మి,ప్రవీణలు తెలిపారు.

## బీపీపై నిర్లక్ష్యం తగదు
## కార్డియాలజిస్టు డాక్టర్ అశ్విన్ కుమార్ పాండా

విశాఖపట్నం, మే 16 ప్రభాతవార్త



బి. పి. పై నిర్లక్ష్యం తగదని మెడికవర్ హాస్పిటల్స్ కార్డియాలజిస్టు డాక్టర్ అశ్విన్ కుమార్ పాండా తెలిపారు. మే 17 ప్రపంచ బీపీ డే సందర్భముగా మెడికవర్ హాస్పిటల్స్ కార్డియాలజిస్టు డాక్టర్ అశ్విన్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో దీర్ఘకాలిక సమస్యలు బాగా పెరిగిపోతున్నాయన్నారు . వాటిల్లో బీపీ కూడా ఒకటి. బీపీ అనేది ఒక్కసారి వచ్చిందంటే జీవితంలో మళ్లీ తగ్గనే తగ్గదన్నారు. కేవలం పెరగకుండా మాత్రమే మనం కంట్రోల్ చేసుకుంటూ ఉండాలి. ఈ బీపీ వల్ల చాలా మంది హార్ట్ ఎటాక్‌కి గురై చనిపోతున్నారన్నారు . అందుకే ఇలాంటి సమస్యలు రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలి. హైపర్టెన్షన్తో బాధపడుతున్న వారు స్ట్రోక్, గుండె జబ్బులు, మూత్రపిండాల రుగ్మతలు వంటి ఇతర ఆరోగ్య పరిస్థితుల ప్రమాదాన్ని కూడా ఎదుర్కొంటారు. అధిక ఒత్తిడి రక్తపోటుకు దారితీయవచ్చు అని అన్నారు. తీవ్రమైన తలనొప్పి, ఛాతి నొప్పి, గుండె వేగంగా కొట్టుకోవడం, తల తిరగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వికారం, వాంతులు అస్పష్టమైన దృష్టి లేదా ఇతర దృష్టి మార్పులు ఆందోళన, గందరగోళం చెవుల్లో శబ్దాలు, ముక్కు రక్తస్రావం హైపర్ టెన్షన్ లక్షణాలు కనిపిస్తాయని డాక్టర్ అశ్విన్ కుమార్ అన్నారు. ప్రతి వారం 2 లేదా అంతకంటే ఎక్కువ రోజులు వ్యాయామాలు చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిది అని అన్నారు.

# యోగా, ధ్యానంతో మెరుగైన ఆరోగ్యం



విశాఖపట్నం, మే 16 ప్రభాతవార్త

తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అవంతి విద్యాసంస్థలు చైర్మన్ గారు, మాజీ మంత్రివర్యులు గౌరవనీయులైన శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు ఆధ్వర్యంలో బ్రహ్మకుమారీస్ సిస్టర్ శివలీల గారు అధ్యాపకులకు, విద్యార్థిని, విద్యార్థులకు యోగ, ధ్యానం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. యోగ, ధ్యానం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం కాలుగుతుందని, అలాగే ప్రతి మనిషి తన జీవితాన్ని రోజూ ఆనందముగా, సంతోషంగా గడపాలని కోరుకుంటాడు. ఈ కోరికలన్నీ నిజం కావాలంటే మనిషికి ఆత్మస్థర్యం ముఖ్యం అని చెప్పారు. యోగ, ధ్యానం వలన మనసుకు ప్రశాంతత, ఆరోగ్యం కలుగుతుందని చెప్పారు. ప్రస్తుత సమాజములో కలుషితమైన గాలి, నీరు, ఆహారం వలన మనిషి అనారోగ్యముగా జీవిస్తూ కోపం, చిరాకు, ఆవేశం, ఆత్మన్యూనత వంటి సమస్యలతో బాధపడుతున్నారని వీటిని అధిగమించాలంటే మనిషి శరీరానికి యోగ, ధ్యానం ఎంతైనా అవసరమని, వీటి వలన కలిగే ఉపయోగాలను, ప్రయోజనాలను విద్యార్థులకు, అధ్యాపక సిబ్బందికి సిస్టర్ శివలీల గారు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ గారు, డైరెక్టర్ డాక్టర్ ఎ. చంద్రశేఖర్ గారు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్కార్ట్ విధుల్లో అప్రమత్తత అత్యవసరం

## అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా





( విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త):

ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్‌క్వార్టర్స్, కైలాసగిరి మైదానంలో శుక్రవారం జరిగిన స్టాఫ్ పరేడ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరేడ్ కమాండర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ మన్మధరావు నేతృత్వంలో, ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఎస్పీకి గౌరవ వందనం అర్పించారు. అనంతరం పరేడ్‌ను సమీక్షించి, సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, "ఎస్కార్ట్ విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బంది అత్యధిక అప్రమత్తతతో వ్యవహరించాలి," అని హితవు పలికారు. నిందితులను కోర్టు నుండి జైలుకు, జైలు నుండి కోర్టుకు తరలించే సందర్భాలలో అత్యుత్తమ భద్రతా ప్రమాణాలను పాటించాలని, వారు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకునే అవకాశమే లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. "తీవ్ర నేరాలకు పాల్పడిన నిందితుల విషయంలో వారి నేర చరిత్రను దృష్టిలో ఉంచుకుని మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి," అని స్పష్టం చేశారు. గతంలో చోటుచేసుకున్న సంఘటనలను గుర్తుచేస్తూ, భవిష్యత్తులో అలాంటి తప్పులకు అవకాశం లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమ అనంతరం సిబ్బంది సంక్షేమం పై దృష్టి సారించిన ఎస్పీ ,వారి ఆరోగ్యం, ఉద్యోగ సంబంధిత అంశాలు, మరియు వ్యక్తిగత వినతులపై సానుకూలంగా స్పందించారు. వాటిని పరిశీలించి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు లకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏవో ఏ.రామ్ కుమార్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ బాల సూర్యారావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మధరావు, రమణమూర్తి, అరవింద్ కిషోర్, సంజీవరావు, ఆర్ఎస్ఐ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.





# కేవైఎన్‌తోనే మహిళల ఆరోగ్యం పదిలం



విశాఖపట్నం, మే 16. ప్రభాతవార్త

ఈ నెల 17,18,తేదీలలో విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో వేవ్స్ -2025 పేరిట గైనకాలజీపై ప్రెసిడెన్షియల్ నేషనల్ కాన్ఫరెన్ జరుగుతున్న నేపథ్యంలో నో యువర్ నంబర్స్(కెవైఎన్) అనేది ఫెడరేషన్ ఆఫ్ అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు ప్రతిష్టాత్మకమైనదని సదస్సు నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ టి. రాధ తెలిపారు. భారతదేశం అంతటా మహిళల్లో బరువు, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయి మరియు హిమోగ్లోబిన్ స్థాయి గురించి ముఖ్యమైన ఆరోగ్య డేటాను సేకరించడానికి కెవైఎన్ ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కీలక ఆరోగ్య సూచికలపై దృష్టి సారించడం ద్వారా, ఈ ప్రాజెక్ట్ మహిళల్లో చురుకైన ఆరోగ్య నిర్వహణ సంస్కృతిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఆంధ్రా మెడికల్ కాలేజీలో కెవైఎన్ శిబిరంను జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎంఎస్వీ పల్లవి సమావేశ వివరాలు వివరించారు, ఫోగ్సీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ పళనియప్పన్ మాట్లాడుతూ ఒక మహిళ తన ఆరోగ్యాన్ని ఎలా జాగ్రత్తగా చూసుకోవచ్చో వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్. శశిప్రభ మాట్లాడుతూ, నేటికీ తన వద్దకు వచ్చే చాలా మంది రోగులకు వారి ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలను నిర్ధారించడానికి మామోగ్రామ్ మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి అనేక రోగనిర్ధారణ సాధనాలు ఉన్నాయన్నది తెలియదని అన్నారు. ముఖ్య అతిథిగా తూర్పు ప్రాంత నేవీ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ అసోసియేషన్ అధ్యక్షురాలు సంధ్యారావు పెంధార్కర్ మాట్లాడుతూ మహిళలు సాధారణంగా తమ ఆరోగ్యాన్ని అన్నింటికంటే ఎక్కువగా పదిలంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని చెప్పారు.గౌరవ అతిథులుగా మెరైన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఫైనాన్స్ డైరెక్టర్ సీమా ఆనంద్ మరియు అక్రిష్టి మోర్ హాజరయ్యారు. బలమైన మహిళలను తయారు చేయడంలో బలమైన పురుషులు పోషించే పాత్రను కూడా గుర్తించాలని ప్రతి మహిళ తనకోసం తాను వెచ్చించుకోగలిగే నా సమయం అవసరాన్ని వివరించారు. ఏఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యా దేవి,మహిళల ఆరోగ్యం పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద్ మాట్లాడుతూ. మొత్తం అక్షరాస్యుల్లో 1.5 శాతం మంది మహిళలకు తమ కెవైఎన్ గురించి తెలుసని అన్నారు.ఏఎంసీ గైనకాలజీ హెడ్ డాక్టర్ వాణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదస్సుకు ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్‌లుగా డాక్టర్ టి. రాధా మరియు డాక్టర్ కె. సుబ్బరాజు, అధ్యక్షురాలు డాక్టర్ పద్మావతి నాయుడు, ఓజిఎస్‌వి అధ్యక్షురాలు. డాక్టర్ టి. పద్మావతి సైంటిఫిక్ చైర్‌పర్సన్, మరియు వర్క్‌షాప్ చీఫ్ పర్సన్ డాక్టర్ బి.ఎస్. కృష్ణమ్మ. ఈ సదస్సుకు ఆర్గనైజింగ్ సెక్రటరీలు డాక్టర్ ఎంఎస్‌వి పల్లవి, డాక్టర్ బి. శిరీష రాణి మరియు డాక్టర్ జివి కిరణ్మై.వ్యవహరిస్తున్నారు. ఈ సదస్సుకు సీనియర్ గైనకాలజిస్టులు డాక్టర్ జిఆర్‌కె రాజు మరియు డాక్టర్ శశిప్రభ పోషకులుగా ఉన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ప్రసూతి మరియు గైనకాలజీ విభాగానికి చెందిన విద్యార్థులు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు మరియు ఉపాధ్యాయులు మరియు నగరంలోని అనేక మంది ప్రముఖ గైనకాలజిస్టులు హాజరయ్యారు. దాదాపు 200-250 మంది విద్యార్థులను పరీక్షించి, ఈ ముఖ్యమైన ఆరోగ్య డేటాను సేకరించారు.

## భారత్‌లో తయారు చేసిన స్మార్ట్ స్పీకర్ ఆవిష్కరణ

విశాఖపట్నం మే 16 ప్రభాతవార్త

వ్యాపార అవసరాలకు తగినట్టు అప్‌గ్రేడ్ చేసిన తన సరికొత్త స్మార్ట్‌స్పీకర్‌ను ఆవిష్కరించామని ఫోన్‌పే నేడు ప్రకటించింది. దీనిని భారతదేశంలోనే తయారు చేయడం గమనార్హం. తాజా అప్‌గ్రేడ్ ఇదివరకటి స్మార్ట్‌స్పీకర్‌లోని పాపులర్ ఫీచర్లను అలాగే కొనసాగిస్తూనే, ముఖ్యమైన మెరుగుదలలను కూడా ప్రవేశపెట్టింది. దీనిపై ఫోన్‌పేలోని మర్చంట్ బిజినెస్ విభాగం చీఫ్ బిజినెస్ ఆఫీసర్ యువరాజ్ సింగ్ షెకావత్ మాట్లాడుతూ, "భారతదేశంలో తయారైన మా సరికొత్త స్మార్ట్‌స్పీకర్లను ప్రవేశపెట్టడం మాకెంతో ఆనందంగా ఉంది. స్థానికంగా ఈ పరికరాలను తయారు చేయడం వల్ల మా మర్చంట్ల నిర్దిష్ట అవసరాలు, ప్రాధాన్యతలకు తగ్గట్టు ఉత్పత్తులను సిద్ధం చేసే సౌలభ్యతలను మాకు అందిస్తుంది. ఈ స్మార్ట్‌స్పీకర్లు, దేశవ్యాప్తంగా ఇప్పటివరకు ఆర్థిక సేవలు అంతగా లేనశా


## ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ

విశాఖపట్నం, మే 16 ప్రభాతవార్త

ప్రపంచ దేశాలకు భారత సాయుధ దళాల సామర్థ్యాన్ని తెలియజేసిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత సేనలకు సంఘీభావం తెలియజేస్తూ అమరులైన వీర సైనికులకు నివాళులర్పిస్తూ భారతమాతకు మంగళ హారతు లర్పించడం కోసం దిగ్విజయమైన తిరంగా యాత్ర విశాఖపట్నం బీచ్ రోడ్ లో ఆదివారం 18/5 సాయంత్రం 0430 గంటలకు పార్క్ హోటల్ నుంచి ప్రారంభమౌతుంది.. అన్ని రాజకీయ పక్షాలకు అతీతంగా కేవలం మూడురంగుల జెండాలతో ఈ యాత్ర నిర్వహించ బడుతుంది. విశాఖ పౌరులందరూ పాల్గొని ఈ యాత్రను విజయవంతం చేయవసిందింగా కోరుతున్నాము..దేశ సార్వభౌమాధికారము పరిరక్షిస్తూ ప్రాణాల నెదొరొడ్డి పోరాడుతున్న వీర సైనికుల కుటుంబాలకు సంఘీభావం ప్రకటించడం దేశ పౌరులుగా మనందరి కర్తవ్యం.. ముఖ్యంగా భవితకు వారధులైన యువత ఈ తిరంగా యాత్రలో పాలుపంచుకోవడం ఎంతైనా అవసరం...రండి అందరూ కదలిరండి..విశాఖ బీచ్ ను త్రివర్ణ మయం చేద్దాం..

## మినీగోకులం బిల్స్ చెల్లించాలని రైతుల వినతి

విశాఖపట్నం, మే 16 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మినీగోకులం షెడ్స్ కు భీమునిపట్నం మండలం రైతులు నుండి దరఖాస్తులను శుక్రవారం విశాఖపట్నం ద్వామా పిడి ఆఫీస్ కి వినతి పత్రం అందించారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం సుమారు 40 మంది పై చిలుకు రైతులు మినీ గోకులం షెడ్స్ నిర్మించుకుని ఉన్నారనీ, ప్రస్తుతం రైతులకు ఎటువంటి బిల్స్ చెల్లించలేదనీ, రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని, సదరు బిల్స్ విషయమై వినతి పత్రం సమర్పిస్తు భీమిలి మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయుకులు మజ్జి. వెంకటరావు, గాడు.తాతినాయుడు, నీలాపు. సూర్యానారాయణ తక్షణమే రైతులకు బిల్లులు చెల్లించాలని వారు కోరారు...


## జనసేన రాష్ట్ర కార్యదర్శి నాగబాబును
## మర్యాదపూర్వకంగా కలిసిన శంకర్ రెడ్డి..

విశాఖపట్నం, మే 16 ప్రభాతవార్త



జనసేన రాష్ట్ర కార్యదర్శి, శాసనమండలి సభ్యుడు కొనిదల నాగబాబుని తగరపువలస 2వ వార్డు అధ్యక్షుడు నీలాపు. శంకర్ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఎండాడ పార్టీ కార్యాలయానికి విచ్చేసిన నాగబాబుని పంచకర్ల సందీప్ ఆధ్వర్యంలో శంకర్ రెడ్డి కలుసుకున్నారు.

## వార్డు అభివృద్ధికి నూతన ఆలోచనతో సహకరించండి...!
### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



విశాఖపట్నం, మే 16 ప్రభాతవార్త

భీమిలి జోన్ కు నూతనంగా వచ్చిన కమీషనర్ నమ్మి అయ్యప్పను 3వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి శాలువా, ఫ్లవర్ బొకేలతో శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్బంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా.నూకరాజు మాట్లాడుతూ భీమిలికి ఒక మంచి చరిత్ర ఉందని, ఆచరిత్రకు ఎటువంటి మచ్చ లేకుండా అభివృద్ధికి బాటలు వేయాలని, భీమిలి ప్రజలు సౌమ్యులని, అధికారులు తీసుకున్న ఎటువంటి మంచి నిర్ణయానికైనా తనవంతుగా పూర్తిస్థాయి సహకారం ఉంటుందని, సచివాలయం వ్యవస్థను గాడిలో పెట్టాలనీ, సంబంధిత అధికారులతో గ్రామాల్లో సందర్శించి స్థానిక సమస్యల పరిష్కారం కోసం నూతన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, అందుకు మా పూర్తిగా మద్దతు ఉంటుందని గంటా నూకరాజు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చురకల.రమణ, కాసరపు.నాగరాజు, మారోజు.సంజీవకుమార్, కొక్కిరి. అప్పన్న, గిదుతూరి. శ్రీనివాసరావు, వాడమొదలు.సత్యారావు, జలగడుగుల.మురళి, సంకురుభక్త. జోగారావు, రాజగిరి. రమణ, కుప్పిల.గురుమూర్తి, వియ్యపు. పోతురాజు, నెక్కెళ్ళ. వెంకటరావు, గండిబోయిన. పోలిరాజు, కాసరపు. ఎల్లాజీ, మట్టా. దాసు, అప్పికొండ. నర్సింగరావు, సత్తరవు. చిన్నారావు, కందుల.సుందర్ రావు, కృష్ణారావు మాస్టర్, చింతపల్లి. రాము, వెంకటరావు, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మే 20 నుండి విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో సమ్మె
## కేంద్ర ఉక్కుశాఖామంత్రికి విశాఖ స్టీల్ పోరాటకమిటీ లేఖ!

విశాఖపట్నం మే 16 ప్రభాతవార్త





మే 20 నుండి విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో సమ్మె నిర్వహిస్తున్నామని ఈ మేరకు కేంద్ర ఉక్కుశాఖామంత్రికి విశాఖ స్టీల్ పోరాటకమిటీ లేఖ రాశామని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు అన్నారు. శుక్రవారం జగదాంబ వద్ద గల సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో జిల్లా అధ్యక్షులు కె.ఎం.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఉక్కుశాఖా మంత్రి హెచ్ డి కుమారస్వామి జనవరిలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించారనీ. ఆ రోజు ప్రకటించిన 11440 కోట్ల ప్యాకేజీ అప్పులు తీర్చడానికే ఉపయోగిస్తున్నారు అని చెప్పారు. 4వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను అక్రమంగా బయోమెట్రిక్‌లో పేర్లు తొలగించి గేటు వద్ద ఆపివేసారనీ. గత 8 మాసాల నుండి స్టీల్ కార్మికుల జీతాలలో 25శాతం డబ్బులు లేవని కోత విధిస్తున్నారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి అద్దె చెల్లించడం లేదనీ 16 రెట్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని చెప్పారు. ప్రైవేటీకరణను ఆపకపోగా ఆర్సిలార్ మిట్టల్‌ను అనకాపల్లి జిల్లాలో ప్రోత్సహించి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఆర్సీలార్ మిట్టల్‌కు కట్టబెట్టాలని కూటమి ప్రభుత్వం కుట్రచేస్తున్నది. దీనిని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ తీవ్ర ఖండిస్తున్నది. మే 20వ తేదీ నుంచి కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మెకు, పర్మినెంట్ ఉద్యోగులు ఒక్కరోజు సమ్మె చేయాలని కార్మికులక పిలుపునిచ్చామన్నారు. విశాఖ స్టీల్ యాజమాన్యం మే 13వ తేదీన యు.రామస్వామి ప్రధాన కార్యదర్శి సిఐటియు యూనియన్, జె.రామకృష్ణ (అదనపు ప్రధాన కార్యదర్శి) ఎఐటియుసి యూనియన్ నాయకులతో సహా 7గురుకు షోకాజ్‌నోటీసులు జారీచేసింది. మరో నలుగురు నాయకులను అక్రమంగా సస్పెండ్ చేయడం జరిగింది. గత 40 సం?ల నుండి దేశవ్యాప్తంగా జరిగిన 22 సమ్మెలు విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కూడా జయప్రదంగా జరిగాయి అని తెలిపారు. ప్రతిసందర్భంగా విరామ సమయాల్లో కార్మికుల సమావేశాలు జరిగాయి. కానీ మే 13న బ్లాస్‌ఫర్నీస్ వద్ద జరిగిన మీటింగ్ ఫోటోలు తీసి 11 మందిపై అక్రమ చర్యలకు యాజమాన్యం పాల్పడిరది. ఏప్రిల్ 1వ తేదీ నుండి 1213 మందిని వి.ఆర్.ఎస్ పేరుతో తొలగించారు. గత 5 సం?ల నుంచి నిర్వాసితులతో సహా ఒక్క కార్మికుడిని కూడా రిక్రూట్‌మెంట్ చేయలేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కార్మికులపై పనిభారం తీవ్రంగా ఉంది. ఎం.ఎం.ఎస్.ఎన్ డిపార్ట్‌మెంట్‌లో ప్రతి మిషన్‌వద్ద ఒక కార్మికుడు పనిచేయాలి. కానీ కార్మికులు లేనందువల్ల 4 మిషన్‌ల వద్ద ఒకే కార్మికుడు పనిచేస్తున్నారు. ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదు. కార్మికులను తొలగించడమే లక్ష్యంగా ప్రైవేట్ యాజమాన్యానికి ఉపయోగపడాలనే పద్దతిలో యాజమాన్యం చర్యల చేపట్టింది. గత 4 సం?ల నుంచి విశాఖ స్టీల్‌ప్లాంట్ నూరుశాతం వాటాలు అమ్మకానికి వ్యతిరేకంగా కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఆఫీసర్లు కలిసి ఐక్యంగా పోరాడుతున్నాము. కానీ, ఇప్పటి వరకు ఉత్పత్తికి ఆటంకం కలుగకుండా పోరాటాన్ని కొనసాగించాం. కానీ నేడు యాజమాన్యం నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా మే 20 తేదీన విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తిని స్తంభింపజేస్తామని హెచ్చరిస్తున్నాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్ చేయాలనే కుట్రను విరమించుకోవాలి. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో యాజమాన్యం కార్మికులను బెదిరించి తొలగించాలని చేసే ప్రయత్నాలు వెంటనే విరమించుకోవాలి. మే 13వ తేదీన యాజమాన్యం 7గురుకు ఇచ్చిన షోకాజ్‌నోటీసులను, 4గురు కార్మికుల సస్పెన్షన్లను వెంటనే విరమించుకోవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటకమిటీ ఇప్పుడు ఇచ్చిందన్నారు.




# కూటమి ప్రభుత్వ పనితీరుపై 72 శాతం ప్రజలు సంతృప్తి

**అనకాపల్లి, మే 17, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వ సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా వయనీర్ పోల్ స్ట్రాటజీ సర్వే రిపోర్టులో ఆసక్తికరమైన వంటి విషయాలు ప్రజలు వెల్లడించారని మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన పై, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనితీరుపైన, విద్య ఐటీ శాఖ నారా లోకేష్ పని తీరు పైన, కేంద్ర ప్రభుత్వం ప్రధాన మోదీ సహకారంతో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజలు కూటమి ప్రభుత్వంపై 72 మంది సంపూర్ణమైన మద్దతును తెలియజేశారని అన్నారు. అదే సమయములో ప్రతిపక్షనేత జగన్ రెడ్డి వైఫల్యం చెందారని, 65 మంది వ్యతిరేకించారని అన్నారు. శుక్రవారం పార్లమెంటు కార్యాలయంలో ఈ నెల 27 28 29 మహానాడు విజయవంతం చేయడానికి ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. ప్రజలు నమ్మకంతో ఎన్నికైన కూటమి ప్రభుత్వం యువతరానికి బాసటగా నిలవడానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఇప్పటికే పారిశ్రామిక వేయుటతో 8, లక్షల 50 వేల కోట్లతో ఒప్పందాలు జరిగాయని, తద్వారా యువతరానికి 4 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి చర్యలు తీసుకున్నారని, ఐదు సంవత్సరాలు కాలంలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే విధంగా ఎన్నికల హామీ ప్రకారం ప్రణాళిక సిద్ధం చేశారని అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, సాగునీరు తాగునీరు ప్రాజెక్టు అయిన పోలవరం త్వరితగతిన నిర్మాణాలు చేపట్టారని దీని మూలంగా లక్షలాది అసంఘటిత కార్మికులకు చేతినిండా పని దొరికి ఉపాధి మెరుగు ఉందని, అదేవిధంగా అన్ని జిల్లాల్లో పరిశ్రమలు, ఆయా జిల్లాలలో భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా రాయలసీమ కోస్తా ఆంధ్ర కు ఏ ఏ పరిశ్రమలు తీసుకురావాలో ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారని అన్నారు. ఈ సర్వేలో భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ కు జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాలేదని 70 శాతం ప్రజలు తమ అభిప్రాయాలు తెలియజేశారని,



అదేవిధంగా తల్లి మీద చెల్లి మీద ఆస్తుల కోసం కోర్టులో కేసులు వేసిన విధానాన్ని 54 శాతం మంది అసహ్యించుకున్నారని, ఆతని నాయకత్వంపై నమ్మకం లేక ఇప్పటికే నలుగురు రాజ్యసభ సభ్యులు ఆరుగురు ఎమ్మెల్సీలు రాజీనామాలు చేశారని, ఇక జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యేలు మంత్రులు బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని, అన్నారు. ఇప్పటికే జగన్ రెడ్డి పై ఉన్న కేసులతో పాటు అన్న సమయంలో ప్రజాధనాన్ని దోచుకున్న విధానం పై అనేక కేసులు ప్రాథమిక ఆధారాలతో కోర్టులో కేసులు ఎదుర్కొంటున్నారని, రానున్న కాలం జగన్ కి జైలు జీవితం తప్పదని, అటువంటి వైసిపి ఉనికి కోల్పోయి పాదయాత్రలు చేయడానికి కూడా ఎవరు ఉండరని నాగ జగదీష్ జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బోడి వెంకటరావు కుప్పిలి జగన్ వేదుల సూర్యప్రభ సాలాపు నాయుడు వేగి వెంకటరావు భరణికాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన మద్యంషాపు

**ఎలమంచిలి, మే 16, ప్రభాతవార్త**



మండలంలోని లైన్ కొత్తూరు పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డు వద్ద గల అరుణాచల బండిమాంబ వైన్స్ షాపు శుక్రవారం ఉదయం తాళాలు వేసి ఉండగా లోపల నుంచి మంటలు రావడంతో స్థానికులు గుర్తించి అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో షాపు యజమానులు అగ్నిమాపక శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. షార్ట్ సర్క్యూట్ తోటే మంటలు వ్యాపించి ఉండవచ్చునని అగ్నిమాపక అధికారులు తెలియజేశారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు నాలుగు లక్షల రూపాయలు ఆస్తి నష్టం ఉండవచ్చునని అంచనా వేశారు. మంటలను అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక శాఖ అధికారులు, ఎంత మేరకు ఆస్తి నష్టం సంబంధించిన అనేది పూర్తిస్థాయిలో విచారణలో తెలుపుతామని తెలియజేశారు.

**పరిశీలించిన ఎక్సైజ్ సీఐ తేజ వెంకట కుమార్**



అరుణాచల బండిమాంబ వైన్స్ 70 నెంబర్ షాపు షాక్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించడంతో ఎక్సైజ్ సీఐ తేజ వెంకట కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని అగ్నిప్రమాదంలో ఎంతవరకు నష్టం జరిగింది,పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. ప్రమాదంలో పూర్తిస్థాయిలో మద్యం దుకాణంలో మద్యం ఉన్నట్లు మద్యం షాపు యజమాని బొద్దపు శ్రీనివాసరావు అధికారులకు తెలియజేశారు. దీనిపై పూర్తిస్థాయిలో నివేదిక తయారుచేసి సమర్పిస్తామని ఎక్సైజ్ సీఐ తెలిపారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న వరసిద్ధి వినాయకుని 13వ వార్షికోత్సవం వందలాది మంది భక్తులు నడుమ ఘనంగా జరిగింది. గురువారం ఉదయం నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు పండు ప్రత్యేక పూజలను నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. శుక్రవారం సాయంత్రం స్వామివారిని గ్రామంలో పల్లకిలో తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ పెద్ద ఎత్తున ఏర్పాటు చేసింది గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం: ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ రఘు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బాల్యం నుంచే విద్యార్థులు యోగా శిక్షణ పొందడం వల్ల భవిష్యత్ లో ఎటువంటి అనారోగ్యాలకు గురికాకుండా సంపూర్ణ ఆరోగ్యంగా వుండగలరని వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ కె.రఘు చెప్పారు. వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి వద్ద యోగా శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేశారు. చిన్నప్పటి నుంచి యోగా, ప్రాణాయా మం, ధ్యానం వంటి అంశాల్లో సాధన చేస్తే దీర్ఘ కాలిక వ్యాధులు సహా అనేక వ్యాధులు దరి చేరవ న్నారు. పిల్లల్లో చురుకుదనం, జ్ఞాపకశక్తి పెరుగుతుందని చెప్పారు. జూన్ 21న విశాఖ కేంద్రంగా ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాట్లు చేస్తున్నాయని చెప్పారు. ఆ రోజు యోగా ప్రదర్శనకు విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు. క్రమం తప్పకుండా రోజూ యోగా, సూర్య నమస్కారాలు సాధన చేయాలన్నారు. పిల్లలకు సూర్య నమస్కారాలు, భుజంగాసనం, ఉష్ట్రాసనం, హలాసనం, సర్వాంగాసనం, సుప్త వజ్రాసనం, ప్రాణాయామం వంటి వాటిపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నరసమ్మ, యోగా శిక్షకులు డి.రాంబాబు, ఢీఎన్ వీ సాయి పాల్గొన్నారు.

## 28న జరగాల్సిన సమ్మె జూలై 9కి వాయిదా

**ఎలమంచిలి, మే 16, ప్రభాతవార్త**

ఈనెల 20న తలపెట్టిన కార్మిక సమ్మె జూలై 9 కి వాయిదా వేసినట్లు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు తెలిపారు. శుక్రవారం జిమెయిల్ రోడ్ వద్ద విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులకు సమ్మెపై వివరిస్తూ దేశంలో ఇటీవల జరిగిన యుద్ధం అనంతరం పరిణామాల దృశ్య కేంద్ర కార్మిక సంఘాల సమ్మెను జూలై 9కి వాయిదా వేసినట్లు అదే రోజు 20న కార్మికులు నిరసన తెలపాలని కార్మికులకు ఏసుదాసు వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై నూకరాజు, సిహెచ్ వెంకటరమణ, డి మహేష్, టీ అప్పారావు పాల్గొన్నారు

## పోతు గోవిందరావు ను సత్కరించిన" పురందేశ్వరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్ .రాయవరం మండలం కర్రీ వాని పాలెం గ్రామానికి చెందిన సాగునీటి సంఘాల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన పోతు గవిందరావు ను రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పురందేశ్వరి కి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవివర్మ పరిచయం చేయగా ఆయనను ఆమె సత్కరించారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో గోవిందరావును సత్కరించి సాగునీటి సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మధుకర్, చిగురుపాటి కుమారస్వామి, సురేష్ రెడ్డి, మట్టా ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## అడ్డురోడ్డులో టీ తాగిన హోం మంత్రి అనిత

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండలం అడ్డురోడ్డులో జిల్లా టిడిపి మనీ మహానాడు ఏర్పాట్లను పరిశీలించడానికి వచ్చిన రాష్ట్ర హోం మంత్రి అనిత ఒక సారిగా జాతీయ రహదారి పక్కనే ఉన్న దేవి కాంప్లెక్స్ టీ స్టాల్ వద్ద ఒకసారిగా కాన్వాయ్ ను ఆపారు. అక్కడ టీ తాగుతూ టీ స్టాల్ లో ఉన్న నిర్వాహకురాలతో మాట్లాడుతూ ఎక్కడి నుంచి వచ్చారు అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం స్థానికులతో సరదాగా ముచ్చటించారు. మహిళలు నిర్వహిస్తున్న టీ స్టాల్‌ను మంత్రి సందర్శించి ప్రజలు సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. టీ స్టాల్ నిర్వహించే మహిళా పక్కా గృహం కావాలని అడడగాహోం మంత్రి సానుకూలగా స్పందించిపక్కాగృహం మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. హోమ్ మంత్రి నేరుగా ఒక చిన్న టీ స్టాల్ దగ్గర ఆగి మాట్లాడడం కొండంత సంతోషం కలిగిందని నాయకురాలు అంటే ఇలా ఉండాలని టీ స్టాల్ యజమానురాలు అంటూ ఆనందం వ్యక్తం చేశారు.

## 22న జిల్లా టిడిపి మినీమహానాడు

### - ఏర్పాట్లు పరిశీలించిన హోమ్ మంత్రి "అనిత"





**నక్కపల్లి, ప్రభాతవార్త**

పాయకరావుపేట నియోజకవర్గం ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డులో మే 22న అనకాపల్లి జిల్లా మినీ మహానాడు నిర్వహించేందుకు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు హోం మంత్రి వంగలపూడి అనిత క్యాంప్ కార్యాలయంలో టిడిపి నాయకులతో శుక్రవారం ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ మినీ మహానాడులో రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి జిల్లాకు చెందిన టిడిపి ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొంటారని అందుకు సంబంధించి చేసే ఏర్పాట్లను జిల్లా పార్టీ అధ్యక్షులు రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు నాయుడు ,జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడులతో కలిసి మాట్లాడారు. ముఖ్య నాయకులకు బాధ్యతలు అప్పగిస్తూ వివిధ కమిటీలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా స్టేజ్ అండ్ డెకరేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ, జనసమీకరణ కమిటీలకు నాయకులను నియమించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి కార్యకర్తలు ఈ మినీ మహానాడులో పాల్గొనాలని హోం మంత్రి అనిత పిలుపునిచ్చారు.

**జిల్లా మినీ మహానాడుకు స్థల పరిశీలన..**

అనకాపల్లి జిల్లా టిడిపి జిల్లా మినీ మహానాడు ఈనెల 22వ తేదీన పాయకరావుపేట నియోజకవర్గం అడ్డ రోడ్డు సమీపంలో ఉన్న కుమార్ దాబా ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో నిర్వహించేందుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం సాయంత్రం స్థల పరిశీలన చేశారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నాయుడుతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. సుమారు 15,000 మంది వస్తారని అంచనాలతో అందుకు సంబంధించిన ఏర్పాట్లను స్థానికులతో మాట్లాడారు మినీ మహానాడు వచ్చే ప్రతినిధులు రాష్ట్ర మంత్రులు మిగతా ముఖ్య నాయకులు విషయమై నర్సీపట్నం డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ సమావేశంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, టిడిపి మండల శాఖ అధ్యక్షులు అమలుకంటి అబద్దం, పెద్దిరెడ్డి చిట్టిబాబు, జానకి శ్రీను, టిడిపి నాయకులు గుర్రం రామకృష్ణ చించెలుపు పద్దు, కొప్పిశెట్టి బుజ్జి, బీజేపి జిల్లా అధ్యక్షులు పరమేశ్వరరావు, పాయకరావుపేట టిడిపి ముఖ్యనాయకులు కురం దాసు నూకరాజు, కోన అప్పలరాజు, గింజాల లక్ష్మణరావు లతోపాటు ఉన్నారు.

## సమాజ హితమే జర్నలిస్టుల లక్ష్యం

### - యూజెఎఫ్ డైరీ ఆవిష్కరణలో అడిషనల్ ఎస్పీ మోహన్‌రావు

**అనకాపల్లి, మే 17, ప్రభాతవార్త**

సమాజ హితమే ధ్యేయంగా జర్నలిస్టులు పనిచేస్తారని, అంకితభావం, దృఢ సంకల్పంతో అనేక ఒత్తుడులను ఎదుర్కొని ప్రభుత్వాలకు, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమని అడిషనల్ ఎస్పీ (క్రైమ్) ఎల్. మోహన్ రావు అన్నారు. ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ (యూజెఎఫ్) అధ్యక్షులు ఎం.ఆర్. ఎం వర్మ సారథ్యంలో రూపొందించిన డైరీ, పాకెట్ బుక్ ను శుక్రవారం ఎస్పీ కార్యాలయ ఆవరణంలో అడిషనల్ ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సమస్యలపై యూజేఎఫ్ చేస్తున్న కృషి అద్భుతమని అన్నారు. జర్నలిస్టులు కేవలం వార్తలకే పరిమితం కాకుండా ప్రశ్నించలేని ప్రజల పక్షాన వార్తా కథనాల ద్వారా నిలబడుతున్న యూజెఎఫ్ ప్రతినిధులను అభినందించారు. యూజేఎఫ్ విశాఖ యూనిట్ అధ్యక్షులు, ఏపియుడబ్ల్యూజే విశాఖ జిల్లా అధ్యక్షులు కే. రాము మాట్లాడుతూ యూజేఎఫ్ అధ్యక్షులు డాక్టర్. ఎం.ఆర్. ఎన్.వర్మ సామాజిక స్పృహతో దశాబ్దకాలానికిపైగా నిర్వహించిన కార్యక్రమా



లు వివరించారు. కార్యక్రమంలో యూజేఎఫ్ సమన్వయకర్త డి.హరనాథ్, జిల్లాజర్నలిస్టులు భీమరశెట్టి వెంకటేష్, షేక్ షాంద్ భాష, కాండ్రేగుల మోహన్ బాబు,పైలా రామారావు, బయ్యా కొండలరావు, ఈ షణ్ముఖ, మోల్లేటి గంగాధర్, గంటా శ్రీనివాసరావు, పొలిమేర నాగ శ్రీను, కోరుబిల్లి గణేష్, సింగర్ రాజు,బోని గణేష్, వై.నాగు, డేవిడ్ రాజు పాల్గొన్నారు.

## కస్తూరిబా అదనపు తరగతులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

**ఎలమంచిలి, మే 16,ప్రభాతవార్త**

నియోజకవర్గం అచ్యుతాపురం మండలం ముసాయిపేట గ్రామంలో కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలోనే అదనపు వసతుల తరగతులకుసుమారు 168.03 లక్షల వ్యయంతో నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. అనంతరం కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యకు ప్రాధాన్యత ఇస్తూ విద్యాశాఖ మంత్రి లోకేష్ ఎన్నో మార్పులు తీసుకొస్తున్నారని ఇందులో భాగంగా గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే ఈ పాఠశాలలోనే బాలికలకు జూనియర్ కళాశాల విభాగంలో అదనపు తరగతులు కు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్ 18,50,000 రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.



విద్యార్థులు విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,జనసేన తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సైనికులకు సెల్యూట్ చేసిన హోంమంత్రి "అనిత"







**నక్కపల్లి, ప్రభాతవార్త**

రాష్ట్ర హోంమంత్రి తిరంగా ర్యాలీ కార్యక్రమం సందర్భంగా మాజీ సైనికులను సత్కరించే కార్యక్రమంలో భాగంగా దేశం కోసం వారు చేసిన త్యాగాన్ని గుర్తుచేసిన సందర్భంలో వారికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సెల్యూట్ చేశారు. ఆ సందర్భంలో 84 సంవత్సరాలు వయసు కలిగిన గొట్టుముక్కల శ్రీహరి రాజు ఈ సందర్భంగా హోం మంత్రి సత్కరించడం ఎంతో సంతోషంగా ఉందని, మళ్లీ దేశం కోసం పోరాటం చేయాలని ఆశ కలిగిందని ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**ఎలమంచిలి, మే 16, ప్రభాతవార్త**



మండలంలోని సోమలింగపాలెం గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఒక వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం సోమలింగపాలెం గ్రామంలో గురువారం సాయంత్రం వివాహ సందర్భంగా వారి దగ్గర బంధువైన కోయిలాడ చిన్నప్పల నాయుడు పెళ్లికి హాజరవుగా సాయంత్రం 6:30 గంటల సమయంలో కొయిలాడ చిన అప్పలనాయుడు (29) లైటింగ్ వేసేవారికి సహాయంగా ఇనుప పైపును అందించు సమయంలో ఇనుపు వైపు ఎత్తి పట్టుకుని వెళుతున్న ఉండగా పైన విద్యుత్ వైర్లకు తగలడంతో కరెంట్ షాక్ తగిలి కిందన పడిపోయాడని, విద్యుత్ ఘాతకానికి గురైన చిన అప్పల నాయుడు ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ వైద్యులు మృతి చెందినట్లు తెలిపారని,వారి తల్లిదండ్రులు శుక్రవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై తెలిపారు.

## త్రుటిలో తప్పిన ప్రమాదం..

### - ఆరుగురికి గాయాలు.. ప్రాణాలతో బయటపడ్డ నవ దంపతులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి శివారు సారిపల్లి వానీపాలెం జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం త్రుటిలో ఘోర ప్రమాదం చెప్పింది. ఈ ప్రమాదంలో నవ దంపతులు ప్రాణాలతో బయట పడ్డారు. అనకాపల్లి జిల్లా కసింకోట మండలం నూతగుంటపాలెం గ్రామానికి చెందిన కే వీరబాబు, యామిని ఇరువురికి గురువారం వివాహం అయింది. వీరు శుక్రవారం తెల్లవారు జామున కాకినాడ జిల్లా అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయానికి దర్శనం కోసం కుటుంబ సభ్యులైన ఏ ఆశ, ఎల్. వైష్ణవి, డి రోహిణి వారితో కలిసివెళ్లారు. వ్రతం ముగించుకుని తిరిగి వస్తుండగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఇంటి సమీపంలో ఉన్న జాతీయ రహదారిపై ఒక్కసారిగా కారు



అదుపుతప్పి డివైడర్ను కొట్టి ఎదురుగా ఉన్న పక్క రహదారి మార్గంలోకి దూసుకుపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అదే సమయంలో అనకాపల్లి చూస్తున్న పల్లె వెలుగు బస్సు తప్పించుకొని కారు ఆగిపోయింది. కారులో ప్రయాణిస్తున్న నవ దంపతులు వీరబాబు, యామిని వారితో ఉన్న ముగ్గురు ఒకసారిగా ఎయిర్ బ్యాగ్స్ బయటకు రావడంతో ప్రాణాలతో బయటపడ్డారు. పరిస్థితిని గమనించిన ఎదురుగా ఉన్న హోం మంత్రి సెక్యూరిటీ, స్థానిక పోలీసులు కలిసి గాయపడిన నవ దంపతులు మిగతా ముగ్గురిని నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎదురుగా బస్సు రావడం కారు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ఇటు కారులో ఉన్నవారు ఎదురుగా వస్తున్న పల్లె వెలుగు బస్సు డ్రైవర్ పరిస్థితిని గమనించి జాగ్రత్త వహించడంతో అటు బస్సులో ఉన్న ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. దేవుడు మా యందు ఉండబట్టే ప్రాణాలతో బయటపడ్డామని నవ దంపతులు తెలిపారు. నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.






## మన సైనికులు మన కుటుంబం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: పిల్లా రమాకుమారి

**ఎలమంచిలి, మే 16,ప్రభాతవార్త**

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మన సైనికులు మన కుటుంబం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి పిలుపునిచ్చారు. పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో కూటమి నాయకత్వంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ విజయవంతం ఆయన సందర్భంగా ప్రతి సైనికుని గుర్తించే విధముగా వారి తల్లిదండ్రులను గౌరవించాలని ఉద్దేశంతో ప్రధానమంత్రి, సియం, డిప్యూటి సియం పిలుపుతో శనివారం ఉదయం 6:00 గంటలకు సచివాలయానికి మున్సిపాలిటీకి చేరుకుని అక్కడ నుండి గ్రూపులుగా విభజించి,ఆర్మీ నేవీ ఎయిర్ఫోర్స్ విభాగాల్లో విధులు నిర్వహిస్తూ ఉన్న వారికి వారి కుటుంబ సభ్యులను తల్లిదండ్రులను వారి ఇంటివద్దకు వెళ్లి వారిని సన్మానించి వారి ఇంటి మేడమీద జాతీయ పతాకాన్ని ఎగురువేయాలని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రతి సైనికుని గుర్తించే విధంగా అందరూ కలిసి కట్టుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో 283 మంది సైనికులు వివిధ విభాగాల్లో పని చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వి రమేష్‌నాయుడు,కొటారు శ్రీనివాసరావు,గుర్రాల శేఖర్, మాజీ సైనికులు పాల్గొన్నారు.




# వేసవిలో వారపు సంతల్లో షెడ్‌నెట్లు ఏర్పాటు చేయండి

- మీకోసంలో 75 ఫిర్యాదులు స్వీకరణ

**పాడేరు, మే 16, ప్రభాతవార్త**

వేసవిలో ఏజెన్సీ వారపు సంతల్లో షేడ్ నెట్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. సమీకృత గిరిజనాభివృద్ది సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇంఛార్జి ఐటిడి ఏ పి ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, డి ఆర్ ఓ కె. పద్మ లతతో కలిసి అర్జీదారుల నుండి 75 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని వడగాల్పులు తగల కుండా ప్రజలను చైతన్యవంతం చేయాలని చెప్పారు. గ్రామాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వారపు సంతల్లో ఆశీలు పాడుకున్న కాంట్రాక్టర్లతో షేడ్ నెట్లు ఏర్పాటు చేయించాలని చెప్పారు. వర్షపు నీటి సంరక్షణ పనులు చేయాలని ద్వామా అధికారులకు సూచించారు. రోడ్ల కిరువైపుల పాఠశాల ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలలో మొక్కలు నాటాలని సూచించారు. వేసవిలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వారపు సంతల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పశు వులకు తాగునీటి ట్యాంకులను నిర్మించాలని అన్నారు. సూర్యఘర్ సోలార్ విద్యుత్తు పథకం పై ప్రజలకు చైతన్యవంతం చేయాలని సూచించారు. ఒక సారి వినియోగించే ప్లాసిటిక్ వినియోగం నిషేదం



పక్కాగా అమలు చేయాలన్నారు. మూడవ శనివారం సర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆదేశించారు. పిజి ఆర్ ఎస్ లో స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని అరకు వ్యాలీ మండలం హట్టగూడ గ్రామానికి చెందిన మహిళలు గొల్లోరి గంగమ్మ, జి. రాజ్య లక్ష్మి అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ముంచింగిపుట్టు మండలం మాకవరం పంచాయతీలో ఇటీవల కురిసిన వర్షాలకు జీడి తోటలకు నష్టం వాటిల్లిందని నష్ట పరిహారం మంజూరు చేయాలని ఎం. రామరాజు పడాల్ తదితరులు అర్జీ పత్రాలను అందజేసారు. పాడేరు మండలం కరకపుట్టు గ్రామానికి చెందిన కూడ నాగేశ్వరరావు పట్టాదారు పాసుపుస్తకం కోసం దరఖాస్తు చేసారు. డుంబ్రిగడ మండలం గుంటగన్నెల గ్రామానికి చెందిన వి. జ్యోతి, వి.మరియమ్మ తదితరులు పౌల్ట్రీ షెడ్డుకు విద్యుత్తు సదుపాయం కల్పించాలని వినతి కోరారు. ముంచంగి పుట్టు మండలం మాకవరం పంచాయతీ అరబీరు గ్రామం సమీపంలో నిర్వహిస్తున్న స్టోన్ క్రషరు వలన ఇబ్బందులు పడుతున్నామని స్టోన్ క్రషరు నిర్వహణను నిలుపుదల చేయాలని వినతి పత్రం సమర్పించారు. అనంతగిరి మండలం టెంకబుడ్డి గ్రామస్తులు జి. అప్పారావు, ఎస్. చిన్నయ్య తదితరులు కృష్ణాపురం నుండి టెంకబుడ్డి గ్రామం వరకు డబ్ల్యూబియం రోడ్డు నిర్మించాలని కోరారు. అనంతరం జాతీయ డెంగ్యూ దినోత్సవం ఫెక్సీని ఆవిష్కరించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. జమాల్ బాషా, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎల్ రజని, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహార్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, సిపి ఓ ఎస్ ఎన్ ఆర్ కె. పట్నాయక్, ఎస్ ఎం ఐ డి ఇ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో డెంగ్యూ నియంత్రణ వైద్యాధికారి రాంబాబు

**డుంబ్రిగుడరూరల్, మే 16, ప్రభాతవార్త**



ప్రజల భాగస్వామ్యంతో డెంగ్యూ నియంత్రణ సాధ్యమవుతుందని మండల వైద్య అధికారి రాంబాబు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ఫ్లెక్సీలతో డుంబ్రిగుడ పురవీధుల గుండా డెంగ్యూ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ముఖ్యంగా నీరు నిల్వ లేకుండా చేసినట్లయితే డెంగ్యూ నివారణ చేయవచ్చు అన్నారు. ప్రజల్లో మూడవ నమ్మకాలను తొలగించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని చెప్పారు. ప్రతి గ్రామ పరిసరాలతో పాటు ప్రతి నివాసగృహాల చుట్టూ పాత వ్యర్థ పదార్థాలు లేకుండా జాగ్రత్తపడినట్లయితే సులువుగా డెంగ్యూ నివారణ చేయవచ్చును అని చెప్పారు. ఎవరికైనా ఎటువంటి లక్షణాలున్న తక్షణమే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆశ్రయించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి నేలమట్టమైన నివాస గృహాలు

**డుంబ్రిగుడరూరల్, మే 16, ప్రభాతవార్త**



మండలంలోని కొర్ర పంచాయితీ గొందివలస గ్రామంలో శుక్రవారం ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా కురిసిన వర్షానికి తామర్ల, చిన్న పొట్టన్న, గెమ్మెలి. వెంకటావు అనే గిరిజనుల రెండు నివాస గృహాలు ఏకధాటిగా కురిసిన గాలివానకు నేలమట్టమవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని బాధిత గిరిజనులు వాపోయారు. గాలివాన వర్షం కారణంగా హఠాత్తుగా గృహాలు నేలమట్టం కావడం వలన వారి వారి వస్తువులతో పాటు వినియోగించే ఆహార పదార్థాలైన ధాన్యం, తదితర వంటి ఆహార దిన్సులు, వినియోగించే సామ గ్రిలు పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని బాధిత గిరిజనులు అంటున్నారు. ఈ విషయంపై మండల అధికారులు స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు అధికారులను కోరుతున్నారు.

## గిరిజన కుటుంబాలకు జెకెసి ట్రస్ట్ ద్వారా ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ

**చింతూరు, మే 16, ప్రభాతవార్త**



మండలంలోని ఏగ పంచాయతీలోని కూరలక్ష్మయ్య, కూర ముదిరాజు అనే రెండు ఆదివాసి గిరిజన కుటుంబాలకు ఇంటి నిర్మాణ సామాగ్రిని ఒక్కో ఇంటికి పది సిమెంట్ రేకులు మరియు 10 ఇనుప పైపులను శుక్రవారం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ అందజేశారు. ఎంతోకాలంగా సరైన ఇల్లు లేకపోవడంతో పూరి గుడిసెలోనే ఉంటూ ఎండ వానకు రెండు కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నాయని, కూలి నాలి వ్యవసాయ పనులు చేసుకుని జీవించే గిరిజనులు ఇంటి నిర్మాణానికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో జమాల్ ఖాన్ను సంప్రదించి తమకు ఇంటి నిర్మాణానికి సహాయపడవలసిందిగా కోరడమైనది. దానికి స్పందించిన జమాల్ ఖాన్ రెండు కుటుంబాలకు సిమెంటు రేకులు ఇనుప పైపులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రంపచోడవరం నియోజకవర్గ అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు ఎండి జహంగీర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, అనిగి చంద్రయ్య, తుర్రం బాబురావు, ట్రస్ట్ సభ్యులు సయ్యద్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థిక సహాయం

**పాడేరు,మే16, ప్రభాతవార్త**



గంజాయి కేసులో చిత్తూరు జిల్లా జైలులో రిమాండు ఖైదీగా ఉంటూ మృతి చెందిన సరమండ ప్రవీణ్ కుమార్ (26) కుటుంబానికి జిల్లా కలెక్టర్ ఎఎస్ . దినేష్ కుమార్ రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో అందజేసారు. జి.మాడుగుల మండలం గడుతూరు పంచాయతీ రాళ్లపల్లు గ్రామానికి చెందిన సరమండ రాధాకృష్ణ కుమారుడు ప్రవీణ్ కుమార్ గంజాయి కేసులో పట్టు బడటంతో చిత్తూరు జిల్లా జైలులో రిమాండు ఖైదీగా ఉంటూ మృతి చెందడం జరిగింది. జాతీయ మానవ హక్కుల సంఘం సిఫారసు మేరకు బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్నిజిల్లా కలెక్టర్ అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఏజెన్సీలో ఎవరూ గంజాయి జోలికి పోవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, డి ఆర్ ఓ కె. పద్మలత, తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్‌పై అవగాహన కార్యక్రమం

**చింతపల్లి, మే 16, ప్రభాతవార్త**



మండలంలోని లంబసింగి పంచాయతీ నూతిబంద గ్రామంలో హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో 10వ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఏ కోర్సు తీసుకోవాలి ఎలా చదవాలి వంటి విషయాలపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో పెళ్లిళ్ల చేసుకోకూడదని, పర్యవసానంగా వచ్చే ఫలితాలు అనర్థాలు గురించి వివరించారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని ఉన్నత ఆశయాలు పెట్టుకుని ఆ దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టి తల్లిదండ్రులకు, గ్రామానికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. అనంతరం గ్రామంలోని యువతను సన్మానించి గ్రామ యువతకు వాలీబాల్ మరియు నెట్ అందించారు. అలాగే గ్రామంలో ఉన్న ఒంటరి వృద్ధ మహిళలు 10 మందికి చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు టి .మల్లేష్, జీ. తిరుపతి బాబు, పి దావీదు గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.

## బూదరాళ్లలో రెండు రక్షిత మంచినీటి పథకాలు

**కొయ్యూరు, మే 16, ప్రభాతవార్త**



మండలంలోని అతి మారుమూల బూదరాళ్ల పంచాయితీ పరిధి, బాలరేవుల, పోతవరం గ్రామాల్లో విశాఖ జిల్లా నవ నిర్మాణ సమితి ఆధ్వర్యంలో నిర్మించిన రెండు రక్షిత మంచి నీటి వాటర్ ట్యాంక్ లను సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ బుధవారం ప్రారంభించారు. తమ మారుమూల గ్రామాల్లో శాశ్వతంగా మంచినీటి సదుపాయం అందించిన సంస్థ ప్రతినిధులకు, చొరవ చూపిన సర్పంచ్, వార్డు మెంబర్ సాగిన సంజీవ్ లకు ఈ రెండు గ్రామాల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ దుమంతి నాగేశ్వర్రావు,పంచాయితీ సెక్రెటరీ లీల కృష్ణ, ఎంపీటీసీ సోదరుడు వంతల నారాయణ, పంచాయితీ సభ్యులు సంజీవ్, తేజ, భారతి, పద్మ, రెండు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డెంగ్యూ అంతానికై మినుములూరులో అవగాహన ర్యాలీ

**పాడేరు,మే16, ప్రభాతవార్త**

జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి, ఐ.టి.డి.ఏ ఆద్వర్యంలో డెంగ్యూ అంతానికై మూడు పద్దతులను పాటించండి డెంగ్యూ ను ఓడించండి. అనే నినాదంతో బ్యానర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఇంటి చుట్టుపక్కల దోమల ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలు ఉన్నయెమ చూడండి, (శుభ్రం చేయండి) అటువంటి నీటి నిలవాలను శుభ్రం చేయండి లేదా తొలగించండి, (మూతలు పెట్టండి) నీరు నిల్వ ఉండే తొట్టెలు, డబ్బాలు, వంటి వాటిపై మూతలు పెట్టండని అనే నినాదంతో బ్యానర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ పద్దతులు పాటిస్తే డెంగ్యూను నివారించవచ్చని జిల్లా కలెక్టర్,ఐ.టి.డి.ఏ ప్రాజెక్ట్ అధికారి తెలియజేశారని, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. సి జమాల్ భాషా తెలిపారు. అనంతరం మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆద్వర్యంలో స్థానిక అంబేడ్కర్ కూడలి నుండి ఐ.టి.డి.ఏ పాడేరు వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. సి జమల భాషా మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా నివారించటం మన అం దరి చేతుల్లో ఉందని, ప్రతి ఒక్కరూ డెంగ్యూ, మలేరియా నివారణ కార్యక్ర మంలో భాగస్వాములు కావాలని తెలియజేశారు. డెంగ్యూ జ్వరానికి సంబం ధించి సాధారణ లక్షణాలు అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు, వికారం మరియు వాంతులు, చర్మంపై దద్దుర్లు,



అలసట, పొత్తికడుపు నొప్పి, చిగుళ్ళు లేదా ముక్కు నుండి రక్తస్రావం, వాంతి లేదా మలం లో రక్తం కనిపించుట మున్నగు సాధారణ లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డా.యం కిరణ్ కుమార్, పి.హెచ్.సి మినుములూరు వైద్యాధికారి డా.జి. మనోజ్ఞ, ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, పాడేరు సబ్ యూనిట్ అధికారి బి. ధనుంజయ్, హెల్త్ సూపర్వైజర్లు పి వరలక్ష్మి యం. సరోజినీ, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ యం.ఎస్.డబ్ల్యూ అప్పలమ్మ, నైస్ ఫౌం డేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ యం.శిల్ప, సాక్షి పటేల్, పి.హెచ్.సి మినుములూరు వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు 9 పశువులు మృతి

**హుకుంపేట, మే 16, ప్రభాతవార్త**

మండలానికి సమీపాన గల జి కె మండ పంచాయతీ గడ్డిమర్రి గ్రామం రహదారి లో శుక్రవారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలకు పిడుగు పడి 9 పశువులు మృతి చెందింది. దీనికి సంబంధించిన వివరాలు ప్రకారం జీకేమండ పంచాయతీ కేంద్రం లోగల చీడీపుట్టు గ్రామానికి చెందిన పశువుల కాపరులు తమ పశువులకు గ్రామ సమీపాన గల పొలాలలో పశువులను మేపుతున్న సమయంలో ఉరుములు



మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. అయితే భారీ వర్షాలకు పొలానికి సమీపానగల మామిడి చెట్టు కింద పశువులన్నీ చేరాయి అయితే ఇంతలో మెరుపులతో కూడిన పిడుగు పడటంతో 9పశువులు అక్కడికక్కడే మృతి చెందాయి .చీడీపుట్టు గ్రామానికి చెందిన కటేసి సూరిబాబుకు చెందిన నాలుగు ఎద్దులు మృతిచెందగా ,అదే గ్రామానికి చెందిన రేగం బోడయ్యకు చెందిన ఒక ఎద్దు ఒక ఆవు మృతి చెందింది.కొర్ర ఖర్జూరం కు చెందిన ఒక ఆవు ఒక దుక్కి ఎద్దు మృతి చెందిం గా, రేగం బసవేశ్వర రావు మూర్తి కు చెందిన ఒక ఎద్దు మృతి చెందింది. వర్షం పడే సమయంలో పశువుల చెట్టు కింద చేరగా పశువుల కాపరులు మాత్రం ఇంటికి పరుగులు తీశారు. అదే చెట్టు కింద పశువులు కాపర్లు కూడా ఉండినట్లయితే మరింత ప్రమాదం చెంది ఉండేది. ఈ సంఘట నలో మృతి చెందిన పశువులుఖరీదు సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఉంటుంది.ఆర్థిక బాధలతో కొట్టుమిట్టాడుతున్న గిరిజన రైతులకు ఈ సంఘటన తో మరింత ఆర్థికంగా ఇబ్బంది పడతామని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వారు మాపై కరుణించి మమ్మల్ని ఆదుకోవాలని గిరిజన రైతుల కోరుతున్నారు.

## ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల కమిటీ ఎన్నిక

**రాజవొమ్మంగి, మే 16, ప్రభాతవార్త**



అమీనాబాద్ గ్రామంలో శుక్రవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబూరావు ఆధ్వర్యంలో రాజవొమ్మంగి మండల కమిటీ, అమీనాబాద్ పంచాయతీ కమిటీ ఏర్పాటు చేయటం జరిగిందని రంపచోడవరం డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు అన్నారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ తాత్కాలిక మండల అధ్యక్షులుగా అన్నిక చిన్నారావు, కార్యదర్శిగా అన్నిక శ్రీనుబాబు ఎన్నికయ్యారు. అమీనాబాద్ పంచాయతీ తాత్కాలిక కమిటీ అధ్యక్షులుగా అన్నిక శ్రీనుబాబు, ప్రధాన కార్యదర్శిగా జుర్రా హేమలత సహాయక కార్యదర్శిగా లోతా శ్రీనుబాబు ఎన్నికయ్యారని నూకరాజు తెలిపారు. మండల పరిధిలో ఉన్న ఆదివాసుల సమస్యలను పరిష్కరించే దిశగా సంఘ నియమాలకు లోబడి చట్ట ప్రకారంగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయించి బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముంగారి బుల్లిరెడ్డి, గడుతూరి సత్తిబాబు, చింతల పండుబాబు ముంగారి ఏసు, జమితి పాపారాయుడు పాల్గొన్నారు.

## బిసి విద్యార్థులకు మంత్రి ప్రశంసలు

**రాజవొమ్మంగి, మే 16, ప్రభాతవార్త**

పదోతరగతి ఫలితాల్లో అత్యంత మార్కులను సాధించి ప్రతిభను కనబర్చిన రాజవొమ్మంగి బి. సి. సంక్షేమ భాలురు, బాలికల వసతి గృహాల విద్యార్థినులను రాష్ట్ర బి. సి. సంక్షేమ శాఖమంత్రి ఎస్. సబిత అభినందిం చారు. విద్యార్థులు మాకిరెడ్డి జగత్, నల్లమ, శ్రీదుర్గ లకు మంత్రి ప్రశంసా పత్రాలను అందించారు. ప్రణాళికాబద్ధంగా చదివించిన వసతి గృహాల సం క్షేమ అధికారులు శంకర్, పి. దుర్గాభవాని లను మంత్రి అభినందించారు.



## మెగా డిఎస్సీలో ఏజెన్సీ ప్రాంత పోస్టులు కలపకుండా మినహాయింపు: పీఓకు వినతి

**పాడేరు, మే 16, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ని అమలు చేయడానికి టిఎసి ఏర్పాటు చేసి టిఎసి సమావేశం లో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం ద్వారా లోకల్ క్యాడర్ పోస్టులు అయిన టీచర్ పోస్టులు 100 స్థానిక ఆదివాసీ లచే భర్తీ చేయాలని, మెగా డిఎస్సీ లో ఏజెన్సీ ప్రాంత పోస్టులు కలపకుండా మినహాయింపు ఇవ్వాలని, ప్రత్యేక డిఎస్సీ ద్వారా భర్తీ చేయాలని, తే 16.5.25న ఆదివాసీ జేఏసీ విజ్ఞప్తి ని ఐటి డిఎపీఓ ద్వారా సిఎంకి, ప్రభుత్వ ఉన్నత అధికారులకు లిఖిత పూర్వ కంగా తెలియజేయాలనీ కోరగా పీఓ సానుకూలంగా స్పందించి వెంటనే సిఎంఓకు, ప్రభుత్వ ఉన్నత అధికారులకు లిఖితరూపంగా పంపిస్తామని జేఏసీ నాయకులతో చెప్పడం జరిగిందన్నారు.పీఓ కు వినతి పత్రం అల్లూరు జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం,ఆదివాసీ జేఏసి ప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో ఆదివాసి జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మినుముల ప్రసాద్ రావు, జేఏసీ నాయకులు జెండా బాలకృష్ణ మాసాడు ఈశ్వర రావు, సాగిన కేశవరావు పలాస తిరుపతిరావు, కిరిసాని కిషోర్, బూడిద మాధవరావు, సురేష్, కొండబాబు పాల్గొన్నారు.

## నాబార్డు డిడిఎంగా వి. గౌరీ శంకర్ బాధ్యతలు స్వీకరణ

**పాడేరు,మే16, ప్రభాతవార్త**



నాబార్డు డిడిఎంగా వి. గౌరీ శంకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పాడేరు నాబార్డు డిడి ఎం చక్రధర్ కు తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నాబార్డు డిడి ఎం గా బదిలీ అయ్యింది. ఈయన స్థానంలో హైదరాబాద్ శాఖ నుండి వి. గౌరీ శంకర్ బదిలీపై వచ్చి విధుల్లో చేరారు. అనంతరం జిల్లా కలెక్టర్ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు.

## 19 నుండి 28 వరకు పది, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు,మే16, ప్రభాతవార్త**

ఈ నెల 19 నుండి 28 వరకు పదవ తరగతి, ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ సప్లిమెంటరీ జరుగుతాయని, పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణులు కావాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టర్ చాంబర్ లో వేసవి సెలవులలో ఐదారు తరగతుల విద్యార్థుల కోసం కమాల్ క్యాంపులు పేరిట ప్రథమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు, వాటిని ఐదారు తరగతుల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ, ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 7837 మంది విద్యార్థులు హాజరు అవుతున్నారని వారి కోసం 46 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# మెగా డిఎస్సీలో ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులో ఆదివాసీలతోనే భర్తీ చేయాలి

- *20న జరిగే క్యాబినెట్ సమావేశంలో మెగా ఏజెన్సీ*
- *డిఎస్సీ నుండి ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్టులు మినహించాలి*
- *పాడేరు లో రాష్ట్ర స్థాయి ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ డిమాండ్*
- *ఉద్యమం ఉధృతం కోసం నూతన కమిటీ ఎన్నిక*

**పాడేరు,మే16, ప్రభాతవార్త**

మెగా డిఎస్సీలో ఏజెన్సీ ప్రాంత టీచర్స్ పోస్టల్లో స్థానిక ఆదివాసీలతోనే భర్తీ చేయాలనీ, 20న జరిగే క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం చేయాలనీ ఏజెన్సీ డిఎస్సీ సాధన కమిటీ ప్రభుత్వానికి డిమాండ్ చేసింది. శ్రీ శ్రీ మోదకొండమ్మ ఆలయ ప్రాంగణంలో ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ రాష్ట్రస్థాయి సంఘాల సమావేశాలను మాజీ గిరిజన ఉద్యోగుల సంఘం కుడుముల కాంతారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలతోనే భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధనకమిటీ ఉద్యమం ద్వారా సాధ్యమైందని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతటీచర్ పోస్టు అన్నిటి లోనూ స్థానిక ఆదివాసులతోనే భర్తీచేసే విధంగా మే20 నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో ఆదివాసుల కు అనుకూలంగా నిర్ణయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ విజ్ఞప్తి చేస్తుందాని అన్నారు. అడ్వకేట్ జనరల్ ఫైనల్ లీగల్ ఒపినీయన్ ఇచ్చినప్పటికీ నూరు శాతం టీచర్స్ పోస్టల్లో ఎస్టీలకు రిజర్వేషన్ పై ఉత్తర్వులు జారీ చేయకుండా జాప్యం చేయడం సరికాదాని అన్నారు. 2025 మెగా డిఎస్సీలో ఏజెన్సీ ఆదివాసీలకు నూరుశాతం టీచర్ పోస్టులు కేటాయిస్తూ ఉత్తర్వులు మే15 నాటికి జారీచేయాలాని కోరిన రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం అన్యాయ మన్నారు. మెగా డిఎస్సీ నుండి ఏజెన్సీ ప్రాంత టీచర్ పోస్టులు మినహాయింపు ఇచ్చి స్పెషల్ డ్ఎస్సీ నిర్వహిండానికి ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం చేయాలనీ కోరారు.ఇన్ సర్వీస్ వున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ రాక తీవ్రమైన మనోవేధనకు గురయ్యారాని తెలిపారు..కానీ రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల మెగా డిఎస్సీ లో అదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరిగేలా వుంది. నోటిఫికేషన్ ప్రకారం రూల్ అఫ్ రిజర్వేషన్ ప్రకారం 6శాతం అమలైతే కేవలం 980 టీచర్ పోస్టులు రాష్ట్రవ్యాప్తంగా వున్న



ఎస్టీలు పొందుతారు. ఇందులో 5వ షెడ్యూల్డ్ ఏరియాలో ఏజెన్సీ ఎస్టీలకు కేటాయించవలసిన 3 వేల టీచర్స్ పోస్టులు స్థానిక నిరుద్యోగులు, ఉద్యోగులు కోల్పోతారు. ఇప్పటికి స్పష్టమైన ఉత్తర్వులు ప్రభుత్వం జారీచేయకపోడంతో అరకు రైల్ రోక్ నిర్వహించడానికి రాష్ట్ర స్థాయి సమావేశం తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ నాయకులు పి. అప్పల నర్సయ్య, కె. సురేంద్ర, సమిరెడ్డి మాణిక్యం, కె. కాంతారావు, పి. బల్ దేవ్, ధర్మన్న పడాల్, వంతలా నాగేశ్వరావు, బాను, పి రాధ, రాజ్ కుమార్, చందు, రమేష్, దాస్, సిహెచ్ రాజబాబు, కిముడు కొత్తయ్య, కార్తీక్ రాజశేఖర్, పాల్గొన్నారు. ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ ఏర్పాటు: నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక.. జిల్లా చైర్మన్గా కుడుముల కాంతారావు. జిల్లా కన్వీనర్గా సాగిన ధర్మాన పడాల్, కో కన్వీనర్స్ గా కూడా రాధాకృష్ణ,వంతల నాగేశ్వరావు,గంపరాయి భాను,పొద్దు బాల్ దేవ్,.కిముడు కొత్తయ్య, చట్టు మోహన్, పాలికి లక్కు, కొండపల్లకాంతారావు, తర్ధ రాము, కొర్ర మనోజ్ కుమార్,మోర్దోన్ రమేష్, టీ శోభన్, పాంగి అశోక్, నన్ని జానుబాబు,తాపుల కృష్ణారావు, వంతల దాస్, ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ మహిళ విభాగం, డిఎస్సీ అభ్యర్థులతో విద్యార్థి విభాగ కమిటీ ఏర్పాటు చేసారు. ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ సలహాదారులుగా సమరెడ్డి మాణిక్యం. కిలో సురేంద్ర,పి అప్పలనర్స, కే.రాజన్,కె జోసెఫ్,టి రామారావు, బాలకృష్ణ,కూడాసుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

17-5Pg6exHMNWJQE.qxd:17-5Pg6exHMNWJQE.qxd 1/1/02 7:45 AM Page 1



# 21 నుంచి నెలరోజులు 'యోగామాసం'

## ప్రపంచ రికార్డులు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగాడే

### - సిఎం చంద్రబాబునాయుడు



**విజయవాడ, మే 16,ప్రభాతవార్తప్రతినిధి:** యోగసాధనం మానసిక.శారీరక ఆరోగ్యానికి కీలకమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.అనేక సందర్భాల్లో యోగ సాధనం మనస్సు మంచి స్వాంతనిస్తుందన్నారు.ప్రపంచమంతటి యోగానికి పరిచయం చేసిన ఘనత మన భారత దేశానిదన్నారు.విశాఖపట్నంలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా డే ను రికార్డు సృష్టించేలా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జూన్ 21వ తేదీన జరిగే యోగా డే కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈసారి విశాఖలో పాల్గొంటున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రధాని స్వయంగా ప్రకటించారు. దీంతో ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయేలా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. గ్రాండ్ సక్సెస్ చేసే అంశంపై ఫోకస్ పెట్టిన సిఎం...కార్యచరణపై క్యాంప్ ఆఫీస్‌లో అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ"యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ ను ఈ ఏడాది యోగా దినోత్సవ థీమ్‌గా తీసుకున్నారు. "జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. ప్రధాని వస్తున్న ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించడంతో పాటు..రాష్ట్రంలో యోగా అభ్యాసానికి ఇది నాంది పలకాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలి. కనీసం రెండు కోట్లమందికి ఈ కార్యక్రమం చేరాలి. "యోగాంధ్ర2025 థీమ్‌తో రాష్ట్రంలో ప్రచారం చేపట్టాలి. దీని కోసం ప్రజలను సన్నద్ధం చేసేందుకు ఈనెల 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలి. ఈ నెల రోజులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో యోగా ప్రాక్టీస్ జరగాలి. దీని కోసం ప్రైవేటు వ్యక్తులు, శిక్షకులు, యోగా అసోసియేషన్లు, నిపుణులను భాగస్వాములను చేయాలి. నెలరోజుల పాటు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ప్రజలకు యోగా పై శిక్షణ ఇవ్వాలి. నెల రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారిని గుర్తిస్తూ సర్టిఫికెట్ ఇవ్వాలి. రాష్ట్రంలో గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా యోగా డేలో పాల్గొనే అంశంపై ప్రజల నుంచి రిజిస్ట్రేషన్లలు తీసుకోవాలి. అదే విధంగా రాష్ట్రంలోని స్కూళ్లు, కాలేజీల విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలి. యోగా అనేది ప్రాథమిక బాధ్యత అనేలా ప్రతిఒక్కరూ భావించాలి. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలి. రాష్ట్రంలో ప్రతి చోటా యోగాపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలి.

# హస్తకళల ఆకృతులు ఉట్టిపడేలా లేపాక్షి ఆధునీకరణ

### - జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** హస్తకళల ఆకృతులు ఉట్టిపడేలా లేపాక్షి విక్రయ కేంద్రాలను ఆధునీకరించనున్నట్టు చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా తెలిపారు. సాంప్రదాయకతకు పెద్దపీట వేస్తూనే ఆధునిక షోరూమ్ లకు రూపకల్పన చేస్తున్నామని. ఈ క్రమంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ తో ఒప్పందం చేసుకున్నామని వివరించారు. శుక్రవారం విజయవాడ లేపాక్షి కేంద్ర కార్యాలయంలో స్కూల్ ఆప్ ప్లానింగ్ ప్రతినిధులతో కలిసి వివిధ షోరూమ్ ల నూతన డిజైన్లను పరిశీలించారు. ప్రత్యేకించి దేశ రాజధాని ఢిల్లీలో ఏర్పాటు చేస్తున్న నూతన షోరూమ్ డిజైన్లను పరిశీలించి పలు సూచనలు చేసారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర, హస్తకళలు, చేనేత సౌరభాలు, తెలుగు దనం ఉట్టి పడేలా షోరూమ్ రూపుదిద్దుకోవాలన్నారు. మరోవైపు రాజమండ్రి ఎయిర్ పోర్టులో ఏర్పాటు చేయనున్న షోరూమ్ డిజైన్లను కూడా సిసోడియా పరిశీలించారు. తిరుపతి షోరూమ్ నిర్మాణంపై కూడా ఈ సమావేశంలో చర్చించారు.ప్రతి షోరూమ్ లాభాల బాటలో పయనించాలి సంస్థ పరంగా చూసినప్పుడు లేపాక్షి సంక్థ లాభాలలో ఉన్నప్పటికీ, ప్రదర్శన శాలల వారిగా పరిశీలిస్తే కొన్ని చోట్ల నష్టాలు ఉన్నాయని సిసోడియా గుర్తించారు. ఈ నేపధ్యంలో ప్రత్యేకించి షోరూమ్ మేనే జర్లతో సమావేశం నిర్వహించారు. షోరూమ్ ల వారిగా లాభ నష్టాలను పరిశీలించిన సిసోడియా, నష్టాలలో ఉన్న షోరూమ్‌ల పనితీరును లోతుగా పరిశీలించి సూచనలు చేసారు. ఉత్పత్తుల పరంగా మార్పు లేనప్పుడు అమ్మకాల పరంగా ఎందుకు వెనకడుగు పడుతుందని ప్రశ్నించారు. షోరూమ్ ల ఆధునీకరణ, సీజన్ లవారి విక్రయాలు, ఇతర సమస్యలను సిసోడియా దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని అన్ని షోరూమ్ లు తప్పని సరిగా లాభాల బాటలో పయనించ వలసిందేనని హెచ్చరించారు. తాను వ్యక్తిగతంగా రాష్ట్రంలోని అన్ని షోరూమ్ లను సందర్శిస్తానన్నారు. షోరూమ్ ను సందర్శించి కళాకృతుల పరిశీలన తొలుత సిసోడియా లేపాక్షి కేంద్ర కార్యాలయం ఆవరణలో ఉన్న ప్రధాన ప్రదర్శన కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి విభిన్న కళాకృతులను పరిశీలించారు. సంస్థ ఎండి విశ్వ అయా కళాకృతులు దేశంలోని ఏ ప్రాంతంలో రూపుదిద్దుకున్నాయి, వాటిని రూపొందించిన కళాకారులు ఏవరు వంటి విషయాలను ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న హస్త కళాకృతులు అన్నింటినీ లేపాక్షి షోరూమ్ లలో అందుబాటులో ఉంచాలన్నారు. మార్కెటింగ్‌కు అందమైన ప్యాకింగ్ అవసరమన్నారు.



కార్యాలయంలో స్కూల్ ఆఫ్‌ప్లానింగ్ ప్రతినిధులతో ఆర్ పి సిసోడియా



# రేపు 101 రాకెట్ ప్రయోగం

### - ఇస్రో ఛైర్మన్ నారాయణన్

**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీహరి కోటలో ప్రారంభమైన ఇస్రో 62ఏళ్ళలో 63వ పిఎస్ఎల్‌విని ప్రయోగించనుందని, ఈనెల 18వతేదీ ఆదివారం 101 రాకెట్ ప్రయోగాన్ని చేపట్టనున్నామని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. పిఎస్ఎల్‌వి సి 61 భూమి పరిశీలించేందుకు ఉపగ్రహాన్ని గగనతలంలోకి తీసుకెళ్లనుందని చెప్పారు. 63వ పిఎస్ఎల్‌విని ప్రయోగించనున్నామని ఆయన ఆనందంగా తెలిపారు. ఇస్రో ఛైర్మన్ నారాయణన్ శాస్త్రవేత్తలతో కలసి శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చారు. నమూనా ఉపగ్రహాన్ని ఆలయంలోనికి తీసుకెళ్ళి శ్రీవారి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిఆశీస్సు లందుకుని ఉపగ్రహం ప్రయోగం విజయవంతం కావాలని వేడుకు న్నారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ ఆయనకు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మొబైల్‌లోనే 'రేషన్ కార్డు అప్‌డేట్స్'

### దరఖాస్తు స్టేటస్ ఎంత వరకు వచ్చిందో తెలుసుకొనే సదుపాయం

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** పౌరసరఫరాల వ్యవస్థ పునరుద్ధరణ మొదలుకుని వాట్సప్ గవర్నన్స్ ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజా సేవల్లో భాగంగా మరో నిర్ణయం తీసుకుంది.. ఈ నేపథ్యంలో నూతన రేషన్ కార్డుల దరఖాస్తు, పరిశీలన ప్రక్రియ ఊపందుకుంది. మీరు రేషన్ కార్డుకు దరఖాస్తు చేసి ఉంటే, ఆ ప్రక్రియ ఎక్కడి వరకు వచ్చిందో మొబైల్ ద్వారానే తెలుసుకునే అవకాశం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం సచివాలయాల్లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. దరఖాస్తులను మూడు స్థాయిల్లో పరిశీలించిన తర్వాత కొత్త కార్డులు జారీ చేస్తారు. ఈ కేవైసీ, వీఆర్వో, తహసీల్దార్ ఇలా మూడు చోట్ల దరఖాస్తులు ఫిల్టర్ చేసి అర్హులకు మాత్రమే అందించనున్నారు.వార్డు, గ్రామ సచివాలయాల్లో వారం రోజులుగా రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. మే 7న ప్రారంభమైన ఈ ప్రక్రియ జూన్ 7 వరకు నెల రోజుల పాటు జరగనుంది. కొత్త కార్డులతో పాటు పాత వాటిలో కుటుంబ సభ్యుల పేర్ల మార్పులు, చేర్పులకూ ప్రభుత్వం అవకాశం కల్పించింది. కొన్నాళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ లేకపోవడంతో కూటమి ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటున్నారు. కార్డులు అందక ఏళ్ల తరబడి అవస్థలు పడుతున్న కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాలు కళకళలాడుతున్నాయి. ఈ కేవైసీ, వీఆర్వో, తహసీల్దార్ ఇలా మూడు చోట్ల రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలనకు దాదాపు 21 రోజుల సమయం పడుతుంది. ఈ క్రమంలో దరఖాస్తు అప్ డేట్స్ ఆన్‌లైన్‌లో చూసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది.

# జూన్ కల్లా హంద్రీ-నీవా పనులు పూర్తి చేయాలి

### - మంత్రి నిమ్మల రామానాయుడు

**వి.కోట, మే 16 ప్రభాతవార్త :** హంద్రీ-నీవా పనులను జూన్ నెలాఖరులోగా పూర్తి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు ఆదేశిం ారు. మండలంలోని దాసార్లపల్లి వద్ద హంద్రీ-నీవా కాలువల పనులను మంత్రి ఎమ్మెల్యే అమరనాథరెడ్డితో కలసి పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. గత వైకాపా పాలనలో ప్రభుత్వం హంద్రీ-నీవా కాలువలపై స్టంట్ వేసిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వన్ని యకల క్ష త్రియ కార్పోరేషన్ ఛైర్మన్ సిఆర్ రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, నేతలు రామ చంద్రనాయుడు, రంగ నాథ్, రాంబాబు, నారాయణస్వామి, శబ రీష్, సోమశేఖర్,ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# అనంతపురంలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

**అనంతపురం, మే 16 ప్రభాతవార్తబ్యూరో** అనంతపురం జిల్లాలో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మూడు రోజుల పాటు పర్యటించేలా ముందస్తు ఏర్పాట్లు చేసినప్పటికీ శనివారం రోజు జరిగే కార్యక్రమాల్లో పాల్గొనకుండానే శుక్రవారం మధ్యాహ్నం ఢిల్లీ వెళ్ళిపోయారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో మంత్రి నారా లోకేష్ కలిసేందుకు శనివారం అపాయింట్మెంట్ కుదరడంతో అనంతపురంలో ఆయన కార్యక్రమాలు వాయిదా పడినట్టు తెలుస్తోంది. ప్రధాని మంత్రి అపాయింట్మెంట్ ఖరారు కావడంతో మధ్యలో మంత్రి లోకేష్ పర్యటన ముగిసినట్లు అయింది. నిన్నటి రోజు (గురువారం) గుంతకల్లు నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తల సమావేశంలో మంత్రి నారాలోకేష్ పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం ఉదయం గుత్తిలోని బేతపల్లిలో ప్రజా దర్బార్‌లో పాల్గొని ప్రజల కష్ట నష్టాలు విని వారి ఫిర్యాదును స్వీకరించారు. ఆ తర్వాత అనంత పురం జిల్లా గుత్తి మండలంలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్‌కు మంత్రిలో భూమి పూజ చేశారు. 2,300 ఎకరాల్లో రూ.22 వేల కోట్లతో రెన్యూవబుల్ ఎనర్జీ కాంప్లెక్స్‌కు భూమి పూజ చేసిన తర్వాత మంత్రి నారాలోకేష్ అనంతపురం జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. తపోవనం సర్కిల్లో మంత్రి లోకేష్‌కు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతపురంలోని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కుమార్తె వివాహా వేడుకకు మంత్రి నారా లోకేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



అనంతపురం సర్కిల్‌లో మంత్రి లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న టిడిపి కార్యకర్తలు

# మాజీ సిఎం జగన్‌రెడ్డికి జైలు జీవితం తప్పదు

### -పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకూ కారాగారమే -మంత్రి మండిపల్లి ఫైర్

**చౌడేపల్లి, మే 16 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అవినీతికి తెరలేపి ప్రజలను అన్ని విధాలా దోచుకొన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, అతని అనుచరుల్లో ముఖ్యులైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిలకు జైలు జీవితం తప్పదని రాష్ట్ర రవాణాశాఖ, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని గడ్డంవారిపల్లి పంచాయతీ తెల్లనీళ్ళపల్లి, బోయకొండ గంగాపురంలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాజీ సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డిపై ఫైర్ అయ్యారు. రాష్ట్ర ప్రజలను కష్టాలకు గురిచేసి అక్రమ కేసులు బనాయించిన ఘనత మాజీ సిఎం జగన్‌రెడ్డికి దక్కిందన్నారు. రైతులు, కార్మికుల ఉసురు తగిలి ప్రభుత్వం నుంచి వైదొలిగారన్నారు. పేదల, ఇనామ్, అటవీ, ప్రభుత్వ భూములను ఎవరు దోచుకొన్నారో ప్రజలందరికీ తెలుసన్నారు. అటవీ భూమిలో భవంతులు నిర్మించుకొన్నారనీ, ఎస్సీ, ఎస్టీ తాండాలకు రోడ్డు సైతం వేయకుండా తమ గెస్ట్‌హౌస్‌ల వద్దకు వేసుకొన్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. లక్షలాది మంది పేదల ప్రాణాలతో ఆడుకొన్న లిక్కర్ విషయాన్ని ప్రజలు మరచి పోలేదన్నారు. రాష్ట్రంలో మిథున్‌రెడ్డి, రాజ్‌కసిరెడ్డిలు డిస్టలీస్‌ను వారి ఆధీనంలో పెట్టుకొని కోట్లాది రూపాయలు దండుకొన్నారని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల పక్షాన నిలబడి గత ఐదేళ్ళల్లో వారు చేసిన అవినీతి భాగోతాలను వెలికి తీస్తున్నారన్నారు. తప్పుచేసిన వారందరినీ చట్టం పరిధిలోకి తీసుకొచ్చి ఊచలు లెక్కింపజేసే రోజులు ముందున్నాయన్నారు.

# విడదల రజిని పాస్‌పోర్ట్ రెన్యువల్ చేయండి:హైకోర్టు

**విజయవాడ మే 16 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీనేత, మాజీమంత్రి విడదల రజిని పాస్‌పోర్టును రెన్యువల్ చేయాలని విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారిని హైకోర్టు ఆదేశించింది. రజినిపై నమోదైన కేసులు విచారణ దశలో ఉన్నాయని, ఇంకా అభియోగపత్రాలు దాఖలు చేయలేదని గుర్తుచేసింది. న

# 19న ఆగస్టునెల ఆర్జితసేవల టిక్కెట్లు విడుదల


### - ఆన్‌లైన్‌లో వెంకన్న దర్శనాలకు టిటిడి సిద్ధం

**తిరుమల,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న ఆగస్టునెలకు సంబంధించి ఆన్‌లైన్ టిక్కెట్లు ఈనెల 19వతేదీ నుండి 24వరకు విడుదల చేయనుంది. ఆగస్టునెలకోటాను 19వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేసేలా టిటిడి ఐటి విభాగం ఏర్పాట్లుచేసింది. ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 21వతేదీ బుధవారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు మేనెల 21వతేదీ నుండి 23వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు లక్కీడిప్‌ద్వారా టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి టిక్కెట్లు అందుకోవచ్చు. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీ పాలంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవల టిక్కెట్లు 22న మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ఆగస్టునెల అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. దివ్యాంగులు, వృద్ధుల కోటా 23న 3గంటలకు,24న గదుల కోటా విడుదలచేస్తారు. 29న శ్రీవారి సేవా కోటా విడుదలవుతుంది. టిక్కెట్లను ఆన్‌లైన్‌లో టిటిదేవస్థానమ్స్. ఎపి. జిఒవి. ఇనవెబ్‌సైట్‌లోబుక్‌చేసుకోవాలన్నారు.

# సీమలో రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లకు త్వరలో ఎన్నికలు

**గుంతకల్లు రైల్వే,మే 16,ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో కాలవ్యవధి పూర్తయిన రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లకు త్వరలో ఎన్నికలు నిర్వహించేందుకు డివిజన్ అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. భారతీయ రైల్వే ఎస్టాబ్లిష్‌మెంట్ మ్యానువల్,నియమావళి మేరకు రైల్వే ఇన్‌స్టిట్యూట్ పాలక మండలికు ఆయా రైల్వే ఇన్‌స్టిట్యూట్ సభ్యులు ప్రతి రెండేళ్లకు ఒకసారి రహస్య బ్యాలెట్ పద్ధతిలో మేనేజింగ్ కమిటీలను ఎన్నుకుంటారు. రాయలసీమలో దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పాకాల, గుత్తి, రేణిగుంట, నందలూరు, కడప, గుంతకల్లు, డోన్, ం ాయచూర్‌లలో రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లు ఉన్నాయి. వీటిలో గుంతకల్లు, రాయచూరు, గుత్తి రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లకు ఈ ఏడాది మార్చి 10న, నందలూరు రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు మార్చి5న, పాకాల, కడపలకు మార్చి 15న పాలక మండలిలకు నిర్ణీత రెండేళ్ల కాలవ్యవధి పూర్తి అయిపోయింది.(డోన్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ రైల్వే యాజమాన్యం ఆధీనంలో కొనసాగుతుంది.) దీంతో నిర్ణీత కాలవ్యవధి పూర్తయిన రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లకు అపద్ధార్మిక(కేర్ టేకర్) కమిటీలను రైల్వే యాజమాన్యం నియమించింది.

# లేపాక్షి ఆలయ ముఖ చిత్రంతో పోస్టల్ కార్డు విడుదల




**లేపాక్షి, మే 16 ప్రభాతవార్త** లేపాక్షి వీరభద్రస్వామి ఆలయ ముఖచిత్రంతో పోస్టల్ కార్డు, నంది చిత్రంతో స్టాంపును ఏపీ చీఫ్ మాస్టర్ జనరల్ ప్రకాష్, కర్నూల్ రీజినల్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఉపేందర్ శుక్రవారం విడుదల చేశారు. హిందూపురం పోస్టల్ డివిజనల్ అధికారి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. లేపాక్షి ఆలయం ముఖ చిత్రం దేశవ్యాప్తంగా పోస్ట్ కార్డు ద్వారా గుర్తింపబడిందన్నారు. అదేవిధంగా నంది విగ్రహం స్టాంపింగ్‌లో పొందుపరచడం జరిగిందన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతీయ పోస్టల్ సర్వీస్ అతి పెద్దదన్నారు. ఈ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు, పోస్టల్ గొప్పతనాన్ని ప్రజలకు తెలియపరచాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ప్రజలకు పోస్టల్ శాఖను మరింత చేరువ చేయాల్సిన బాధ్యత కూడా ఉద్యోగులపై వుందన్నారు. పోస్టల్ బ్యాంకుల ద్వారా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం పోస్టల్ ఉద్యోగులకు వున్నదని పేర్కొన్నారు. అనంతరం లేపాక్షి ఆలయ ముఖచిత్రంతో పోస్టల్ కార్డును, నంది చిత్రంతో స్టాంపును వారు విడుదల చేశారు.

# దుర్గమ్మ ఆలయంలో ఆగమోక్తంగా హోమాలు

**ఇంద్రకీలాద్రి, మే 16, ప్రభాతవార్త** అమ్మలగన్నమ్మ బెజవాడ కనకదుర్గమ్మవారి ఆలయంలో సంకటహార చతుర్ది సందర్భంగా శుక్రవారం నాడు శ్రీ గణపతి హోమం ఆగమోక్తంగా నిర్వహించారు. ముందుగా శ్రీ గణేశునికి పంచామృతాభిషేకాదులు, మంత్రసహిత పూజాదికాలు నిర్వహించి వర్ణమయ పుష్పాలంకరణ చేసిన అనంతరం ధూప, దీప నైవేద్యాదులను సమర్పించారు. భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ చేశారు. ఇఒ వికె శీనా నాయక్, పండితులు, అర్చకస్వాములు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో శుక్రవారం నాడు మూలానక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి యాగం నిర్వహించారు. విద్యార్థులందరికి శ్రీ సరస్వతి మాత అనుగ్రహం లభించాలని, లోకసంక్షేమార్ధం జరిపిన ఈ యాగం అనంతరం పూర్ణాహుతులు నిర్వహించారు. ఇఒ వికె శీనా నాయక్, పండితులు, అర్చకస్వాములు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 17న విజయవాడలో పారిశ్రామికదారుల సెమినార్

**విజయవాడ, మే 16, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెంచే లక్ష్యంతో ఏపి ఎంఎస్ఎంఇ ఆద్వర్యంలో బిల్డింగ్ ఫైనాన్షియల్ డిసిప్లిన్ అండ్ బిజినెస్ వాల్యూ ఇన్ ఎంఎస్ఎంఇ అంశంపై ఈనెల 17న విజయవాడలోని ఏపి ఎంఎస్ఎంఇ ఇండస్ట్రీస్ లో సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఏపి ఎంఎస్ఎంఇ గౌరవాధ్యక్షుడు బాయన వెంకట్రావ్ తెలిపారు. శుక్రవారం విజయవాడలోని ఎంఎస్ఎంఇ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ పరిశ్రమల ఆర్థిక ప్రక్రియ క్రమబద్దీకరణ, అభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటుకు ప్రఖ్యాత నిపుణులతో నిర్వహించే ఈ సెమినార్లో నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపిలో పరిశ్రమలను నిర్మాణానికి, అభివృద్ధికై అనేక ప్రాంతాల్లో క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ సెంట్రల్ గవర్నమెంట్ నుండి స్టేట్ గవర్నమెంట్ అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. ఈ తరుణంలో ఇండస్ట్రియలిస్టులంతా ఫైనాన్షియల్‌గా స్ట్రాంగ్‌గా, వివిధమైన బ్యాంకు సదుపాయాలు, సెంట్రల్ గవర్నమెంట్ స్టేట్మెంట్ యొక్క రాయితీలు, ఆర్థికపరమైన క్రమబద్దీకరణ గురించి తెలుసుకునేందుకు పారిశ్రామికులను సమాయత్తపరిచాలన్నారు.

# బిఐఎస్ నేతృత్వంలో విజయవంతంగా మనక్ సంవాద్




**విజయవాడ, మే 16, ప్రభాతవార్త :** విజయవాడ బిఐఎస్ నేతృత్వంలో మనక్ సంవాద్ కార్యక్రమం శుక్రవారం విజయవాడలోని కార్యాలయంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రమాణాల బ్యూరో బిఐఎస్ శాస్త్రవేత్త ఇ/ డైరెక్టర్ అండ్ హెడ్ ప్రేమ్ సజాని క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్స్ పాటించడానికి భారతీయ ప్రమాణాలను నిర్వహించాల్సిన అవసరం తెలిపారు. లైసెన్స్ మరియు సర్టిఫికేషన్ కోసం బిఐఎస్ యొక్క డిజిటల్ ప్లాట్‌ఫాం అయిన మనక్ ఆన్‌లైన్ యొక్క ఇంటరాక్టివ్ ప్రదర్శన, సైంటిస్ట్ సి/ డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్ధన్ రెడ్డి లైసెన్స్ నిర్వహణ, ఉత్పత్తి ప్రక్రియలను ఎలా సమర్ధంగా నిర్వహించాలో వివరించారు. బిఐఎస్ కేర్‌యాప్ గురించి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న అంతర్ద్రష్టులకు పరిశ్రమ ప్రతినిధులు తమ ప్రశంసలతో పాటు మద్దతు నందిస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా ధృవకరించిన పరిశ్రమలకు బిఐఎస్ లైసెన్స్ కాపీని బిఐఎస్ అధికారులు జారీ చేశారు. ఈ సర్టిఫికేషన్ పొందడం ద్వారా తయారీదారులు వారు తయారు చేసిన ఉత్పత్తులపై ఐఎస్ మార్కును ఉపయోగించడానికి ప్రామాణికరించబడతారని బిఐఎస్ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో బిఐఎస్ అధికారి డి కృష్ణవీర్ వర్మ తదితర ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నా దేశసైనికులకు 'మేముసైతం'! - తిరుపతిలో సంఘీభావంగా తిరంగా ర్యాలీ




**తిరుపతి,మే 16ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశంలో 140మంది కోట్లప్రజలు భద్రతతో ,ప్రశాంతంగా ఉండటం వెనుక దేశసరిహద్దుల్లో మన సైనికులు ప్రాణాలను ఫణంగా పెట్టి రక్షిస్తుండటమేనని పలువురు వక్తలు, ప్రజాసంఘాలు, రాజకీయనేతలు తెలిపారు. దేశప్రజలను రక్షిస్తున్న సైనికులకు 140కోట్లమంది భారీతీయులు ప్రాంత, కుల,మతాలకు అతీతంగా "భారతదేశం అంతా మీ వెంటే"అంటూ తిరంగా ర్యాలీ ద్వారా దేశవ్యాప్తంగా సంఘీభావం తెలిపింది. శుక్రవారం ఉదయం తిరుపతిలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, బిజెపి నాయకులు భానుప్రకాశ్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డి, గుండాల గోపీనాథరెడ్డి, పృధ్వీరెడ్డి, మాజీ సైనికులు, మైనార్టీలు, ప్రజాసంఘాలు, మహిళలు పాల్గొని భారీ తిరంగార్యాలీ నిర్వహించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఏ దేశాన్నయినా భారతదేశం ఉపేక్షించదని ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచ దేశాలకు ఓహెచ్చరిక చేశారన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో అమరవీరులైన భారత జవాన్లకు జోహార్లు..అమర్‌రహే అంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఆపరేషన్ సింధూర్‌తో ఆడపడుచుల నుదుటున పసుపుకుంకుమ చెరిపేసిన పాక్ ప్రేరిపత ఉగ్రవాదులను మట్టికరిపించి ప్రపంచదేశాలకు భారత సైనికుల సత్తాను చాటారని, అంతటి వీరులకు దేశం అంతా వెంట ఉంటుందని అన్నారు. ఈ భారీ ప్రదర్శన ఎంఆర్‌పల్లి కూడలి నుండి అన్నమయ్యవిగ్రహం కూడలి వరకు సాగింది.

# దివ్యాంగులకు గుర్తింపు కార్డులు - మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి

### - మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ తో సదరం స్లాట్ బుకింగ్ - స్లాట్ బుకింగ్ రోజు నుంచి నెల రోజుల్లో సదరం సర్టిఫికెట్లు

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:**దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అందులో భాగంగా రాష్ట్రంలో దివ్యాంగులకు గుర్తింపు కార్డుల జారీకి అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమరావతి వెలగపూడి సచివాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమంపై సంబందిత అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సదరం సర్టిఫికెట్లు, పిఎంజెవై పవందన వయోవృద్ధుల హెల్త్ స్కీమ్ పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ..గ్రామ సచివాలయాలు, మీసేవ కేంద్రాలతో పాటు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సదరం స్లాట్ బుకింగ్ కి చర్యలు చేపట్టాలి. స్లాట్ బుకింగ్ చేసుకున్న రోజు నుంచి నెల రోజుల లోపు సదరం సర్టిఫికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. సుదూర ప్రాంతాలు, గిరిజన తండాల నుంచి వచ్చే దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా సదరం క్యాంపులు నిర్వహించాలి. దివ్యాంగులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ గుర్తింపు కార్డులో అంగవైకల్య శాతం, దివ్యాంగుల వివ రాలు ఉంటాయి. గు ర్తింపు కార్డులు తయారీ, జారీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి. 70 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ శిలీరిత్ర వందన స్కీమ్ ద్వారా రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.



## రక్తదాన శిబిరంను విజయవంతం చెయ్యాలి..

### విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షులు, డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున



చీపురుపలి, మే 16, ప్రభాతవార్త

ఈ నెల 20వ తేది మంగళవారం జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకులకు సంబందించి నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం చీపురుపల్లిలో తన నివాసంలోని రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రక్తదానం చేయటం వలన దాతలు ఆరోగ్యరా ఉంటారు అని అన్నారు. సమాజ సేవలో టీం తారక్ సభ్యులు బాధ్యతగా వ్యవహరిస్తున్నారని అన్నారు. టీం తారక్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలకు యువత అందరు మద్దతుగా నిలవాలిని కోరారు. ఈ కార్యక్రమంలో టీం తారక్ సభ్యులు మేకర షణ్ముఖ రావు, ఇజ్జాడ అప్పలనాయుడు, నాగలపల్లి నారాయణ రావు, మొసలకంటి లక్ష్మణ్ రావు, కుమిలి ప్రసాద్, మణికంఠ సురేష్, భాస్కరరావు, ఆది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం..

చీపురుపలి, మే 16, ప్రభాతవార్త



చీపురుపల్లి జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కార్యాలయం వద్ద ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీపురుపల్లి పట్టణంలో వేసవి వేడిమితో అలమటిస్తున్న ప్రయాణికులకు, ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేపట్టి కాసింత ఉపశమనం కలిగించాలనే ఆలోచనతో తన వంతు సహాయంగా ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ చిన్న సేవ ప్రయత్నం చేయడం చాలా ఆనందదాయకంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు జనసేన వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వడగాల్పులకు భయం గుప్పెట్లో జనం

### ఉపాధి పనులను రెండోపూట తాత్కాలికంగా రద్దుచేస్తే వేతనదారులకు ఎంతోమేలు

### -పథకంలో వంద రూపాయల వసూళ్లపై అధికార యంత్రాంగం దృష్టి సారించాలి

గరుగుబిల్లి, మే 12, ప్రభాతవార్త

రెండురోజులుగా వాతావరణంలో ఏర్పడిన మార్పుల వలన ఎండలు తీవ్రత బాగా పెరగడంతో వీచేవడగాల్పు లకు ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఉదయం 9 గంటలతర్వాత సాయంత్రం ఐదు గంటలలోగా వీధిలోకి రావాలంటే నిప్పుల్లో నడిచినట్లు ఉందని ప్రజలంతా తెలియజేస్తున్నారు. భగభగ మండుతూ ఎండల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఉపాధి హామీ పథకం వేతనదారులు, కూలీలు, వ్యవసాయదారులు తెలియజేస్తున్నారు. ఇదే సమయంలో గత రెండు రోజులుగా ఎప్పుడూలేనన్ని శుభకార్యక్రమాలు ఉండటంవలన అందరూ ప్రయాణాలు తప్పనిసరైన పరిస్థితుల్లో చేయాల్సి వస్తుందని, ఎండలతో ఉక్కిరిబిక్కిరి కావలసిన పరిస్థితి ఏర్పడిందని వారంతా తెలిపారు. 50 డిగ్రీల ఉష్ణోగ్రత పైగా ఉండటం వలన రోడ్డుపై నడపడం, వాహనాల్లో ప్రయాణించడం చాలా ఇబ్బందులు పడుతున్నామని వారంతా మాటల్లో తెలిపారు. భారత్పాక్ యుద్ధ ప్రభావ కారణంగా ఎండలు బాగా పెరిగినట్లు పలువురు వృద్ధులు తెలియజేయడం గమనార్హం. ఇటువంటి సమయాల్లో ఉపాధిహామీ పథకంద్వారా పనులు కోసం వెళ్తున్న వేతనదారుల ఇబ్బందులను కూడా ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రెండు పూటలు నిర్దేశించిన సమయంలో పనికివెళ్తే వేతనం ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్దేశించిన విధానం మంచిదే అయినప్పటికీ ఇటువంటి సమయంలో ఉదయంపూట పనితో ఉపాధిహామీ పనిని పూర్తిచేసి రెండోపూట సడలింపు ఇవ్వడం చాలా అవసరమని అన్నివర్గాల వారు తెలియజేస్తున్నారు.

## ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీరామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ శిక్షకులు జె.మురళి

గరుగుబిల్లి, మే14, ప్రభాతవార్త:



తోటపల్లి జట్టు ట్రస్ట్ నూతన కార్యాలయ ప్రాంగణం లో గరుగుబిల్లి, జి.ఎం.వలస గుమ్మ లక్ష్మి పురం మండలాలకు చెందిన 80 మంది నిరుద్యోగ యువతీ, యువకులకు జీవిత మార్గదర్శకాలపై మూడు రోజుల ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం జట్టు వ్యవస్థాపకులు డా.డి. పారినాయుడు అధ్యక్షతన విశ్రాంత ఐఏఎస్ అధికారి, శ్రీరామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ శిక్షకులు జె.మురళి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జె.మురళి మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులు ఉన్నత చదువులు మరియు పోటీ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి? విజయాలను ఎలా అందుకోవాలి, ధ్యానం ద్వారా జ్ఞాపక శక్తిని ఎలా పెంచుకోవాలి, తెలివితేటలను ఎలా వృద్ధి చేసుకోవాలి, మానవ జీవన విధానంలో సన్మార్గం వైపు మార్పు రావాలంటే ధ్యానం నిత్యజీవితంలోఒక భాగం కావాలన్నారు. మనసు ఒకరోజులో అరవై వేలు (60,000) ఆలోచనలు చేయడం జరుగుతుందని ఆలోచనలో ఉత్తమమైనవి ఆచరించి వారి యొక్క ఉన్నత శిఖరాలను సాధించడానికి మెట్లుగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు శిక్షకులు ఉదయ భాస్కరరావు, శ్రీధర్, సోమశేఖర్, వాలంటీర్ ఉమ మరియు జట్టు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్లైఫోసేటు, గడ్డిపీకల పత్తిపై నిషేధం



పాచిపెంట, మే14, ప్రభాతవార్త

గ్లైఫోసేటు కలుపు మందు విక్రయం, వినియోగంపై ఆంక్షలు తప్పవని అమ్మిన వారిపై, వినియోగించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు తెలిపారు. మండలంలో పీకొనవలస, పెద్ద చీపురు వలస శ్యామల గౌరీ పురం చెరుకుపల్లి గ్రామాలలో శుక్రవారం భూసారం పెంపులో నవధాన్యాల సాగు ఆవశ్యకతపై ఇంటింటి ప్రచారం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు సాధ్యమైనంత వరకు కలుపు మందులకు దూరంగా ఉండాలని ముఖ్యంగా గ్లైఫోసిట్ అనే కలుపమందు మన రాష్ట్రంలో సాధారణ వినియోగం మరియు విక్రయం నిషేధించబడ్డాయని దయచేసి ఎవరు కొనవద్దని అమ్మ వద్దని వినియోగించవద్దని దీనివలన అనేక అనర్థాలు ఉన్నాయని జీవ వైవిధ్యం పూర్తిగా నశించిపోతుందని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు వినోద్ మరియు నాగమణి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విజయ్, కుమార్ పాల్గొన్నారు.

## ముగిసిన గరివిడి పశువైద్య కళాశాల విసిఐ బృంద పరిశీలన

### తిరుపతి పశువైద్య విశ్వ విద్యాలయానికి త్వరలో పరిశీలన అంశాలు నివేదిక



గరివిడి మే,16 ప్రభాతవార్త

గరివిడి పశువైద్య కళాశాలను న్యూ ఢిల్లీ కి చెందిన వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం 14,15,16 మూడు రోజులు పాటు పరిశీలించింది. కళాశాలలో భవనాలు నిర్మాణం, లాబ్, రహదారులు, వసతి గృహం, తరగతి గదులు తదితర విభాగాలను బృంద సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు.మూడు రోజులు పాటు న పరిశీలన లో భాగంగా విచ్చేసిన బృంద సభ్యులైన డాక్టర్ పి.ఎం.లునగారియి,డాక్టర్ అంబికా ప్రసాద్ కె.మహా పత్ర, డాక్టర్ ప్రతిభా జండే లను తిరుపతి పశు వైద్య విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ వీరబ్రహ్మయ్య, గరివిడి కళాశాల అసోసియేట్ డీన్ మక్కెన శ్రీను స్వాగతం పలికి పలికారు. అలాగే శుక్రవారం బృంద సభ్యులకు వీడ్కోలు పలికారు. కళాశాల పరిశీలన అంశాలు,కళాశాలకు విసిఐ అనుమతులు తదితర అంశాల నివేదిక త్వరలో తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయంకి సమర్పించనున్నారు. కాగా వి సి ఐ బృందం పరిశీలన నేపథ్యంలో కళాశాలకు వి సి ఐ అనుమతులు లభిస్తాయని విద్యార్థులు ఆశతో ఉన్నారు.

## జాతీయ జెండాలతో సంఘీభావ ర్యాలీ

పార్వతీపురం, మే16, ప్రభాతవార్త:



దేశం కోసం పోరాడుతున్న మన సైనికుల త్యాగాలకు వందనం అని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. భారత్ పై దాడి చేసిన పాకిస్తాన్ను ఆపరేషన్ సింధూర్ ద్వారా ఎదురుదాడి చేసి విజయవంతం అయిన సందర్భంగా భారత సైనికులకు మద్దతుగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ జెండాలు పట్టుకొని సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకైతే జాతీయగీతం విన్నా, జాతీయ పతాకం చూసినా నాలో తెలియని ఉత్తేజం వస్తుందని, దాన్ని స్ఫూర్తిగా తీసుకొని మన భారతీయ సైనికులకు మద్దతుగా ఈ ర్యాలీకి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ కి ప్రధాన నాయకత్వం వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరోసారి ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని అన్నారు. ప్రముఖ వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సభ్యులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, యువతీ యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కొట్టికిపెంట గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ ఇజ్జాడ

పాచిపెంట, మే 16, ప్రభాతవార్త



మండలంలో కోటికి పెంట గ్రామపంచాయతీ అయినా కోటికి పెంట గ్రామంలో శుక్రవారం పారిశుధ్య కార్యక్రమం పనులను సర్పంచ్ ఇజ్జాడ. అప్పలనాయుడు పర్యవేక్షించారు. ఈ నెల 12 తేదీ నుండి 14వ తేదీ వరకు గ్రామ దేవత పండగ కావడం వలన గ్రామంలో పారిశుధ్య పేరుకు పోవడం వలన ముందు జాగ్రత్తగా వీధి కాలుల్లో పోడుకులు తీస్తా పాటు గ్రామంలో ఉన్న నలుమూలలు చెత్తాచెదాలని తొలగిస్తూ సీసీ రోడ్లు పైన కాలువల పైన బ్లీచింగ్ పౌడర్ను పారిశుధ్య కార్మికులు చదువుతున్నారు. గ్రామం లో పారిశుద్ధ్య పనులు చేపట్టడం వలన రోగాల బారి నుండి రక్షింపబడుతుందని సర్పంచ్ అప్పలనాయుడు అన్నారు.

## ఆ శాఖకు ఉద్యోగులు రావడానికి భయపడుతున్నారు: జడ్పిటిసి



మక్కువ, మే 16, ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మర్రి పారమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలోని విద్యుత్ శాఖ కార్యాలయంకి అధికారులు పనిచేసేందుకు ఇక్కడకు రావాలంటే భయపడుతున్నారని సాలూరు డిఈఈ తనతో అన్నారని దిగు స్థాయి సిబ్బంది అవినీతి వలన ఇలా జరుగుతోందని జడ్పిటిసి మామిడి శ్రీనివాసరావు శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖకు సంబంధించిన చర్చలో ఆ శాఖ లైన్మెన్ హాజరు కావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇద్దరు ఉద్యోగులు ఏసీబీకి పట్టు పడడం దీనికి కిందిస్థాయి ఉద్యోగులే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉద్యోగులు పనితీరు మార్చుకోకపోతే ఇబ్బందులు తప్పవు అన్నారు. ఎంపీడీవో డిడి స్వరూపారాని, తహసీల్దార్ షేక్ ఇబ్రహీం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌లో సమస్యలు పరిష్కారం : ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



కురుపాం, మే 16, ప్రభాతవార్త

ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం గుమ్మలక్ష్మీపురం క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ ప్రజా దర్బార్‌కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు అందచేశారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే సమస్యల గురించి సంబంధిత అధికా రులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశిం చారు. సమస్యలు త్వరగా పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి, నాయకులు దత్తి లక్ష్మణరావు, నంగిరెడ్డి మధుసూదన్ రావు, గుల్లిపల్లి సుదర్శన్ రావు, రామారావు, కడాయి తదితరులు పాల్గొన్నారు.

## నవధాన్యాలు సాగు - నేల తల్లి బాగు

బొబ్బిలి, మే 16, ప్రభాతవార్త

బొబ్బిలి డివిజన్ బొబ్బిలి మండలం గొల్లపల్లి యూనిట్ నవధాన్యాలు విత్తనాలు ఈ రోజు మార్కె ట్ యార్డ్‌లో ఎమ్మెల్యే బేబినాయన ఆధ్వర్యంలో నవధాన్యాలు సాగు పైన విస్తృత కార్యక్రమం నిర్వహించించడం జరిగింది. మొత్తం 23 రకాలు విత్తనాలతో 12 కేజీలు ఒక్క కిట్టు చొప్పున ఎమ్మెల్యే సమక్షంలో చేయటం జరిగింది. ఎమ్మెల్యే బేబీ నాయన మాట్లాడుతూ పిఎండిఎస్ నవధాన్యాల ఉపయోగాలను రైతులకు చెప్పడం జరిగింది. అలాగే ప్రతి ఒక్క రైతు ఎకరానికి 18 నుండి 30 రకాల విత్తనాలతో 10 నుండి 12 కేజీలు నవధాన్యాలు వేయాలని చెప్పడం జరిగింది. అనంతరం రైతులకు విత్తనాలు కిట్స్ సరఫరా చేశారు. డిపిఎం ఆనంద్ రావు, ఎడిఎ శ్యామ్ సుందర్, జగన్నాథ్‌పురం, కృష్ణ పురం, కోమటి పల్లి, బూర్జ వలస సర్పంచ్‌లు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పండుగ కోసం కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభించిన మంత్రి

సాలూరు, మే 16, ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో ఈనెల 18వ తేదీ నుండి మూడు రోజులు పాటు జరిగే శ్రీ శ్యామలంబ ఉత్సవాల నిమిత్తం శుక్రవారం నూతన విద్యుత్ ట్రాన్సుర్మర్లను మంత్రి సంధ్యారాణి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గత అమ్మవారి పండుగలో కరెంటు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. అందువలన దానిని దృష్టిలో పెట్టుకుని ఈ పండగలో నిరంతర విద్యుత్ అందించేందుకు పట్టణంలో 100 కేవీ సామర్థ్యం గల ఆరు నూతన ట్రాన్సుర్మర్లు ఇంకా 63 కెవి నుండి 100 కేవీ కు అప్డేషన్ చేయబడిన ఏడు ట్రాన్సుర్మర్లు అలాగే 160 కె.వి సామర్థ్యం గల రెండు ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించమన్నారు.అంతే కాకుండా ప్రజలు పండగ ఏర్పాట్లు చూసి చాలా సంతోషిస్తున్నారని అలాగే అమ్మవారి పండగ అంగరంగ వైభవంగా చేసుకుందామని స్పష్టం చేశారు. ఎమ్మార్వో రమణ, కమిషనర్ కృష్ణారావు, విద్యుత్ శాఖ ఏడి రంగారావు, ఏఈ నాగేశ్వరరావు, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది చిట్టి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సరస్వతీ పేరంటాల పండుగ మహోత్సవం

### వేలాదిగా తరలివచ్చిన భక్తులు



మెరకముడిదాం, మే 16, ప్రభాతవార్త

మండలంలో గరుగుబిల్లి గ్రామంలో శ్రీ సరస్వతీ పేరంటాల పండుగ మహోత్సవం ఘనంగా జరిగింది. రెండు రోజులు పాటు జరిగిన ఈ పండగలో పరిసర గ్రామాలైన పూతిక వలస,ఐతాం వలస తదితర గ్రామాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించుకున్నారు. స్వర్గీయ సీమకుర్తి సూర్యనారాయణ, లక్ష్మీదేవి కుటుంబ సభ్యుల సహకారంతో సీమకుర్తి చల్మాజీరావు ఆధ్వర్యంలో ఈ పేరంటాల పండుగ మహోత్సవం ఘనంగా జరిగింది. రెండు రోజులు పాటు జరిగిన ఈ పండుగలో అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. చివరి రోజైన శుక్రవారం 4,000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సీబీఎస్ఈలో డీవీఎల్ స్కూల్ విజయకేతనం..

శృంగవరపుకోట, మే 16, ప్రభాతవార్త








సీబీఎస్ఈ పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో మండలంలోని భవానీనగర్ డాక్టర్ వరలక్ష్మీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగువ వేశారు.2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి మొత్తం 37మంది విద్యార్థులు పరీక్షలలో పాల్గొనగా 37మంది ఉత్తీర్ణులై నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు.ఇందులో ఎనిమిది మంది విద్యార్థులు డిస్టింక్షన్ లోనూ 18మంది ప్రథమ శ్రేణి,10మంది విద్యార్థులు ద్వితీయ శ్రేణి స్థానాల్లో నిలిచారు.డిస్టింక్షన్ లోని మొదటి ముగ్గురులో అంబరీష్ మొహంతో 89శాతం,కె.గుణశేఖర్ 85.2, ఇల్లా నికిత 84శాతం సాధించారు.స్కూల్ గొప్ప తనాన్ని చాటి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు స్కూల్ అధినేత డాక్టర్ వరలక్ష్మీ, డైరెక్టర్ రాజేంద్రప్రసాద్, స్కూల్ ప్రిన్సిపాల్ వై.జానకీ దేవి అభినందనలు తెలిపారు.

## మూలవలసను సందర్శించిన సంధ్యారాణి



మక్కువ, మే 16, ప్రభాతవార్త

పనసభద్ర పంచాయతీ మూలవలస గ్రామ దేవత గంగమ్మ పండుగకు రాష్ట్ర గిరిజన శాఖ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శుక్రవారం హాజరయ్యారు. అనంతరం టీడీపీలో పనసభద్ర పంచాయతీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరిన వారికి కండువా వేసి ఆహ్వానించారు. పార్టీ తరపున అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుళ్ళ వేణుగోపాల నాయుడు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తారకరామ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి.. సారిపల్లి గ్రామ పెద్దల వినతి

నెల్లిమర్ల, మే 16, ప్రభాతవార్త



నెల్లిమర్ల మండలం సారిపల్లి గ్రామం వద్ద నిర్మాణ దశలో ఉన్న తారక రామతీర్థ సాగర్ రిజర్వాయర్ నిర్వాసితులకు న్యాయం చేయాలని, ఈ మేరకు ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాలని ఆగ్రామ పెద్దలు సారిపల్లి బాబూరావు. బోనుమహంతి ఆదినారాయణ, పి.వెంకటరావు తదితరులు కోరారు. ఈమేరకు ఎపిమార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు తన స్వగృహంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో బంగార్రాజుకు వినతి పత్రం అందజేశారు. సమస్యను ఆయన కు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వాయర్ నిర్మాణం కారణంగా తమ గ్రామానికి చెందిన వందలాది ఎకరాల భూమిని కోల్పోయామని, తమ గ్రామానికి ఆర్ అండ్ -ఆర్ ప్యాకేజీ వర్తింపచేయాలని చాలా కాలం నుంచి కోరుతున్నామని అన్నారు. అలాగే గత వైసిపి ప్రభుత్వంలో ప్రోజెక్టు ఎఫెక్టెడ్ ఫ్యామిలీస్ (పిఎ ఎఫ్ ) ప్యాకేజీ అమలుచేస్తామంటూ 1400 మంది అర్హులు పేర్లు జాబితా తయారుచేశారని, నిజానికి అర్హులు: 1600 మంది వరకు ఉన్నారని అన్నారు.వారికందరికి పి ఎ యఫ్ అమలుచేయాలని అన్నారు. రిజర్వాయర్ మిగులు నీటి విడుదల కోసం ఉద్దేశించి నిర్మించనున్న కెనాల్ కోసం సుమారు 60 మంది రైతులు 22 ఎకరాల భూమిని కోల్పోయారని ఇందుకు సంబంధించి నష్టపరిహారం భూ యజమానులకు ఇంతవరకు అందలేదని అన్నారు తమ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. తమ సమస్యలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,టిడిపి నాయకులు సారిపల్లి బాబురావు, బోను మహంతి ఆదినారాయణ మాస్టారు, పి. వెంకటరావు, గోపాల మూర్తి, ఏ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## పోషకాహారంతోనే రక్తహీనత నివారణ

### జిల్లా ప్రాజెక్టు అధికారి సుల్తాన్ బేగం



దత్తిరాజేరు, మే 16, ప్రభాతవార్త

పౌష్టికాహారంతోనే రక్తహీనత నివారణ జరుగుతుందని స్త్రీ శిశు సంక్షేమ ప్రాజెక్టు అధికారి సుల్తానా బేగం అన్నారు శుక్రవారం. మండల పరిషత్ కార్యాలయంలో వేసవి ప్రత్యేక శిక్షణ తరగతుల కార్యక్రమంలో భాగంగా కిషోర్ వికాసం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి సుల్తానా బేగం ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు పోషక పదార్థాలైన కాయగూరలు ఆకుకూరలు గుడ్డు పాలు వివిధ రకాల పళ్ళు వాడాలన్నారు ఐరన్ ఉన్న పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమణి డిసిపిఓ లక్ష్మి సూపర్వైజర్లు శకుంతల. హేమలత ఇందిరా భవాని ఆరోగ్య సిబ్బంది ఎంఎస్కేలు కిషోర్ బాలికలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సారా రహిత గ్రామంగా అప్పయ్యపేట గ్రామస్తుల తీర్మానం

నెల్లిమర్ల, మే 16, ప్రభాతవార్త



మండలంలోని కొత్తపేట పంచాయితీ అప్పయ్యపేట గ్రామాన్ని సారా రహిత గ్రామంగా గ్రామస్తులు తీర్మానం చేసినట్లు నెల్లిమర్ల ఎక్సైజ్ సిఐ ఎం. వెంకటరావు, ఎస్ఐ ఎం.నాగేశ్వరరావు ప్రకటించారు. గత కొన్ని సంవత్సరాలుగా సారా తయారీతో పాటు అమ్మకాలతో బి కేటగిరీ గ్రామంగా ఉన్న అప్పయ్యపేటలో గత కొన్ని నెలలుగా నవోదయం 2.0 పేరిట అవగాహన కార్యక్రమం చేపట్టడం వల్ల గ్రామ పెద్దలతో పాటు గ్రామస్తుల్లో మార్పు వచ్చిందని అన్నారు. ఆ మార్పు ఆ గ్రామస్తులకు శుభపరిణామమని అన్నారు. గత 3 నెలలుగా కాలంగా ఆ గ్రామంలో సారా తయారీకి సంబంధించి ఎలాంటి ఆరోపణలు లేవని, ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఎలాంటి కేసులు నమోదు కాలేదని వారు వెల్లడించారు. ఇందుకు సంబందించి సారా రకహితగ్రామంగా గ్రామ సర్పంచ్ అట్టాడ శ్రీనుతో పాటు పంచాయితీ కార్యదర్శి బంగార్రాజు, విఆర్ఓ, అడాప్షన్ అధికారి వి.కృష్ణ తదితరులు గ్రామస్తుల సమక్షంలో చేసిన తీర్మానం కాపీని వారు విడుదల చేశారు.

## శ్రీ శ్యామలాంబ పండుగ ఏర్పాట్లు పరిశీలన : సబ్ కలెక్టర్



సాలూరు, మే 16, ప్రభాతవార్త

సాలూరు పట్టణ కోర్కెలు తీర్చే కల్పవల్లి చల్లని తల్లి శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగా ఉత్సవాలు 18,19,2 0 తేదీల్లో జరుపుతున్నారు. అందులో భాగంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మ వారి దర్శ నం కోసం చేస్తున్న ఏర్పాట్లను జిల్లా సబ్ కలెక్టర్ పి.ధర్మ చంద్రారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా క్యూ లైన్లను, టాయిలెట్స్ అలాగే లైటింగ్ ఏర్పాట్లను గూర్చి ఎండోమెంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వాహనాల పార్కింగ్ స్థలాలను పరిశీలించారు.అంతేకాకుండా అమ్మవారి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు పట్టణ తహసిల్దార్ ఎన్వి రమణ, ఎంపీడీవో గొల్లపల్లి పార్వతి, కమీషనర్ కృష్ణారావు,శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలో కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలి..

శృంగవరపుకోట, మే 16, ప్రభాతవార్త



ఎస్.కోట పట్టణం సమీపం కొండ ప్రాంతంలో ఉన్న రేగ పుణ్యగిరి గ్రామానికి వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఎస్.కోట జనసేన పార్టీ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో గ్రామ గిరిజనులతో కలిసి తహసీల్దార్, ఎంపిడిఓలకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ నెలలో రేగపుణ్యగిరి గ్రామసభలో సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మండల అధికారులకు ఇచ్చిన ఆదేశాలను ఇప్పటి వరకు ఏఒక్కటి అమలకు నోచుకోలేదని కూటమి ప్రభుత్వం 4కోట్లు ఉపాధిహామీ నిధులతో నాలుగు కిలోమీటర్ల రోడ్డు మంజూరు చేసినప్పటికీ కాంట్రాక్టరు, పంచాయతీరాజ్ ఇంజనీర్ నిర్లక్ష్యం కారణంగా 40లక్షల పనులు కూడా జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.ఒకపక్క ఫారెస్ట్ అనుమతులు కూడా ప్రభుత్వం ఇచ్చిందనదని పనులు వేగవంతం చేయించాలని లేకపోతే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో చిన్నారులకు ఉచిత నృత్య శిక్షణ



నెల్లిమర్ల, మే 16, ప్రభాతవార్త

నెల్లిమర్ల మిమ్స్ ప్రధాన గేటు సమీపంలో ఉన్న శ్రీ రామకృష్ణ ధ్యాన మందిరంలో చిన్నారులకు ఉచిత డ్యాన్స్ తరగతులు ప్రారంభమయ్యాయి. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు గంట సేపు జరుగుతాయని కార్యక్రమ నిర్వాహకుడు. శ్రీరామకృష్ణ సేవా సమితి కార్యదర్శి జగన్నాదరాజు తెలిపారు. సౌభాగ్యలక్ష్మి చిన్నారులకు డ్యాన్స్‌లో తర్ఫీదునిస్తున్నారని, మెళకువలు నేర్పిస్తున్నారని ఆయన తెలిపారు. ఆసక్తి గల చిన్నారులను తల్లిదండ్రులు ఈ ఉచిత శిక్షణా కార్యక్రమానికి పంపించాలని జగన్నాదరాజు సూచించారు.

## 16 కేజీలు గంజాయి సీజ్

కొత్తవలస, మే 16, ప్రభాతవార్త



కొత్తవలస సిఐ సిహెచ్ షణ్ముఖరావు సిబ్బంది రోజు వారి విధుల్లో రైల్వే స్టేషన్ వద్ద తనిఖీల్లో భాగంగా కొత్తవలస రైల్వే స్టేషన్ వద్దకు వెళ్ళగా కొత్తవలస రైల్వే స్టేద్ద నలుగురు వ్యక్తులు రెండు బ్యాగులను పట్టుకొని పోలీస్ యూనిఫాంలో ఉన్న పోలీస్ వారిని చూసి ఆ నలుగురు వ్యక్తుల వద్ద ఉన్న రెండు బ్యాగులను వ్యక్తులు దాచే ప్రయత్నం చేసి పారిపోటకు ప్రయత్నించగా వారి సిబ్బంది సమక్షంలో వారిని అదుపులోకి తీసుకొని వాళ్ల పేర్లు వివరాలు బ్యాగులో ఉన్న వస్తువుల గురించి ప్రశ్నించగా జోజిబాబు, శామ్యూల్, మణికంఠ, మహేశ్వర రావులని వారి విజయవాడ చెందినవారమని వాళ్లు కిరండల్ పాసింజర్‌లో ఒరిస్సా దగ్గర పాడవ వెళ్లి అక్కడ 16 కేజీల గంజాయిని కొని వారు తీసుకెళ్లిన రెండు బ్యాగుల్లో సర్దుకొని మరలా రైల్వే స్టేషన్‌లో విశాఖపట్నం ట్రైన్ ఎక్కి విశాఖపట్నం వెళ్తే పోలీసు వారికి దొరికిపోతామని కొత్తవలస రైల్వే స్టేషన్లో దిగి అక్కనుండి బయటకు వచ్చి ఆటోలో విశాఖపట్నం రైల్వే స్టేషన్‌కి వెళ్లి అక్కడ నుండి విజయవాడ వెళుటకు రైల్వే స్టేషన్లో ఉన్నట్టు ఈ నలుగురు వ్యక్తులు బయటకు వెళ్లే క్రమంలో పోలీసు వారు భయంతో బ్యాగులను దాసి పారిపోటుకు ప్రయత్నం చేసినట్లు తెలిపారు. వారి వద్ద ఉన్న రెండుబ్యాగు తనిఖీ చేయగా మొత్తం పది ప్యాకెట్లు గల గంజాయి 16 కేజీలు గంజాయితో కలిగి ఉన్న నలుగురు గంజాయిను సీజ్ చేసి విజయనగరం జిఆర్‌పి పోలీస్ స్టేషన్ ఎస్ఐ బాలాజీరావుకి 16 కేజీల గంజాయితో పట్టుబడిన నలుగురు వ్యక్తులను కేసు దర్యాప్తులో భాగంగా అప్పగించడం జరిగిందని కొత్తవలస పోలీసులు తెలిపారు.

## రోడ్ స్టాపర్స్ అందజేసినందుకు థాంక్స్ : డీఎస్పీ రాంబాబు

సాలూరు, మే 16, ప్రభాతవార్త




సాలూరు పట్టణ ప్రజల ఆరాధ్య దేవత శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగ ఉత్సవాల నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పట్టణంలో ఉన్న డాక్టర్స్ 35 రోడ్ స్టాపర్స్ ను టౌన్ పోలీసు వారికి అందజేశారు. అందులో భాగంగా శుక్రవారం డీఎస్పీ రాంబాబు, టౌన్ సిఐ అప్పల నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని నిహాల్ మల్టీ స్పెషలిస్టి హాస్పిటల్ డాక్టర్స్ బంకురు అప్పలనాయుడు, ద్రాక్షాయినికి థాంక్స్ చెప్పి అభినందించారు. ట్రాఫిక్ నియంత్రణలో వీటి ఉపయోగం చాలా ఉంటుందని డీఎస్పీ రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజీఇఎ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



సీతంపేట, మే 16 ప్రభాతవార్త: ఏపీజీఇఎ యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం సీతంపేట సామాజిక మందిరంలో కొత్త కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బబ్బురు గణేష్‌బాబు, కార్యదర్శిగా పి.రాంజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా నాయకులు నూతలపాటి భరత్ భూషణ్ వ్యవహరించారు. రాష్ట్ర పరిశీలకులుగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు రామచంద్రరావు, జిల్లా అధ్యక్షులు కె.శంకరరావు, జిల్లా కార్యదర్శి సింహాచలం, ఐటిడిఎ టైమ్ స్కేల్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు వై.సతీష్ కుమార్, ఐ.త్రినాథరావు ఆదినారాయణ, ఉద్యోగులు పెద్ద ఎత్తున ఉద్యోగులు హాజరై అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



కోటబొమ్మాళి, మే 16 ప్రభాతవార్త: మండలం చలమయ్యపేట గ్రామ సమీపంలో జాతీయ రహదారిలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో చలమయ్యపేట గ్రామానికి చెందిన అంగ అప్పన్న (45), చెల్లూరి మల్లేశ్వరరావు (45)లు మృతి చెందారు. పోలీసులు, స్థానికులు చెప్పిన వివరాలు ప్రకారం మృతులిద్దరు కోటబొమ్మాళి నుంచి ద్విచక్రవాహనంపై చలమయ్యపేటకు వెళ్తుండగా రోడ్డు దాటే క్రమంలో వేగంగా వెళ్తున్న కారు ఢీ కొనడంతో అప్పన్న, మల్లేశ్వరరావులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని తొలుత టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మల్లేశ్వరరావు గురువారం రాత్రి మృతి చెందగా, మెరుగైన వైద్యం కోసం అప్పన్నకు శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ అప్పన్న శుక్రవారం మృతి చెందారు. మల్లేశ్వరరావుకు భార్య పార్వతి, ఇద్దరు కుమారులు సాయి, శ్రీహరిలు ఉండగా, మృతుడు అప్పన్నకు భార్య లక్ష్మి, కుమారుడు మహేష్, కుమార్తె స్వాతిలు ఉన్నారు. దీనిపై స్థానిక ఎస్ఐ వి.సత్యన్నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కాగా ఈ నెల 18 నుంచి చలమయ్యపేట గ్రామంలో మూడురోజులు పాటు జరగనున్న శ్రీపాలపోలమ్మతల్లి గ్రామదేవత ఉత్సవాలు కోసం గ్రామమంతా సిద్దంగా ఉన్న తరుణంలో ఆలయ ధర్మకర్త అంగ అప్పన్న, గ్రామానికి చెందిన మల్లేశ్వరావులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దీంతో గ్రామస్తులు యేడాది పాటు ఈ ఉత్సవాలు వాయిదా వేశారు.

## మినివ్యాన్ బోల్తా... ఏడుగురుకు గాయాలు



కోటబొమ్మాళి, మే 16 ప్రభాతవార్త: మండలం హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్ సమీపంలో జాతీయ రహదారిలో శుక్రవారం నరసన్నపేట నుండి టెక్కలి వైపు వెళ్తున్న లగేజ్ మినీ వ్యాన్ బోల్తా పడడంతో డ్రైవర్ తో పాటుగా మరో ఆరుగురుకు గాయాలయ్యాయి. నరసన్నపేట నుండి టెక్కలి మండలం బూరగాం గ్రామంకు లోడ్ నిమిత్తం వెళ్తూ ముందుగా వెళుతున్న లారీను ఓవర్టేక్ చేసే సందర్భంలో నరసన్నపేట మండలం దేసివానిపేట గ్రామానికి చెందిన లగేజ్ వేన్ డ్రైవర్ లిమ్మాడ ఉమ స్టీరింగ్ అదుపు చేయలేక పోవడంతో రోడ్డుకు ఎడమ వైపు బోల్తా పడింది. అందులో ఉన్న కూలీలు పట్ట లోకేష్, జీవన్, ప్రసన్న, చరణ్‌లతో పాటుగా మరొకరికి చిన్న చిన్న గాయాలయ్యాయి. డ్రైవర్ ఉమకు కుడి తొడ మరియు కుడి చేయి ఫ్రాక్చర్ అయ్యాయి. వీరందరినీ హైవే 4 పెట్రోలింగ్ సిబ్బంది నరసన్నపేట గొలివి మోహన్ ఆసుపత్రికి తరలించారు.

## రాజాం పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలు



రాజాం, మే 16 ప్రభాతవార్త: రాజాం పాత ఆర్టీసీ కాంప్లెక్స్ వెనకాల, నారాయణ స్కూల్ దగ్గరలో పోస్టాఫీసులో ఆధార్ సేవలు అందుబాటులో ఉన్నాయని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ శివ గురువారం తెలిపారు. కొత్తగా ఆధార్ తీసుకోవడంతో పాటు మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆధార్ కార్డులో పేరు, చిరునామా, మొబైల్ నంబర్, పుట్టిన తేదీ, ఫోటో వంటి వివరాలను అప్‌డేట్ చేసుకోవచ్చని అన్నారు. ప్రజలు ఈ ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌స్పెక్టర్ శివ కోరారు.

## చిన్నారులకు వేసవిలో ఆటపాట



రాజాం, మే 16 ప్రభాతవార్త: వేసవి సెలవులు దృష్టిలో పెట్టుకుని చిల్డ్రన్స్ రిట్రీట్ పేరుతో గాయత్రి కాలనీలో హోసన్న అపోస్తులక్ మినిస్ట్రీస్ వారు ఈ నెల 14,15,16 మూడు రోజుల పాటు బుధవారం నుండి శుక్రవారం వరకు జనరేషన్ ఫర్ క్రైస్ట్ వారు చిన్నపిల్లల నుండి యవ్వనస్తుల వరకు యాక్షన్ సాంగ్స్, నీతి కథలు, ఆర్ట్ క్రాఫ్ట్ పప్పీట్ షోలతో పాటు పిల్లలకు అలరించే డాన్సులతో పాటు బహుమతులు ఇవ్వనున్నారు. పాస్టర్ రత్నకుమార్ మాట్లాడితూ నేటి సమాజంలో యువత చెడు మార్గంలో నడుస్తున్నారని తన బాధను వ్యక్తం చేస్తూ చిన్నప్పటి నుండి పిల్లలకు నడవవలసిన త్రోవలో నడిపిస్తే వాడు పెద్దయ్యాక అదే మంచి మార్గంలో అలవాటుగా నడుస్తారని ఆశించి ఈ కార్యక్రమం పెట్టడం జరిగిందని అన్నారు. చిల్డ్రన్స్ రిట్రీట్‌కు అత్యధికంగా చిన్న పిల్లల హాజరు కావడం సంతోషంగా ఉందని వచ్చిన ప్రతి ఒక్కరికి స్నాక్స్, భోజనాలు ఏర్పాట్లు చేసామని అన్నారు.

## వ్యవసాయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

### -సబ్సిడీపై రైతులకు యాంత్రీకరణ పరికరాలు, వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ 'కూన'



ఆముదాలవలస, మే 16,ప్రభాతవార్త వ్యవసాయ రంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై యాంత్రీకరణ పరికరాలు, వాహనాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక పరిజ్ఞానంతో వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందన్నారు. గత వైకాపా ప్రభుత్వ పరిపాలనలో వ్యవసాయాన్ని పూర్తిగా నాశనం చేశారని విమర్శించారు. రైతులకు సబ్సిడీపై పరికరాలు అందించక పోవడంతో వ్యవసాయ రంగం అట్టడుగు స్థాయికి చేరుకుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే రైతులకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు, రోటోవేటర్, బ్యాటరీ ఆపరేటెడ్ స్పెయర్, పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్, దుక్కు నాగలి సెట్స్, వరి నూర్పు యంత్రం, కలుపు తీసే యంత్రం (పవర్ వీడర్) వంటి పరికరాలను సబ్సిడీపై అందజేస్తుందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలియజేశారు. వ్యవసాయంలో నూతన పద్ధతులను అవలంభించి ఎక్కువ దిగుబడులు సాధించేలా రైతులు సాగు చేయాలన్నారు. రైతులకు ఎటువంటి వ్యవసాయ పరికరాలు అవసరం ఉన్న గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో తమ దరఖాస్తు అందజేయాలని సూచించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతే రాజుగా మార్చేందుకు కృషి చేస్తున్నట్టు తెలియజేశారు. రైతులందరికీ త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వ్యవసాయానికి పెట్టుబడి నిధులను కేటాయించడం జరుగుతుందని అన్నారు. కూటమి పభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ పేరుకట్ల విశ్వ ప్రసాద్, డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, పట్టణ అధ్యక్షులు సంపదరావు మురళీధర్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నందివాడ గోవిందరావు, బరాటం వైకుంఠరావు, నాగళ్ళ మురళి, వ్యవసాయ శాఖ జెడి త్రినాధ స్వామి, ఏడిఏ బగ్గు రజిని, మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా... వేతనదారుడు మృతి



వీరఘట్టం, మే 15 ప్రభాతవార్త: మండలంలోని అచ్చెపువలస గ్రామ సమీపంలో శుక్రవారం ఆటో బోల్తాపడడంతో గడగమ్మ గ్రామానికి చెందిన ఉపాధి పథకం వేతనదారుడు అరసాడ ప్రసాద్ (49) చికిత్స పొందుతూ మృతి చెందాడు. గడగమ్మ గ్రామం నుండి చినగోర పంచాయతీలో ఆరుద్రమ్మ చెరువులో ఉపాధి పని చేసి ఆటోలో తిరిగి వస్తున్న క్రమంలో అదుపుతప్పి బోల్తా పడింది. ఇందులో అరసాడ ప్రసాద్, పట్ట సంతోషమ్ములకు గాయాలు కావడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సకోసం చేర్పించారు. అయితే ప్రసాద్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## డిజిపురంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ



సంతబొమ్మాళి, మే 16 ప్రభాతవార్త డెంగ్యూ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని దండుగోపాలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కే.శివరంజని అన్నారు. 'జాతీయ డెంగ్యూ దినోత్సవం' సందర్భంగా దండు గోపాలపురం గ్రామంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. దోమలు నివారణ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే సందర్భంగా ప్రజలందరూ సహకరించి వారి పరిసరాల్లోన తడిచెత్త పొడిచెత్త మీద మరియు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణాధికారి వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలందరూ వారి ఇంటి చుట్టుపక్కల దోమల ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలు ఉన్నాయో లేదో పరిశీలించాలని, అటువంటి నీటి నిల్వలను శుభ్రం చేయాలని లేదా తొలగించాలని, నీటి నిల్వలపై మూతలు ఉంచాలని, నీరు నిల్వ ఉండే తొట్టెలపై, డబ్బాలు వంటి వాటిపై మూతలు ఉంచాలని తెలియజేశారు. దానివల్ల దోమలు పునరుత్పత్తి అవ్వకుండా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారి ఎమ్.ఆర్.కె.దాస్, ఫార్మసీ ఆఫీసర్ జే.సుబ్రహ్మణ్యం, ల్యాబ్ టెక్నీషియన్ పి.మురళికృష్ణ, ఆరోగ్య కార్యకర్త పి.గణేష్ బాబు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సెమీ ఫైనల్లో చింతాడపై నరసన్నపేట విజయం -22న ఫైనల్ మ్యాచ్



ఆముదాలవలస, మే 16 ప్రభాతవార్త: ఆముదాలవలస కళాశాల మైదానంలో జరుగుతున్న ఎమ్మెల్యే కప్ టి20 క్రికెట్ టోర్నమెంట్లో సెమీఫైనల్‌లో చింతాడ జట్టుపై మూడు వికెట్ల తేడాతో నరసన్నపేట జట్టు విజయం సాధించింది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న చింతాడ జట్టు 16 ఓవర్లలో 96 పరుగులు చేసి ఆలౌట్ అయ్యారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన నరసన్నపేట జట్టు 9 ఓవర్లలోనే టార్గెట్ చేధించి విజయం సాధించారు. ఈ నెల 22వ తేదీన ఫైనల్ మ్యాచ్ ఆముదాలవలస కళాశాల మైదానంలో నిర్వహించనున్నారు. సీఎం సీసీ ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీలు సెమీ ఫైనల్ దశకు చేరుకున్నాయి. మొదటిసారిగా సెమీ ఫైనల్‌కు నరసన్నపేట జట్టు చేరువైంది. ఈ మ్యాచ్‌కి ముఖ్య అతిథిగా శివాని ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ సనపల రాజా హాజరై విజేతలను అభినందించారు. టోర్నమెంట్ నిర్వాహకులు విద్యాసాగర్ మరియు లోకల్ బాయ్స్ పాల్గొన్నారు. అలాగే ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఈనెల 22వ తేదీన జరుగుతుందని నిర్వహణలో తెలిపారు.

## ఎస్సీసబ్సిడీ రుణాలు ఇప్పిస్తామంటూ దళారులు రంగ ప్రవేశం

రాజాం, మే 16 ప్రభాతవార్త: గత వైసిపి ప్రభుత్వంలో ఎస్సీలకు సంబంధించిన సబ్సిడీ రుణాలు విషయంలో అసలు ఊసే లేదు. అలాగే వారికి గత ఐదేళ్లలో మొండి చెయ్యి మిగిల్చింది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఎస్సీల అభ్యున్నతికి సబ్సిడీ రుణాలను మంజూరు చేసింది. చాలా ఏళ్లుగా సబ్సిడీ రుణాలు లేకపోవడంతో ఎస్సీలు ఆర్థికంగా చిదిగిపోయే పరిస్థితి తలెత్తింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రుణాలు మంజూరు చేయడంతో ఎస్సీల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. అయితే రాజాం పట్టణంలో మాత్రం ఈ సబ్సిడీ రుణాలు విషయంలో స్థానిక ఎమ్మెల్యే అనుచరులమంటూ దళారులు రంగ ప్రవేశం చేసి రుణాలు ఇప్పిస్తామంటూ బేరాలు కుదుర్చుకున్నట్లు గట్టిగా గుసగుసలు వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ ఎస్సీ సబ్సిడీ రుణాలు విషయంలో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకుండా స్థానిక ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ చొరవ తీసుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.

## టెన్త్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు నిరుత్సాహ పడొద్దు

### ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి



సీతంపేట, మే 16 ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయినంత మాత్రాన నిరుత్సాహపడవలసిన అవసరం లేదని మరలా పరీక్ష రాసి పాస్ అవ్వాలని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు సీతంపేట బాలుర, బాలికల పాఠశాలలో ఇస్తున్న శిక్షణను పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలను బాగా చదివి ఉత్తీర్ణులు కావాలని అన్నారు. విద్యార్థులకు సందేహాలు ఉన్న పాఠ్యాంశాలను మరలా వారికి అర్థమయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి గిరిజన యువకుడు మృతి



సీతంపేట, మే 16 ప్రభాతవార్త: సీతంపేట మండలం దేవనాపురం పంచాయతీ పరిధిలో ఉన్న జాతపు బూర్జిగూడకు చెందిన సవర చంద్రావు(29) పిడుగు పడి మృతి చెందాడు. శుక్రవారం సాయంకాలం ఉరుములు పిడుగులతో కూడిన వర్షం పడుతున్న సమయంలో తన పంట పొలంలో ఉండగా ఒక్కసారి పిడుగు పడడంతో తీవ్ర అపస్మారక స్థితిలోకి చేరుకొని వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ సిబ్బంది వచ్చి పరిశీలించగా మృతి చెందినట్లు ధృవీకరించారు. వెంటనే సమాచారం అందుకున్న సీతంపేట ఎస్సై అమ్మన్నారావు సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బ్రహ్మపూర్-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు హాల్ట్ కల్పించాలి



కవిటి, మే 16 ప్రభాతవార్త డిఆర్ఎం కార్యాలయం ఖుర్దా రోడ్‌లో జాడుపూడి రైల్వే స్టేషన్ బారువ రైల్వేస్టేషన్‌లో బ్రహ్మపూర్ నుండి విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు హాల్ట్ గురుంచి సీనియర్ డిఆర్ఎంకు శుక్రవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అలాగే కొత్తగా మంజురైన 12 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, 2 రోడ్ అండర్ బ్రిడ్జిల పనులు త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రౌలో, జెడ్ఆర్‌యుసిసి సభ్యులు కె.సూర్యప్రకాశరావు, పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్‌లో మౌలిక వసతులు మెరుగుపర్చండి



ఇచ్ఛాపురం, మే 16 ప్రభాతవార్త స్థానిక రైల్వేస్టేషన్‌లో మౌలిక వసతులు మెరుగుపర్చాలని రైలు యూజర్స్ కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఖుర్దా డివిజన్ ఎడిఆర్ఎం పి.కె.బెహరాకు వినతిపత్రం అందజేశారు. జెడ్ఆర్‌యుసిసి సభ్యులు శ్రీనివాస్, రంగా రౌళో, డిఆర్‌యుసిసి సభ్యులు కట్టా సూర్యప్రకాశరావు, ప్రఫుల్‌పండా, దేవరాపల్లి గోపాలరావులు అమృత్‌భారత్ స్టేషన్ కింద అభివృద్ధి చేస్తున్న స్టేషన్‌లో పడమటి వైపు సౌకర్యాలు మెరుగుపర్చాలని కోరారు. 1వ నెంబర్ ప్లాట్‌ఫారంలు, లిఫ్ట్, ఫుట్‌ఓవర్‌బ్రిడ్జ్ నిర్మాణం జరుగుతుండడంతో పడపటి వైపు కూడా బ్రిడ్జిని పొడిగించి 2, 3 నెంబర్ ప్లాట్‌ఫారంలో కూడా సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే ప్రహరీగోడ నిర్మించాలని చెప్పారు. ప్లాట్‌ఫారం షెడ్ల మధ్య ఖాళీ లేకుండా అదనపు షెడ్లు నిర్మించాలని కోరారు. పలురైళ్ల హాల్టుల కోసం విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



ఇచ్ఛాపురం, మే 16 ప్రభాతవార్త పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధి బెల్లుపడ పాత టోల్‌ప్లాజా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కంచిలికి చెందిన సుశాంత్ ప్రధాన్ (45)కు తీవ్ర గాయాలయ్యాయి. బరంపురంలో బట్టల షాపింగ్ కోసం బైక్‌పై వెళ్తుండగా జాతీయ రహదారిపై బైక్ స్పీడ్‌గా నడిపి రోడ్డుపక్కన ఉన్న సేఫ్టీ రాడ్లును ఢీకొట్టారు. హైవేపై ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసరంగా కాల్ చేసేందుకు ఉండే ఎస్ఓఎస్ సెంటర్ వద్దే ప్రమాదం జరిగింది. సేఫ్టీ రాడ్డును ఢీకొని బైక్‌తో సహా ఎగిరి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. హైవే అంబులెన్స్‌లో స్థానిక ఆసుపత్రిలో చేర్పించగా పరిస్థితి విషమంగా ఉండడంతో బరంపురం తరలించారు. భార్య భవానీ ప్రధాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీకాకుళం వార్త



## మోడల్ స్కూల్ కాలేజీలో చేరేందుకు గడువు 22

ఇచ్ఛాపురం, మే 16 ప్రభాతవార్త పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో చేరేందుకు ఈ నెల 22తో గడువు ముగుస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి.వైకుంఠరావు చెప్పారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని బాలికలకు హాస్టల్ సదుపాయం ఉందని చెప్పారు. ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, విద్యాకానుక కిట్‌తో పాటు అన్ని సబ్జెక్టులకు లెక్చరర్లు కూడా ఉన్నారని తెలిపారు.

## సాగునీటి వనరుల మరమ్మత్తుపై ప్రణాళికలు

బూర్జ, మే 16 ప్రభాతవార్త: మండలంలోని సాగునీటి వనరులు మరమ్మత్తు పనులు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాగునీటి చెరువులు కాలువలు గుర్తించాలని ఎంపీడీవో తిరుపతిరావు, నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారి దాలయ్య అన్నారు. బూర్జ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నీటి సంఘాల అధ్యక్షులు, సభ్యులు, మహాత్మా గాంధీ ఎన్ఆర్ఇజిఎస్ అధికారులు, సిబ్బంది, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్లో పంటలు పండించేందుకు సాగునీటి కోసం రైతులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అవసరమైన చెరువులు కాలువలను గుర్తించి నిధుల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ముఖ్యంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఈ పనులు చేయడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. వేతనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారిచేతనే పనులు చేయించాలని, వేతనదారులు చేయలేని పనులను యంత్రాలతో నిర్వహించాలని వారు ఎపిఓ రవి కుమార్ కు సూచించారు. మరిన్ని నిధుల కోసం స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రవికుమార్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు ఈసీ కుమార్ నీటి సంఘం అధ్యక్షులు సభ్యులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సిబ్బంది ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రంతో డెంగ్యూ నివారణ



బూర్జ, మే 16 ప్రభాతవార్త: పరిసరాల పరిశుభ్రంతోనే డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ముందు జాగ్రత్త తీసుకోవాలని డాక్టర్ రాజశేఖర్ ప్రజలకు సూచించారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పూజలో పూజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలకు డెంగ్యూ వ్యాధి లక్షణాలు నివారణ గూర్చి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరు దోమలు ఈగలు చేరకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ డాక్టర్, సూపర్వైజర్లు వైద్య సిబ్బంది యానంలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధిపై అప్రమత్తం అవసరం

### -డిప్యూటీ డిఎంహెచ్ఓ విజయ పార్వతి



సీతంపేట, మే 16 ప్రభాతవార్త డెంగ్యూ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐటీడీఏ పీవో యశ్వంత్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా సీతంపేటలోని జిల్లా మలేరియా క్యాంపు కార్యాలయం నుంచి ఏరియా ఆసుపత్రి వరకు డెంగ్యూ వ్యాధి నివారణపై ఆశా కార్యకర్తలు మలేరియా, ఆసుపత్రి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఐటిడిఏ పిఓ మాట్లాడుతూ డెంగ్యూ కేసులు తగ్గుముఖం పట్టడానికి తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఉప వైద్యాధికారి డాక్టర్ విజయ పార్వతి, ఎంపీడీవో బీబీ మిశ్రో, దోనుబాయ్ వైద్య అధికారి డాక్టర్ భాను ప్రతాప్, మలేరియా సబ్ యూనిట్ అధికారి జే.మోహన్‌రావు, డాక్టర్ మనోజ్ కుమార్, గంగమ్మ, ఝాన్సీరాణి పాల్గొన్నారు.

## కౌలు రైతు ఆత్మహత్య ఘటనపై విచారణ



కంచిలి, మే 16 ప్రభాతవార్త: వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు సొంత జిల్లాలో వరుస రైతు ఆత్మహత్యలపై రాష్ట్ర మానవ హక్కుల వేదిక రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధులు విమర్శలు చేశారు. ఈ బృందం కంచిలి మండలంలోని పెద్దకొజ్జిరియా గ్రామంలో శుక్రవారం పర్యటించారు. ఈ గ్రామానికి చెందిన కౌలు రైతు బల్లెడ నరసింహామూర్తి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఘటనపై కుటుంబ సభ్యులు గ్రామస్తులను విచారణ చేపట్టారు. నరసింహామూర్తి మృతి చెంది 36 రోజులు దాటినా వ్యవసాయశాఖ మంత్రి జిల్లాలో ఎంతవరకు త్రిసభ్య కమిటీ అనేది నియమించి మృతికి గల కారణాలను లోతుగా విచారించి ఆ నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపించాలి. కానీ ఇంతవరకు త్రిసభ్య కమిటీ వేయకపోవడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇటువంటి ఆత్మహత్యలకు సంబంధించి 2020లో జీవో నెంబర్ 43 ప్రకారం బాధిత రైతు కుటుంబానికి 7 లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. అది కూడా మృతి చెందిన వారం రోజుల్లో సంబంధిత కుటుంబానికి అందజేయాల్సి ఉండగా 36 రోజులు దాటిన కనీసం ఆ దిశగా చర్యలు లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు



రామభద్రపురం, మే 16, ప్రభాతవార్త సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.నారాయణరావు సూచించారు. స్థానిక పోలీసు స్టేషన్లో శ క్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా అపరిచిత వ్యక్తులు ఫేక్కాల్ చేసి ఓపీటీలు చెప్పమన్నా, బ్యాంకు అకౌంట్లు చెప్పమన్నా చెప్పకూడదని తెలిపారు. అలాగే బ్యాంకుల అధికారులమని చెప్పి మోసాలు చేస్తున్నారని, వీటిపై కూడా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే మద్యంతాగి వాహనాలు నడిపే వారికి అపరాధ రుసుం కింద రూ.10వేలు చెల్లించాలని, దీనివలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాదాలు పాటించాలని తెలిపారు. మహిళలపై దాడులు చేసిన వారిపై కఠినమైన సక్షన్లు విధించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్ రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం.. మంత్రి కొండపల్లి శ్రీనివాస్



బొండపల్లి మే 16, ప్రభాతవార్త ప్రతీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ, ఎన్ఆర్ఐ సాధికారత మరియు సంబంధాల శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బొండపల్లిలో శుక్రవారం సాయంత్రం మంత్రి శ్రీనివాస్ ప్రజా సమస్యలపై ప్రజా దర్బారు నిర్వహించారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఐదేల్లుగా ప్రజా సమస్యలు పరిస్కారం కాలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా దర్బారు ద్వారా సమస్యల పరిస్కారానికి కృషి చేస్తారని అన్నారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిస్కరిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తహాశీల్దారు డి. రాజేశ్వరరావు, యం. పి.డి.ఓ తులసీనాద్, విద్యుత్ శాఖ ఎ.ఈ జి.శంకర్, ఆర్.డబ్ల్యూ.యస్. ఎ.ఈ సునీల్, పంచాయతీ రాజ్ ఎ.ఈ పి.అప్పల నాయుడు, ఎ.పి యం. పెంటం నాయుడు, ఎ పి.ఓ అరుణ, సర్పెంచ్ లు బొండపల్లి ఈశ్వరరావు, కర్రోతు శ్రీనివాసరావు, నంబూరి రాజేష్, ఈదుబిల్లి కృష్ణ, నడుపూరి భాస్కర నాయుడు, మాజీ జెడ్. పి.టి.సి సభ్యులు బండారు బాలాజీ, సీనియర్ టి.డి. పి నాయకులు బుద్దరాజు సత్య న్నారాయణ రాజు,పి.వి.వి గోపాల రాజు, ఉప్పలపాటి చిరంజీవిరాజు, జంపన సూర్యనారాయణ రాజు, జంపన రామకృష్ణ రాజు, బి వి చానెల్ అధ్యక్షులు బుద్దరాజు కృష్ణవర్మ, 13 వంతుల కాలువ అధ్యక్షులు బుద్ద రాజు అప్పల నరసింహరాజు, మాజీ ఉపసర్పంచ్ రాపాక అచ్చంనాయుడు, మాజీ యం.పి.టి.సి సభ్యుడు పట్నాన శ్రీనివాసరావు, పంచాయతీ వార్డ్ సభ్యులు నాగిరెడ్డి శ్రీనివాసరావు, ఆల్తి పోలమ్మ పాల్గొన్నారు.

# 'తులసి'తో కాంతివంతంగా..



మచ్చలేని సౌందర్యాన్ని సొంతం మార్కెట్లో లభించే వివిధ సౌందర్య ఉత్పత్తులే కాదు.. సహజసిద్ధమైన పదార్థాలు కూడా ఉపయోగపడతాయి. మన ఇంట్లో ఉంటే తులసి ఆకులు కూడా ఇదే కోవకు చెందుతాయి.

**మొటిమలకు..**

తాజా తులసి ఆకులను తినడం వల్ల మొటిమలు క్రమంగా తగ్గుముఖం పడతాయి. తాజా ఆకులను మెత్తగా చేసుకొని మొటిమలపై రాసినా ఫలితం ఉంటుంది.

తులసి ఆకులను నీటిలో ఉడికించి చల్లార్చి ఆ ద్రావణాన్ని టోనర్‌గా కూడా వాడుకోవచ్చు. దీనివల్ల మొటిమలు తగ్గడమే కాదు.. ముఖం కాంతివంతంగా మారుతుంది.

తులసి పొడిని రోజ్వాటర్‌తో కలిపి ముఖానికి పట్టిస్తే చర్మ రంధ్రాలు తెరుచుకొని మొటిమలు ఇతర చర్మ సంబంధిత సమస్యలు క్రమంగా తగ్గుముఖం పడతాయి. ..

తులసి ఆకుల రసానికి పుదీనా ఆకుల రసం కలిపి ముఖానికి పట్టిస్తే మొటిమల నుంచి ఉపశమనం కలుగుతుంది.



**నల్ల మచ్చలుంటే..**

ముఖంపై నల్ల మచ్చలను నివారించడంలో తులసి బాగా పని చేస్తుంది. తులసి ఆకుల రసానికి అంతే మోతాదులో నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించాలి. అరగంట తర్వాత చల్లని నీటితో కడగాలి. ఇలా క్రమం తప్పకుండా రోజుకోసారి చేయడం వల్ల ముఖంపై ఉన్న నల్ల మచ్చలు తగ్గడంతో పాటు చర్మం కాంతివంతంగా మారుతుంది. □

# కొత్త తరానికి పాత మధురాలు

బొమ్మలు గీయడం అంటే చిన్నప్పట్నుంచీ ఇష్టం ఆమెకు. ఆ వ్యాపకాన్నే ఒత్తిడిని అధిగమించడానికి సాధనంగా చేసుకుంది. దానికి డిజిటల్ రూపాన్నిచ్చింది. అదే హరితా చిట్టాకు పేరు తెచ్చి పెట్టింది. సాధారణ గృహిణిని.. సెలెబ్రిటీ మెచ్చుకునే స్థాయికి తీసుకువెళ్లింది.

'మీరు వేసే బొమ్మలు చూస్తుంటే... అలనాటి జ్ఞాపకాలన్నీ గుర్తుకొస్తున్నాయి'. 'మీ గొంతు వింటే ఏదో తెలియని ప్రశాంతత'. 'గతాన్నీ, వర్తమానాన్నీ జోడిస్తూ ' ఏం గీశారండి చిత్రాలు'. 'శాండ్‌విచ్, బర్గర్లను ఇష్టపడుతున్న ఈ తరానికి దేశీ వంటకానివి నువ్వు' . ఇలాంటి వందల కామెంట్లు హరితకు రోజూ పరిపాటి. ఇవన్నీ తనలో కొత్త ఉత్సాహాన్ని నింపి ఇంకా మంచి విషయాల్ని చెప్పడానికీ, చూపించడానికీకారణమవుతున్నాయి అంటారు హరిత. ఈమెది హైదరాబాద్ ఆర్కిటెక్చర్ చదువుకున్నారు. కొన్నాళ్లు ఉద్యోగమూ చేశారు. కానీ పాప పుట్టాక.. తన ఆలనాపాలనా చూసుకోవడానికి ఇంటికే పరిమితం అయ్యారు. దాంతో కెరియర్‌లో వెనకపడిపోతున్నా అన్న ఆందోళన.. వీటన్నింటి నుంచి బయటపడటానికి తనకెంతో ఇష్టమైన బొమ్మలు గీయడాన్ని మళ్లీ ప్రారంభిచారు. 'బాపూ, రవివర్మ చిత్రాలంటే ఇష్టం నాకు. చిన్నప్పట్నుంచీ వాటిని చూస్తూ పెరిగా. పైగా అమ్మ భాగవతుల విజయలక్ష్మికి కూడా ఆర్ట్స్ అంటే ఇష్టం. సమ్మర్‌లో పిల్లలకి తరగతులూ చెప్పేవారు. కానీ నేనెప్పుడూ ఆ దిశగా ప్రయత్నించలేదు. చదువు, కెరియర్‌పైనే దృష్టి. దీన్నెప్పుడూ కెరియర్‌గా మలుచుకోవాలనుకోలేదు' అంటారు హరిత.



**గుర్తున్నాయా ఆ రోజులు...** 'బొమ్మలు గీయడం ఎవరైనా చేస్తారు. కానీ వేసే చిత్రమేదైనా.. జీవితాన్నీ, విలువల్నీ, మంచినీ చెప్పేదిగా ఉండాలి. ముఖ్యంగా పిల్లలకు ఇవి ఉపయోగపడాలి. ఒక విషయాన్ని చదివి తెలుసుకుంటే గుర్తుండేది 40 శాతమే. అదే, చూస్తే 90 శాతం ప్రయోజన ముంటుంది. ఇది నేను కాదు, అధ్యయనాలు చెప్పి మాట. మంచో చెడో సామాజిక మాధ్యమాలకి సమయాన్ని కేటాయిస్తున్న పిల్లల సంఖ్య నానాటికీ పెరిగిపోతుంది. అలాంటి వారికి ఈ మార్గంలో తప్పొప్పుల పాఠాలు బోధిస్తే బాగుంటుంది అనిపించింది. అదేదో లెక్చర్‌లా చెబితే వెంటనే రీల్ మార్చేస్తారు. పాత చింతకాయ పచ్చడినే.. 'ట్యామరెండ్ పికిల్ అంటూ కొత్తగా అందిస్తున్న రోజులివి. అందుకే వేదాలు, భాగవతం, పురాణాలనే థీమ్‌గా ఇలస్ట్రేషన్స్ గీస్తున్నా. వాటికి వాయిస్ ఓవర్ కూడా ఇస్తున్నా. ఒకప్పుడు ఇవన్నీ పెద్దవాళ్ళు చెప్పేవారు. కానీ పట్టణ జీవితాలు, చిన్నకుటుంబాలు వల్ల అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యల మాటలు, కథలు అన్నీ దూరమవుతున్నాయి. 'గుర్తున్నాయా ఆ రోజులు థీమ్‌తో రీల్స్ చేసిందీ అందుకే. నేను ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నా. అవసరమైనప్పుడల్లా వచ్చిపోతుంటా.



టాలీవుడ్ సినిమాలకీ డిజిటల్ ఇలస్ట్రేషన్స్ చేస్తున్నా. నానీ, నివేదా, థామస్, నవదీప్ నటించిన సినిమాలకు పనిచేశా. బొమ్మలూ గీశా. ఈ మధ్యే డబ్బింగ్ కూడా మొదలుపెట్టా రెండున్నరేళ్ల పాపతో ఇవన్నీ చేసుకోవడంలో నా భర్త డా. పవన్ కుమార్ అందించే సహాయం మరచిపోలేనిది. మనసుకు నచ్చింది చేయి. అప్పుడే సంతోషంగా ఉంటావంటూ నాన్న చెప్పే మాలే నాకు స్ఫూర్తి అనే హరిత.. 2డి, 3డి యానిమేషన్స్‌లో దూసుకుపోతోంది. □

# ఎండల్లో చల్లగా హాయిగా !

ఫ్యాషన్ ఫ్యాషన్



నూలు దుస్తులంటే అమ్మమ్మ, నానమ్మలు ఇష్టపడే ముతక రకాలనుకునే రోజులు కావివి. సంప్రదాయ రూపమైనా ఇండో వెస్ట్రన్ కాంబినేషన్ అయినా కాటన్ స్టైలిష్‌గా వెలిగిపోతోంది. అందుకే, వేసవిలో చల్లదనం, సౌకర్యం కావాలంటే చాలామంది తొలి ఎంపిక కాటన్ దుస్తులే. సుతిమెత్తగా, గాలి ఆడుతూ ఉండటంతో ఇవి మహిళలఫేవరిట్‌గా మారిపోయాయి. వేసవిలో చల్లదనంతోపాటు స్టైల్‌నీ కోరుకునే నూలు దుస్తులు చక్కని ఎంపిక. ఈ సంవత్సరం పేస్టెల్ కలర్స్, పసుపు, మింట్ గ్రీన్, బటర్ ఎల్లోతోపాటు డీప్ కలర్స్ మెకా బ్రౌన్, హాట్ పింక్ వంటివి కాటన్‌కు కొత్త శోభను తీసుకువచ్చాయి. ఇక స్టైల్ విషయానికి వస్తే.. కుర్తీలతోపాటు అనార్కలీ, మాక్సీ డ్రెస్‌లు, ఫ్రాక్‌లు, పలాజోలు, కో-ఆర్డ్ సెట్‌లు యువతని ఆకట్టుకుంటున్నాయి. వీటికి జతగా ఫ్లోరల్, చారలు, పోల్కా డాట్స్ వంటి క్లాసిక్ ప్రింట్లు ట్రెండీగా మారాయి. చీరల్నీ ఎంచుకుంటోందీ తరం. కాసేపు ఎండలోకి వెళ్లొస్తే చాలు.. ఒళ్లంతా చెమట, జిగురు. ఇలాంటప్పుడు సిల్కు, క్రేప్, పాలియెస్టర్, నైలాన్ వంటి దుస్తులు వేసుకుంటే సరిగా గాలి ఆడదు ఖాదీ కాటన్ ఎంచుకోండి. ఇందులోని ఫైబర్ సహజ ఎయిర్ కండిషన్‌గా, ఇన్సులేటర్‌గా పనిచేయడంతో వేసవిలో చల్లగా, చలికాలంలో వెచ్చగా ఉంటుంది. □









# పాలతో అందం ఆరోగ్యం !

పాలు పోషకాలతో నిండి ఉంటాయి చిన్నా, పెద్దా.. అందరూ క్రమం తప్పకుండా తీసుకుంటే అనారోగ్యం బారిన పడకుండా ఉంటాం. పాలలోని పోషకాలు మనకు శక్తితోపాటు రక్షణనూ ఇస్తాయి. మరి ఈ పాలలో ఉండే మరిన్ని సుగుణాలేంటో చూద్దామా..



✦ పాలలో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్, ఫాస్పరస్ పాంథోనిక్ యాసిడ్, సెలీనియమ్, నియాసిన్ లాంటి మూలకాలు, విటమిన్-ఎ, డి, బి6 లాంటి పోషకాలుంటాయి. వీటిలోని క్యాల్షియం దంతాలు, ఎముకలు దృఢంగా ఉండటానికి తోడ్పడుతుంది. ఆస్టియోపోరోసిస్ నుంచి కాపాడుతుంది.

✦. మాంసకృత్తులు కండరాలు బలపడటానికి దోహదపడతాయి. రోజూ రాత్రిపూట గ్లాసు పాలు తాగితే చక్కగా నిద్రపడుతుంది. కండరాలన్నీ సాంత్వన చెందుతాయి కూడా.

✦. బరువు తగ్గలనుకునేవారికిపాలు చక్కటి ఎంపిక. గోరువెచ్చని పాలలో కాస్తంత పసుపు వేసుకుని తాగితే గొంతునొప్పి, జలుబు దూరమవుతాయి.

✦. పోషకాలుండే పాలను రోజూ రెండు పూటలా తాగితే చర్మం కాంతిమంతంగా తయారవుతుంది.

✦. పాలలోని విటమిన్లు, మినరల్స్ ఒత్తిడిని తగ్గిస్తాయి. ✦. బడలికగా, అలసటగా అనిపించినప్పుడు ఓ గ్లాసు పాలు తాగి చూడండి. నిస్సత్తువ వెంటనే పోతుంది.

✦. క్రమం తప్పకుండా తాగుతూ ఉంటే శరీరం డీ హైడ్రేట్ అవదు. □

# నురగ స్నానం మంచిదేనా?

**వేసవి ఉష్ణోగ్రతల** నుంచి సేదతీరేందుకు షవర్‌బాత్‌లూ టబ్‌బాత్‌లూ చేస్తుంటారు. కొందరు వీటివల్ల మహిళలకు యూటీఐ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉందంటున్నాయి అధ్యయనాలు. నురగ ఎక్కువ రావడానికి ఉపయోగించే రసాయానలు జననేంద్రియాలో మంట, దురదను కలిగిస్తాయి. సహజంగా యోని పిహెచ్ ఆమ్లత్వాన్ని కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకర బ్యాక్టీరియాను కాపాడటంలో సాయపడుతుంది. బబుల్‌బాత్ లిక్విడ్‌లో ఉండే హానికారక రసాయనాలు. జననేంద్రియాల్లో ఉండే సహజ నూనెలను తొలగించడంతో ఆ ప్రదేశం పొడిగా మారే అవకాశం ఉంది. అలా కాకూడదంటే మీ చర్మతత్వాన్ని బట్టి సల్ఫేట్లు లేని బాత్‌సోప్ లిక్విడ్లు మాత్రమే ఎంచుకోవాలి. పావుగంటకు మించకుండా స్నానం చేయాలి. స్నానానంతరం జననేంద్రియాలను తడి లేకుండా తుడవాలి. □



# సప్త క్షయవ్యాధి సంక్రమణ - 2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**జాగ్రత్తలు** : సప్తక్షయవ్యాధికి రిఫాంపిసిన్, ఐసోనియా జిడ్ మందులు మొదటి మూడునెలలు, లేదా ఐసోనియా జిడ్ మందుని ఆరునెలల పాటు వైద్య నిర్ధారణ పరీక్షల అనతరం రోగి వయస్సు, ఆరోగ్య పరిస్థితిని బట్టి మందుల్ని వాడాల్సి ఉంటుంది. ఐ మందులు అంటే అవి వాడరాదు. వీటిని భోజనానికి ఒక గంట ముందు లేదా భోజనం తర్వాత రెండు గంటలకు వాడాల్సి ఉంటుంది. మీకు నచ్చిన దీన్ని ఏదైనా తినవచ్చు. స్వీట్స్, ప్రాసెస్డ్ ఫుడ్స్ తినరాదు. పోషకాహారలోపం లేకుండా చూచుకోవాలి. రోగనిరోధక శక్తిని పెంపొందించే విధంగా శారీరక, మానసిక విశ్రాంతిని పొందాల్సి ఉంటుంది. ఇది ఏమిటి (మైక్రోబ్యాక్టీరియం ట్యూబిర్‌క్యులస్) కాంప్లెక్స్ ఆంటిజెన్‌లకు నిర్దిష్ట రోగ నిరోధక ప్రతిస్పందనను గుర్తించడం ద్వారా నిర్వహించబడుతుంది. ఆంటిబయాటిక్ చికిత్స ద్వారా దీన్ని నివారించవచ్చు. ఎందుకంటే ఇవి సంక్లిష్టమైన లిపిడ్ రిబ్‌సెల్ ఎన్విలిప్‌తో విభిన్నంగా ఉంటాయి. ఇది వ్యాధి యొక్క క్లినికల్ లక్షణాలు కల్గి ఉండక మైక్రో బాక్టీరియల్ ఆంటిజెన్‌కు రోగనిరోధక సున్నితత్వం కల్గి ఉంటుంది. ఇది ఒక లక్షణం లేని స్థితి ఉన్న క్లినికల్ కండీషన్. ఆరోగ్యకరమైన వ్యక్తులు జీవితకాలం సప్తక్షయవ్యాధిని కల్గి ఉంటారు. సప్త క్షయవ్యాధిని నియంత్రించడం అన్ని విధాలా ముఖ్యం క్షయ నియంత్రణలో పురోగతి సాధించాలంటే సప్తక్షయవ్యాధి సంక్రమణ రిజర్వాయర్‌ని పరిష్కరించడం చాలా కీలకం. ఎందుకంటే ఈ రోగులు క్రియా శీల క్షయకేసులకి రిజర్వాయర్స్‌గా పనిచేస్తారు. హెచ్ఐవి పాజిటివ్ ఉన్న వారికి (స్కానింగ్ టెస్ట్ చేయించాలి. సప్త క్షయవ్యాధి చికిత్స సవాలుగా ఉన్నప్పటికి వీరిని పరీక్షించడం మరియు చికిత్స చేయడంపై దృష్టి పెట్టాలి. ప్రపంచవ్యాప్తంగా 33% మంది (2.3 బిలియన్ల ప్రజలు) సప్తక్షయవ్యాధిని కల్గి ఉంటే వారిలో 3.5 లక్షల మంది ఐదేళ్ళలోపు పిల్లలు బాధపడుతున్నారు. వీరి శరీరంలో వ్యాధి ఏజెంట్‌ను సక్రియం చేయడం ద్వారా టి.బి. యొక్క క్యారియర్ కావచ్చు. మైక్రో బ్యాక్టీరియం సక్రియం అయ్యేవరకు రోగులు వ్యాధిని వ్యాప్తిచేయలేరు. వీరిని చికిత్స చేయకుండా వదిలేస్తే కొంతమంది వారి జీవితమంతా క్రమంగా టిబి వ్యాధిని అభివృద్ధి చేస్తారు. వీరిని విస్మరిస్తూ ఆక్టివ్ టి.బి. ఉన్న వ్యక్తుల సమర్థవంతమైనా రోగా నిర్ధారణ మరియు చికిత్సగా కొనసాగుతుంది.

సప్త క్షయవ్యాధి కోసం వాక్సిన్స్ ఇప్పుడు క్లినికల్ ట్రయల్స్‌లో ఉన్నాయి. వీటిని గుర్తించడానికి సమానమైన ప్రమాణం లేదు. ఎందుకంటే ఊపిరితిత్తుల్లోని ఎగువలోబ్స్‌లోని ప్రారంభగాయాల్లో సప్తబాసిల్లై నిద్రాణంగా ఉంటుంది. ఐఎన్‌హెచ్ ట్రీట్‌మెంట్ తీసుకుంటే 25%-92% తగినట్లు ట్రయల్స్ చూపించాయి. వీరిలో చాలావరకు నాల్గింట ఒక వంతు భారతదేశంలోనే ఉన్నారు. వీరు ప్రపంచ జనాభాలో 25% ఉన్నారు అంటే అతిశయోక్తి లేదు. వీరిని టి.బి. కారియర్స్‌గా పరిగణించవచ్చు. వీరు మందులు వాడినట్లయితే రక్తదానం ఇవ్వవచ్చు. సంతానాన్ని పొందవచ్చు. తల్లిపాలద్వారా క్షయ సంక్రమించే ప్రమాదం చాలా తక్కువగా ఉంటుంది. సప్తక్షయవ్యాధి చికిత్స పూర్తిచేసే వరకు బీర్, వైన్, మద్యం పొగాకు సేవించరాదు. అయితే ఆంటీక్షయవ్యాధి (ఐఎన్‌హెచ్) చికిత్సవల్ల కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ కల్గుతాయి.

**సాధారణ సైడ్ ఎఫెక్ట్స్ :** ఫ్లూ జ్వరం లక్షణాల కల్గుతాయి. డిజ్జీనెస్ ఆకలి లేకపోవడం, విరేచనాలు, జ్వరం, బరువు తగ్గడం, ఆయాసం వంటి సాధారణ సైడ్ ఎఫెక్ట్స్ కల్గుతాయి. □

# త్రిలోక సంచారి

మనకు త్రిమూర్తులు తెలుసు. వారు ఉండే లోకాలు శివుడు కైలాసం, విష్ణువు వైకుంఠం, ఇక బ్రహ్మ ఉండే లోకాన్ని బ్రహ్మ లోకం లేదా సత్యలోకం అని పిలుస్తారు. త్రిలోక సంచారి అని ప్రసిద్ధుడయినా నారద మహర్షికి ఈ లోకాలన్నీ తిరిగి లోక ఖ్యాతి పొందాడు. నారాయణ అనే నామస్మరణతో ఈ లోకాలను దర్శించి ఒక చిన్న తప్పు దొరికినా తగవు పెట్టడం నారదునికి వెన్నతో పెట్టిన విద్య. అందుకే శ్రీ కృష్ణ పరమాత్ముడు 'ఊరకరారు మహర్షులు' అనే వాడు చిరునవ్వుతో. 'నారాయణ నారాయణా' అని ఉదరంతో చేయి తాకేవాడు నారదుడు. 'కలహా భోజనుడు అని ఊరకే అనలేదు మరి 'అనే వారు శ్రీకృష్ణుల వారు. నాదేముంది కృష్ణా అంతా మీ మహిమనే నారాయణ అంటూ అక్కడ నుంచి కుచేలుని ఇంటి వైపు కదిలాడు నారదుడు. నారదుడు వెళ్ళే సమయానికి విపరీత ఆకలితో నక నక లాడుతున్నారు కుచేలుని సంతానం. 'నీకు శ్రీకృష్ణుడు బాల్య మిత్రుడు కద, ఏమైనా సహాయం అర్థించు' అని కుచేలుని భార్య రోదిస్తూ అంది. దానికి కుచేలుడు మౌనంగా ఉన్నాడు. అదే సమయానికి నారాయణ అంటూ వచ్చాడు నారద మహర్షి. పరిస్థితి వివరించింది కుచేలుని భార్య. నారదుడు చిరునవ్వు నవ్వుతూ నన్ను అందరూ కలహా భోజనుడు అంటారు కాని నేను చేసే మంచి ఎవరూ గ్రహించరు అన్నాడు. ఆనందంతో నారదుని వైపు చూసింది కుచేలుని భార్య. "శ్రీకృష్ణుని దగ్గరకు వెళ్ళవయ్య"అని పురమాయించాడు. వెంటనే కుచేలుని భార్య అటుకులు అతని వస్త్రానికి కట్టి పంపింది. "పోయిరా మంచే జరుగుతుంది" అన్నాడు నారదుడు. ద్వారకాలో బిక్కు బిక్కు మని శ్రీకృష్ణుని దగ్గరకు వెళితే ద్వారపాలకుడు గేంటేశాడు. 'కృష్ణా' అంటూ మూలిగాడు. వెంటనే శ్రీ కృష్ణుడు వచ్చి కుచేలుని అలింగనం చేసుకుని సాధారంగా లోపలికి తీసుకుపోయి సమర్యలు చేశాడు. వస్త్రానికి కట్టిన అటుకులు మూట కుచేలుడు దాచి పెట్టడానికి ప్రయత్నిస్తే 'కృష్ణుడు అ మూట నా కోసమే కదా' అని లాక్కొని మూట విప్పి పిడికేడు అటుకులు నోట్లో వేసుకున్నాడు. అదే సమయానికి నారద మహర్షి నమస్కరిస్తూ నాకు కలహా భోజనుడు అనే పేరే కాదు. మంచి భోజనుడు అని పేరు వస్తుంది అన్నాడు. ఎప్పుడైతే శ్రీకృష్ణుడు అటుకులు నోట్లో పోసుకున్నాడో కుచేలుని జీవితం మారి పోయింది. త్రిలోక సంచారి నారదుడు చేసిన మంచి పని ఇది.

**- కనుమ ఎల్లారెడ్డి.**

ఆధ్యాత్మికం

# డిన్నర్ త్వరగా చేయాలి..!

ఎంతోమందిని వేధించే ఆరోగ్య సమస్యల్లో మధుమేహం ఒకటి. అయితే దీని బారిన పడకుండా ఉండాలంటే ఆరోగ్యానికి హాని చేసే అలవాట్లను దూరం చేసుకోవడం ఎంతో ముఖ్యమంటున్నారు నిపుణులు.

**ఆ జీవనశైలికి దూరంగా..**

కొంతమంది ఇల్లు, ఆఫీసు పనులతోనే రోజంతా గడిపేస్తుంటారు. ఈ క్రమంలో వ్యాయామానికి ఏ మాత్రం ప్రాధాన్యం ఇవ్వరు. ఇలాంటి జీవనశైలి వల్ల మదుమేహం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయంటున్నారు. అందుకే రోజులో కనీసం 40 నిమిషాలు వ్యాయామానికి. 20 నిమిషాలు ప్రాణాయామం చేయడానికి కేటాయించాలని చెబుతున్నారు. వ్యాయామంలో భాగంగా వాకింగ్, సైక్లింగ్, కార్డియో, యోగా వంటి వాటిని ఎంచుకోవాలని సూచిసునతన్నారు. ఇలా శరీరానికి శ్రమ కలిగించడం వల్ల రక్తప్రసరణ మెరుగవ్వడంతో పాటు శరీరంలోని ప్రతి కణానికి సరిపడినంత ఆక్సిజన్ సరఫరా అవుతుందని చెబుతున్నారు. అలాగే ఇన్సులిన్ కూడా అవసరమైనంత మేరకు ఉత్పత్తి అవుతుందంటున్నారు. డిన్నర్ త్వరగా చేయాలి.. రక్తంలో చక్కెర స్థాయిలు వల్లే మధుమేహం వస్తుందన్న విషయం తెలిసిందే. అయితే చక్కెర స్థాయిలను తగ్గంచుకోవాలంటే రాత్రి భోజనాన్ని ఎంత తొందరగా ముగిస్తే అంత మంచిదంటున్నారు నిపుణులు. వెంటనే వద్దు.. చాలామంది తిన్న వెంటనే నిద్రపోవడానికి ప్రయత్నిస్తారు. లేదంటే గ్యాడ్జెట్లతో కాలక్షేపం చేస్తుంటారు. ఈ అలవాటు ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదంటున్నారు నిపుణులు. ముఖ్యంగా మధు మేహం ఉన్నవారు తిన్న వెంటనే పడుకోవడం వల్ల చక్కెర స్థాయిలు పెరుగుతాయంటున్నారు. అందుకే సాధ్యమైనంత వరకు తిన్న వెంటనే నిద్రపోకూడదని సూచిస్తున్నారు. రాత్రి భోజనం కూడా వీలైనంత త్వరగా తీసుకోవాలని చెప్పడానికి కూడా ఇదే కారణం.



**అవి. మాత్రమే సరిపోవు...** కొంతమంది ఎలాగూ మందులున్నాయని మధుమేహాని తేలిగ్గా తీసుకుంటారు. అయితే ఈ సమస్యకు కేవలం మందుల మీదే ఆధారపడడం మంచిది కాదు. మందులు ఎక్కువగా తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో దాని ప్రభావం కాలేయం, కిడ్నీలపై పడుతుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, వీటతో పాటు పైన పేర్కొన్న జాగ్రత్తలను పాటించడం మర్చిపోవద్దని సూచిస్తున్నారు. □

# బాదం పేడా



**కావలసినవి** : బాదంపప్పు-రెండు కప్పులు, పంచదార-కప్పు, పాలపొడి, నెయ్యి- అరకప్పు చొప్పున, కుంకుమ పువ్వు- కొద్దిగా,

**తయారీ :** బాదంపప్పు రెండు నిమిషాలు ఉడికించాలి.పొట్టు తీసి మిక్సీ జార్‌లో వేసి, అరకప్పు పంచదార, రెండు చెంచాల నీళ్లు, కుంకుమ పువ్వు జతచేసి గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమాన్ని అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో వేసి అరకప్పు పాల పొడి, చెంచా నెయ్యి వేసికలియతిప్పుతూ దగనగరపడేలా చేయాలి. చల్లారా, చిన్న ఉండులుగా తీసుకుని పేడాల్లా చేయాలి. వాటి మధ్యలో బాదంపప్పు అలంకరిస్తే సరి. మధురమైన బాదం పేడా రెడీ. □

# జూన్ 12న 'హరి హర వీరమల్లు'



ఈ సంవత్సరం విడుదల కానున్న భారీ భారతీయ చిత్రాలలో హరి హర వీరమల్లు ఒకటి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. సినీ అభిమానులంతా ఈ చిత్రం కోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, రెండు పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న మూడవ గీతాన్ని ట్రైలర్‌తో పాటు ఆవిష్కరించ డానికి చిత్ర బృందం సిద్ధమవుతోంది. ట్రైలర్ విడుదలతో అంచనాలు నూతన శిఖరాలకు చేరుకుంటాయని చిత్ర యూనిట్ నమ్మకంగా ఉంది. అత్యద్భుత స్థాయిలో రూపొందించబడుతోన్న హరి హర వీరమల్లు చిత్రం తుదిదశకు చేరుకుంది. నిర్మాణాంతర కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయి. వీఎఫ్ఎక్స్, సౌండ్ డిజైన్, డబ్బింగ్ పనులతో మెరుపు వేగంతో తుది మెరుగులు దిద్దుకుంటోంది. ఆలస్యాల మధ్య పగ్గాలు చేపట్టిన దర్శకుడు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, కొద్ది నెలలుగా అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. ప్రతి విభాగాన్ని పర్యవేక్షిస్తూ, వెండి తెరపై మునుపెన్నడూ చూడని అద్భుతమైన అనుభూతిని ప్రేక్షకులకు అందించడానికి కృషి చేస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మాట వినాలి, కొల్లగొట్టినాదిరో గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ ఛాయగ్రాహకుడు మనోజ్ పరమహంస కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్న ఈ సినిమాకి, లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్ లను రూపొందించారు. చిత్ర బృందం ఎక్కడా రాజీ పడకుండా, ప్రపంచం మెచ్చే గొప్ప చిత్రంగా మలచడానికి కృషి చేస్తోంది. చారిత్రాత్మక యోధుడు వీరమల్లు పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్న ఈ చిత్రంలో పలువురు ప్రముఖ నటీనటులు భాగమయ్యారు. మొఘల్ చక్రవర్తిగా బాబీ డియోల్ నటిస్తున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, జిషు సేన్‌గుప్తా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న హరి హర వీరమల్లు చిత్రం, జూన్ 12న బాక్సాఫీస్ దగ్గర గర్జించనుంది. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో భారీ ఎత్తున విడుదల కానున్న ఖిహరి హర వీరమల్లుఖి సినిమా.. ప్రేక్షకుల హృదయాలను, బాక్సాఫీస్‌ను గెలుచుకోవడానికి సిద్ధంగా ఉంది. తారాగణం: పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్, బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్, జిషుసేన్‌గుప్తా, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నరా ఫతేహి, దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ, నిర్మాత: ఎ. దయాకర్ రావు సమర్పణ: ఎ. ఎం. రత్నం బ్యానర్: మెగా సూర్య ప్రొడక్షన్స్.

# 'కన్నప్ప' కామిక్ బుక్ ఫైనల్ చాప్టర్ కాన్సెప్ట్ విడియో రిలీజ్

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కాబోతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రమోషనల్



కార్యక్రమాలు ఉవ్వెత్తున కొనసాగుతున్నాయి. టీజర్‌లు, పాటలు సినిమాపై పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇప్పటికే యూఎస్‌లో విష్ణు మంచు స్టార్ట్ చేసిన కన్నప్ప ప్రమోషనల్ టూర్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక కన్నప్ప కథను అందరికీ తెలియాలనే ఉద్దేశంతో కామిక్ బుక్స్ రూపంలోకి విష్ణు మంచు తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. కామిక్ సిరీస్‌లోని మొదటి రెండు ఎపిసోడ్‌లకు అఖండ స్పందన లభించింది. ఇక ఇప్పుడు మూడో అధ్యాయాన్ని విడుదల చేశారు. ఈ చివరి ఎపిసోడ్ తిన్నడు భావోద్వేగ, ఆధ్యాత్మిక పరివర్తనను సూచిస్తుంది. అతను ఒకప్పుడు దైవత్వం ఆలోచనను తిరస్కరిస్తాడు.. కానీ చివరికి శివుని భక్తుడిగా మారుతాడు. కన్నప్పగా మారడానికి అతని అద్భుతమైన ప్రయాణాన్ని ఈ మూడో అధ్యాయం వివరిస్తుంది. భక్తి, ప్రేమ, త్యాగం, విధితో నిండిన ఈ కథ అందరినీ ఆకట్టుకుంటుంది. ఏఐ ద్వారా క్రియేట్ చేసిన ఈ విజువల్స్, వీడియో అందరినీ అబ్బుర పరిచేలా ఉంది. ఇంతకు మించి అనేలా సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయని టీం చెబుతోంది. విజువల్ ఎఫెక్ట్స్‌లో జాప్యం వల్లే ఈ మూవీని జూన్ 27కి వ్యూహాత్మకంగా మార్చారు.

# 29న 'జనం' రీ-రిలీజ్

వీఆర్‌పీ క్రియేషన్స్ పతాకంపై, పి.పద్మావతి సమర్పణలో సుమన్, అజయ్ ఘోష్, కిషోర్, వెంకటరమణ, ప్రగ్య నైనా నటించిన చిత్రం జనం. వెంకటరమణ పసుపులేటి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన జనం మూవీ మే 29న రీరిలీజ్ కాబోతుంది. రాజకీయాలను, రాజకీయ నాయకుల్ని ప్రజలు ఏ విధంగా తప్పుదోవ పట్టిస్తున్నారన్న ఘాటైన చర్చను రాజేసిన ఈ సినిమా గత ఏడాది నవంబర్ 10న థియేటర్లలో విడుదలై సంచలనం సృష్టించింది. సమాజంలోని పౌరులను పక్కదారి పట్టిస్తున్న ఘటన లను ఎత్తి చూపిస్తూ, అందరికి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో తీసిన ఈ సినిమా.. ప్రేక్షకులందరికి చేరాలనే మళ్లీ విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా రచన, దర్శక నిర్మాత వెంకట రమణ పసుపులేటి మాట్లాడుతూ, అదుపు తప్పుతున్న నేటి తరానికి అవగాహన కోసం చక్కటి సినిమా అందిస్తున్నాం. ఉత్తమ పౌరులుగా ఉండాల్సి న వారు స్మార్ట్ ఫోన్ కు, నాయకుల పంచే మందు, డబ్బులకు ఎలా బానిస అవుతున్నారో ఆలోచింపచేసేలా సినిమా తెరకెక్కించాము.



ఒకప్పుడు సినిమాలుజనాన్ని ఆలోచింప చేసే విధంగా ఉండేవి. కంటి చూపుతో విమానం కూలటం, రక్తపాతం, హింస, బీపీలు పెరిగే సౌండ్ అర్థం లేని సినిమాలు వేల కోట్ల కలెక్షన్స్. సమాజానికి,రేపటి తరానికిఎలాంటి నేపథ్యమో ఆలోచించండి.మీ కోసం ఈ నెలలో విడుదల అవుతున్నజనం సినిమా చూడండి. ఓటీటీకి ప్లాన్ చేయడం లేదు. ఈ సినిమాకు సుమన్ గారే హీరో. పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటించారు. ఇందులో కమర్షియల్ అంశాలు, సందేశం,సెంటిమెంట్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి. మే 29న థియేటర్‌లకు వస్తుంది.

# వరుస సినిమాలతో భాగ్యశ్రీ బిజీ బిజీ

భాగ్యశ్రీ బోర్సే.. రవితేజ హీరోగా వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమాలో హీరోయిన్‌గా టాలీవుడ్ అరంగ్రటం చేసి తన అందం, సొగసు వలవేసి తెలుగు కుర్రాళ్ల మనసు దోచేసింది. దీంతో తెలుగు ఈ బ్యూటీకి విపరీతంగా క్రేజ్ పెరిగిపోయింది. ప్రస్తుతం వరుస సినిమాలతో తెలుగులో బిజీ అయిపోయింది. ఈ ముద్దుగుమ్మ లైనప్‌లో ఉన్న సినిమాలు ఏంటి.? ఈరోజు మనం తెలుసుకుందాం..

రవితేజ హీరోగా వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమాతో హీరోయిన్‌గా టాలీవుడ్ అరంగ్రటం చేసింది సొగసరి భామ భాగ్యశ్రీ బోర్సే. ఈ సినిమా డిజాస్టర్ అయినప్పటికీ.. తన అందం, సొగసు చూపి తెలుగు కుర్రాళ్ల క్రాష్ లిస్ట్‌లో చేరిపోయింది ఈ బ్యూటీ. దీంతో ఈ ముద్దుగుమ్మకి తెలుగులో వరుస అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం ఒకటి విజయ్ దేవరకొండకి జోడిగా నటించిన కింగ్ డమ్ మూవీ షూటింగ్ కంప్లైట్ అయింది. ఇది ఈ ఏడాది జులై 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే దుల్కర్ సల్మాన్ సరసన కాంత అనే పీరియడ్ డ్రామా సినిమా చేస్తుంది ఈ బ్యూటీ. సెల్వమణి సెల్వరాజ్ ఈ చిత్రానికి దర్శకుడు. రానా దగ్గుబాటి, ప్రశాంత్ పొట్లూరి, జోన్ వర్గీస్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రమిది. వీటితో పాటు రామ్ పోతినేని హీరోగా తెరకెక్కుతున్న ఆంధ్ర కింగ్ తాలూకా సినిమాలో కథానాయికగా నటిస్తుంది భాగ్యశ్రీ. బయోపిక్ అఫ్ ఫ్యాన్ అనే ట్యాగ్ లైన్‌తో ఈ చిత్రాన్ని రూపొందిస్తు న్నారు మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ఫేమ్ దర్శకుడు పి.మహేష్ బాబు. చేతిలో ఉన్న ఈ మూడు సినిమా కంప్లీట్ అవ్వక ముందే ప్రభాస్ సరసన ఓ



సినిమాలో హీరోయిన్‌గా సెలెక్ట్ అయింది అనే సమాచారమే. ఇది నిజమైతే భాగ్యశ్రీ స్టార్ అయిపోవడం పక్క. చూడాలిక టాలీవుడ్‌లో ఈమె జర్నీ ఎలా సాగనుందో.

# జులై 18న 'జూనియర్'

ప్రసిద్ధ నిర్మాణ సంస్థ వారాహి చలన చిత్రం, కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ పారిశ్రామికవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డిని జూనియర్ అనే ఫన్, ఫ్యామిలీ, ఎమోషన్‌తో నిండిన ఎంటర్టైనర్ ద్వారా సినీ రంగంలోకి పరిచయం చేస్తోంది. రాధా కృష్ణ దర్శకత్వంలో, రజని కొర్రపాటి నిర్మించిన ఈ పాన్ ఇండియా చిత్రం ప్రోమోలకే మంచి స్పందన అందుకుంది. కిరీటి తన డైలాగ్ డెలివరీ, స్టైల్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నాడు. ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా కిరీటికి జోడీగా కనిపించనుంది. అలాగే జెనీలియా కీలక పాత్రలో వెండితెరకు కంబ్యాక్ ఇస్తుండగా, కన్నడ లెజెండ్ క్రేజీ స్టార్ డా.రవిచంద్ర వి కూడా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. మూవీ టీం విడుదల తేదీకి సంబంధించిన అప్‌డేట్‌ను రివిల్ చేసింది. జూనియర్ చిత్రం ఈ ఏడాది జూలై 18న థియేటర్లలోకి రానుంది. జూనియర్ ఈ మాన్సూన్ లో కుటుంబంతో కలిసి సరదాగా, భావోద్వేగాలతో జర్నీని అదించబోతోంది. రిలీజ్ డేట్ పోస్టర్ లో ప్రధాన తారాగణం ఆనందంగా కనిపించగా, జెనీలియా మాత్రం సీరియస్ లుక్‌తో కనిపిస్తుంది. త్వరలోనే ప్రొమోషన్స్ కిక్ స్టార్ట్ చేస్తారు. ఈ చిత్రానికి ప్రఖ్యాత సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. కె కె సెంటిల్ కుమార్ సినిమాటోగ్రఫీను అందించగా, సంగీతాన్ని దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్‌గా రవీందర్ పనిచేస్తుండగా, యాక్షన్ సీన్‌లను భారత్‌లోనే అగ్రశ్రేణి స్టంట్ మాస్టర్ పీటర్ హెయిన్ కొరియోగ్రాఫ్ చేస్తున్నారు. డైలాగ్స్‌ను కల్యాణ్ చక్రవర్తి త్రిపురనేని రాయగా, నిరంజన్ దేవరమేనే ఎడిటర్.



తారాగణం: కిరీటి, జెనీలియా, డా. రవిచంద్ర వి, శ్రీలీల, సాంకేతిక బృందం: రచన, దర్శకత్వం: రాధా కృష్ణ, నిర్మాత: రజని కొర్రపాటి, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: కె కె సెంటిల్ కుమార్, ప్రొడక్షన్ డిజైనర్: రవీందర్ స్టంట్ డైరెక్టర్: పీటర్ హెయిన్, డైలాగ్స్: కల్యాణ్ చక్రవర్తి త్రిపురనేని.

# ఎన్టీఆర్ బర్త్‌డేకు హృతిక్ రోషన్ సర్‌ప్రైజ్

నార్త్, సౌత్ అన్న తేడా లేకుండా వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ నుంచి వచ్చి చిత్రాలపై అందరి దృష్టి పడుతుంది. ఇక ఈ స్పై యూనివర్స్‌లో భాగంగా నెలకొన్న సంగతి తెలిసిందే. ఇండియన్ సూపర్ స్టార్లైన హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లను ఒకే చిత్రంలో నటిస్తుండటంతో ప్రపంచ వ్యాప్తంగా హైప్ ఏర్పడింది. ఈ చిత్రం ఆగస్టు 14, 2025న హిందీ, తెలుగు తమిళ భాషలలో విడుదల కానుంది. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా ఏక్ థా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక వార్ 2 అనేది వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో ఆరో చిత్రంగా నిలుస్తుంది.



వార్ 2లో కబీర్ పాత్రతో తిరిగి బాలీవుడ్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్ ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఇక ఈ చిత్రంలో మ్యాన్ ఆఫ్ మాసెస్ కూడా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ బర్త్ డే (మే 20) సందర్భంగా అప్డేట్ రాబోతోందని హృతిక్ రోషన్ హింట్ ఇచ్చారు. ఈ మేరకు హృతిక్ ట్వీట్ చేస్తూ.. హే తారక్, ఈ సంవత్సరం మే 20న ఏ అప్డేట్ రాబోతోందో? అసలు ఏం జరగబోతోందో నీకు తెలుసా? నువ్వు అస్సలు ఊహించలేవు.. మీరంతా సిద్ధంగా ఉన్నారా? హైప్ పెంచేశారు. హృతిక్ అలా ట్వీట్ వేశాడో లేదో ఇలా ఒక్కసారిగా ట్విట్టర్‌ను షేక్ చేసింది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ వార్ 2పై ఇప్పుడు వరల్డ్ వైడ్‌గా క్రేజ్

# వరుస ఆఫర్లు అందుకుంటున్న సాన్వే మేఘన

ఇండస్ట్రీలో ఇప్పుడు తెలుగు అమ్మాయిలు రాణిస్తున్నారు. మంచి అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతున్నారు. వారిలో సాన్వే మేఘన ఒకరు. సాన్వే మేఘన 1998 సెప్టెంబరు 12న హైదరాబాద్‌లో జన్మించింది. ఈ ముద్దుగుమ్మ. ఈ ముద్దుగుమ్మ 2019లో సైరా నరసింహారెడ్డి సినిమాతో తన సినీ జర్నీని ప్రారంభించింది. ఆ తర్వాత పిట్ట కథలు, బిలాల్‌పూర్ పోలీస్ స్టేషన్, పుష్పక విమానం, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచలర్ వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. పుష్పక విమానంలో ఆమె షార్ట్ ఫిల్మ్ హీరోయిన్‌గా చేసిన పాత్ర ప్రేక్షకులను మెప్పించింది. తెలుగులో ఈ అమ్మడు ఇప్పటివరకు ఆరు సినిమాలు చేసింది. అలాగే తమిళ్‌లో ఓ సినిమా చేసింది. తమిళ్‌లో ఆమె కుటుంబస్థాన్ అనే సినిమాలో నటించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. తెలుగులో రీసెంట్‌గా టుక్ టుక్ అనే సినిమా చేసింది. చేసిన సినిమా లన్ని మంచి టాక్ సొంతం చేసుకున్నా ఈ భామకు మాత్రం అంతగా గుర్తింపురాలేదు. రీసెంట్‌గా తమిళ్ లో ఓ సినిమా చేసింది. ఆసినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత ఈ చిన్నదానికి తమిళ్ నుంచి క్రేజీ ఆఫర్స్ వస్తున్నాయి. ఇప్పటికైన తెలుగులో ఈ అమ్మడికి పెద్ద సినిమా ఆఫర్స్ వస్తాయేమో చూడాలి.



# శ్రీనిధి శెట్టి ఒకే ఒక్క హిట్‌తో నాలుగు ఆఫర్స్

హీరోయిన్స్ సినిమాల్లో పాత్ర కోసం ఎంత రిస్క్ అయినా చేస్తుంటారు. ఇక ముద్దుగుమ్మలు ఫిట్ నెస్‌కు ఎంత ప్రాధాన్యత ఇస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కథకు తగ్గట్టుగా తమను తాము మార్చుకుంటూ నటనతో ఆకట్టుకుంటున్నారు. సినిమా సినిమాకు వేరియేషన్స్ చూపిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. ఈ మధ్యకాలంలో కొంతమంది హీరోయిన్స్ ఓవర్ నైట్‌లో స్టార్స్‌గా మారిపోతున్నారు. చేసిన ఒకే ఒక్క సినిమాతో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంటున్నారు. ఇతర బాషల నుంచివచ్చిన ముద్దుగుమ్మలు చాలా మంది తెలుగులో మంచి క్రేజ్ తెచ్చుకుంటున్నారు. ఇప్పటికే చాల ఏమండీ హీరోయిన్ అలా స్టార్స్‌గా మారినవారే వారిలానే ఇప్పుడు మరో ముద్దుగుమ్మ కూడా తెలుగులో వరుస అవకాశాలతో దుసుకుపోతుంది. రీసెంట్ గానే భారీ హిట్ అందుకుంది. ఆమె నటించిన సినిమా ఏకంగా రూ.300 కోట్ల వరకు వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. అంతే కాదు ఈ సినిమా హిట్‌తో ఈ చిన్నది ఏకంగా 4 సినిమా ఆఫర్స్ అందుకుంది. ఇంతకూ ఆ చిన్నది ఎవరో తెలుసా? శ్రీనిధి శెట్టి మోడల్‌గా కెరీర్ మొదలుపెట్టి ఆతర్వాత మిస్ సుప్రనేషనల్ 2016 విజేత. ఈ ముద్దుగుమ్మ ప్రధానంగా కన్నడ, తెలుగు, తమిళ చిత్రాలలో నటిస్తుంది. 2015లో మిస్ కర్ణాటక, మిస్ బ్యూటిఫుల్ స్మైల్ టైటిళ్లను, 2016లో మిస్ సుప్రనేషనల్ ఇండియా టైటిల్‌ను గెలుచుకుంది. రీసెంట్‌గా తెలుగులోకి అడుగు పెట్టింది. నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన హిట్ 3 సినిమాలో నటించింది. ఈ సినిమా మంచి విజ యాన్ని అందుకుంది. శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా మంచి విజయం సాధించడంతో ఈ బ్యూటీకి ఇప్పుడు తెలుగులో వరుసగా ఆఫర్స్ వస్తున్నాయి. ఇప్పటికే నాలుగు సినిమాలు లైనప్ చేసింది ఈ భామ. ప్రస్తుతం తెలుసు కదా అనే సినిమా చేసింది. సిద్దు జొన్నలగడ్డ హీరోగా ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమాతో పాటు మరో మూడు సినిమాలు చేస్తుంది.





రుహాని శర్మ న్యూ లుక్

# కోహ్లీ కంటే ముందే అరంగేట్రం



ఇషాంత్ శర్మ



చతేశ్వర్ పుజారా



జయదేవ్ ఉనద్కత్

## ఇంకా రిటైర్ కాని టీమిండియా క్రికెటర్లు

## జాబితాలో ఇషాంత్, చెతేశ్వర్, జయదేవ్


**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ కంటే ముందు టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన పలువురు భారతీయ ఆటగాళ్లు ఉన్నారు. ఇందులో కొంతమంది ఇంకా రిటైర్మెంట్ ప్రకటించ లేదు. భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికి క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన సంగతి తెలిసిందే. కోహ్లీ 2011లో వెస్టిండీస్‌పై టెస్ట్ అరంగేట్రం చేశాడు. అలాగే ఈ ఏడాది జనవరిలో ఆస్ట్రేలియాపై తన చివరి టెస్ట్ ఆడాడు. గత 14 సంవత్సరాలలో, ఈ కుడిచేతి వాటం స్టార్ బ్యాట్స్‌మన్ 123 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి, 46.85 సగటుతో 9,230 పరుగులు చేశాడు. టెస్ట్ క్రికెటర్‌గా తన కెరీర్‌లో 30 సెంచరీలు, 31 అర్ధ సెంచరీలు సాధించాడు. అయితే కోహ్లీ కంటే ముందు టెస్ట్ క్రికెట్‌లో అరంగేట్రం చేసి రిటైర్ కాని ముగ్గురు క్రికెటర్లు ఉన్నారు. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో ఇషాంత్ శర్మ భారత టెస్ట్ జట్టులో కీలక పాత్ర పోషించాడు. ఈ కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ మొత్తం 105 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 311 వికెట్లు పడగొట్టాడు. ఈ కాలంలో, అతను 11 సార్లు 5 వికెట్లు, ఒక మ్యాచ్‌లో 10 వికెట్లు తీశాడు. ఇషాంత్ తన టెస్ట్ కెరీర్‌ను 2008లో ఆస్ట్రేలియాపై ప్రారంభించాడు. అతను తన చివరి టెస్ట్ మ్యాచ్‌ను నవంబర్ 2021లో న్యూజిలాండ్‌తో ఆడాడు. అప్పటి నుంచి అతను జట్టులోకి తిరిగి రాలేదు సరికదా రిటైర్మెంటూ ప్రకటించ లేదు. మరో అనుభవజ్ఞుడైన భారత క్రికెటర్ చతేశ్వర్ పుజారా కూడా ఉన్నారు. కోహ్లీ కెప్టెన్సీలో టీమిండియా సాధించిన విదేశీ విజయాలలో పుజారా కీలక పాత్ర పోషించాడు. పుజారా ఇప్పటివరకు భారత్ తరపున 103 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అతను 3 డబుల్ సెంచరీలు, 19 సెంచరీలు, 35 అర్ధ సెంచరీలతో సహా 7,195 పరుగులు చేశాడు. తన తొలి టెస్ట్ మ్యాచ్‌ను 2010లో న్యూజిలాండ్‌తో ఆడాడు. అతని చివరి మ్యాచ్ 2023లో ఇంగ్లాండ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన డబ్ల్యూటిసి ఫైనల్ ఆడాడు. అతను ఇప్పటికీ రెడ్‌బాల్ టోర్నమెంట్‌లలో చురుగ్గా ఉన్నాడు. ఇక ం ఇప్పటివరకు 4 టెస్ట్ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. కానీ, అతను విరాట్ కోహ్లీ కంటే ముందే టెస్ట్ అరంగేట్రం చేశాడు. 2010లో సూపర్ స్పోర్ట్ పార్క్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌కు ముందు ఉనద్కద్ తన తొలి టెస్ట్ క్యాప్‌ను అందుకున్నాడు. ఈ ఎడమచేతి వాటం పేసర్ తన తొలి మ్యాచ్‌లో పెద్దగా ఆకట్టుకోలేక పోయాడు. 2022 చివర్లో బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్ కోసం ఉనద్కద్ భారత టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చాడు. 2023లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో కూడా ఉనద్కద్ ఆడాడు. విరాట్ కంటే ముందే ఉనద్కట్ టెస్ట్ అరంగేట్రం చేశాడు. ఇంకా రిటైర్ కాలేదు. కానీ, విరాట్ కెప్టెన్సీలో అతనికి టెస్ట్ ఆడే అవకాశం ఎప్పుడూ రాలేదు.



## మహిళల టి20, వన్డే.. ఇంగ్లండ్‌తో పోరుకు భారత్ రెడీ

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ పర్యటనకు భారత్ మహిళా జట్టు సిద్ధమైంది. ఈ పర్యటనలో భారత్ 5 టి20లు, 3 వన్డేల్లో పాల్గొనుంది. ఈ మేరకు జట్టును సెలక్టర్లు ప్రకటించారు. టి20 కోటం 15 మందిని, వన్డేలకు 16 మందిని ఎంపిక చేయగా, రెండు టీమ్‌లకు హార్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా, స్మృతి మందాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్ కప్‌కు ముందు భారత్ జట్టు అడనున్న అఖరి వన్డే సిరీస్ ఇదే కానుంది. దూకుడైన అటతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ ఓపెనర్ షఫాలీ వర్మ భారత్ జట్టులో పునరాగమనం చేసింది. గత ఏడాది అక్టోబరు తర్వాత అమె స్థానం కోల్పోయింది. ఉమెన్ ప్రీమియర్ లీగ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున 9 మ్యాచ్‌లలో 304 పరుగులు చేసి షఫాలీ సత్తా చాటింది. అయితే షఫాలీని టీ20లకు మాత్రమే ఎంపిక చేసిన సెలక్టర్లు వన్డే జుట్టులో స్థానం కల్పించ లేదు. ఇక వికెట్ కీపర్ బ్యాటర్ యస్తిక భాటియా కూడా తిరిగి జట్టులోకి వచ్చింది. గత ఏడాది నవంబరులో మణికట్టు గాయంతో అటకు అమె దూరమైంది. యస్తికకు వన్డే, టి20ల్లో రెండు టీమ్‌ల్లోనూ చోట లభించింది. ఇటీవల శ్రీలంకతో ముక్కోణపు టోర్నీలో ప్లేయర్ అఫ్ ద టోర్నీగా నిలిచిన స్నేహ్ రాణా కూడా టి20ల్లో మళ్లీ చోటు దక్కించుకుంది. ఇదే టోర్నీలో అకట్టుకుంటున్న అంధ్రప్రదేశ్‌లోని వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన లెఫ్టార్మ్ స్పిన్నర్ శ్రీచరణి తొలిసారి టి20 టీమ్‌లోకి ఎంపికైంది. హైదరాబాద్ పేసర్ అరుంధతి కూడా టి20లోకి పునరాగమనం చేసింది. భారత్ మహిళల టి20 టీమ్‌లో హన్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మందాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యస్తిక భాటియా, హార్లిన్ డియోల్, దీప్తి శర్మ, స్నేహ్ రాణా, శ్రీచరణి, శుచి ఉపాధ్యాయ్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి, క్రాంతిగౌడ్, సయాలీ సత్‌ఘరే ఉన్నారు.

## ఇటాలియన్ ఓపెన్‌లో.. సబలెంకకు షాక్



**న్యూఢిల్లీ:** మహిళల టెన్నిస్‌లో ప్రపంచ నంబర్‌వన్‌గా ఉన్న అరీనా సబలెంకకు ఇటాలియన్ ఓపెన్‌లో చుక్కెదురైంది. ప్రతిష్టాత్మక ఫ్రెంచ్ ఓపెన్‌కు ముందు జరుగుతున్న ఈ టోర్నీ మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో సబలెంక 4-6, 3-6తో కిన్వెన్ జెంగ్ (చైనా) చేతిలో పరాభవం పాలైంది. 22 ఏండ్ల ఈ చైనా అమ్మాయికి కెరీర్‌లో సబలెంకపై ఇదే తొలి విజయం. 2025 ఇటాలియన్ ఓపెన్‌లో ప్రపంచ నంబర్ 1 అరినా సబలెంకా, ప్రస్తుత ఒలింపిక్ ఛాంపియన్ జెంగ్ క్విన్వెన్ చేతిలో షాక్ ఓటమి పాలైంది. తన సీజన్‌లో ఇప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శనలలో ఒకటిగా నిలిచి సబలెంకాను ఓడించింది. ఓటమి సమయంలో సెంటర్ కోర్టులోని రోగ్ హెక్లర్‌తో జరిగిన మ్యాచ్‌లో సబలెంకా తన సహనాన్ని కోల్పోయింది. సబలెంకా మరియు క్విన్వెన్ మధ్య ఇది ఏడవ పోరు. క్విన్వెన్‌పై సబలెంకా సాధించిన అతిపెద్ద విజయం 2024 ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌లో జరిగింది. అయితే, శుక్రవారం ప్రపంచ 8వ ర్యాంక్ క్రీడాకారిణి అద్భుత ప్రదర్శన చేసి హెడ్ టు హెడ్ రికార్డును 1-6కి స్వల్పంగా మెరుగు పరిచింది. కాగా ఎనిమిదో సీడ్ జెంగ్ సెమీస్‌లో అమెరికా సంచలనం కోకో గాఫ్‌తో తలపడనుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో అల్కారజ్ 6 4-, 64-తో డ్రాపర్ (బ్రిటన్)ను ఓడించి సెమీస్‌కు దూసుకెళ్లాడు.

## నేటి నుండి ఐపిఎల్ మళ్లీ స్టార్ట్





**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితి ముగిసిన తర్వాత, మరోసారి ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 నేటి నుంచి ప్రారంభమవుతుంది. కాగా, మే 8న, భద్రతా కారణాల దృష్ట్యా పంజాబ్ కింగ్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ అకస్మాత్తుగా మధ్యలో ఆగిపోయింది. దీంతో బిసిసిఐ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి ఐపిఎల్‌ని ఒక వారం పాటు వాయిదా వేసింది. ఇప్పుడు ఐపిఎల్ 2025 రెండవ దశలో, మొదటి మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగనుంది. ఇది రాత్రి 7:30 నుంచి ఎం చిన్నస్వామి స్టేడియంలో జరుగుతుంది. అజింక్య రహానే నేతృత్వంలోని కోల్‌కతా జట్టు చెన్నై సూపర్ కింగ్స్‌తో తమ చివరి మ్యాచ్ ఆడింది. ఆ మ్యాచ్‌లో రెండు వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఆ తర్వాత ప్లేఆఫ్‌కు కోల్‌కతాకు మార్గం చాలా కష్టంగా మారింది. కెకెఆర్‌కి ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. రెండింటిలోనూ గెలిస్తే ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉండొచ్చు.

### కోల్‌కతా-బెంగళూరు మధ్య కీలక పోరు

### కెకెఆర్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో కీలక మార్పులు

ఈ రెండు గెలిస్తే, కోల్‌కతా 15 పాయింట్లను మాత్రమే చేరుకోగలదు. ఇటువంటి పరిస్థితిలో వారు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడవలసి ఉంటుంది. ఈ క్లిష్ట పరిస్థితిలో, కోల్‌కతా నైట్ రైడర్స్ ఆల్ రౌండర్ మొయిన్ అలీ జట్టును విడిచిపెట్టి ఇంటికి తిరిగి వచ్చాడు. అయితే ఈ మ్యాచ కెకెఆర్‌కు కీలకం కానున్న దృష్ట్యా ప్రాబబుల్ ప్లేయింగ్ ఎలెవన్‌లో కీలక మార్పులు చేసింది. అజింక్యా రహానే (కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్, సునీల్ నరైన్, వెంకటేష్ అయ్యర్, రింకూ సింగ్, ఆండ్రీ రస్సెల్, రోవ్‌మన్ పావెల్, వైభవ్ అరోరా, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, అనుకూల్ రాయ్. ఇంపాక్ట్ ప్లేయర్ అంగ్‌క్రిష్ రఘువంశీగా మార్పులు చేసింది.

## బ్యాడ్మింటన్ టోర్నీలో.. భారత్ ఆలౌట్

## తరుణ్, ఉన్నతి, మాళవిక, ఆకర్షి ఓటమి



తరుణ్



ఉన్నతి



మాళవిక




ఆకర్షి

**న్యూఢిల్లీ:** సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్న మెంట్‌లో భారత్ క్రీడాకారులు ఘోర పరాజయం చెందారు. పురుషుల సింగిల్స్ విభాగంలో మన్నేపల్లి తరుణ్, మహిళల సింగిల్స్ విభాగంలో ఉన్నతి హుడా, మాళవిక బన్సోద్, ఆకర్షి కశ్యప్, మహిళల డబుల్స్ విభాగంలో పుల్లెల గాయత్రి- ట్రెసా జాలీ జంట ప్రీక్వార్టర్ ఫైనల్స్‌ను దాటలేకపోయారు. క్వాలిఫయర్ హోదాలో మెయిన్ డ్రాలో అడుగు పెట్టిన తరుణ్ బ్యాంకాక్‌లో జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్లో 14-21, 16-21తో ప్రపంచ మూడో ర్యాంకర్, డెన్మార్క్‌కు చెందిన అంటోన్‌సెన్ చేతిలో ఓడిపోయాడు. 42 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో తరుణ్ రెండో గేమ్‌లో కాస్త పోటీనిచ్చాడు. ఇక మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ఉన్నతి హుడా 14-21, 11-21తో ప్రపంచ రెండో ర్యాంకర్ థాయ్‌లాండ్‌కు చెందిన పోర్న్‌పవీ చోచువోంగ్ చేతిలో పోరాడి ఓటమి చెందింది. అలాగే 9-21, 14-21తో థాయ్‌లాండ్‌కు చెందని సుపనిద కటెథోంగ్‌తో జరిగిన హోరాహోరీ పోరులో ఆకర్షి కశ్యప్ పరాజయం చెందింది. ఇక మాళవిక బన్సోద్ 12-21, 16-21తో ప్రపంచ మాజీ ఛాంపియన్ థాయ్‌లాండ్‌కు చెందిన ఇంతనోన్ రచనోక్ చేతిలో ఓటమి చవి చూసింది. కాగా మహిళల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 20-22, 14-21తో జపాన్‌కు చెందిన రుయ్ హిరోకామి-సయాకా హోబారా జోడీ చేతిలో ఓడిపోయింది.

# తుర్కియే సెలెబీకి ఈక్విటీ షాక్

**ముంబై, మే 17:** తుర్కియేకు చెందిన సెలెబీకి భారత్ కొట్టిన దెబ్బ కాస్త గట్టిగానే తాకినట్లుంది. మే 16న ఇస్తాంబుల్‌లో ఆ కంపెనీ షేరు ధర ఏకంగా 10శాతం పతనమైంది. గత నాలుగు సెషన్లలో ఈ షేరు విలువ 30శాతం ఆవిరైంది. సెలెబీ సబ్సిడరీ కంపెనీ ద్వారా భారతీయ విమానాశ్రయాలలో సరకుల రవాణాతోపాటు బహుళ సేవలను ఇన్నాళ్లూ అందించింది. కానీ, ఆపరేషన్ సిందూర్ సమయంలో తుర్కియే ప్రభుత్వం పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడంతో పాటు తమ సైనికులను అక్కడకు పంపింది. దీంతో ఆగ్రహించిన భారత ప్రభుత్వం సెలెబీకి ఉన్న సెక్యూరిటీ క్లియరెన్స్‌లను రద్దు చేసింది. మరోవైపు అదానీ ఎయిర్ పోర్టు సంస్థ కూడా సెలెబీతో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేసుకొంది. దీంతో ముంబయి, అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టుల నుంచి అది బయటకు వెళ్లినట్లైంది. ఈ విషయాన్ని రెండు ఎయిర్ పోర్టులకు చెందిన ప్రతినిధి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం అదానీఎయిర్ పోర్ట్స్ హోల్డింగ్‌కు ముంబయి, అహ్మదాబాద్, మంగళూరు, గువహాటి, జైపుర్, లఖ్‌నవూ, తిరువనంతపురం విమానాశ్రయాలను నిర్వహిస్తోంది.



ప్రభుత్వ నిర్ణయం తర్వాత దిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు లిమిటెడ్ కూడా తన ఒప్పందాన్ని రద్దు చేసుకొంది. ఆ స్థానంలో ఏఐఎస్ఏటీఎస్, బర్డ్‌గ్రూప్‌తో కలిసి పనిచేయనున్నట్లు తెలిపింది. ఇక తమది తుర్కియే కంపెనీయే కాదని తాజాగా సెలెబీ వివరణ ఇచ్చింది. ఆ దేశాధ్యక్షుడు ఎర్డోగాన్ కుటుంబంతో తమకు సంబంధం లేదని, ఆయన కుమార్తె తమకు బాస్ కాదని వివరణ ఇచ్చింది. తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ కుమార్తె సుమెయ్యి మా కంపెనీని నియంత్రిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదు. మా మాతృ సంస్థలో ఆ పేరుతో ఎవరికీ హక్కులు గానీ, వాటాలు గానీ లేవు. అసలు మాది తుర్కియే సంస్థే కాదు. మా కంపెనీ యాజమాన్య హక్కులన్నీ సెలెబీయోగ్లు కుటుంబానికే పరిమితం. వారికి ఎలాంటి రాజకీయ సంబంధాలు లేవు అని కంపెనీ తమ ప్రకటనలో వెల్లడించింది.

## ఎస్‌బిఐ డిపాజిట్ల వడ్డీరేట్లు సవరణ

**ముంబై, మే 16:** ప్రభుత్వ రంగ అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసు కుంది. ఫిక్స్‌డ్ డిపా జిట్లపై వడ్డీ రేట్లను 20 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. శుక్రవారం నుంచే ఈ కొత్త రేట్లు అమల్లోకి రానున్నాయి. రేట్ల కోతపై ఎస్‌బీఐ ఇప్ప టికే బ్యాంకు సిబ్బందికి సందేశాలు పంపినట్లు తెలుస్తోంది. అత్యధిక వడ్డీ ఇచ్చే 444 రోజుల స్పెషల్ డిపా జిట్ స్కీమ్ అమృత్ వృష్టితో పాటు అన్ని కాలావధి డిపాజిట్లపై ఈ కోత ఉంటుందని బ్యాంకు తెలిపింది. 444 రోజుల డిపాజిట్ స్కీమ్‌పై ఇప్పటివరకు 7.05 శాతం వడ్డీ ఇవ్వగా.. ఇప్పుడు దాన్ని 6.85కు తగ్గించింది. రూ.3 కోట్ల లోపు ఎఫ్‌డీలపై 1 2 ఏళ్ల వ్యవధికి వడ్డీ రేటును 6.50శాతానికి కుదించింది. డిపాజిట్లపై వడ్డీరేట్లను ఎస్‌బీఐ తగ్గించడం నెల వ్యవధిలో ఇది రెండోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది ఏప్రిల్ లోనే వివిధ కాలావధి డిపాజిట్లపై వడ్డీని 1025 బేసిస్ పాయింట్లు తగ్గించింది. కీలక వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా రెండు సార్లు తగ్గించిన సంగతి తెలిసిందే. ఇప్పటివరకు రెపో రేటును 50బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. దీంతో బ్యాంకు లూ ఆ ప్రయోజ నాన్ని రుణ గ్రహీతలు బదిలీ చేస్తు న్నాయి. అదే సమయం లో ఫిక్స్ డ్ డిపాజిట్లపైమాత్రం వడ్డీరేట్లను తగ్గించడం మొదలుపెట్టాయి. హెచ్‌డీఎఫ్‌సీ వంటి ఇతర బ్యాంకులూ ఇటీవల డిపాజిట్ రేట్లలో కోత పెట్టాయి.




## స్విగ్గీ, జొమాటో షేర్లు ర్యాలీ..

**ముంబై, మే 16:** ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్స్ అయిన స్విగ్గీ, జొమాటో షేర్లు రాణిస్తున్నాయి. శుక్రవారం ఇంట్రాడేలో ఇరు కంపెనీ షేర్లు దాదాపు 3.3 శాతం మేర లాభపడ్డాయి. రెయిన్ సర్‌ఛార్జ్ మినహాయింపును తొలగిస్తుండటమే ఇందుక్కారణం. అంటే ఇకపై స్విగ్గీ వన్, జొమాటో గోల్డ్ చందాదారులు కూడా ఈఅదనపు రుసుము భరించాల్సి ఉంటుందన్నమాట. అయితే ఈ అంశాన్ని ఇరు సంస్థలు అధికారికంగా వెల్లడించలేదు. స్విగ్గీ తన కస్టమర్లకు మెరుగైన సేవలు, సౌలభ్యం కోరుకొనే వినియోగదారుల కోసం స్విగ్గీ 'స్విగ్గీ వన్' పేరిట, జొమాటో జొమాటో గోల్డ్ పేరిట సబ్‌స్క్రిప్షన్ ప్లాన్లను అందిస్తోంది. వీటిని కొనుగోలు చేసిన వారికి ఇరు సంస్థలు పలు ప్రత్యేక ప్రయోజనాల్ని అందిస్తున్నాయి. వాటిలో రెయిన్ సర్‌ఛార్జ్ కూడా ఒకటి. అయితే తాజాగా ఈ సదుపాయాన్ని చందా దారులకు తొలగించినట్లు తెలుస్తోంది. అంటే ఇకపై సాధారణ యూజర్లు మాదిరిగానే వీళ్లు కూడా ఈ రుసుము కట్టా ల్సిందే. భారీగా వర్షం పడే సమయంలో ఈ సర్‌ఛార్జ్ రూ.15 నుంచి రూ.30 వరకు ఉంటుంది. ఇప్పటికే ఈఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లు క్విక్ కామర్స్ విభాగంలో పెద్దఎత్తున నష్టాల్ని మూటగట్టుకుంటున్న విషయం తెలిసిందే. మరోవైపు తమ నష్టాలను తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**వాణిజ్యం**

**ముంబై, మే 16:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు నష్టాలను చవిచూశాయి. భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ 200 పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ మాత్రం 25 వేల పాయింట్ల పైనే కొనసాగుతోంది. స్మాల్, మిడ్‌క్యాప్ సూచీలు మాత్రం రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచి 0.94 శాతం మేర లాభపడగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచి 1.86 శాతం మేర లాభ పడింది. సెన్సెక్స్ ఉదయం 82,392.63 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,146.95 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచి చివరికి 200.15 పాయింట్ల నష్టంతో 82,330.59 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 42.30 పాయింట్ల నష్టంతో 25,019.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 3 పైసలు బలపడి 85.51గా ఉంది. ఎటెర్నల్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, ఐటీసీ, టాటా మోటార్స్ షేర్లు రాణించాయి. భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎస్‌బీఐ, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.44 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు మళ్లీ 3200 మార్కు దాటి 3205 డాలర్ల వద్ద ట్రేడయింది.




## వరల్డ్ టాప్ 50 బ్రాండ్లలో టిసిఎస్

**న్యూఢిల్లీ, మే 16:** ప్రముఖ ఐటి దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కాంటర్ బ్రాండ్‌జెడ్ మోస్ట్ వాల్యూయబుల్ గ్లోబల్ బ్రాండ్స్ 2025 నివేదికలో ప్రపంచవ్యాప్తంగా 100 అత్యంత విలువైన బ్రాండ్లలో ఒకటిగా నిలిచింది. న్యూయార్క్‌లో కాంటార్ నిర్వహించిన స్పెషల్ 20వ ఎడిషన్ వేడుకలో టిసిఎస్ బ్రాండ్ విలువ 57.3 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది గత యేడాది కంటే 28శాతం ఎక్కువని తెలుస్తోంది. మెమెంటమ్ ఐటిఎస్ఎంఎ నిర్వహించిన స్వతంత్ర బ్రాండ్ ఆడిట్లో ప్రపంచ వ్యాప్తంగా 95శాతం మంది బిజిఎస్ ఎగ్జిక్యూటివ్‌లు టిసిఎస్ బ్రాండ్‌ను గుర్తించారని తేలింది. పరిశ్రమరంగాలలో ప్రపంచంలోని ప్రముఖ బ్రాండ్లను కలిగి ఉనవన జాబితాలో టిసిఎస్ ప్రపంచవ్యాప్తంగా 45వ స్థానంలో ఉంది. ఇది కంపెనీ వేగవంతమైన వృద్ధిని సూచిస్తుంది. బ్రాండ్ విలువ, ఈక్విటీలో ఈ పెరుగుదల కంపెనీ నిరంతర బ్రాండ్ నిర్మాణ ప్రయత్నాలను హైలైట్ చేస్తుంది. ఈ సందర్భంగా కాంటర్ బ్రాండ్‌జెడ్ హెడ్ మార్టిన్ గెరిరియా అధిపతి మాట్లాడుతూ, సరైన పెట్టుబడి, వ్యూహాత్మకదృష్టితో బ్రాండ్లు తమ యజమానులకు మంచి వృద్ధిని అందించగలవు. టిసిఎస్ ఈ యేడాది చూపిన పని తీరు, ఎఐ సామర్థ్యాలను విస్తృతంగా వినియోగించుకోవడం వంటివి దీని వృద్ధికిదోహదపడ్డాయి. టిసిఎస్ చేపడుతున్న కార్యక్రమాలే సంస్థ బలమైన గుర్తింపుకు కారణమైంది.




## ఎయిర్‌టెల్, ఇండస్‌ఇండ్ బ్యాంకు షేర్లు డౌన్..

**ముంబై, మే 16:** ప్రముఖ ప్రైవేటురంగ ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు శుక్రవారం ట్రేడింగ్ సెషన్‌లో క్షీణించాయి. బ్యాంకులో అకౌంటింగ్ లోపాలు వెలుగుచూసిన నేపథ్యంలో ఇవి ఒత్తిడికి గురవుతున్నాయి. దీంతో ఇంట్రాడేలో షేర్లు 5 శాతానికి పైగా క్షీణించాయి. 202425 ఆర్థిక సంవత్సరంలో మూడు త్రైమాసికాల్లో రూ.674 కోట్ల మొత్తం వడ్డీ ఆదాయాన్ని తప్పుగా నమోదు చేసింది. ఈ విషయం అంతర్గత ఆడిట్ నివేదికలో బయటపడింది. అయితే ఆ లోపాల్ని 2025 జనవరి 10 నాటికే సరిదిద్దామని నిన్న స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో కంపెనీ స్పష్టంచేసింది. అయినా క్రమంగా బ్యాంకులో వెలుగుచూస్తున్న అకౌంటింగ్ లోపాలు షేర్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇంట్రాడేలో బీఎస్ఈలో 5.68 శాతం నష్టంతో రూ.735.95 వద్ద కనిష్ఠాన్ని తాకిన షేర్లు ఇంట్రాడేలో రూ.760.15 వద్ద ట్రేడవుతున్నాయి. ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ షేర్లు శుక్రవారం నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో దాదాపు 3 శాతం మేర షేర్లు కుంగాయి. సింగపూర్ సంస్థ సింగటెల్‌కు ఎయిర్‌టెల్‌లో 1.4 శాతం వాటాను విక్రయించనుందని వార్తలు వచ్చిన నేపథ్యంలో షేర్లపై ఒత్తిడి పెరిగింది. బ్లాక్ డీల్ ద్వారా షేర్లను విక్రయించనుందని తెలుస్తోంది. దీని ఫ్లోర్ ప్రైజ్ రూ.1800గా నిర్ణయించినట్లు సమాచారం. అంటే ప్రస్తు తం స్టాక్స్ ట్రేడవుతున్న ధర కంటే డిస్కౌంట్‌కే ఈ డీల్ జరగనుంది. అయితే ఇప్పటివరకు ఈ విషయంపై టెలికాం సంస్థ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటనా రాలేదు. ఎయిర్‌టెల్ షేర్లు ఎన్ఎస్ఈలో 2.81 శాతం నష్టంతో రూ.1,814 వద్ద ట్రేడయ్యాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.